సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+4+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 15 | సంచిక: 212

ఆదివారం | 23-10-2022




'ఎవరికైనా బలహీనవర్గాలు అని అంటున్నామంటే అది వాళ్ళ ఆర్థిక స్తోమతను బట్టే, మేధస్సులో వాళ్ళు ఎవరికీ తీసిపోరు'



SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLIGUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL




A quality product from
PAN BAHAR
ప్రతి వినోద కచేరిని రక్తి కట్టించేను
ప్రతి ఒక్కరి ముఖంలో వెలుగులు పూయించేను
భారత బాహుబలి హుందాగా నిలిచేను
ఇది బాహుబలి దీపావళి
Bahubali
PAN MASALA
శుభ దీపావళి
NO TOBACCO NICOTINE
www.panbahar.in
CHEWING OF PAN MASALA IS INJURIOUS TO HEALTH. NOT FOR MINORS



'నిరుపేదలకు పట్టెడన్నం దొరికేటట్లు చేయడం ప్రభుత్వ ధర్మం, అందుకు ఎన్ని కోట్లు ఖర్చయినా వెనుకాడకూడదు'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+4+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00

సంపుటి: 15
సంచిక: 212

ఆదివారం 23-10-2022

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLIGUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL





అందమైన కాంతులు

మట్టి ప్రమిదల్లో ఆశల ఒత్తులు వెలిగించి వేల కాంతులను జీవితమంతా నింపుకోవాలని తపించే వేడుకకు సమయం ఇది. మార్కెట్ అంతా రకరకాల అలంకరణ వస్తువులతో సందడిగా కనిపిస్తుంటుంది. కానీ, కొంచెం శ్రద్ధ పెడితే ఇంట్లో ఉన్న వస్తువులతోనే దివ్వెలను అందంగా తయారుచేసుకోవచ్చు. సృజనతో నిండిన మనసుతో దీపావళిని మరింత అందంగా మార్చుకోవచ్చు.



దీపావళి అనగానే మనకు ముందుగా గుర్తుకు వచ్చేవి ప్రమిదలు. వీటిలో ఎన్నో అందమైన మోడల్స్ కనిపిస్తుంటాయి. వాటికన్నా కొంచెం సమయం కేటాయించినా చాలు ఆ అలంకరణ వస్తువులు మనమే సిద్ధం చేసుకోవచ్చు. సాధారణంగా మన ఇండ్లలో ఉపయోగించి, పక్కన పెట్టేసే వస్తువులు ఏమున్నాయో చెక్ చేస్తే ఒక జాబితా లభిస్తుంది. వాటిలో వెలుగుల దివ్వెల కోసం వాడదగినవి తీసుకోవాలి.



గాజుల రంగులతో పోటీ...

రంగురంగుల మట్టి గాజులు, కొంచెం కళ తప్పి పక్కన పెట్టేసిన వాటిని ఎంపిక చేసుకోవాలి. గమ్‌తో గాజు మీద గాజు చొప్పున అతికించాలి. మధ్యలో వెలుగుతున్న చిన్న ప్రమిద లేదా క్యాండిల్‌ని ఉంచాలి. రంగు రంగులు డిజైన్లలో కాంతి చూడముచ్చట గొలుపుతుంది.

గ్లాసుల హంగులు

ట్రాన్స్‌పరెంట్‌గా ఉంటాయి కాబట్టి దీపకాంతుల అందానికి సరైన ఎంపిక అవుతాయి. రంగులు కలిపిన ఇసుక లేదా ధాన్యం వంటివి గ్లాసులు నింపడానికి వాడచ్చు. పై భాగాన ప్రమిద లేదా క్యాండిల్‌ను ఉంచి, వెలిగిస్తే రాత్రి సమయంలో అందమైన రంగుల కాంతి ఇట్టే ఆకట్టుకుంటుంది.

పిస్తా షెల్స్

ప్లాస్టిక్ స్పూన్లను ఎలాగైతే ఉపయోగిస్తారో పిస్తా షెల్స్‌ని కూడా అలాగే వాడచ్చు. వీటికి రంగు రంగుల పెయింట్, కుందన్స్ వంటివి అతికించి మరీ క్యాండిల్ హోల్డర్స్‌ని తయారుచేసుకోవచ్చు. ఇవి దీపావళి వేడుకలోనే కాదు మిగతా రోజుల్లో వాడుకోవచ్చు.



ప్లాస్టిక్ స్పూన్లు

వాడేసిన స్పూన్లు పోగేసి ఉంటే, వాటి మొదటి భాగాన్ని కట్ చేసి, గ్లూతో ఒక్కొక్కటి పువ్వులా అతికించి, ప్రమిదలా తయారుచేసుకోవచ్చు. స్పూన్లకు నచ్చిన పెయింట్‌ను వేసి మరీ అలంకరణకు ఉపయోగించుకోవచ్చు.

కొబ్బరి చిప్పలు

సాధారణంగా వాడేసిన కొబ్బరి చిప్పలను పడేస్తుంటాం. అలా కాకుండా వీటిని ఇప్పటికే సేకరించి ఉంటే వాటిని, శుభ్రం చేసి, తడి లేకుండా తుడిచి, మైనం నింపి లేదా క్యాండిల్ ఉంచి, వెలిగించుకోవచ్చు. ఆర్గానిక్ సౌందర్యపు అందాన్ని ఇతర అలంకరణలతో కలిపి ఆస్వాదించవచ్చు.

సీడీలు

వాడని పాత సీడీలు ఇప్పటికీ ఉంటే కనుక వాటిని పిస్తా షెల్స్, పూసలు, కుందన్స్‌ని ఉపయోగించి చిన్న చిన్న ముచ్చటైన ప్లేట్లుగా అలంకరించవచ్చు. మధ్య భాగంలో ప్రమిద లేదా క్యాండిల్‌ను సెట్ చేస్తే చాలు.

చిట్టి కుండలు

స్వీట్లకు, పెరుగుకు చిట్టి చిట్టి కుండలను ఉపయోగించడం చూస్తుంటాం. వీటిని ఉపయోగించక, పడేయాలని పించక ఒకచోట పెట్టి ఉంటే, వాటికి పెయింట్ వేసి ముచ్చటైన కుండల కాంతులను తయారు చేసుకోవచ్చు.



ఫ్యాబ్రిక్ లాంతరు

పలచని రంగురంగుల క్లాత్‌లను, లేసులను, ఎంబ్రాయిడరీ పీసులను ఉపయోగించి హ్యాంగింగ్స్ తయారుచేసుకోవచ్చు. వీటి మధ్య ఎలక్ట్రికల్ బల్బ్ ఏర్పాటు చేస్తే రంగుల కాంతి కొత్తగా ఆకట్టుకుంటుంది.

దీపకాంతుల కళను పెంచే ఆలోచనల్లో ఇవి కొన్ని మాత్రమే. ఖర్చు లేకుండా ఇంటి కళను పెంచడానికి.. ప్రయత్నిస్తే ఇలాంటి ఆలోచనలెన్నో మదిని తడుతూనే ఉంటాయి.



సండే సినిమా

స్నేహమే శిఖరం

'ఒరేయ్... చనిపోయే లోపు ఒక్కసారైనా ఎవరెస్ట్ చేరాలిరా' అంటాడా స్నేహితుడు. అతని వయసు 60కి పైన. 'ఇంటి మెట్లెక్కలేము. ఎవరెస్ట్ బేస్ ఏం ఎక్కుతామురా' అని గేలి చేస్తారా మిత్రులు. కాని ఆ కోరిక కోరిన మిత్రుడు మరణించాడు. అతడి ఆఖరి కోరిక నెరవేర్చడం ఇప్పుడు మిత్రుల పని. అతని అస్థికలను ఎవరెస్ట్ శిఖరాన పెట్టి రావాల్సిందే. కాని ఇది సాధ్యమా? వయసు సహకరిస్తుందా? ఇంట్లో వాళ్లు ఒప్పుకుంటారా? వారి లక్ష్యం స్నేహశిఖరం చేరుకుంటుందా? చాలా రోజుల తర్వాత సూరజ్ భర్జాత్యా దర్శకత్వంలో రాబోతున్న చిత్రం 'ఊంఛాయి'.

నలుగురు మిత్రుల్లో ఒకరు చనిపోయారు. ఆ చనిపోయిన మిత్రుడు ఈశాన్య భారతానికి చెందిన వ్యక్తి. అంతే కాదు ఎవరెస్ట్ అంటే వల్లమాలిన ప్రేమ. జీవితంలో ఒక్కసారైనా స్నేహితులతో ఎవరెస్ట్ ఎక్కాలని అతని కోరిక. కాని ఆ కోరిక తీరేలోపు జీవితం గడిచిపోతుంది. వయసు విశ్రాంత దశకు చేరుకుంటుంది. కాని చాలా కాలం తర్వాత కలిసిన స్నేహితులతో 'వెళదాంరా' అంటాడు. 'నోర్మూయ్‌రా. పిచ్చి వాగుడు' అని మిగిలిన ముగ్గురూ తోచిపుచ్చుతారు.



కాని ఆ స్నేహితుడు మరణిస్తాడు. తన కోరిక తీరకుండానే. అతని అస్థికలు నిమజ్జనానికి సిద్ధంగా ఉన్నాయి. కాని అవి కలవాల్సింది పవిత్ర నదిలో కాదు ఎవరెస్ట్ శిఖరాన అని స్నేహితులు భావిస్తారు. మరణించిన తమ స్నేహితుడి గౌరవార్థం ఎవరెస్ట్ ఎక్కాలనుకుంటారు.

వారు ఎటువంటి సవాళ్లు ఎదుర్కొన్నారు? అనేదే 'ఊంచాయి' కథ.

ఒక సినిమాలో గొప్పనటులు అనేక మంది కనిపించడం అరుదు. మూడు రోజుల క్రితం 'ఊంచాయి' ట్రైలర్ రిలీజ్ అయినప్పుడు అందులో నలుగురు మిత్రులుగా కనిపించిన అమితాబ్, డానీ, అనుపమ్ ఖేర్, బొమన్ ఇరానీలను చూసి సినిమా అభిమానులు ముచ్చట పడ్డారు. తెర మీద ఒక మంచి డ్రామాను చూడొచ్చని వారికి అర్థమైంది. దానికి తోడు దర్శకుడు సూరజ్ భర్జాత్యా.

కుటుంబ విలువలకు, స్నేహానికి సూరజ్ సినిమాలు ప్రాముఖ్యం ఇస్తాయి. 'మైనే ప్యార్ కియా'లో ఇద్దరు స్నేహితుల మధ్య ఘర్షణ వారి పిల్లల మధ్య ప్రేమ- కథ. 'హమ్ ఆప్ కే హై కౌన్'లో కూడా స్నేహానికి ప్రాముఖ్యం ఉంటుంది. 'ఊంచాయి'లో కూడా స్నేహమే ముఖ్యాంశం.

ఇందులో వీరి ట్రెక్కింగ్ గైడ్‌గా పరిణితి చోప్రా ముఖ్య పాత్ర పోషించింది.

ఒక యువ గైడ్ ఆధ్వర్యంలో వయసు మళ్లిన ముగ్గురు మిత్రులు ఎవరెస్ట్ ప్రయాణం కడతారు. కథాంశం చాలా ఆసక్తికరంగా ఉంది.

అయితే ఈ కథాంశం విన్న వెంటనే సి.జి.లో సినిమాను లాగించి ఉండవచ్చు అని భావిస్తారు. కాని అలా జరగలేదు. దర్శకుడు సూరజ్ భర్జాత్యా ఈ సినిమాను రియల్ లొకేషన్స్‌లో తీశాడు. నేపాల్, లుక్లా, కార్గిల్ వంటి లొకేషన్స్‌లో షూటింగ్ జరిగింది. నటీనటులు అక్కడికి వెళ్లి మరీ నటించారు. కాబట్టి ఈ సినిమా ప్రేక్షకులు అంచనాలు పెట్టుకునే యోగ్యంగా ఉంది.

ప్రేమలతా అగర్వాల్ అనే భారతీయురాలు ఎవరెస్ట్‌ను 59 ఏళ్ల వయసులో ఎక్కి రికార్డు స్థాపించింది. టిబెట్ మీదుగా ఎవరెస్ట్ ఎక్కాలనుకునేవారికి చైనా అధికారులు 60 గరిష్ఠ వయసు పరిమితిగా పెట్టారు. నేపాల్ మీదుగా ఎక్కాలనుకునే వారికి కనీస వయసు 16 ఉండాలి కాని గరిష్ఠ వయసు పరిమితి పెట్టలేదు. బహుశా దర్శకుడు ఈ పాయింట్‌ను ఉపయోగించుకుని ఉండవచ్చు.

సూరజ్ మానవ ఉద్వేగాలు తెర మీద పండించడంలో మాయావి.

ఆ ఉద్వేగాలు ఈ సినిమాలో అత్యున్నత శిఖరాలకు చేరుకుంటాయని ఆశిద్దాం.


హెల్త్

బెలూన్ మింగండి... బరువు తగ్గండి!!

బరువు తగ్గడానికి అనేక మార్గాలున్నాయి. ఓ మోస్తరు బరువైతే రకరకాల వ్యాయామాలు చేయడం, అన్ని పోషకాలు అందేలా జాగ్రత్త పడుతూనే మంచి నియంత్రణతో సమతులాహారం తీసుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవచ్చు. అదే ఒకవేళ తమ ఊబకాయం అకస్మాత్తుగా ప్రాణాపాయం వంటి ప్రమాదం తెచ్చిపెట్టేంత ఎక్కువగా (మార్బిడ్ ఒబేసిటీ) ఉంటే... అలాంటి పరిస్థితుల్లో బేరియాట్రిక్ శస్త్రచికిత్స వంటివి అందుబాటులో ఉన్నాయి. అయితే అందులో సంచిలా ఉండే పొట్టను కాస్తా... పేగు స్థాయికి కోసేయడం చేస్తారు. ఇలాంటివి ఇష్టపడని వారికోసం ఇప్పుడు ఓ క్యాప్సూల్‌ను మింగించి, అది పొట్టలోకి వెళ్లాక బెలూన్‌లా ఉబ్బేలా చేయడం ద్వారా అన్నవాహికలోని ఖాళీ స్థలాన్ని తగ్గించి, తద్వారా ఆహారం తక్కువగా తీసుకునేలా చేస్తూ, బరువు తగ్గించే పద్ధతి అందుబాటులోకి వచ్చింది. దీన్నే "స్వాలోవబుల్ గ్యాస్ట్రిక్ బెలూన్" అంటారు. దాని గురించి సమగ్రంగా తెలిపే కథనమిది.

ఆహార నిబంధనలు

• కడుపు నిండుగా ఉన్నందున... ఆకలి పెద్దగా వేయనందున ఆరోగ్యకరంగా తీసుకోవాల్సిన ఆహారపు అలవాట్ల వైపునకు హాయిగా మళ్లవచ్చు. ఆర్నెల్ల పాటు ఒక రకమైన ఆహారపు అలవాట్లు అవలంబించినందువల్ల ఆ దిశగా మళ్లడం చాలా తేలిక.



గ్యాస్ట్రిక్ బెలూన్‌ను కడుపులోకి పంపడం ద్వారా బరువు తగ్గించవచ్చని దాదాపు 40 ఏళ్ల కిందటే కనుగొన్నారు. ఎండోస్కోప్ సహాయంతో దాన్ని పంపుతుండటం వల్ల అప్పట్లో దాన్ని 'ఎండోస్కోపిక్ బెలూన్' అని పిలిచారు. దానికి మత్తు ఇవ్వాల్సి వచ్చేది. ఆ తర్వాత 'ఎండోస్కోపీ' పరికరం సహాయం లేకుండా, మత్తు (అనస్థీషియా) ఇవ్వకుండానే కడుపులోకి బెలూన్ పంపే సాంకేతికతను వైద్య శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు.

బీఎమ్‌ఐ పట్టిక

స్థూలకాయ స్థాయి	భారతీయుల బీఎమ్‌ఐ
సాధారణ బరువు	18.50-22.99
స్వల్ప ఊబకాయం	23.00-24.99
ఓ మోస్తరు ఊబకాయం	25.00-29.99
అధిక ఊబకాయం	30 - 34.99
వ్యాధిగ్రస్త ఊబకాయం	35 - 39.00
సూపర్ ఊబకాయం	40 - 44.99
సూపర్ సూపర్ ఊబకాయం	45 - ఆ పైన

అనర్థాలూ, ఆరోగ్య ప్రమాదాల్ని తెచ్చిపెట్టే ఊబకాయం... దాన్ని కొలిచే పద్ధతి

ఎవరైనా సరే... కాస్త బొద్దుగా ఉంటే పర్వాలేదు. కానీ... అతిగా లావు పెరిగితే ఆరోగ్యానికి సంబంధించి ఎన్నో అనర్థాలొస్తాయి. కొన్నిసార్లు అకస్మాత్తుగా ప్రాణాపాయాన్నీ తెచ్చిపెట్టవచ్చు. ఓ వ్యక్తి బాడీ–మాస్ ఇండెక్స్ (బీఎమ్‌ఐ) ప్రమాదకరమైన స్థాయికి చేరినప్పుడు ఇలా జరిగే అవకాశం ఉంది.

బీఎమ్‌ఐ అంటే...?

ఒక వ్యక్తి తాలూకు ఊబకాయం ఎంత అనేది 'బాడీ మాస్ ఇండెక్స్' (బీఎమ్‌ఐ) సూచిక ద్వారా నిర్ణయిస్తారు. ఊబకాయం ప్రమాదకరమా, కాదా అనేది బీఎమ్‌ఐను బట్టి నిర్ణయిస్తారు. దీన్ని కొలవడానికి... ఒక వ్యక్తి బరువును కిలోగ్రాములలో తీసుకుంటారు. ఆ విలువను అతడి ఎత్తు స్క్వేర్‌తో భాగిస్తారు. స్క్వేర్ అంటే ఒక సంఖ్యను మళ్లీ అదే సంఖ్యతో గుణించడం. ఈ ఎత్తు విలువను మీటర్లలో తీసుకుంటారు. ఉదాహరణకు ఒక వ్యక్తి బరువు 100 కిలోలు. అతడి ఎత్తు 1.7 మీటర్లు. అప్పుడు అతడి బీఎమ్‌ఐ విలువ ఎంత అంటే...
100 / 1.7 ఇంటూ 1.7 = 34.60 కి.గ్రా./మీ. స్క్వేర్. ఈ విలువను బీఎమ్‌ఐ పట్టికతో సరిపోల్చుకుంటే ఆ వ్యక్తి ఊబకాయం ఏ స్థాయిలో ఉందో తెలుస్తుంది.

భారతీయులలో స్థూల కాయం...

విదేశీయుల బీఎమ్‌ఐల విలువలు వేరేగా ఉంటాయి. కానీ భారతీయుల విలువల ప్రకారం బీఎమ్‌ఐ విలువ 25 – లోపు ఉంటే స్వల్పమైన ఊబకాయంగా చెప్పవచ్చు. 25 నుంచి 29.99 వరకు ఓ మోస్తరు ఊబకాయం ఉన్నట్టుగా పరిగణించాలి. 30 పైన ఊబకాయం ఉంటే దాన్ని అధిక ఊబకాయంగానూ, 35కు మించి ఉంటే వ్యాధిగ్రస్త ఊబకాయంగానూ, ప్రమాదకరమైనదిగానూ చెప్పవచ్చు. ఇంకా ఎక్కువ ఉంటే ప్రాణాలకు ముప్పు తెచ్చిపెట్టవచ్చు.

అధిక ఊబకాయం ఉన్న వారు ప్రయత్నపూర్వకంగా వ్యాయామాలతో తగ్గవచ్చు. కానీ అధిక ఊబకాయం మొదలుకొని, సూపర్ సూపర్ ఊబకాయం వరకు వ్యాయామాలు, ఆహారనియమాలతో తగ్గించడం తేలిగ్గా సాధ్యపడదు. అందుకే వారికి బేరియాట్రిక్ శస్త్రచికిత్సల వంటివి అవసరం పడవచ్చు. కానీ అందులో కడుపును పూర్తిగా కోసి, దాన్ని ఓ పేగు స్థాయికి తగ్గించడాన్ని చాలామంది ఒప్పుకోకపోవచ్చు. అలాంటివారి కోసమే ఆవిర్భవించిన ప్రక్రియ ఈ 'గ్యాస్ట్రిక్ బెలూన్'.

గ్యాస్ట్రిక్ బెలూన్ ప్రయోజనాలు

• బాగా అభివృద్ధి చెందిన సాంతికతతో తయారైన ఈ పాలీయూరీథేన్ బెలూన్లు చాలా మృదువుగానూ, ఉపరితలం నునుపుగానూ ఉంటాయి. కాబట్టి కడుపులోని కండరాలు గాయపడటం వంటి అనర్థాలు ఉండవు. • కడుపులో ప్రసరించే ఆమ్లాన్ని (యాసిడ్‌ను) ఇది బాగా తట్టుకుంటుంది. • దీని సహాయంతో మొత్తం దేహపు బరువులో 15 – 25 శాతం వరకు తగ్గుతుంది. • దీన్ని ఉపయోగించిన దాదాపు 95 శాతం మంది, తొలగించాక కూడా దాదాపు ఏడాది పాటు అదే దేహపు బరువుతో కొనసాగుతారు. • దేహపు బరువులో కనీసం 5 శాతం తగ్గినా డయాబెటిస్, గుండెజబ్బులు, ఇతరత్రా అనర్థాలు గణనీయంగా తగ్గుతున్నందున ఇది ఉపయోగకరమనే చెప్పవచ్చు.

ప్రతికూలతలు

• అమర్చిన కొత్తలో కడుపులో ఏదో నిండుగా బెలూన్‌లా ఉన్నట్లు అనిపించవచ్చు. కానీ త్వరలోనే దానికి అలవాటు పడిపోతారు. • కేవలం దేహం బరువులో 15 – 25 శాతం మాత్రమే తగ్గుతుంది. కాబట్టి మరీ ఆరోగ్యానికి అనర్థం కలిగించేంత బరువు, ప్రాణాపాయం కలిగించేంత బరువు ఉంటే బేరియాట్రిక్ చేయించాల్సి రావచ్చు. స్వల్పం నుంచి ఓ మోస్తరు బరువు వారికి, ఆపరేషన్ చేయించుకోడానికి వెనకాడేవారికి గ్యాస్ట్రిక్ బెలూన్ ఓ మార్గం.

ఎలా పని చేస్తుందంటే...?

శస్త్రచికిత్స అవసరం లేని (నాన్ – ఇన్వేజివ్) పద్ధతిలో కడుపులోకి వెళ్లిన బెలూన్ కారణంగా కడుపు నిండినట్లుగా ఉంటుంది. కడుపులోని ఖాళీ ప్రదేశంలో బెలూన్ ఉండటమూ, ఆహారం పట్టడానికి తక్కువ ఖాళీ ప్రదేశం ఉండటంతో కొద్దిగా తినగానే కడుపు నిండిపోయి ఆకలి తీరినట్లు అనిపిస్తుంది. కానీ ఆహారం కొద్దిగానే వెళ్లడంతో, కొద్దిసేపటికే ఆకలైనా... రోజుమొత్తంలో తినే అన్నం ఒక పూట తినే పరిమాణం కంటే తక్కువే ఉండటంతో... కేవలం దేహానికీ, దేహపు జీవక్రియలకీ అవసరమైన మేరకే తింటారు. ఫలితంగా ఎలాంటి శస్త్రచికిత్స లేకుండానే శరీరపు అదనపు బరువు తగ్గిపోతుంది.


ఎలా అమర్చుతారంటే...

• తొలుత క్యాప్సూల్‌లా ఉండే ఉబ్బని బెలూన్‌ను ఊబకాయం ఉన్న వ్యక్తి చేత మింగిస్తారు. • ఆ క్యాప్సూల్ కడుపులోపలికి వెళ్లాక అది సరైన స్థానంలో ఉందా అని నిర్ధారణ చేసుకునేందుకు ఎక్స్–రే తో పరీక్షిస్తారు. • అది సరైన స్థానంలోనే ఉందని నిర్ధారణ చేసుకున్న తర్వాత, దానికి అతుక్కుని ఉన్న సన్నటి ట్యూబ్ ద్వారా నీటిని పంపి బెలూన్‌ను ఉబ్బేలా చేస్తారు. • బెలూన్ ఉబ్బగానే... దానికి అతుక్కుని ఉన్న ట్యూబ్‌ను కడుపు నుంచి, అటుపైన గొంతు నుంచి బయటకు వచ్చేలా మెల్లగా లాగేస్తారు. • ఈ మొత్తం ప్రక్రియ ముగియడానికి 20 నిమిషాలు చాలు. అటు తర్వాత ఇంటికి వెళ్లవచ్చు. • ఈ బెలూన్ కడుపులో 4 – 6 నెలల పాటు ఉంటుంది. ఆ తర్వాత అది క్రమంగా సన్నబారి స్వాభావికంగానే జారిపోతుంది. అంతేతప్ప దానిని తొలగించడానికి ప్రయాస పడాల్సిన అవసరంగానీ లేదా శస్త్రచికిత్సతో తొలగించాల్సిన అవసరంగానీ ఉండవు.



డాక్టర్ వేణుగోపాల్ పారీక్
జీఐ ల్యాపరోస్కోపిక్ & బేరియాట్రిక్ సర్జన్

పురుషులలో క్యాన్సర్లు



యువతలో అమ్మాయిలతో పోలిస్తే అబ్బాయిలలో స్నేహితులు, సరదాలు, ఎక్కువ. ఈ క్రమంలో సరదగా, టైమ్‌పాస్‌గా మొదలయ్యే స్మోకింగ్, గుట్కా, ఆల్కహాల్ వంటి దురలవాట్లు, బయటతిండి తినడం కూడా వాళ్లలోనే ఎక్కువ. బయటి ఆహారం అందంగా కనిపించడానికి వాటిల్లో నూనెలు, ఉప్పుకారాలు ఎక్కువగా వాడటమే కాకుండా కొన్ని ఆర్టిఫిషియల్ ఫుడ్ కలర్స్, కెమికల్స్, వాడిన నూనెలే మళ్లీ మళ్లీ వాడుతుంటారు. ఇవి క్యాన్సర్ కారకాలు కావచ్చు.

దురలవాట్లు, బయటి తిండి ఎక్కువగా తీసుకోవడం, వృత్తిపరమైన కారణాలు, ఎక్కువగా మానసిక ఒత్తిడికి గురవడం, వాతావరణ కాలుష్యానికి గురవ్వడం, నైట్‌డ్యూటీలు, ఏసీ రూముల్లో నిద్రలేకుండా పనిచేయడం, శారీరక శ్రమ చాలా తక్కువగా ఉండటం ఇలా కారణాలు ఏవైతేనేం... మొత్తంగా చూస్తే పురుషులు స్త్రీలకంటే క్యాన్సర్‌కు ఎక్కువగా గురవుతారని మనం గమనించగలం. పునరుత్పత్తి వ్యవస్థకు సంబంధించిన క్యాన్సర్స్ తప్పితే ఇంక ఏవి తీసుకున్నా స్త్రీలకంటే పురుషుల్లోనే ఎక్కువ.

కారణాలు...

ఉప్పు కారాలు, పచ్చళ్లు, మసాలాలు ఎక్కువగా తీసుకోవడం, ఇంకా దురలవాట్లు ఉండటం వంటి అంశాలు పొట్టకు సంబంధించిన క్యాన్సర్‌కు గురిచేస్తుంటాయి. అందుకే భారతదేశంలోని పురుషులు జీర్ణవ్యవస్థకు సంబంధించిన క్యాన్సర్ల బారిన పడటం ఎక్కువ అని గణాంకాలు తెలియజేస్తున్నాయి. మన దేశంలోని పురుషులు నోరు, అన్నవాహిక, ఊపిరితిత్తులు, పొట్ట, కోలన్ క్యాన్సర్లకు గురవడం చాలా ఎక్కువగా గమనిస్తుంటాం. అలవాట్లు, జీవనశైలి, ఆహారం ఆరోగ్యకరంగా లేకపోవడంతో పాటు పురుషుల్లో వారి వృత్తిపరమైన కారణాలూ ఉంటాయి. ఆస్బెస్టాస్ కంపెనీలో పనిచేసేవారు, అల్యూమినియమ్ కంపెనీల్లో పనిచేసేవారు, ఆల్కహాలిక్ బేవరేజెస్, పొగాకు ఉత్పత్తుల కంపెనీ, రేడియమ్ ఉత్పత్తులు, రేడియో న్యూక్లైడ్, చెక్కపొడి, గామారేడియేషన్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పనిచేసేవారికి ఊపిరితిత్తులు – హెడ్ అండ్ నెక్ క్యాన్సర్స్... ఇతర వృత్తుల వారి కంటే ఎక్కువగా వచ్చే ముప్పు ఉంటుంది. ఎండకు ఎక్కువగా తిరగడం లేదా ఎండ అస్సలు తగలకుండా ఏసీ రూముల్లో అలా గంటల తరబడి కూర్చుని పనిచేయడం, నైట్‌డ్యూటీలు, పెస్టిసైడ్స్, కెమికల్స్‌కు మగవారే ఎక్కువగా గురవుతారు కాబట్టి వారికి క్యాన్సర్ ముప్పు పొంచి ఉంటుంది. సాధారణంగా పురుషులు... అమ్మ లేదా భార్య ఏవి పెడితే అవి తింటూ ఉంటారు. వారు దగ్గరగా లేనప్పుడు లేదా బయటకు వెళ్లినప్పుడు తేలికగా దొరికే జంక్‌ఫుడ్‌ను ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. ఫలితంగా ఊబకాయం ముప్పు కూడా ఉంటుంది. ఇది క్యాన్సర్ ముప్పును పెంచుతుంది.

నిర్ధారణ పరీక్షలు...

పురుషుల్లో వయసు పైబడ్డాక సాధారణంగా ప్రోస్టేట్ క్యాన్సర్ ముప్పు కూడా ఉంటుంది. ప్రోస్టేట్ క్యాన్సర్‌ను ముందుగానే తెలుసుకోడానికి పీఎస్ఏ (ప్రోస్టేట్ స్పెసిఫిక్ యాంటీజెన్) అనే రక్తపరీక్షను 50 ఏళ్లు పైబడ్డాక చేయించుకోవడం మంచిది. ఎందుకంటే ప్రోస్టేట్ క్యాన్సర్ లక్షణాలు... వీర్యంలో, అలాగే మూత్రంలో రక్తం కనిపించడం, నడుము, తుంటి, పక్కటెముకల నొప్పులు, మూత్రసంబంధ సమస్యల వంటి లక్షణాలతో కనిపించేసరికి... దశ ముదిరిపోయి ఎముకలకు కూడా పాకే ప్రమాదం ఉంటుంది. కాబట్టి పీఎస్ఏ పరీక్షలో యాంటీజెన్ పెరగడాన్ని గమనిస్తే ఇతర పరీక్షలు, డిజిటల్ రెక్టల్ ఎగ్జామినేషన్ (డీఆర్ఈ), ప్రోస్టేట్ బయాప్సీతో పాటు అవసరమైతే అల్ట్రాసౌండ్, బోన్‌స్కాన్, సీటీ స్కాన్, ఎమ్మారై, బయాప్సీ వంటి పరీక్షలు చేస్తారు.

యాభై ఏళ్లు పైబడిన పురుషుల్లో లక్షణాలు ఉన్నా లేకున్నా పీఎస్ఏ, డీఆర్ఈ పరీక్షలు చేయించుకుని డాక్టర్ సలహా మేరకు ఎంతకాలం తర్వాత మళ్లీ పరీక్షలు చేయించుకుంటే మంచిదో తెలుసుకోవాలి. పీఎస్ఏ పరీక్షల్లో మార్పులు ఎలా ఉంటున్నాయి, ఇంకా ఎలాంటి లక్షణాలు కనిపించినప్పుడు ఎలాంటి పరీక్షలు చేయించుకోవాలనే విషయాల మీద అవగాహన పెంపొందించుకోవడం తప్పనిసరి.

పురుషుల్లో ఈ కింది లక్షణాలను నిర్లక్ష్యం చేయడం తగదు.

1. తగ్గని దగ్గు; ఆ దగ్గుతో పాటు రక్తం పడటం. 2. ఆకలి తగ్గడం, బరువు తగ్గడం 3. అంతుపట్టని జ్వరం, స్పష్టమైన కారణం లేకుండా ఆకస్మికంగా బరువు తగ్గడం 4. మూత్రం ఆగి ఆగి రావడం, రక్తం కనిపించడం 5. మలవిసర్జనలో రక్తస్రావం 6. తీవ్రమైన అజీర్తి 7. గొంతునొప్పి, ఘనపదార్థాలు తీసుకోలేకపోవడం 8. నోటిలో మానని పుండ్లు 9. ఎముకల్లో నొప్పులు.

పై లక్షణాలను ఇన్ఫెక్షన్స్ అనీ, పైల్స్ అనీ, రోగ నిరోధక శక్తి తగ్గిందనీ, స్మోకింగ్ వల్ల కొద్దిగా దగ్గు వస్తూ ఉండటం మామూలేనంటూ నిర్లక్ష్యం చేయడం జరుగుతుంటుంది. కానీ వయసు కాస్త పైబడి, దురలవాట్లు ఉండి, లక్షణాలు కనిపిస్తే మరింత జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది. పురుషుల్లో ఎక్కువగా కనిపించే నోరు, అన్నవాహిక, ఊపిరితిత్తులు, పొట్ట, కోలన్, ప్రోస్టేట్ క్యాన్సర్లకు సంబంధించిన హెచ్చరికలు కావచ్చు. కాబట్టి ఆ మేరకు అవసరమైన పరీక్షలు చేయించుకోవడంతో పాటు ఆరోగ్యకరమైన జీవన శైలిని అనుసరిస్తూ, క్యాన్సర్లపై అవగాహన పెంపొందించుకోవడం చాలా ముఖ్యం.



డా. సీహెచ్. మోహన వంశీ
చీఫ్ సర్జికల్ ఆంకాలజిస్ట్,
ఒమెగా హాస్పిటల్స్, హైదరాబాద్
ఫోన్ నంబరు 9849022121



సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+4+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 15 | సంచిక: 212

SUNDAY Special | ఆదివారం 23-10-2022

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | DELHI | BANGALORE | CHENNAI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



ప్రపంచ కప్ 'ప్రతీకార' పోరు

టీ20 ప్రపంచకప్‌లో భారత్ తొలి మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌తో ఆదివారం తలపడనుంది. మెల్‌బోర్న్‌లో జరిగే ఈ మ్యాచ్‌లో గెలుపు కోసం ఇరు జట్లు సమరోత్సాహంతో ఉన్నాయి.

- వివరాలు 10లో



రిషి, బోరిస్.. నువ్వా, నేనా?

బ్రిటన్ ప్రధాని రేసు ఆసక్తికరంగా మారింది. రిషి సునాక్‌కు 100 మంది ఎంపీల మద్దతు లభించిందని ఆయన అనుచరులు చెప్పారు. మరోవైపు బోరిస్ కూడా తన ప్రయత్నాలను మొదలుపెట్టారు.

- వివరాలు 6లో



జిన్‌పింగ్ మూడో సారి!

చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ వరుసగా మూడోసారి పగ్గాలు చేపట్టేందుకు సర్వం సిద్ధమైంది. నేడు ప్రకటన వెలువడనుంది.

వివరాలు 6లో



మధ్యప్రదేశ్‌లో రోడ్డు ప్రమాదం

యూపీకి చెందిన బస్సు హైదరాబాద్ నుంచి వెళ్తుండగా మధ్యప్రదేశ్‌లో ఘోర ప్రమాదం జరగడంతో 15 మంది మృతి చెందారు.

వివరాలు 6లో



జార్ఖండ్‌లో టెకీపై దారుణం

జార్ఖండ్‌లోని చైబాసాలో బైక్‌పై వెళుతున్న ఓ యువతిని దుండగులు ఎత్తుకెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు.

వివరాలు 6లో



వాయుగుండంగా అల్పపీడనం

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా బలపడింది. ఆదివారానికి తీవ్ర వాయుగుండంగా మారనుంది.

వివరాలు 3లో

- అమరావతి అసైన్డ్ అక్రమాలు

పచ్చ గద్దల కొత్త చిట్టా



భూ సమీకరణకు అవతల వేలాది ఎకరాలు కొనుగోలు

- ఆ భూముల్లో రియల్ ఎస్టేట్ కోసమే మూడు రాజధానులపై విషం
- చంద్రబాబు హయాంలో బెదిరించి బడుగుల భూములు కాజేసిన వైనం
- కారుచౌకగా సొంతం.. ప్రభుత్వ స్థలాలూ హస్తగతం
- హక్కుదారులొకరు.. ఒప్పందం మరొకరు..
- రెవెన్యూ రికార్డులకు విరుద్ధంగా సీఆర్‌డీఏ రికార్డులు.. రూ.4 వేల కోట్ల విలువైన 964.88 ఎకరాలు అన్యాక్రాంతం
- ఇది రాజధాని ముసుగులో చంద్రబాబు బృందం భూ దోపిడీ

వడ్డాది శ్రీనివాస్

ఊరందరిదీ ఒక దారైతే, ఉలిపికట్టెది మరోదారన్న సామెత చంద్రబాబుకు, ఆయన పచ్చ గ్యాంగ్‌కు అతికినట్లు సరిపోతుంది. ఏమీ లేని అమరావతి మాత్రమే ఏకైక రాజధానిగా ఉండాలని వారు మాత్రమే డిమాండ్ చేస్తుండగా.. యావత్ రాష్ట్ర ప్రజలంతా అన్ని ప్రాంతాల అభివృద్ధిని కాంక్షిస్తూ మూడు రాజధానులకు జై కొడుతున్నారు. న్యాయమైన వీరందరి ఘోషను ఏమాత్రం వినిపించుకోని బాబు అండ్ కో ఎందుకు ఇంతగా ఒక్క అమరావతి కోసమే పట్టుపట్టిందంటే వాస్తవాలు విస్తుగొలుపుతున్నాయి. భూ సమీకరణకు అవతల కారుచౌకగా కొట్టేసిన భూములను కాపాడుకునేందుకే ఈ తాపత్రయమని స్పష్టమవుతోంది. ఆ భూములను బంగారు బాతుగా మార్చుకునే అవకాశం చేజారిపోతోందన్న భయం వారిని బెంబేలెత్తిస్తోంది. ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అసైన్డ్ భూములను ఎల్లో గ్యాంగ్ కాజేసే నాటికే ఆ ప్రాంతంలో ఎకరం రూ.కోటి పలుకుతోంది. ప్రభుత్వం లాక్కుంటే ఏమీ ఇవ్వదనే ఆందోళనతో అసైన్డ్ రైతులు తమ భూములను చంద్రబాబు బినామీలకు విక్రయించారు. ఆ తర్వాత వాటిని టీడీపీ నేతలే ఇచ్చినట్లు సీఆర్‌డీఏ రికార్డుల్లో నమోదైంది. ప్రభుత్వ పోరంబోకు భూములను కూడా టీడీపీ నేతలే భూ సమీకరణ కింద ఇచ్చినట్లు రికార్డుల్లో పొందుపరిచారు. ఈ కుట్ర అంతా 2014 జూన్ నుంచి

మిగతా 2వ పేజీలో ▶

నకిలీ రైతుల యాత్ర గుట్టు రట్టు

- అమరావతి పాదయాత్రకు బ్రేక్..
- హైకోర్టు ఉత్తర్వులు అమలు చేసిన పోలీసులు
- ఐడీ కార్డులు చూపించలేకపోయిన యాత్రికులు
- తాత్కాలికంగా పాదయాత్ర వాయిదా వేస్తున్నామని వెల్లడి

2లో

పల్నాడు జిల్లా క్రోసూరు గ్రామంలో ఏర్పాటు చేసిన టెస్టింగ్ ల్యాబ్



మూగ జీవులకు సత్వర సాంత్వన

పశు పోషకులకు అక్కరకొస్తున్న 'వైఎస్సార్ వెటర్నరీ ల్యాబ్స్'

- నియోజకవర్గ స్థాయిలో 154.. జిల్లా స్థాయిలో 10
- జిల్లా, రాష్ట్ర, రీజనల్ ల్యాబ్స్‌తో పాటు 60 ల్యాబ్స్‌లో సేవలు మొదలు
- ల్యాబ్‌లలో పరీక్షించి తక్షణమే వ్యాధుల నిర్ధారణ.. మెరుగైన వైద్యసేవలు

7లో



శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సోత్ మోపూరుకు చెందిన ఇతని పేరు కె.చంద్రశేఖర్. గొర్రెల్ని పెంచుకుంటూ జీవనోపాధి పొందుతున్నాడు. వాటిలో 26 గొర్రెలు 3 రోజుల నుంచి పారుతుండటంతో.. నమూనాను వైఎస్సార్ వెటర్నరీ ల్యాబ్‌కు తీసుకెళ్లి పరీక్ష చేయించాడు. క్షణంలోనే ల్యాబ్ రిపోర్టు ఇచ్చారు. దానిని వైద్యులకు చూపించి వారి సిఫార్సుతో మందులు వాడాడు. 24 గంటలు తిరక్కుండానే 26 గొర్రెలు కోలుకున్నాయి. గతంలో ల్యాబ్ రిపోర్టుకు వారం, పది రోజులు.. కొన్నిసార్లు నెలల సమయం పట్టేది. ఈలోగా వ్యాధి తీవ్రత పెరిగి మూగ జీవాలు మృత్యువాత పడేవి. దీనివల్ల పశు పోషకుల ఆర్థిక పరిస్థితి తల్లకిందులయ్యేది. ఇప్పుడా పరిస్థితి మారిపోయింది. దేశంలో ఎక్కడా లేనివిధంగా నియోజకవర్గ స్థాయిలో అందుబాటులోకి వచ్చిన 'వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ వెటర్నరీ ల్యాబ్స్'తో క్షణాల్లో వ్యాధి నిర్ధారణ చేసి.. రోగగ్రస్త పశువులకు సత్వర వైద్య సేవలు అందిస్తున్నారు. తద్వారా లక్షలాది మంది పశు పోషకులకు మేలు కలుగుతోంది.



ఇస్రో దీపావళి ధమాకా

ఏపీలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్‌లోని రెండో ప్రయోగ వేదిక నుంచి నింగిలోకి దూసుకెళ్లిన లాంచ్ వెహికల్ ఎం3–ఎం2 రాకెట్ విజయవంతంగా 36 ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టడంతో ఇస్రో ఒక చరిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టింది. ఈ రకం రాకెట్‌ను వాణిజ్య ప్రయోగాలకు వాడటం ఇదే తొలిసారి. మొదటి యత్నంలోనే ఇస్రో 'గఘన' విజయం సొంతం చేసుకుంది.

- వివరాలు 6లో ▸

చట్ట ప్రకారమే సీఐడీ దర్యాప్తు

- సెక్షన్ 41ఎ పై దుష్ప్రచారం చేస్తున్నారు..
- ఎక్కడా ఉల్లంఘనలు లేవు
- నేరస్తులకు భయపడే పిరికివాళ్లు సీఐడీలో లేరు.. దురుద్దేశంతోనే ఈనాడు అవాస్తవ కథనాలు

- వివరాలు 7లో ▸



మూడు పెళ్లిళ్ల వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

భరణం ఇస్తే భార్యను వదిలించుకోవచ్చా? ఎన్ని పెళ్లిళ్లయినా చేసుకోవచ్చా?

- మహిళాలోకానికి పవన్ వెంటనే క్షమాపణ చెప్పాలి
- జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కు మహిళా కమిషన్ నోటీసులు

2లో

అల్లూరి జిల్లాలో అమ్మాయిలే ఎక్కువ



- ఆడ పిల్లల జననాల్లో అల్లూరి సీతారామరాజు జిల్లాదే అగ్రస్థానం. ఆగస్టు వరకు జననాలను పరిశీలిస్తే ఈ జిల్లాలో మగ పిల్లలకన్నా ఆడపిల్లలే ఎక్కువగా ఉన్నారు. వెయ్యి మంది మగపిల్లలకు 1001 మంది ఆడపిల్లలున్నారు. అలాగే ఈ జిల్లాలో నూరు శాతం సాధారణ కాన్పులే జరిగాయని హెల్త్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ నివేదిక వెల్లడించింది.

- వివరాలు 11లో ▸

జల నిధిలోనూ సౌర కాంతులు



- ఇప్పటివరకు ఖాళీ స్థలాలు, ఇళ్లు, భవనాలపై మాత్రమే సోలార్ ప్లాంట్లు ఏర్పాటయ్యేవి. ఇప్పుడు కాలువలు, సరస్సులు, భారీ జలాశయాల వంటి నీటి వనరులపై కూడా తేలియాడే సోలార్ (ఫ్లోటింగ్ సోలార్ పవర్) ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారు. దీనివల్ల ఖర్చు భారీగా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు.

- వివరాలు 11లో ▸

క్లుప్తంగా

కేంద్ర మంత్రి అమిత్ షాకు సీఎం జగన్ పుట్టిన రోజు శుభాకాంక్షలు

సాక్షి,అమరావతి : కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పుట్టిన రోజు సందర్భంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. భగవంతుడు ఆయనకు మంచి ఆరోగ్యంతో పాటు దీర్ఘాయుష్షును ప్రసాదించాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. ఆ మేరకు శనివారం ట్వీట్ చేశారు.

27న నేలటూరుకు సీఎం జగన్

ఏపీ జెన్‌కో ప్రాజెక్టు మూడో యూనిట్‌ను జాతికి అంకితం చేయనున్న సీఎం



సభాస్థలిని పరిశీలిస్తున్న మంత్రి కాకాణి, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, తదితరులు

ముత్తుకూరు (శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా) : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 27వ తేదీన ముత్తుకూరు మండలంలోని, నేలటూరుకు వస్తున్న సందర్భంగా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్టు రాష్ట్ర వ్యవసాయ-సహకార శాఖ మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి చెప్పారు. ఏపీజెన్‌కో ప్రాజెక్టు మూడో యూనిట్(800 మెగావాట్లు)ను జాతికి అంకితం చేస్తారని ఆయన తెలిపారు. సీఎం పర్యటనకు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను శనివారం సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ తలశిల రఘురాం, జిల్లా ఎస్పీ విజయరావు, జెన్‌కో డైరెక్టర్ చంద్రశేఖర్‌రాజుతో కలసి మంత్రి కాకాణి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మూడో యూనిట్‌ను ప్రారంభించడంతో పాటు నాన్ ఫిషర్‌మేన్ ప్యాకేజీని సీఎం లాంఛనంగా ప్రారంభిస్తారని, అలాగే నేలటూరు తీర ప్రాంతంలో తలపెట్టిన మినీ ఫిషింగ్ హార్బర్‌కు శంకుస్థాపన చేస్తారని చెప్పారు. జెన్‌కో ప్రాజెక్టులో సీఎం ఆవిష్కరించే పైలాన్, మూడో యూనిట్ కంట్రోల్ చాంబర్లను, హెలిప్యాడ్, బహిరంగ సభ వేదిక ప్రాంతాలను వారు పరిశీలించారు.

వికేంద్రీకరణకు మద్దతుగా తిరుమలకు పాదయాత్ర



శ్రీవారిమెట్టు వద్ద వైఎస్ జగన్ సేవాదళ్ బృందానికి మద్దతు తెలుపుతున్న నేతలు

చంద్రగిరి: వికేంద్రీకరణకు మద్దతుగా వైఎస్ జగన్ సేవాదళ్ ఆధ్వర్యంలో శనివారం చిత్తూరు నుంచి తిరుమలకు పాదయాత్ర చేపట్టారు. ప్రభుత్వం నిర్ణయించిన వికేంద్రీకరణకు మద్దతుగా పలువురు నాయకులు, యువకులు ఈ పాదయాత్ర చేస్తున్నారు. చిత్తూరు నుంచి పాదయాత్రగా బయలుదేరి పూతలపట్టు, నేండ్రగుంట, చంద్రగిరి మీదుగా సాయంత్రానికి తిరుమల శ్రీవారి మెట్టు వద్దకు చేరుకున్నారు. వైఎస్ జగన్ సేవాదళ్ రాష్ట్ర విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు గణేష్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్ సుబ్రహ్మణ్యంరెడ్డి తదితరులు శ్రీవారి మెట్టు మార్గం వద్ద వారికి మద్దతు తెలిపారు. సుబ్రహ్మణ్యం రెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ నిర్ణయం ప్రకారం వికేంద్రీకరణ మన రాష్ట్రానికి చాలా అవసరమని, మూడు ప్రాంతాలు అభివృద్ధి చెందితే అందరికీ మేలు కలుగుతుందన్నారు. అన్ని ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని, విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

ఐఎఫ్‌ఎఫ్‌ఐకు నాలుగు తెలుగు సినిమాలు ఎంపిక

- 53వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియాకు ఎంపికైన ఆర్‌ఆర్‌ఆర్, అఖండ, సినిమా బండి, ఖుదీరాం బోస్
- నవంబర్ 20 నుంచి గోవాలో జరగనున్న ఇండియన్ పనోరమ
- కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ వెల్లడి

సాక్షి, న్యూఢిల్లీ: ప్రతి ఏడాది గోవాలో జరిగే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా(ఐఎఫ్‌ఎఫ్‌ఐ)లో ప్రదర్శించేందుకు ఈ ఏడాది నాలుగు తెలుగు సినిమాలు ఎంపికయ్యాయి. ఫీచర్ ఫిల్మ్ మెయిన్ స్ట్రీమ్ కేటగిరీలో ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వం వహించిన ఆర్‌ఆర్‌ఆర్, బోయపాటి శ్రీనివాస్ దర్శకత్వం వహించిన అఖండలతో పాటు హిందీ సినిమా కశ్మీర్‌ఫైల్స్ ఎంపికయ్యాయి. కాగా, తెలుగు నుంచి కె.ప్రవీణ్ దర్శకత్వం వహించిన సినిమా బండి, విద్యాసాగర్ రాజు దర్శకత్వం వహించిన ఖుదీరాం బోస్ సినిమాలు సైతం ఫీచర్ ఫిల్మ్ కేటగిరీలో ఎంపికైనట్టు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ శనివారం వెల్లడించింది. గోవాలో నవంబర్ 20 నుంచి 28 వరకు జరిగే 53వ ఐఎఫ్ఎఫ్ఐలో ప్రదర్శించేందుకు అర్హత పొందిన 354 భారతీయ సినిమాల నుంచి మొత్తం 25 ఫీచర్ ఫిల్మ్‌లు, 242 భారతీయ నాన్-ఫీచర్ ఫిల్మ్‌ల నుంచి కేవలం 20 సినిమాలనే జ్యూరీ ప్యానెల్‌లు ఎంపిక చేశాయి.

నకిలీ రైతుల యాత్ర గుట్టు రట్టు

- అమరావతి పాదయాత్రకు బ్రేక్ • హైకోర్టు ఉత్తర్వులు అమలు చేసిన పోలీసులు
- ఐడీ కార్డులు చూపించలేకపోయిన యాత్రికులు
- 600 మందికి గాను కనీసం 100 మంది రైతులు కూడా లేని వైనం
- తాత్కాలికంగా పాదయాత్ర వాయిదా వేస్తున్నామని వెల్లడి
- దీంతో అక్కడి నుంచి జారుకున్న టీడీపీ నేతలు
- నిజమైన రైతులెవ్వరూ ఇలా ప్రవర్తించరంటున్న జనం
- ఈ పాదయాత్రికుల తీరుపై మొదటి నుంచీ అనుమానం



హైకోర్టు ఉత్తర్వుల మేరకు ఐడీ కార్డులు చూపించాలని పాదయాత్రికులను అడుగుతున్న పోలీసులు

రామచంద్రపురం: అమరావతి రైతుల ముసుగులో చేస్తున్న పాదయాత్ర గుట్టు రట్టయ్యింది. హైకోర్టు ఉత్తర్వులను అమలు చేస్తున్న పోలీసులకు ఐడీ కార్డులు చూపించటంలో పాదయాత్ర చేస్తున్న వారు విఫలమయ్యారు. దీంతో చేసేది లేక యాత్రను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు నిర్వాహకులు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలో ప్రకటించారు. స్థానిక బైపాస్ రోడ్డులోని విజయ ఫంక్షన్ హాలులో బస చేసిన వారు శనివారం పాదయాత్రను ప్రారంభించేందుకు ఉదయం 9 గంటలకు గేటు బయటకు వచ్చారు. కోర్టు ఉత్తర్వుల ప్రకారం పాదయాత్రలో 600 మంది మాత్రమే పాల్గొనాలని, వారి ఐడీ కార్డులు చూపించాలని అమలాపురం, రామచంద్రపురం డీఎస్పీలు మాధవరెడ్డి, బాలచంద్రారెడ్డిల నేతృత్వంలో పోలీసులు కోరారు. అయితే పాదయాత్రలో పాల్గొంటున్న వారిలో కనీసం వంద మందికి కూడా ఐడీ కార్డులు లేవు. ఎవ్వరూ ఐడీ కార్డులు చూపలేదు. దీంతో గత్యంతరం లేక వారందరూ ఫంక్షన్ హాలులోనే ఉండిపోయారు. గుర్తింపు కార్డులు లేకుండా పాదయాత్రలో పాల్గొనేందుకు వీలు లేదని పోలీసులు స్పష్టం చేశారు. పాదయాత్ర చేస్తున్న వారికి సంఘీభావం తెలిపేందుకు టీడీపీ, జనసేన, ఇతర పార్టీల నేతలు అక్కడకు చేరుకోవటంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీనిపై ఏం చేయాలనే దానిపై పాదయాత్ర చేస్తున్న వారు టీడీపీ నాయకులతో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు మంతనాలు సాగించారు. చివరకు పాదయాత్రను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నామని, ఐడీ కార్డుల విషయంలో కోర్టును ఆశ్రయించి, తిరిగి ప్రారంభిస్తామని మీడియాకు చెప్పారు. ఇదిలా ఉండగా టీడీపీకి చెందిన మాజీ హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు సంఘీభావం పేరుతో అక్కడకు చేరుకుని, వైఎస్సార్‌సీపీ నాయకులు కుట్ర పన్ని పాదయాత్రను ఆపేయించారని ఆరోపించారు.

దొంగ రైతులు పలాయనం

హైకోర్టు ఆదేశాల మేరకు పోలీసులు.. పాదయాత్ర చేస్తున్న వారి ఐడీ కార్డులు చూపించాలని అడగ్గానే 600 మందికి గాను కనీసం 100 మంది కూడా చూపించలేదు. ఆ సమయంలో ఐడీ కార్డులు లేని వారు వెనుక వైపు నుంచి జారుకున్నారు. వీరి తీరుపై మొదటి నుంచీ అనుమానం వ్యక్తమవుతూనే ఉంది. గుడివాడలో, ఇతర ప్రాంతాల్లో వారి రెచ్చగొట్టే ప్రవర్తన వారిపై మరింతగా అనుమానం పెంచింది. నిజమైన రైతులెవ్వరూ ఇలా ప్రవర్తించరని, తొడలుకొడుతూ, మీసాలు తిప్పుతూ ఉద్రిక్తతలు పెంచాలని చూడరని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. శనివారం నాటి ఘటనతో ఆ యాత్రలో రైతులు లేరని, చంద్రబాబు అనుచరులు, టీడీపీ కార్యకర్తలే ఉన్నారని ఆధారాలతో స్పష్టమైంది. దీంతో ఏం మాట్లాడాలో తెలియక పచ్చ నేతల గొంతులో పచ్చి వెలక్కాయ పడినట్లయిందని ప్రజలు చెబుతున్నారు. చంద్రబాబు అండ్ గ్యాంగ్ తప్ప ప్రజలంతా వికేంద్రీకరణ వైపే మొగ్గు చూపుతుండగా, కేవలం వారి రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం మాత్రమే చంద్రబాబు రైతుల ముసుగులో పాదయాత్ర చేయిస్తున్నారనేది అందరికీ తెలిసి వచ్చింది.

మూడు పెళ్లిళ్ల వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

జనసేన అధ్యక్షుడు పవన్‌కు మహిళా కమిషన్ నోటీసులు

సాక్షి, అమరావతి: భరణం ఇచ్చి భార్యను వదిలించుకుని మూడు పెళ్లిళ్లు చేసుకోండని, స్టెప్నీ అని అత్యంత దారుణంగా మహిళలను అవమానించిన జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తీరుపై ఏపీ మహిళా కమిషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వెంటనే ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ శనివారం పవన్‌కు నోటీసులిచ్చారు. ఆ నోటీసులో ఏం ఉందంటే.. ఇటీవల మీరు మూడు పెళ్లిళ్లపై చేసిన వ్యాఖ్యలు సమాజంలో పెద్ద దుమారం రేపాయి. 'మీరూ మూడు పెళ్లిళ్లు చేసుకోండి.. విడాకులు ఇచ్చే మూడు పెళ్లిళ్లు చేసుకున్నా.. మొదటి భార్యకు రూ.5 కోట్లు ఇచ్చా, రెండో భార్యకు నా ఆస్తి రాసిచ్చా.. కోట్లాది రూపాయలు భరణంతో విడాకులిచ్చి మూడు పెళ్లిళ్లు చేసుకున్నాను.. చేతనైతే మీరూ చేసుకోండి.. ఒకర్ని పెళ్లి చేసుకుని మీకులాగా 30 మంది స్టెప్నీలతో తిరగడం లేదు.' అంటూ మాట్లాడారు. భరణం ఇస్తే భార్యను వదిలించుకోవచ్చు అన్నట్టుగా ఉన్న మీ మాటలతో మహిళా లోకం షాక్‌కు గురైంది. మీ మాటల్లోని తప్పును తెలుసుకుని మహిళాలోకానికి వెంటనే సంజాయిషీ ఇస్తారని రాష్ట్ర మహిళా కమిషన్ ఎదురుచూసింది. ఇన్ని రోజులైనా మీలో పశ్చాత్తాపం లేదు. మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినందుకు మీ నుంచి క్షమాపణల్లేవు. ఎవరి జీవితంలో అయినా మూడు పెళ్లిళ్లు చేసుకోవాల్సి వస్తే అది కచ్చితంగా వ్యతిరేకాంశమే. ఎవరి స్థాయిలో వారు భరణాలు ఇచ్చి భార్యలను వదిలించుకుంటూ పోతే.. ఏ మహిళ జీవితానికి భద్రత ఉంటుంది? ఒక సినిమా హీరోగా, ఒక పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా మూడు పెళ్లిళ్లపై మీ మాటల ప్రభావం సమాజంపై ఉంటుందని మీకు తెలియదా? మిమ్మల్ని అనుసరిస్తున్న యువత.. చేతనైతే మూడు పెళ్లిళ్లు చేసుకోవచ్చు అనే అభిప్రాయాన్ని తలకెత్తుకోరా? మీ ప్రసంగంలో మహిళలనుద్దేశించి స్టెప్నీ అనే పదాన్ని ఉపయోగించడం తీవ్ర ఆక్షేపణీయం. మహిళలను భోగ వస్తువుగా, అంగడి సరుకుగా భావించే వారు ఇలాంటి పదాలను ఉపయోగిస్తారు. మీ వ్యాఖ్యలపై ఇప్పటికే అనేక మంది మహిళలు మాకు ఫిర్యాదు చేశారు. మీ మాటలు అవమానకరంగా మహిళల భద్రతకు పెను ప్రమాదంగా మారతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే మహిళలకు క్షమాపణ చెప్పాలని, మీ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర మహిళా కమిషన్ నోటీసును జారీ చేస్తోంది.. అంటూ వాసిరెడ్డి పద్మ ఆ నోటీసులో పేర్కొన్నారు.

రైతుల ముసుగు తొలగింది

- పాదయాత్ర మధ్యలో ఆగిపోతుందని ముందే చెప్పాం
- మాణిక్యాంబ అమ్మవారు మా మొర ఆలకించారు
- వారి మోసం బట్టబయలయ్యేలా చేశారు
- 1,116 కొబ్బరి కాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నాం
- ఇక అమరావతి యాత్రకు శాశ్వత విరామమే
- రాష్ట్ర మంత్రులు వేణుగోపాలకృష్ణ, అంబటి రాంబాబు



ద్రాక్షారామం భీమేశ్వరస్వామి ఆలయం వద్ద కొబ్బరి కాయలు కొడుతున్న మంత్రి వేణు, మహిళలు

సాక్షి ప్రతినిధి, రాజమహేంద్రవరం/రామచంద్రాపురం : వైఎస్సార్‌సీపీ మొదటి నుంచీ చెబుతున్న విధంగానే అమరావతి రైతుల పేరుతో టీడీపీ చేస్తున్న పాదయాత్ర గుట్టు రట్టయ్యిందని రాష్ట్ర బీసీ సంక్షేమం, జల వనరుల శాఖ మంత్రులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, అంబటి రాంబాబు అన్నారు. ఇది అమరావతి రైతుల పాదయాత్ర కాదని, పూర్తిగా రాజకీయ యాత్రగానే సాగుతోందన్న విషయం ప్రజలందరి సాక్షిగా స్పష్టమైందని చెప్పారు. తొలుత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలో మంత్రి వేణుగోపాల్.. అనంతరం తూర్పు గోదావరి జిల్లా ధవళేశ్వరంలో ఇద్దరు మంత్రులు కలిసి శనివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. కోర్టు ఆదేశాలను పోలీసులు అమలు చేస్తుంటే రైతులమని చెప్పుకుంటున్న వారు ఐడీ కార్డులు ఎందుకు చూపించలేకపోయారని మంత్రి వేణుగోపాల కృష్ణ ప్రశ్నించారు. మొదటి నుంచీ తాము చెబుతున్న విధంగానే అమరావతి పాదయాత్ర.. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న టీడీపీ పెయిడ్ ఆర్టిస్టులదని స్పష్టం చేశారు. తమ మొరను ద్రాక్షారామ భీమేశ్వరస్వామి వారి ఆలయంలోని అమ్మవారు కనికరించి, ఆ యాత్ర బాగోతం బట్టబయలయ్యేలా చేశారన్నారు. అందుకే రామచంద్రాపురం నియోజకవర్గంలోని మహిళలు, ప్రజా ప్రతినిధులందరం పెద్ద ఎత్తున ఆ ఆలయానికి చేరుకుని 1,116 కొబ్బరి కాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నామని చెప్పారు. మంత్రులు ఇంకా ఏమన్నారంటే..

మేము చెప్పిందే నిజమైంది..


- ఈ యాత్ర ముమ్మాటికీ చంద్రబాబు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ధనవంతులు, ఒళ్లు బలిసిన వారి యాత్ర అని మేము మొదటి నుంచీ చెబుతూనే ఉన్నాం. ఇప్పుడది నిజమైంది.
- వాస్తవానికి ఆ యాత్రకు శాశ్వత విరామం అని భావించాలి. నిజంగా రైతులు చేసే యాత్ర అయితే అమరావతి నుంచి నేరుగా అరసవిల్లి సూర్య దేవాలయానికి సాగేది. అలా కాకుండా రాజకీయ ప్రయోజనాన్ని ఆశిస్తూ అన్ని నియోజకవర్గాల చుట్టూ తిప్పుతూ వెళుతున్నారు.
- కోర్టు 600 మంది రైతులకు మాత్రమే అనుమతిస్తే ఇన్ని వందల మంది, బయటి వారు ఎందుకు యాత్రలో పాల్గొంటున్నారంటూ రెండు రోజులుగా కోర్టులు ప్రశ్నిస్తున్నాయి. ఆధార్, గుర్తింపు కార్డులు చూపించాలని పోలీసులు కోరితే, వారందరూ పాదయాత్ర విడిచి పెట్టేసి ఎందుకు పారిపోయారు? రైతులు కాని వారు, టీడీపీ నేతలు కాబట్టే మధ్యలోనే కాడి వదిలేశారు.
- ఈ సమావేశంలో వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పాల్గొన్నారు.

పచ్చ గద్దల కొత్త చిట్టా

▶ మొదటి పేజీ తరువాయి

2015 డిసెంబర్‌లోగా పూర్తి చేశారు. ఆ తర్వాత తాపీగా అసైన్డ్ భూములకు కూడా పరిహారం చెల్లిస్తామంటూ 2016 ఫిబ్రవరి 17న గత సర్కారు జీవో 41 జారీ చేసింది. ఇలా టీడీపీ పెద్దలు ఏకంగా 964 ఎకరాలకుపైగా అసైన్డ్ భూములను హస్తగతం చేసుకున్నారు. నాటి సీఎం చంద్రబాబు అధికారికంగా వెల్లడించిన ప్రకారమే అభివృద్ధి చేసిన తర్వాత అమరావతిలో భూముల విలువ ఎకరా కనీసం రూ.4 కోట్లు. అంటే వారు సొంతం చేసుకున్న అసైన్డ్ భూముల విలువ ఏకంగా రూ.4 వేల కోట్లు! అప్పటికే రాజధాని ఎక్కడ వస్తుందో వారికి ముందే తెలుసు కాబట్టి చంద్రబాబు, టీడీపీ నేతలు అమరావతిలో భూ సమీకరణ పరిధికి అవతల వేలాది ఎకరాలను బినామీల పేరిట కొనుగోలు చేశారు. వాటి విలువ కొన్ని లక్షల కోట్ల రూపాయలు ఉంటుంది. అసైన్డ్ భూముల దోపిడీ వాటికి అదనం.

ఓ బ్రాహ్మణుడు పాల కోసం మేకను కొనుక్కొని వెళ్తుంటే దారిలో ముగ్గురు దొంగలు ఒకరి తర్వాత ఒకరు అటకాయించి అది మేక కాదు.. కుక్క అని నమ్మబలుకుతారు. ముగ్గురూ అదే మాట చెప్పడంతో ఆయన తన వెంట ఉన్నది కుక్కేనని భ్రమించి మేకను వదిలేసి వెళ్లిపోతాడు. ఇదే అదనుగా కాచుకున్న ఆ ముగ్గురు దొంగలు మేకను అపహరిస్తారు. ఈ కథ దాదాపు అందరికీ తెలిసే ఉంటుంది. సరిగ్గా అదే రీతిలో గత ప్రభుత్వ హయాంలో పచ్చ దొంగలు అమరావతిపై గద్దల్లా పడ్డారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన రైతులను భయాందోళనలకు గురిచేసి.. అసైన్డ్ భూములు, ప్రభుత్వ పోరంబోకు భూములను కాజేశారు. అసైన్డ్ భూములకు ఎలాంటి పరిహారం రాదంటూ రెవెన్యూ, సీఆర్‌డీఏ అధికారుల ద్వారా బెదిరించి కారుచౌకగా కొట్టేశారు. ఆ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే అమరావతి జపం చేస్తున్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధిని అడ్డుకుంటూ మూడు రాజధానులపై విషం చిమ్ముతున్నారు.



అమరావతిలో టీడీపీ నేతలు కొల్లగొట్టిన అసైన్డ్ భూములు (మార్క్ చేసినవి)

964 ఎకరాల అసైన్డ్ భూములు కొల్లగొట్టారు

అమరావతి పరిధిలోని 29 గ్రామాలతో కూడిన ప్రాంతాన్ని కోర్ క్యాపిటల్‌గా చంద్రబాబు సర్కారు మాస్టర్ ప్లాన్‌లో ప్రకటించింది. అదే ప్రాంతంలో ఎల్లో గ్యాంగ్ అసైన్డ్ భూములను కాజేసింది. 2014 వరకు అసైన్డ్ భూములు ఎవరి పేరుతో ఉన్నాయి? 2016లో భూ సమీకరణ కింద అసైన్డ్ భూములిచ్చినట్లు సీఆర్‌డీఏ రికార్డుల్లో పేర్కొన్న పేర్లు ఏమిటి? అనే విషయంపై అధికారుల దర్యాప్తులో బండారం మొత్తం బయట పడింది. రెవెన్యూ రికార్డుల్లో అసైన్డ్ భూముల హక్కుదారుల జాబితాలో ఉన్న రైతుల పేర్లకు, సీఆర్‌డీఏకు భూములిచ్చిన వారుగా పేర్కొన్న జాబితాలోని పేర్లకు ఎక్కడా పొంతనే లేదు. ఆ స్థానంలో టీడీపీ పెద్దల బినామీలు, సన్నిహితుల పేర్లు కనిపించాయి. ఇలా 29 గ్రామాల పరిధిలో 964.88 ఎకరాలకు సంబంధించి భూ హక్కుదారుల పేర్లను గల్లంతు చేశారు. అందులో 20 గ్రామాల పరిధిలో బడుగు, బలహీన వర్గాలకు కేటాయించిన అసైన్డ్ భూములు 636.75 ఎకరాలున్నాయి. ఇక ప్రభుత్వ పోరంబోకు భూములను కూడా వదల్లేదు. ఏకంగా 328.13 ఎకరాల ప్రభుత్వ భూములను టీడీపీ పెద్దలు తమ బినామీల ఆధీనంలో ఉన్నట్లుగా రికార్డులు తారుమారు చేశారు. 2014 నాటి రెవెన్యూ రికార్డుల్లో సర్వే నంబర్లతో సహా ఉన్న వివరాలకు, భూ సమీకరణ కింద తీసుకున్నట్లు సీఆర్‌డీఏ రికార్డుల్లో ఉన్న వివరాలు సరిపోలడం లేదు. ఆ భూములన్నీ అసైన్డ్ జాబితాలోని 3, 4 కేటగిరీల కిందకు వస్తాయి. వెరసి టీడీపీ పెద్దలు ఏకంగా 964.88 ఎకరాల అసైన్డ్ భూములను కాజేశారు.

టీడీపీ పెద్దలు కొల్లగొట్టిన కేటగిరీ 1 - కేటగిరీ 4 అసైన్డ్ భూములు..

గ్రామం	సరిపోలని సర్వే నంబర్ల సంఖ్య	విస్తీర్ణం (ఎకరాల్లో)
మందడం	174	126. 25
తుళ్లూరు-1	70	31.20
తుళ్లూరు-2	36	12.52
నిడమర్రు-1	97	105.94
నిడమర్రు-2	53	41.89
కురగల్లు-1	61	187.06
కురగల్లు-2	7	2.14
నవులూరు-1	46	29.20
నవులూరు-2	37	14.88
వెంకటపాలెం	45	27.39
రాయపూడి	40	24.63
నెక్కల్లు	12	9.31
ఉద్దండ్రాయనిపాలెం	9	7.49
అనంతవరం	6	2.72
తాడేపల్లి	4	5.45
బోరుపాలెం	4	1.68
కృష్ణయ్యపాలెం	4	1.60
వెలగపూడి	3	2.40
లింగాయపాలెం	2	1.50
పెనుమాక	2	1.49
మొత్తం	712	636.74

ఇదిగో.. దందా ఇలా..

- అమరావతి పరిధిలోని వెంకటపాలెం రెవెన్యూ సర్వే నంబరు 295/10తో ఉన్న 1.02 ఎకరాల అసైన్డ్ భూమి రికార్డుల ప్రకారం గొర్రెముత్తు కాంతారావు అనే రైతు పేరిట 2015 వరకు ఉంది. కానీ ఆ భూమిని భూ సమీకరణ కింద ఇచ్చినట్లుగా సీఆర్‌డీఏ రికార్డుల్లో బడే ఆంజనేయులు పేరుతో ఉంది. అందుకు ప్రతిగా రాజధానిని అభివృద్ధి చేసిన తర్వాత ఎకరాకు 800 గజాల కమర్షియల్ స్థలం, 200 గజాల నివాస స్థలాన్ని బడే ఆంజనేయులుకు ఇస్తామని సీఆర్‌డీఏ ఒప్పందం చేసుకుంది. అసైన్డ్ భూమి హక్కుదారు కాంతారావు కాగా, సీఆర్‌డీఏ ఒప్పందం చేసుకుంది మాత్రం బడే ఆంజనేయులతో కావడం గమనార్హం.
- అమరావతిలోని మందడంలో '454/3సీ' సర్వే నంబరుతో 1.50 ఎకరాల అసైన్డ్ భూమి పిల్లి వెంకయ్య అనే రైతుకు అసైన్ చేసినట్లు రెవెన్యూ రికార్డుల్లో ఉంది. అదే భూమిని గుమ్మడి సురేశ్ భూ సమీకరణ కింద ఇచ్చినట్లు సీఆర్‌డీఏ రికార్డుల్లో నమోదైంది. ఎకరాకు 800 గజాల కమర్షియల్ స్థలం, 200 గజాల నివాస స్థలం గుమ్మడి సురేశ్‌కు ఇస్తామని సీఆర్‌డీఏ ఒప్పందం చేసుకుంది. అసైన్డ్ భూమి హక్కుదారు వెంకయ్య కాగా, సీఆర్‌డీఏ నుంచి అభివృద్ధి చేసిన భూమిని పొందేది గుమ్మడి సురేశ్. సీఆర్‌డీఏ రికార్డుల్లో ఇలాంటి చిత్రాలెన్నో కనిపిస్తాయి. వీరంతా పాత్రధారులు కాగా, అసలు సూత్రధారులు టీడీపీ పెద్దలే.
- వెంకటపాలెంలో సర్వే నంబరు 296/5తో ఉన్న 0.94 ఎకరాల అసైన్డ్ భూమి అన్నూరి హేమలత అనే రైతు పేరిట రెవెన్యూ రికార్డుల్లో ఉంది. కానీ ఆ భూమిని భూ సమీకరణ కింద కొట్టి కృష్ణ దొరబాబు ఇచ్చినట్లు సీఆర్‌డీఏ రికార్డుల్లో నమోదు చేశారు.
- కురగల్లు సర్వే నంబరు 500/1తో ఉన్న 0.72 ఎకరాలు కత్తిపోగు కోటేశ్వరరావు పేరిట రెవెన్యూ రికార్డుల్లో ఉంది. ఈ భూమిని శీలం శ్రీను అనే వ్యక్తి ఇచ్చినట్లు సీఆర్‌డీఏ రికార్డుల్లో ఉంది. ఇదే గ్రామంలో సర్వే నెం 501/1తో ఉన్న 0.80 ఎకరాల అసైన్డ్ భూమి బుల్ల కోటమ్మ పేరిట రెవెన్యూ రికార్డుల్లో ఉండగా, గడిపర్తి శ్రీను సీఆర్‌డీఏకు ఇచ్చినట్లు నమోదైంది.

టీడీపీ పెద్దలు కొల్లగొట్టిన ప్రభుత్వ పోరంబోకు భూములు..

కేటగిరీ	సరిపోలని సర్వే నంబర్ల సంఖ్య	విస్తీర్ణం (ఎకరాల్లో)
3	295	237.61
4	227	90.52
మొత్తం	522	328.13


టీడీపీ పెద్దలు అక్రమంగా హస్తగతం చేసుకున్న అసైన్డ్ భూములు

కేటగిరీ	భూములు (ఎకరాల్లో)
బడుగు, బలహీన వర్గాలకు చెందినవి (కేటగిరీ 1 నుంచి కేటగిరీ 4వరకు)	636.75
ప్రభుత్వ పోరంబోకు భూములు (కేటగిరీ 3 నుంచి కేటగిరీ 4)	328.13
మొత్తం	964.88

పాదయాత్ర అసలు గుట్టు ఇదే..

అమరావతిలో బినామీల పేరిట అసైన్డ్ భూములను కాజేసిన టీడీపీ నేతలు భూ సమీకరణ పరిధికి అవతల కూడా వేలాది ఎకరాలు కొనుగోలు చేశారు. వాటిలో చంద్రబాబు కుటుంబానికి చెందిన హెరిటేజ్ కంపెనీ, ఆయన సన్నిహితుడు లింగమనేని రమేశ్, బాలకృష్ణ చిన్న అల్లుడు భరత్ కుటుంబం, పి.నారాయణ, పరిటాల సునీతలతో పాటు టీడీపీ హయాంలో మంత్రులు, ఆ పార్టీ ప్రజాప్రతినిధులకు చెందిన వేలాది ఎకరాలున్నాయి. ఆ భారీ రియల్ ఎస్టేట్ సామ్రాజ్యం కోసమే మూడు రాజధానుల విధానాన్ని చంద్రబాబు అండ్ కో వ్యతిరేకిస్తున్నట్లు స్పష్టమవుతోంది. ప్రాంతాల మధ్య చిచ్చుపెడుతూ రైతుల ముసుగులో పెత్తందారులు, రియల్ ఎస్టేట్ సిండికేట్ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు రెవెన్యూ, సీఆర్‌డీఏ రికార్డుల సాక్షిగా బట్టబయలైంది.

రొయ్యల ధరలపై ఆందోళన వద్దు



రైతులకు అప్సడా వైస్ చైర్మన్ వడ్డి రఘురాం భరోసా

సాక్షి, అమరావతి: ఆక్వా ఫీడ్, రొయ్యల ధరల నిర్ణయంలో ఆక్వా సాధికారత కమిటీ సిఫార్సులను ఫీడ్ తయారీ, ప్రాసెసింగ్ కంపెనీలు అమలు చేయాల్సిందేనని ఏపీ స్టేట్ ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ (అప్సడా) వైస్ చైర్మన్ వడ్డి రఘురాం స్పష్టం చేశారు. ఎవరైనా ఉల్లంఘిస్తున్నట్టు ఫిర్యాదులు వస్తే అప్సడా చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ.. రొయ్యలు 100 కౌంట్ రూ.240కు తగ్గకూడదన్న మంత్రుల కమిటీ ఆదేశాలను ఈ నెల 17 నుంచి అమలు చేస్తామని కంపెనీలు, ప్రాసెసర్లు హామీ కూడా ఇచ్చారని చెప్పారు. 90 శాతానికి పైగా కంపెనీలు ఈ నిర్ణయాన్ని అమలు చేస్తున్నాయని, కొన్ని ప్రాసెసింగ్ కంపెనీలు ప్రభుత్వ నిర్ణయాన్ని అమలు చేయడంలేదని ఫిర్యాదులు వస్తున్నాయని, వారు పద్ధతి మార్చుకోకపోతే ఉపేక్షించబోమని చెప్పారు. అటువంటి వారిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు. కౌంట్ ధరలపై ఏ రైతూ ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. ప్రభుత్వం ఆక్వా రైతులకు అండగా ఉందన్నారు. పెంచిన ఫీడ్ ధరలను కంపెనీలు ఉపసంహరించుకోవడంతో రైతులకు టన్నుకు రూ.2,600 లబ్ధి చేకూరిందని అన్నారు. ఆకివీడు మండలం అజ్జమూరుకు చెందిన ఆక్వా రైతు బురగా నాగేశ్వరరావు మృతిపై శాఖా పరంగా విచారణ జరుగుతోందని చెప్పారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని అన్నారు. ఫీడ్, రొయ్యల ధరల విషయంలో దుష్ప్రచారం తగదని ఆయన ఎల్లో మీడియాకు హితవు పలికారు. ధరలపై ప్రభుత్వం నిర్ణయం పట్ల ఆక్వా రైతులంతా ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. ధరలపై ఫిర్యాదులు రాగానే ఇంత వేగంగా స్పందించిన సీఎంని ఇంతకు ముందెప్పుడూ చూడలేదని చెబుతున్నారని, అటువంటి రైతుల్లో విష బీజాలు నాటేందుకు ఎల్లో మీడియా తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు.

25 నుంచి గ్రామాల్లో మొబైల్ ఆధార్ క్యాంపులు

- నవంబర్ రెండో వారంలో మరో విడత
- ఇక నుంచి ప్రతి నెలా ఐదారు రోజులు నిర్వహణ
- రాష్ట్రంలో కోటి మంది 'ఆధార్'లో పాత డేటానే

సాక్షి, అమరావతి : రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 25 నుంచి 31 వరకు గ్రామ సచివాలయాల ఆధ్వర్యంలో మొబైల్ ఆధార్ క్యాంపులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. నవంబరు రెండో వారంలో కూడా మరోవిడత మొబైల్ ఆధార్ క్యాంపుల నిర్వహణకు గ్రామ, వార్డు సచివాలయ శాఖ ఏర్పాట్లుచేస్తోంది. రాష్ట్రంలో దాదాపు కోటి మందికి సంబంధించిన ఆధార్ కార్డుల్లో ఫొటో, బయోమెట్రిక్, ఐరిస్ తదితర సమాచారం పాత డేటాతో కొనసాగుతున్నాయని ఆధార్ కార్డుల జారీ సంస్థ యూఐడీఏఐ గుర్తించింది. వీరిదంతా 10–12 ఏళ్ల క్రితం నమోదుచేసుకున్న సమాచారమే ఇప్పటికీ కొనసాగుతోందని.. ఎలాంటి మార్పులూ చేర్పులు జరగలేదని గుర్తించారు. ఈ నేపథ్యంలో.. బ్యాంకులు, ఇతర ఆర్థిక లావాదేవీల సందర్భంగా లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండేందుకు వీలుగా కనీసం ప్రతీ పదేళ్లకు ఒకసారైనా ఆధార్ వివరాలను అప్‌డేట్ చేసుకోవాలంటూ యూఐడీఏఐ ఇటీవల సూచించింది.

1,950 సచివాలయాల్లో ఆధార్ సేవలు

దీంతో ఈ ఏడాది డిసెంబరు నాటికి గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక క్యాంపుల ద్వారా రాష్ట్రంలో వీలైనంత ఎక్కువమంది ఆధార్ వివరాలను అప్‌డేట్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా రాష్ట్రంలో 1,950 గ్రామ సచివాలయాల్లో ఆధార్ సేవలను అందుబాటులో ఉంచారు. వీటి ద్వారా ప్రతినెలా ఐదు నుంచి వారం రోజులపాటు మొబైల్ క్యాంపుల నిర్వహణకు గ్రామ, వార్డు సచివాలయ శాఖ ప్రణాళిక సిద్ధంచేసింది. ఈ సచివాలయాల పరిధిలో రోజువారీగా కొన్ని పాఠశాలలను ఎంపికచేసి అక్కడ చదివే పిల్లలతోపాటు స్థానికుల ఆధార్ వివరాలను రోజుకు 200మంది చొప్పున అప్‌డేట్ చేయాలని నిర్ణయించారు. వలంటీర్ల ద్వారా ఆధార్ క్యాంపుల సమాచారం తెలియజేస్తారు.

కోర్టుల్లో ఖాళీల భర్తీకి నోటిఫికేషన్లు

హైకోర్టులో 241 పోస్టులు, జిల్లా కోర్టుల్లో 3,432 పోస్టుల భర్తీ

- హైకోర్టు, జిల్లా కోర్టుల వెబ్‌సైట్‌లలో దరఖాస్తులు
- ఆన్‌లైన్ ద్వారానే దరఖాస్తుల సమర్పణ.. ఆన్‌లైన్‌లోనే పరీక్ష
- హైకోర్టు ఉద్యోగాలకు దరఖాస్తుల సమర్పణ చివరి తేదీ నవంబర్ 15
- జిల్లా కోర్టుల్లో ఉద్యోగాల దరఖాస్తుల సమర్పణ చివరి తేదీ నవంబర్ 11



సాక్షి, అమరావతి: అటు హైకోర్టుతోపాటు ఇటు జిల్లా కోర్టుల్లో సుదీర్ఘకాలంగా ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి హైకోర్టు చర్యలు చేపట్టింది. ప్రధానంగా హైకోర్టులో పెద్ద సంఖ్యలో పోస్టుల ఖాళీలతో ప్రస్తుతమున్న ఉద్యోగులు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఇది హైకోర్టు పాలనపై తీవ్ర ప్రభావం చూపుతుండటంతో ఖాళీల భర్తీపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా దృష్టిసారించారు. ఇందులో భాగంగా ఇటీవల ఉద్యోగులందరికీ పదోన్నతులు కల్పించి తద్వారా ఏర్పడిన ఖాళీలను సైతం ఇప్పటికే ఉన్న ఖాళీలతో కలిపి భర్తీ చేయాలని నిర్ణయించారు. అందుకనుగుణంగా హైకోర్టులో వివిధ కేటగిరీల్లో 241 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు జారీచేసింది. అలాగే, జిల్లా కోర్టులు కూడా ఉద్యోగుల కొరతను ఎదుర్కొంటున్నాయి. ఆ వివరాలన్నింటినీ ఆయా కోర్టుల నుంచి తెప్పించుకున్న ప్రధాన న్యాయమూర్తి అక్కడ ఖాళీల భర్తీకి ఆదేశాలిచ్చారు. వీటి ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జిల్లా కోర్టుల్లో వివిధ కేటగిరీల్లో 3,432 పోస్టుల భర్తీకి హైకోర్టు వర్గాలు నోటిఫికేషన్లు జారీచేశాయి. అటు హైకోర్టు, ఇటు జిల్లా కోర్టుల్లో పోస్టుల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్లను హైకోర్టు వెబ్‌సైట్ http://hc.ap.nic.inలో పొందుపరిచారు.

వెబ్‌సైట్‌లలో దరఖాస్తులు..

ఇక హైకోర్టు ఉద్యోగాల దరఖాస్తులను హైకోర్టు వెబ్‌సైట్‌లో, జిల్లా కోర్టుల్లో ఉద్యోగాల దరఖాస్తులను హైకోర్టు, ఆయా జిల్లాల ఈ–కోర్టు వెబ్‌సైట్‌లలో అందుబాటులో ఉంచారు. హైకోర్టు ఉద్యోగాలకు ఈ నెల 29 నుంచి నవంబర్ 15వరకు అందుబాటులో ఉంటాయి. దరఖాస్తులను నవంబర్ 15 రాత్రి 11.59లోపు ఆన్‌లైన్‌లో సమర్పించాల్సి ఉంటుంది. జిల్లా కోర్టుల్లో ఉద్యోగాలకు ఈనెల 22 నుంచి నవంబర్ 11 వరకు దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి. దరఖాస్తులను నవంబర్ 11 రాత్రి 11.59 లోపు ఆన్‌లైన్ ద్వారానే సమర్పించాల్సి ఉంటుంది. దరఖాస్తుల పరిశీలన తరువాత పరీక్షా షెడ్యూల్‌ను తెలియజేస్తారు. ఓసీ, ఈడబ్ల్యూఎస్, బీసీ అభ్యర్థులు రూ.800, ఎస్సీ, ఎస్టీ దివ్యాంగుల అభ్యర్థులు రూ.400లను ఫీజుగా చెల్లించాలి. ప్రతీ పోస్టుకు కంప్యూటర్ ఆధారిత పరీక్ష ఉంటుంది. కానీ, హైకోర్టులో సెక్షన్ ఆఫీసర్ (ఎస్ఓ), అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (ఏఎస్ఓ) పోస్టులను పదోన్నతుల ద్వారా కాకుండా ప్రత్యక్షంగా భర్తీచేస్తున్నారు. ఈ మేరకు హైకోర్టు రిజిస్ట్రార్ ఆలపాటి గిరిధర్ వేర్వేరు నోటిఫికేషన్లు జారీచేశారు.

హైకోర్టులో పోస్టుల ఖాళీలు..

ఆఫీస్ సబార్డినేట్–135, కాపీయిస్టు–20, టైపిస్ట్–16, అసిస్టెంట్–14, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్–13, ఎగ్జామినర్–13, కంప్యూటర్ ఆపరేటర్లు–11, సెక్షన్ ఆఫీసర్లు–9, డ్రైవర్లు–8, ఓవర్‌సీర్–1, అసిస్టెంట్ ఓవర్‌సీర్–1 మొత్తం 241 పోస్టులు.

జిల్లా కోర్టుల్లో పోస్టుల ఖాళీలు..

ఆఫీస్ సబార్డినేట్–1,520, జూనియర్ అసిస్టెంట్–681, ప్రాసెస్ సర్వర్–439, కాపీయిస్టు–209, టైపిస్ట్–170, ఫీల్డ్ అసిస్టెంట్–158, స్టెనోగ్రాఫర్ (గ్రేడ్–3)–114, ఎగ్జామినర్–112, డ్రైవర్(ఎల్‌వీ)–20, రికార్డ్ అసిస్టెంట్–9 మొత్తం 3,432 పోస్టులు.

- హైకోర్టు రిజిస్ట్రార్ (ప్రొటోకాల్)గా ఏవీ రాఘవస్వామి నియమితులయ్యారు. ఇప్పటి దాకా జాయింట్ రిజిస్ట్రార్‌గా వ్యవహరిస్తున్న ఆయనకు హైకోర్టు పదోన్నతి కల్పించింది. ఈ మేరకు రిజిస్ట్రార్ జనరల్ లక్ష్మణరావు ఉత్తర్వులు జారీ చేశారు.

వాయుగుండంగా మారిన అల్పపీడనం

- రేపటికి తుపానుగా మార్పు
- 25న బంగ్లాదేశ్‌లో తీరం దాటే అవకాశం
- రాష్ట్రానికి తుపాను ముప్పు తప్పినట్టే

సాక్షి, విశాఖపట్నం/సాక్షి, అమరావతి: ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం శనివారం వాయుగుండంగా బలపడింది. ఇది ప్రస్తుతం తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఆగ్నేయ బంగాళాఖాతానికి ఆనుకుని ఉంది. పోర్ట్ బ్లెయిర్‌కు 110 కిలోమీటర్లు, సాగర్ ద్వీపానికి 1,460 కిలోమీటర్లు, బంగ్లాదేశ్‌లోని బారిసాల్‌కు 1,130 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఇది వాయవ్య దిశగా పయనిస్తూ ఆదివారానికి తీవ్ర వాయుగుండంగా మారనుంది. అనంతరం ఉత్తర ఈశాన్య దిశగా మలుపు తిరిగి 24 ఉదయానికి మధ్య బంగాళాఖాతంలో తుపానుగా బలపడుతుంది. ఆ తర్వాత ఉత్తర ఈశాన్య దిశగానే కదులుతూ 25వ తేదీ వేకువ జామున బంగ్లాదేశ్‌లో టింకోనా ద్వీపం, సాండ్విప్‌ల మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) శనివారం రాత్రి వెల్లడించింది. రాష్ట్రానికి తుపాను ముప్పు పూర్తిగా తప్పినట్టేనని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో వర్షాలు బాగా తగ్గుముఖం పట్టాయి. ఆదివారం రాష్ట్రంలో ఒకట్రెండు చోట్ల తేలికపాటి వర్షాలు కురుస్తాయని, సోమ, మంగళవారాల్లో పొడి వాతావరణం నెలకొంటుందని ఐఎండీ తెలిపింది.

ఇన్‌సర్వీస్ అభ్యర్థులకు పీజీ మెడికల్ ప్రవేశాలు

సాక్షి, అమరావతి: ప్రభుత్వ ఆస్పత్రుల్లో సేవలందిస్తున్న వైద్యులకు (ఇన్‌సర్వీస్) పీజీ, పీజీ డిప్లొమా కోర్సుల్లో రాష్ట్ర కోటా కింద ప్రవేశాలకు విజయవాడలోని ఆరోగ్య విశ్వవిద్యాలయం శనివారం నోటిఫికేషన్ విడుదల చేసింది. నీట్ పీజీ –2022లో సవరించిన స్కోర్ ఆధారంగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపింది. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారి మెరిట్ జాబితాను ఆన్‌లైన్‌లో ఉంచామని వెల్లడించింది. వీరు 2022–23 విద్యా సంవత్సరానికి మళ్లీ దరఖాస్తు చేసుకోనవసరం లేదని వర్సిటీ రిజిస్ట్రార్ సీహెచ్ శ్రీనివాసరావు వివరించారు. అర్హులైన ఇన్‌సర్వీస్ అభ్యర్థులు శనివారం నుంచి ఈ నెల 25 సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మార్కుల కటాఫ్, ఫీజు చెల్లింపు వివరాలు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. ఇన్‌సర్వీస్ అభ్యర్థులు రాష్ట్ర కోటాలో పీజీ, పీజీ డిప్లొమా సీట్లకు దరఖాస్తు చేసే ముందు తమ కటాఫ్‌ను పరిశీలించుకోవాలని సూచించారు. ఏమైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే 7416563063, 7416253073, 9063400829, 9492818477 నంబర్లలో సంప్రదించాలని కోరారు. వివరాలకు http://ntruhs.ap.nic.inలో సంప్రదించవచ్చు.



ఎవని గర్వము వానిని తగ్గించును.
వినయ మనస్కుడు ఘనతనొందును.
– క్రైస్తవ ధర్మం

మన్మోహన్‌సింగ్ (మాజీ ప్రధాని) రాయని డైరీ

మాధవ్ శింగరాజు


ఎందుకో తెలియదు. ఒంట్లో కాస్త ఉత్సాహంగా ఉంది! ఎప్పుడూ ఉత్సాహంగా ఉండి.. ఎప్పుడైనా నీరసంగా ఉండే దశ నుంచి.. ఎప్పుడూ నీరసంగా ఉండి ఎప్పుడైనా ఉత్సాహంగా ఉండే దశలోకి వచ్చేశాక.. ఒంట్లోకి వచ్చింది కొద్దిపాటి ఉత్సాహమే అయినా అది ఆకాశంలో తళుక్కున మెరిసే గొప్ప వెలుగు వంటి ఆశ్చర్యమే!

హఠాత్పరిణామంగా నా ఒంట్లోకి వచ్చి చేరిన ఈ ఉత్సాహం ఎక్కడిదని అన్వేషిస్తూ చక్రాల కుర్చీలో ఉన్న నా తొంభై ఏళ్ల దేహాన్ని నేను నా రెండు చేతులతో తడిమి చూసుకున్నాను. దృఢంగా ఉంది! కానీ దృఢత్వం ఎలా సాధ్యం? దేహం అనుకుని నా చేతులు పొరపడి చక్రాలను తడిమాయా?! నవ్వుకున్నాను.

కానీ నేను నవ్వుకోవలసింది పొరపాటున చక్రాలను తడుముకోలేదు కదా అనే ఆలోచన వచ్చినందుకు కాదు. నాలోని ఉత్సాహానికి మూలాలను శోధించడానికి ఉత్సాహాన్ని కాకుండా దేహాన్ని ఆశ్రయించినందుకు! ఎక్కడిదీ ఉత్సాహం అని ఉత్సాహాన్ని కదా నేను తడిమి చూసుకోవలసింది?!

ఈ కొద్దిపాటి ఉత్సాహం కొత్తగా నాలో ఎప్పట్నుంచి చెలరేగుతూ ఉన్నదో కనిపెట్టడానికి నేను నా కుర్చీని వారం రోజులు వెనక్కి తిప్పాను. వారం క్రితం నేను ఓటు వేయడానికి ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యాలయానికి వెళ్లినప్పుడు జనించిన ఉత్సాహమా ఇది? లేదంటే, కాంగ్రెస్ పార్టీకి ఒక కొత్త అధ్యక్షుడు రావడం వల్ల ఫలితాల రోజు నాలో ప్రవేశించిన ఉత్సాహమా? తెలియడం లేదు.

అధ్యక్షుడిగా ఖర్గే గెలవగానే, ముందు సోనియాజీకి ఫోన్ చేశాను నేను. "సోనియాజీ! ఖర్గేకు అభినందనలు చెప్పారా? మీరు చెప్పాక నేను చెబుతాను.." అని.



"అందుకే వెళుతున్నాను మన్మోహన్‌జీ. నేను 10 రాజాజీ మార్గ్‌కి వెళ్లడం కోసమే. ఖర్గేను 10 జన్‌పథ్‌లోకి ఇవాళ రానివ్వడం లేదు.." అని నవ్వుతూ చెప్పారు సోనియాజీ!

"ఎక్స్‌లెంట్ సోనియాజీ. కొత్త సంప్రదాయం" అన్నాను.

"థ్యాంక్యూ మన్మోహన్‌జీ. ఒకటొకటిగా మొత్తం మార్చేద్దాం అనుకుంటున్నాను" అన్నారు సోనియాజీ.

"మంచి విషయం సోనియాజీ" అన్నాను.

జన్‌పథ్‌ను వదిలి సోనియాజీ ఎవరి ఇళ్లకూ వెళ్లరు. గెలిచిన వారైనా, గెలవని వారైనా జన్‌పథ్‌కు వెళ్లవలసిందే. ఏడేళ్ల క్రితం ఒకసారి మాత్రం మేడమ్ నన్ను చూసేందుకు నేనుంటున్న మోతీలాల్ నెహ్రూ మార్గ్‌కి వచ్చారు. ఆ తర్వాత మళ్లీ అంతటి గౌరవం ఇప్పుడు ఖర్గేకు మాత్రమే దక్కింది! బహుశా అదేమైనా నాలోని ఈ ఉత్సాహానికి కారణం అయి ఉంటుందా?!

అదీ కాదంటే, రాహుల్ మాటలు నాలో ఉత్సాహాన్ని రేకెత్తించి ఉండాలి. "ఎంతటి వారైనా ఖర్గేజీ చెప్పినట్లు వినాల్సిందే. నేనైనా సరే ఖర్గేజీకి చెప్పి చేయాల్సిందే.." అన్నారు రాహుల్.. ఖర్గే అధ్యక్షుడిగా గెలిచీ గెలవగానే!

కానీ ఇవన్నీ కారణం కాదనిపిస్తోంది నాలో ఈ కొత్త ఉత్సాహానికి. ఏదో జరిగింది. ఇవాళే.. ఇంతకు క్రితమే జరిగింది. ఏమిటది?

మొదట నిద్ర లేచాను. తర్వాత, కుర్చీలోకి మారాను. కాఫీ తాగుతూ కుర్చీలోంచే టీవీ చూశాను. 26న కదా ఖర్గే ప్రమాణ స్వీకారం అనుకున్నాను. ఆ తర్వాత కుర్చీతో పాటుగా బాల్కనీలోకి చేరుకున్నాను. మెల్లిగా కుర్చీలోంచి లేచి నిలబడ్డాను. తర్వాత బాల్కనీలో కొద్దిసేపు నడిచాను.

ఎస్! నాకై నేను లేచాను. ఎస్! నా కాళ్లపై నేను కొన్ని అడుగులు వేశాను! అదే.. అదే.. నాలోని ఈ ఉత్సాహానికి కారణం! స్వతంత్రంగా ఉండటంలోని ఉత్సాహం!

కాలచక్రంలో ఇంకో పదేళ్లయినా గడిస్తేనేగానీ ఖర్గేకు ఇలాంటి ఉత్సాహాన్ని అనుభూతి చెందే అవకాశం లభించదనుకుంటాను. ఇప్పటికింకా ఆయన వయసు.. నిండా ఎనభయ్యే కనుక.

చిలుక పేరు ఛీనాడు!



ఏడేడు సముద్రాల కావల ఒక నిర్జన ద్వీపం ఉండేదట! ఆ ద్వీపంలో ఒక ఊడల మర్రి. ఆ మర్రిచెట్టు తొర్రలో ఓ చిలుక. ఆ చిలుక గొంతులో ఉండేదట మాయల ఫకీరు ప్రాణం. ఆ మాయల ఫకీరు అనేవాడు లోకం మీద పడి నానా అరాచకాలు చేసేవాడు. స్త్రీలను చెరపట్టేవాడు. దోపిడీలు చేసేవాడు. కొన్నేళ్ల పాటు వీడి అఘాయిత్యాలు భరించిన జనం విసిగిపోయారు. చివరకు ఒక యువకుడు ఏడు సముద్రాలను దాటి, చెట్టు తొర్రలోని చిలుక గొంతు నొక్కేస్తే తప్ప ఆ మాయల ఫకీరు పీడ విరగడ కాలేదు.

ఇప్పుడైతే అటువంటి చిలుకల్ని సముద్రాలకవతల దాచిపెట్టవలసిన అవసరమే లేదు. హైదరాబాద్ మహానగరం శివార్లలో జాతీయ రహదారిని ఆనుకొని రెండువేల ఎకరాల్లో ఒక మంత్రలోకం విస్తరించి ఉంటుంది. ఓ మూలన ఒక ఒంటరి మట్టి గుట్ట. ఒంటి స్తంభంపై నిలబడినట్టు ఆ గుట్టపై ఒక మేడ. ఆ మేడలో ఒకాయన ఉంటారు. ఆయన పేరు రామోజీరావు. ఆయన ముంజేతిపై ఆ చిలుక ఎల్లప్పుడూ వాలి ఉంటుంది. ఆ చిలుక పేరు 'ఈనాడు'. పేరుకే అది చిలుక. అరిస్తే కర్ణకఠోరం.

యజమాని రామోజీ ఆదేశాలకు అనుగుణంగా ఆ చిలుక అరుస్తుంది. దాని అరుపులే సంకేతాలుగా గ్రహించి పనిచేసే ఒక

జనతంత్రం



వర్ధెల్లి మురళి

రాజకీయ వ్యవస్థ తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నది. ఆ వ్యవస్థ మొత్తాన్ని మాయల ఫకీరు క్యారెక్టర్‌తో పోల్చవచ్చు. వ్యవస్థతో కాదు, వ్యక్తితోనే పోల్చాలి అంటే సదరు వ్యవస్థను మోస్తున్న బాబెవరైతే ఉంటారో ఆ బాబునే మాయల ఫకీరు అనుకోవచ్చు. మాయల ఫకీరు ఏం చేసినా తనకోసం తన ఆనందం కోసమే! ఈ బాబు కూడా ఏం చేసినా తన కోసం, తన వారికోసం! చిలుకబాస్ కళ్లల్లో ఆనందం చూడటం కోసం, ఇంకో నాలుగైదు ట్రెయినీ చిలుకల సంతృప్తి కోసం మాత్రమే!

తనకు నచ్చిన వాళ్లను ఒకరకంగా, నచ్చని వాళ్లను మరోరకంగా 'ఈనాడు' చిలుక బ్రాండింగ్ చేస్తుంది. తనవాడైతే మాయల ఫకీరును కూడా గౌతమ బుద్ధుడని చెబుతుంది. తనవాడు కాకపోతే గాంధీని కూడా గాడ్సే అని పిలుస్తుంది. తన కూటమి ప్రయోజనాలకు భిన్నంగా ఏ నాయకుడైనా గట్టిగా నిలబడితే అతడి మీద అప్పుడెప్పుడో తానే చేసిన, వీగిపోయిన ఆరోపణల్ని మళ్లీ తవ్వి తీస్తుంది.

తన బాబుగారి ఆకాంక్షలకు ఎవరైనా బలంగా అడ్డుపడినట్లయితే, 'మన కోహినూర్ వజ్రాన్ని లార్డ్ డల్హౌసీ చేతిలో పెట్టి లంచాలు తిన్నవాడు ఇతనే'నని ఆరోపించగలుగుతుంది. అందుకు సాక్ష్యంగా సమాధుల్లోంచి కొన్ని ప్రేతాత్మలను లేపగలుగుతుంది. తమ ఎల్లో కూటమి అరాచకాలను, దౌర్జన్యాలను ఎవరైనా గట్టిగా ప్రశ్నిస్తే... 'ఇదుగో ఇతగాడు మహ్మద్ గజనీ వెంట దండయాత్రల్లో పాల్గొన్నాడ'ని బ్రాండింగ్ చేయగలుగుతుంది. సోమనాథ్ దేవాలయాన్ని ధ్వంసం చేసి కొల్లగొట్టిన రత్నరాశుల లెక్కను ఇతడిప్పుడు చెప్పవలసిందేనని నిలదీస్తుంది.

తనకు చిత్తం వచ్చినట్టు ఇతరుల మీద బురద చల్లే 'ఈనాడు' చిలుక తన యజమాని చట్టవిరుద్ధ కార్యక్రమాలపై, ఎల్లో కూటమి సీఈవో బాబుగారి అవినీతిపై ఎక్కడా చర్చ జరగకుండా పహారా కాస్తుంది. ఎవరైనా తెగించి చర్చిస్తే వారిలోంచి లేని సంఘ విద్రోహశక్తిని వెలికితీసి మొహాన టార్చ్‌లైట్ వేస్తుంది. మావాళ్లు పత్తిత్తులనీ, మచ్చలేని మహా తోపులనీ నమ్మబలుకుతుంది.

ఎల్లో కూటమికి సూపర్‌బాస్‌గా వ్యవహరిస్తూ, సాలెగూడు వెనకాల కనపడకుండా కూర్చొని రిమోట్ నొక్కే వ్యక్తి 'ఈనాడు' చిలుక బాస్ రామోజీరావు. వారి చట్టవిరుద్ధ కార్యక్రమాలు బహిరంగ రహస్యం. రెండువేల ఎకరాల ఫిలిం సిటీ సామ్రాజ్యాన్ని ఆయన చట్ట విరుద్ధంగానే నిర్మించుకున్నారు. ప్రభుత్వాలు పేదలకిచ్చిన అసైన్‌మెంట్ భూములను కొనుగోలు చేయడం నేరం. అది నేరమని తెలిసినా ఆయన కొనుగోళ్లు చేశారు. తన సామ్రాజ్య విస్తరణకు సహకరించకుండా, అమ్మకానికి నిరాకరించిన రైతుల భూములకు దారి లేకుండా చేసి భయపెట్టి విస్తరించగలిగారు. గ్రామాలను కలిపే రహదారులనూ కబ్జా చేశారు. చెరువులను పూడ్చేసి కలిపేసుకున్నారు. గీత కార్మికులకు ఉపాధినిచ్చే వందలాది తాటిచెట్లను నరికించారు.

వ్యవసాయ భూముల్లో నిర్మాణాలు జరగాలంటే భూ వినియోగ మార్పిడి జరగాలి. అటువంటిదేమీ జరగకుండానే 'నాలా' చట్టాన్ని హేళన చేస్తూ బహుళ అంతస్థుల భవనాలను డజన్ల కొద్దీ నిర్మించారు. ఫిలిం సిటీలో 147 అక్రమ నిర్మాణాలున్నాయని రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం లెక్క తేల్చింది. వాటిని కూల్చివేస్తామంటూ అప్పుడప్పుడు అధికారులు నోటీసులు పంపిస్తుంటారు. రామోజీరావు పట్టించుకోరు. వీరు కూల్చివేయరు. ఈ వ్యవహారం ఒక టెలివిజన్ సీరియల్. కానీ ఆయన చట్టవిరుద్ధ కార్యక్రమాలకు సాక్ష్యంగా ఈ 147 అక్రమ నిర్మాణాలు ఎగరేసిన జెండాల మాదిరిగా రెపరెపలాడుతున్నాయి.

అనాజిపూర్ రెవిన్యూ పరిధిలోకి వచ్చే ఒక 60 ఎకరాల భూమిని సీలింగ్ చట్టం ప్రకారం మిగులు భూమిగా తేల్చి పేదలకు అసైన్ చేశారు. ఆ పేదలకు పప్పుబెల్లాలు పంచి రామోజీరావు సదరు భూమిని కబ్జాచేసి వాడుకుంటున్నారు. బహిరంగ మార్కెట్లో ఈ భూముల విలువ రూ.300 కోట్ల

ఎల్లో కూటమికి సూపర్‌బాస్‌గా వ్యవహరిస్తూ, సాలెగూడు వెనకాల కనపడకుండా కూర్చొని రిమోట్ నొక్కే వ్యక్తి 'ఈనాడు' చిలుక బాస్ రామోజీరావు. వారి చట్టవిరుద్ధ కార్యక్రమాలు బహిరంగ రహస్యం. రెండువేల ఎకరాల ఫిలిం సిటీ సామ్రాజ్యాన్ని ఆయన చట్ట విరుద్ధంగానే నిర్మించుకున్నారు. ప్రభుత్వాలు పేదలకిచ్చిన అసైన్‌మెంట్ భూములను కొనుగోలు చేయడం నేరం. అది నేరమని తెలిసినా ఆయన కొనుగోళ్లు చేశారు. తన సామ్రాజ్య విస్తరణకు సహకరించకుండా, అమ్మకానికి నిరాకరించిన రైతుల భూములకు దారి లేకుండా చేసి భయపెట్టి విస్తరించగలిగారు. గ్రామాలను కలిపే రహదారులనూ కబ్జా చేశారు. చెరువులను పూడ్చేసి కలిపేసుకున్నారు. గీత కార్మికులకు ఉపాధినిచ్చే వందలాది తాటిచెట్లను నరికించారు.

వ్యవసాయ భూముల్లో నిర్మాణాలు జరగాలంటే భూ వినియోగ మార్పిడి జరగాలి. అటువంటిదేమీ జరగకుండానే 'నాలా' చట్టాన్ని హేళన చేస్తూ బహుళ అంతస్థుల భవనాలను డజన్ల కొద్దీ నిర్మించారు. ఫిలిం సిటీలో 147 అక్రమ నిర్మాణాలున్నాయని రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం లెక్క తేల్చింది. వాటిని కూల్చివేస్తామంటూ అప్పుడప్పుడు అధికారులు నోటీసులు పంపిస్తుంటారు. రామోజీరావు పట్టించుకోరు. వీరు కూల్చివేయరు. ఈ వ్యవహారం ఒక టెలివిజన్ సీరియల్. కానీ ఆయన చట్టవిరుద్ధ కార్యక్రమాలకు సాక్ష్యంగా ఈ 147 అక్రమ నిర్మాణాలు ఎగరేసిన జెండాల మాదిరిగా రెపరెపలాడుతున్నాయి.

పైమాటే. రిజిస్ట్రేషన్ విలువలు రాయడానికి ఆయన చస్తే ఒప్పుకోరు. ఇటీవల వైజాగ్‌కు సంబంధించిన వార్తా కథనంలో రిజిస్ట్రేషన్ వాల్యూ లెక్కించడమేమిటి? తాత్ బహిరంగ ధరనే లెక్కించాలని ఈనాడు చిలుక దబాయించింది.

నాగన్‌పల్లి గ్రామ రెవిన్యూ పరిధిలోని 14 ఎకరాల 30 గుంటల ప్రభుత్వ భూమి కూడా రామోజీ ఆక్రమణలో ఉన్నట్టు ప్రభుత్వాధికారులు గుర్తించారు. అప్పటి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం అందులో 585 మంది పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించింది. అయితే ఆ పేదలు ఆ భూముల మీదకు రాకుండా అప్పట్నించీ ఫిలింసిటీ యాజమాన్యం అడ్డుకుంటూనే ఉన్నది. స్థానిక శాసనసభ్యుడు ఫిలింసిటీ తొత్తుగా మారడంతో పేదలకు అన్యాయం జరుగుతున్నది. నిన్న శుక్రవారం రోజున స్థానిక సీపీఎం నాయకుల బృందం ఈ ప్రాంతంలో పర్యటించి రామోజీపై భూకబ్జా కేసును నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేసింది. రాజశేఖరరెడ్డి పట్టాలిచ్చిన పేదలకు వెంటనే ఇళ్ల స్థలాలు స్వాధీనం చేయాలని వారు కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం స్పందిస్తుందో లేదో చూడాలి.

ఫిలింసిటీ అధీనంలో ఉన్న ప్రభుత్వ భూమిని రామోజీ సినిమా షూటింగ్‌లకు అద్దెకిస్తున్నారు. 'బాహుబలి' సినిమాలో కాలకేయులతో యుద్ధం వంటి భారీ షూటింగ్‌లు ఇక్కడ జరుగుతాయి. వీటిపై అద్దె వసూళ్లు కూడా పెద్దమొత్తంలోనే ఉంటాయి. భూమి ప్రభుత్వానిది! అద్దె రామోజీది! ఇదీ లోకానికి నీతులు చెప్పే సుద్దపూస బాగోతం!! నాగన్‌పల్లి – పోల్కంపల్లి గ్రామాల మధ్యన ఉన్న రోడ్డును ఫిలింసిటీ ఆక్రమించి రెండువైపులా గేట్లు పెట్టి తాళాలు వేసింది. పాతికేళ్లు గడిచాయి కానీ, ఆ తాళాలు ఇంతవరకూ తెరవనేలేదు.

శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం పనులు రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే పట్టాలెక్కి గమ్యాన్ని చేరుకున్నాయి. అయితే అక్కడ విమానాశ్రయం పెట్టాలనే ప్రతిపాదనలు అంతకుముందు నుంచే ఉన్నాయి. చంద్రబాబు ఇన్‌సైడర్ ట్రేడింగ్ ద్వారా ఈ విషయం తెలుసుకున్న రామోజీ పాల్మాకుల గ్రామ పరిధిలో 431 ఎకరాల భూమిని బినామీల పేరున సేకరించారు. ఈ కొనుగోళ్లలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని, అమ్మడానికి ఇష్టపడని వారిని బెదిరించి కొనుగోలు చేశారని గ్రామస్థులు ఇప్పటికీ చెబుతున్నారు. ఈ భూముల్లో కూడా అసైన్డ్ భూములున్నట్టు ప్రభుత్వ యంత్రాంగం నిర్ధారించింది.

ఇక విశాఖపట్నం సీతమ్మధారలోని 'ఈనాడు' స్థల పురాణం వింటే ఎంతటివాడైనా దిగ్భ్రాంతికి లోనుకావలసిందే! ఆ స్థలం ఒకాయన దగ్గర అద్దెకు తీసుకున్నది. రోడ్డు విస్తరణలో కొంత భూమిని ప్రభుత్వం తీసుకున్నందుకు బదులుగా వేరొక చోట కేటాయించిన భూమిని యజమానికి ఇవ్వకుండా తానే కైంకర్యం చేశాడు రామోజీరావు. ఆయనపై అవినీతి నిరోధక శాఖ పలు సెక్షన్ల కింద కేసులు కూడా నమోదు చేసింది.

ఇక మార్గదర్శి ఫైనాన్షియర్స్ వ్యవహారం జగమెరిగిన అక్రమం. ఆర్‌బీఐ చట్టంలోని సెక్షన్ 45 ఎస్ (1) నిబంధనలను ఉల్లంఘించి అక్రమంగా ఆయన 2,600 కోట్ల రూపాయలను డిపాజిట్లుగా సేకరించారు. ఇందుకు పడాల్సిన శిక్ష రెండేళ్ల జైలు, 5,200 కోట్ల జరిమానా. అక్రమ బండారం బయటపడడంతో ఆయన హడావిడిగా రిలయన్స్ దగ్గర అప్పులు తెచ్చుకొని డిపాజిటర్లకు తిరిగి చెల్లించినట్టు ప్రకటించారు. చేసిన పాపం చెంప లేసుకుంటే పోతుందా? మరి న్యాయశాస్త్రం, చట్టాలు, కోర్టులు ఎందుకున్నట్టు? అందుకే ఈ కథ ఇంకా ముగిసి పోలేదు. మళ్లీ సుప్రీంకోర్టు మెట్లెక్కింది.

ఎల్లో కూటమిలోని రింగ్ లీడర్ పురాణం ఇట్లా వుంటే ఇక అందులోని దళపతులు, అధిపతులు, కులపతులు వగైరాల బాగోతాలెట్లా ఉండాలి! రెండెకరాల మెట్టభూమి నుండి రెండు లక్షల కోట్ల సంపద ఎత్తుకు ఎదిగిన విభ్రాంతికరమైన తాంత్రిక చరిత్ర చంద్రబాబు జీవితకథ. ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడైన రాజకీయవేత్త చంద్రబాబేనని ఇరవయ్యేళ్ల క్రితమే తెహల్కా డాట్‌కామ్ ప్రకటించింది. మొన్నటి ఐదేళ్ల పదవీ కాలంలో చంద్రబాబు అవినీతి బాగోతంపై ఒక గ్రంథాన్ని ప్రచురించవలసి వచ్చింది.

ఇక చంద్రబాబుకు దత్తపుత్రుడుగా ప్రచారంలో ఉన్న పవన్ కల్యాణ్ గురించి రెండు ముక్కలు చాలు. ఆయన మాట నిలకడ లేనితనంపై ఇప్పటికే ప్రజలకు ఏవగింపు కలిగింది. ఒకే అంశంపై సందర్భాన్ని బట్టి నాలుక మడతేయడంలో చంద్రబాబు తర్వాత అంతటి సమర్థుడు పవనే అన్న అభిప్రాయం బలపడుతున్నది. ''ఎవరి ప్రైవేట్ జీవితాలు వారివారి సొంతం, పబ్లిగ్గా నిలబడితే ఏమైనా అంటాం'' అన్నాడు శ్రీశ్రీ. నాయకుడుగా రాజకీయాల్లో నిలబడిన వ్యక్తి జీవితం ఆదర్శప్రాయంగా ఉండాలని అనుచరులు, ప్రజలు కూడా కోరుకుంటారు. ఆయన మూడు పెళ్లిళ్లు వివాదాస్పదమయ్యాయి. 'నేను మాత్రం కోరుకున్నానా? ఏదో అలా జరిగిపోయింద'ని ఆ మధ్యనే ఒకసారి కామెంట్ చేశారు.

మొన్న బీజేపీ ముసుగును తొలగించే సందర్భంలో మాట్లాడుతూ 'కావాలంటే ఒకరికి విడాకులిచ్చి మరొకరి చొప్పున మీరు కూడా మూడు పెళ్లిళ్లు చేసుకోవచ్చ'ని ఇచ్చిన సందేశం తెలుగు రాష్ట్రాలను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇప్పుడు పవన్ బాజప్తా ఎల్లో కూటమిలోని మనిషి. ఈ కూటమిలో మరో మీడియా మనిషి ఉన్నాడు. ఆయన పేరు నాయుడు. ఆయన

ఎల్లో కూటమిలోని రింగ్ లీడర్ పురాణం ఇట్లా వుంటే ఇక అందులోని దళపతులు, అధిపతులు, కులపతులు వగైరాల బాగోతాలెట్లా ఉండాలి! రెండెకరాల మెట్ట భూమి నుండి రెండు లక్షల కోట్ల సంపద ఎత్తుకు ఎదిగిన విభ్రాంతికరమైన తాంత్రిక చరిత్ర చంద్రబాబు జీవిత కథ. ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడైన రాజకీయ వేత్త చంద్రబాబేనని ఇరవయ్యేళ్ల క్రితమే తెహల్కా డాట్‌కామ్ ప్రకటించింది. మొన్నటి ఐదేళ్ల పదవీ కాలంలో చంద్రబాబు అవినీతి బాగోతంపై ఒక గ్రంథాన్ని ప్రచురించవలసి వచ్చింది.

ఇక చంద్రబాబుకు దత్తపుత్రుడుగా ప్రచారంలో ఉన్న పవన్ కల్యాణ్ గురించి రెండు ముక్కలు చాలు. ఆయన మాట నిలకడలేనితనంపై ఇప్పటికే ప్రజలకు ఏవగింపు కలిగింది. ఒకే అంశంపై సందర్భాన్ని బట్టి నాలుక మడతేయడంలో చంద్రబాబు తర్వాత అంతటి సమర్థుడు పవనే అన్న అభిప్రాయం బలపడుతున్నది. "ఎవరి ప్రైవేట్ జీవితాలు వారివారి సొంతం, పబ్లిగ్గా నిలబడితే ఏమైనా అంటాం" అన్నాడు శ్రీశ్రీ. నాయకుడుగా రాజకీయాల్లో నిలబడిన వ్యక్తి జీవితం ఆదర్శప్రాయంగా ఉండాలని అనుచరులు, ప్రజలు కూడా కోరుకుంటారు. ఆయన మూడు పెళ్లిళ్లు వివాదాస్పదమయ్యాయి. 'నేను మాత్రం కోరుకున్నానా? ఏదో అలా జరిగిపోయింద'ని ఆ మధ్యనే ఒకసారి కామెంట్ చేశారు.

గతంలో 'న్యూజెన్' పేరుతో ఒక తలనూనెను ప్రమోట్ చేశాడు. అది రాసుకుంటే జుట్టు ఊడిపోదనీ, బట్ట తల మీద కూడా వెంట్రుకలు మొలుస్తాయని ప్రచారం చేసుకున్నాడు. 'నూనె రాసుకున్న తర్వాత చేతుల్ని గట్టిగా సబ్బుతో కడుక్కోకపోతే అరచేతిలో కూడా వెంట్రుకలు మొలుస్తాయి జాగ్రత్త!' అని కూడా ప్రచారం చేసుకుని ప్రజల్ని ఫూల్స్ చేయడానికి ప్రయత్నించాడు. ఈ ఒక్క మెతుకు చాలు, ఇతని అవినీతి ఎంత ఉడికిందో చెప్పడానికి!

ఇలాంటి బాపతుగాళ్లంతా ఆంధ్రప్రదేశ్‌లో ఒక్కొక్కరుగా జతకూడబోతున్నారు. ప్రజాకంటక చరిత్ర కలిగిన వాళ్లంతా జతకట్టి దానికి 'ప్రజాస్వామ్య పరిరక్షణ' అనే ముద్దుపేరు పెట్టబోతున్నారు. ఈ కూటమిలోకి కుడి ఎడమ పక్షాలను కూడా కన్నుగీటి పిలిచేందుకు సిద్ధపడుతున్నారు. వేటాడే ఓపిక నశించిన పెద్దపులి చేతిలో బంగారు కడియం పట్టుకుని, చెరువు గట్టున ఎదురు చూసిందట బక్రాగాడి కోసం! ఇప్పుడు చంద్రబాబు – రామోజీలు ప్రజాస్వామ్య కడియం చేతిలో పట్టుకొని అలా ఎదురుచూస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో జగన్ సర్కార్‌ను కూలదోసి చంద్రబాబును గద్దెనెక్కించడం ఎల్లో కూటమికి ఇప్పుడొక జీవన్మరణ సమస్య. ఎందుకని? ఒక తక్షణ కర్తవ్యం ఉన్నది. ఒక దీర్ఘకాలిక వ్యూహం ఉన్నది. ఎల్లో కూటమి అమరావతి భూముల్లో పెట్టిన పెట్టుబడికి లాభాలు పిండుకోవడానికి ఈ సర్కార్ ఆటంకంగా ఉన్నది. బలహీనవర్గాలు, మహిళల సాధికారత కోసం జగన్ సర్కార్ చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తే ఎల్లో కూటమి శాశ్వతంగా అధికారానికి దూరమవ్వక తప్పదు. అందుకోసం ఆ ప్రయత్నాలకు కళ్లెం వేయాలి. ఇది దీర్ఘకాలిక వ్యూహం.

ఇంతకూ అమరావతి భూముల్లో ఎల్లో కూటమి, దాని అనుబంధ సభ్యులు, ఆత్మీయ సభ్యులు, శ్రేయోభిలాషులు, బ్లడ్ గ్రూపులవారూ అంతా కలిసి ఎంత పెట్టుబడి పెట్టి ఉంటారు? చంద్రబాబు అధికారంలో ఉన్న కాలంలో ఆ ప్రాంతంలో 75 వేల ఎకరాల క్రయవిక్రయాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఇందులో 35 వేల ఎకరాల ల్యాండ్ పూలింగ్‌ను మినహాయిస్తే సుమారు 40 వేల ఎకరాల్లో పెట్టుబడులు పెట్టినట్టు ఒక అంచనా! రిజిస్ట్రేషన్ వాల్యూను 'ఈనాడు' చిలుక ఒప్పుకోదు కనుక మార్కెట్ వాల్యూనే లెక్కించాలి. చంద్రబాబు అప్పుడు చెప్పిన లెక్క ఎకరాకు 10 కోట్లు. దాని ప్రకారం నాలుగు లక్షలకోట్లు పెట్టుబడిగా పెట్టినట్టా? అందులో సగమైనా, పావలా వంతైనా సరే గుండె జారిపోయే లెక్కే. అందుకే వికేంద్రీకరణ అంటేనే హడలి చస్తున్నారు. పాలనా వికేంద్రీకరణకు వ్యతిరేకంగా చేసే పోరాటానికి 'ప్రజాస్వామ్య పరిరక్షణ' అనే పేరు పెట్టుకున్నారు. ఇంతకంటే వింత ఉంటుందా?

బలహీనవర్గాలు, మహిళల సాధికారతకు తాను వ్యతిరేకినని మొదటి నుంచీ ఎల్లో కూటమి చాటుకుంటూనే ఉన్నది. బలహీనవర్గాలకు ఇళ్ల స్థలాలు ఇస్తానంటే కోర్టుకు వెళ్లింది. రాజధానిలో మా పక్కన పేద ప్రజలు ఉండటానికి వీల్లేదని నానాయాగీ చేసింది. ఇంగ్లీషు మీడియానికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని చేయబోయి ప్రజాగ్రహానికి భయపడి తోక ముడిచింది. ఇది తాత్కాలికమే. ప్రజా సాధికారతకు వ్యతిరేకంగా తన కుట్రలను ఈ కూటమి ఆపదు. ప్రజలు సాధించుకుంటున్న విజయాలను కబళించడానికి పొంచి ఉన్నది. కుల మత ప్రాంతాలకు అతీతంగా పేదప్రజలు అప్రమత్తంగా ఉండటం అవసరం. ఎల్లో కూటమి ప్రాణం ఫిలిం సిటీలోని 'ఈనాడు' చిలుకలో ఉన్నది. ఆ చిలుక పలుకుల మోసంపై అవగాహన పెరగాలి. ఆ చిలుక పలుకుల బండారాన్ని ఎండగడితేనే ఎల్లో కూటమి అనే మాయల ఫకీరు ఆగడాలు ఆగుతాయి.

vardhelli1959@gmail.com

ఒక్క రోజులో ఎంత కాలుష్యమో!

ఆధునిక జీవన విధానంలో ప్రతీరోజూ కాలుష్యాన్ని సృష్టిస్తున్నాము. నిజానికి మనిషి అవసరాలను తీర్చుకునే క్రమంలో కాలుష్య సృష్టి కొద్దిగానే జరుగుతోంది. సమస్యల్లా విలాసవంతమైన జీవన విధానం వల్లనే తలెత్తుతోంది. అలాగే దీపావళి వంటి పండగలూ, ఉత్సవాల సందర్భంగా కాల్చే బాణాసంచా వల్ల కూడా కొద్ది సమయంలోనే అత్యధిక కాలుష్యం పేరుకుపోతోంది.

దీపావళి కాలుష్యం విషయానికి వస్తే... సమస్య కార్బన్ డయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్ వంటి గ్రీన్ హౌస్ గ్యాసెస్‌కి సంబంధించినది కాదు. ఆ ఒక్కరోజు విడుదల అయ్యే కార్బన్ డయాక్సైడ్‌తో భూమి వేడెక్కిపోయే పరిస్థితి రాదు. బాణాసంచా (క్రాకర్స్) కాల్చడం వల్ల వచ్చే ప్రధాన సమస్య ఏమిటంటే 2.5 పార్టిక్యులేట్ మేటర్. అనగా అతి సూక్ష్మమైన పార్టికల్స్‌తో ఏర్పడే ధూళి మేఘం. దీనిలో దుమ్ము, ధూళి, రసాయన కణాలుగా ఉంటాయి. ఇవి 2.5 మైక్రాన్లకన్నా చిన్నవి... అనగా వెంట్రుక మందంలో 30వ వంతు ఉండటం వల్ల, మనం శ్వాస పీల్చుకున్నప్పుడు ఊపిరితిత్తుల్లోని లోపలి భాగాల్లోకి చొచ్చుకెళతాయి. వాటి కారణంగా ఆస్తమా, అలర్జీలు, న్యుమోనియా, కళ్లు, ముక్కుకు సంబంధించిన వ్యాధులతోపాటు గుండె జబ్బులు, ఊపిరితిత్తుల కేన్సర్ వంటివి కూడా వచ్చే ప్రమాదం ఉంటుంది. ఈ సూక్ష్మమైన ధూళిని, పార్టికల్స్‌ను... కేన్సర్, గుండె జబ్బులకు కారణంగా 'ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ కేన్సర్ రీసెర్చ్' ప్రకటించింది. ప్రతీరోజు ఇటువంటి కాలుష్యం ఉన్న నగరాలలో జీవిస్తున్నప్పటికీ... హఠాత్తుగా సంభవించే నష్టం లేదు. కానీ దీపావళి రాత్రి కొన్ని గంటల్లోనే బాణాసంచా కాల్చడం వల్ల అత్యధికంగా కాలుష్యంతో నిండిన గాలిని పీల్చాల్సి రావడం అత్యంత ప్రమాదకరం.



ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల ప్రకారం పీఎం 2.5 పరిమితి 24 గంటల సమయంలో 25 మైక్రోగ్రాములు/క్యూబిక్ మీటర్ మాత్రమే. అదే భారత ప్రభుత్వం నిర్ధారించిన ప్రమాణాల మేరకు 60 మైక్రోగ్రాములు/క్యూబిక్ మీటర్ ఉండవచ్చు. కానీ పాముబిళ్ల నుంచి ఏకంగా '64,500 మైక్రో గ్రాములు/క్యూబిక్ మీటర్' విడుదల అవుతుంది. క్రాకర్స్ అన్నింటిలో తక్కువగా చిచ్చుబుడ్ల నుంచి విడుదలవుతున్నది. అది కూడా 4,860 మైక్రో గ్రాములు/క్యూబిక్ మీటర్ కావడం గమనార్హం. సాధారణ జనానికి ఇదంతా తెలియకపోవచ్చు గానీ, ప్రభుత్వ అధికారులకు తెలుసు కాబట్టి, కనీసం బాగా ఎక్కువ పీఎమ్ 2.5 విడుదలచేసే పాము బిళ్లలు, 1,000 వాలాలూ కంప్లీట్‌గా బ్యాన్ చేసి ఉంటే బాగుండేది. సున్నితంగా ఉండే చిన్న పిల్లలు దీపావళి రాత్రి ఇంటి తలుపులు మూసుకొని లోపలే ఉంటే కొంత ప్రమాదం తగ్గుతుంది. టపాసులు కాల్చే బదులు స్నేహితులూ, బంధువులను కలవడం; రుచికరమైన ఆహారం తినడం, సరదాగా గడపడం, దీపపు వెలుగుల్ని ఆస్వాదించడం చేయ వచ్చు. దీపావళి అంటేనే దీపాల వరస.

14 వ శతాబ్దానికి ముందు ఈ దేశంలో బాణాసంచా లేదు. అంతకు ముందే చైనాలో వాడకంలో ఉన్నది. బాణాసంచాకీ, దీపావళికీ ఏ సంబంధమూ లేదు. 1940లో అయ్యా నార్, షణ్ముగ నార్‌లు శివకాశీ సాక్షిగా, దీపావళికీ బాణాసంచాకి లింక్ పెట్టారు. అప్పటినుండే ఈ ఆచారం మొదలయ్యింది. వాళ్ళ వ్యాపారం కోసం దీపావళితో బాణాసంచాకీ లింక్ ఉందని నమ్మించారు. ఇదే వాస్తవం.

– బేతాళ సుదర్శనం; రాష్ట్ర అధ్యక్షులు
ఆలిండియా దళిత రైట్స్ ఫోరమ్ ၊ 94915 56706

ప్రయోగాత్మక నాటక రచయిత

అనిసెట్టి సుబ్బారావు బహుముఖ ప్రజ్ఞతో సాహితీ ప్రక్రియలన్నింటినీ స్పృశించారు. కవిత్వం, నాటకాలు, నాటికలు, రేడియో నాటికలు, కథానికలు, వ్యాసాలు, అనువాదాలు, సినిమా సాహిత్యం వంటి ప్రక్రియలన్నింటినీ చేపట్టి సుసంపన్నం చేశారు. అభ్యుదయ కవిగా 'అగ్నివీణ', 'బిచ్చగాళ్ల పదాలు' కవితా సంపుటాలు ప్రచురించారు. ప్రయోగాత్మక నాటక రచయితగా 'గాలి మేడలు', 'మావూరు' నాటకాలు రచించారు. ఇవి కాక 8 నాటికలు, 12 రేడియో నాటికలు రాశారు.



అనిసెట్టి సుబ్బారావు

అనిసెట్టి 1922 అక్టోబర్ 23వ తేదీన గుంటూరు జిల్లా నరసరావుపేటలో సంపన్న కుటుంబంలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు ఆదిలక్ష్మమ్మ, కోటిలింగం దంపతులు. ఆయన నరసరావుపేట మున్సిపల్ ఉన్నత పాఠశాలలో చదివే రోజుల్లో చరిత్ర ఉపాధ్యాయుడు, ప్రముఖ భావకవి నాయని సుబ్బారావు ప్రభావం పడింది. అదే పాఠశాలలో కుందుర్తి ఆంజనేయులు, రెంటాల గోపాలకృష్ణ, బెల్లంకొండ రామదాసు, మాచిరాజు దేవీప్రసాద్‌లు సహాధ్యాయులు. అనిసెట్టి కవికన్నా ప్రయోగాత్మక నాటక రచయితగా ప్రసిద్ధుడు. ఆంగ్ల సాహిత్యాన్ని ఆపోశన పట్టిన ఆయన మధ్యతరగతి మందహాసాన్ని 'గాలిమేడలు' నాటకంగా రచించారు. అందులో తొలిసారిగా ఫ్రాయిడ్ మనో విశ్లేషణ సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టారు. 1953 జూన్‌లో అనిసెట్టి రచించిన 'మావూరు' నాటకాన్ని గ్రామీణ కుటిల రాజకీయ సంక్షోభ దర్పణంగా, విషాద సాంఘిక నాటకంగా మలిచారు. ఈ నాటకంలో విశిష్టమైన టెక్నిక్ ఉందని బెల్లంకొండ రామదాసు ప్రశంసించారు. 'చెప్పు కింద పూలు' నాటికలో స్వార్థపూరిత వ్యాపార మనస్తత్వానికి ప్రతీకలైన పాత్రలు, సమాజంలో నిరుద్యోగ సమస్య చిత్రించారు. విమర్శకులు దీనిని అబ్సర్డ్ పద్ధతికి చెందిన నాటికగా భావించారు. తెలుగులో ప్రతిష్ఠాత్మకమైన తొలి మూకాభినయ నాటిక 'శాంతి'. దక్షిణాది భాషల్లోకీ, ఇంగ్లిష్, రష్యన్, చైనీస్ వంటి భాషల్లోకీ అనువాదం అయ్యింది. తెలుగులో తొలి నృత్య మూకాభినయం (డ్యాన్స్ బ్యాలే) 'రిక్షావాలా' ఈయన రాసిందే. బెంగాలీ రచయిత సుభాంత భట్టాచార్య రాసిన మెయిల్ రన్నర్ ఆధారంగా నృత్య దర్శకులు డి. వేణుగోపాలస్వామి ప్రేరణతో 1955లో రిక్షావాలాను రూపొందించారు. ఆయన శత జయంతి సందర్భంగా ఇదే నివాళి.

– డాక్టర్ పీవీ సుబ్బారావు, సాహితీ పరిశోధకులు
(నేడు విజయవాడలో అనిసెట్టి శతజయంతి ముగింపు సభ)

గ్రహం అనుగ్రహం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజ మాసం, తిథి: బ.త్రయోదశి, సా.4.43 వరకు, తదుపరి చతుర్దశి, నక్షత్రం: ఉత్తర ప.2.19 వరకు, తదుపరి హస్త, వర్జ్యం: రా.10.55 నుండి 12.35 వరకు దుర్ముహూర్తం: సా.3.58 నుండి 4.44 వరకు అమృతఘడియలు: ఉ.6.43 నుండి 8.22 వరకు, ధనత్రయోదశి; రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు, యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు; సూర్యోదయం 5.58 ; సూర్యాస్తమయం 5.32.

టెకీపై గ్యాంగ్ రేప్


జార్ఖండ్‌లో దారుణం.. 12 మంది అరెస్ట్

చైబాసా: బాయ్‌ఫ్రెండ్‌తో కలిసి బైక్‌పై వెళ్తున్న ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ను దుండగులు ఎత్తుకుపోయి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. జార్ఖండ్‌లోని పశ్చిమ సింఘ్‌భమ్ జిల్లా చైబాసాలో గురువారం ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రముఖ ఐటీ సంస్థలో వర్క్ ఫ్రం హోంలో విధులు నిర్వహిస్తున్న ఓ యువతి (26) గురువారం సాయంత్రం బాయ్‌ఫ్రెండ్‌తో ద్విచక్ర వాహనంపై చైబాసాలోని పాత విమానాశ్రయం వైపు వెళ్లింది. అటకాయించిన సుమారు 10 మంది వ్యక్తులు బాయ్‌ఫ్రెండ్‌ను తీవ్రంగా కొట్టి, ఆమెను నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు. అనంతరం పర్సు, సెల్‌ఫోన్‌ను లాక్కుని అక్కడే వదిలేసి వెళ్లిపోయారు. బాధితురాలు అతికష్టమ్మీద ఇంటికి చేరుకుని, కుటుంబసభ్యుల సాయంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు 12 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఘటనపై దర్యాప్తు కోసం ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)ను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ అశుతోష్ శేఖర్ వెల్లడించారు.

ఫ్లయింగ్ సాసర్స్ నిజమేనా?

వాటి గుట్టు తేల్చేందుకు నాసా కమిటీ





వాషింగ్టన్: గ్రహాంతరవాసులు నిజంగానే ఉన్నారా? వారు ప్రయాణిస్తుంటారని చెప్పే ఫ్లయింగ్ సాసర్స్ (యూఎఫ్‌ఓ) నిజమేనా? ఇవి మనిషిని ఎంతోకాలంగా వేధిస్తున్న ప్రశ్నలు. మనకు సంబంధించినంత వరకూ యూఎఫ్‌ఓలు ఇప్పటిదాకా మిస్టరీగానే ఉంటూ వచ్చాయి. సాసర్ ఆకారంలో ఉండే ఇవి ఆకాశంలో దూసుకెళ్తుండగా చూశామని ప్రపంచవ్యాప్తంగా దశాబ్దాలుగా చాలామంది చెబుతూ వచ్చారు. అంతకుమించి వీటికి సంబంధించి ఇప్పటిదాకా మనకు ఏమీ తెలియదు. ఈ నేపథ్యంలో యూఎఫ్‌ఓల గుట్టుమట్టు తేల్చేందుకు నాసా తాజాగా ఓ ప్రత్యేక బృందాన్నే ఏర్పాటు చేసింది. దీనిపై లోతుగా పరిశోధన చేసేందుకు ఏకంగా 16 మందిని బృందంలో నియమించింది. అది సోమవారం నుంచి రంగంలోకి దిగనుంది. తొమ్మిది నెలలపాటు అన్నిరకాలుగా అధ్యయనం చేసి నివేదిక సమర్పిస్తుంది. ఈ మేరకు నాసా ట్వీట్ కూడా చేసింది.

నేడు అయోధ్యలో 18 లక్షల ప్రమిదలతో దీపోత్సవం

- రామ్‌లీలా, లేజర్ షో కూడా
- హాజరుకానున్న ప్రధాని మోదీ



అయోధ్య: అయోధ్యలో ఆదివారం జరిగే దీపోత్సవ్‌లో 18 లక్షల మట్టి ప్రమిదలను వెలిగించనున్నారు. దీపావళి ఉత్సవాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొననున్నారు. సరయు నది ఒడ్డున రామ్ కి పైడి వద్ద 22 వేల మంది వలంటీర్లు 15 లక్షలకు పైగా ప్రమిదలను వెలిగిస్తారని అయోధ్య డివిజనల్ కమిషనర్ నవ్‌దీప్ రిన్వా చెప్పారు. మిగతా ప్రమిదలను ప్రముఖ కూడళ్లు, ప్రాంతాల్లో వెలిగిస్తారన్నారు. లేజర్ షో, త్రీడీ ప్రొజెక్షన్ మ్యాపింగ్ షో ఉంటాయన్నారు. బాణాసంచా కాలుస్తారని చెప్పారు. ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి వచ్చిన కళాకారులు రామ్‌లీలా ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ఆదివారం అయోధ్యను సందర్శించనున్న ప్రధాని మోదీ రామాలయంలో పూజలు చేస్తారని ప్రధాని కార్యాలయం (పీఎంవో) తెలిపింది. శ్రీరామునికి లాంఛనప్రాయ పట్టాభిషేకం చేస్తారని పేర్కొంది. సరయు తీరంలో హారతిలో పాల్గొంటారని, దీపోత్సవ్‌ను ప్రారంభిస్తారని పీఎంవో వెల్లడించింది.

ఇస్రో దీపావళి ధమాకా

ఎల్వీఎం3–ఎం2 ప్రయోగం సక్సెస్ ● వాణిజ్య ప్రయోగాల్లో మరో ముందడుగు



సూళ్లూరుపేట: శ్రీహరికోటలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్(ఎస్‌డీఎస్‌సీ) ప్రయోగవేదిక నుంచి నింగిలోకి దూసుకెళ్లిన నూతన లాంచ్‌వెహికల్‌ఎం3–ఎం2 రాకెట్ విజయవంతంగా 36 ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టడంతో ఇస్రో ఒక చరిత్రాత్మక వాణిజ్య ఘట్టానికి శ్రీకారం చుట్టింది. ఈ రకం రాకెట్‌ను వాణిజ్యపరమైన ప్రయోగాలకు వాడటం ఇదే తొలిసారి. తొలి యత్నంలోనే ఇస్రో 'ఘన' విజయం సొంతం చేసుకుంది. శనివారం అర్ధరాత్రి 12 గంటల 7 నిమిషాల 40 సెకన్లకు స్పేస్‌సెంటర్ రెండో ప్రయోగవేదికగా ఈ రాకెట్‌ను ప్రయోగించారు. ఒకేసారి 36 బ్రాడ్‌బ్యాండ్ కమ్యూనికేషన్ శాటిలైట్లను పోలార్ లోయర్ ఎర్త్ ఆర్బిట్(ఎల్‌ఈఓ)లో ప్రవేశపెట్టారు. ఇస్రోకు చెందిన వాణిజ్యవిభాగం న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ చేస్తున్న తొలి వాణిజ్యపర ప్రాజెక్ట్ ఇది. బ్రిటన్‌కు చెందిన నెట్‌వర్క్ యాక్సెస్ అసోసియేటెడ్ లిమిటెడ్, భారతి ఎంటర్‌ప్రైజెస్ భాగస్వాములుగా వన్‌వెబ్ ఇండియా లిమిటెడ్‌ను ఏర్పాటుచేశారు. వన్‌వెబ్ ఇండియా–1 పేరిట 36 ఉపగ్రహాలను కక్ష్యలో పంపేందుకు వన్‌వెబ్‌తో న్యూస్పేస్ ఇండియా ఒప్పందం చేసుకుంది. వన్‌వెబ్ లిమిటెడ్ అనేది వివిధ దేశాల ప్రభుత్వ, వ్యాపార సంస్థలకు అంతరిక్ష, ఇంటర్నెట్ సేవలు అందించే గ్లోబల్ కమ్యూనికేషన్ నెట్‌వర్క్ సంస్థ. ఇది ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే 648 శాటిలైట్లను నిర్వహిస్తోంది.

రాకెట్ పేరు మార్చారు

జీఎస్ఎల్‌వీ–ఎంకే3గా ఇన్నాళ్లు పిలవబడిన రాకెట్‌నే కాస్త ఆధునీకరించి కొత్తగా లాంచ్‌వెహికల్ ఎం3–ఎం2గా నామకరణం చేయడం గమనార్హం. జియోసింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ కక్ష్య(జీటీవో)లోకి శాటిలైట్లను పంపే రాకెట్లకే జీఎస్ఎల్‌వీగా పిలుస్తున్నారు. శనివారం నాటి రాకెట్ జీటీవోకి పంపట్లేదు. ఎల్‌ఈఓలోకి పంపుతోంది. అందుకే దీనిని వేరే పేరుపెట్టారు. జియోసింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ కక్ష్య(జీటీఓ)లోకి 4,000 కేజీల బరువును, ఎల్‌ఈఓలోకి దాదాపు 8,000 కేజీల బరువును తీసుకెళ్లే సత్తా లాంచ్‌వెహికల్ ఎం3–ఎం2 రాకెట్ సొంతం.

ప్రయోగం ప్రత్యేకతలు


- 36 శాటిలైట్ల మొత్తం బరువు 5,796 కేజీలు.
- ఇంతటి బరువును 43.5 మీటర్ల ఎత్తయిన ఒక భారతీయ రాకెట్ మోసుకెళ్లడం ఇదే తొలిసారి.
- ఎల్వీఎం3–ఎం2 రాకెట్‌తో తొలి వాణిజ్య పరమైన ప్రయోగం
- ఈ రకం రాకెట్‌తో లోయర్ ఎర్త్ ఆర్బిట్‌లోకి ఉపగ్రహాలు పంపడం ఇదే ప్రథమం

చంద్రయాన్, గగన్‌యాన్ ఈ రాకెట్‌తోనే...

చంద్రయాన్–3 ప్రయోగానికి ఎం3–ఎం2 రకం రాకెట్‌నే వాడతామని ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ తెలిపారు. గగన్‌యాన్‌కు సంబంధించి మానవ రహిత ప్రయోగం, మానవ సహిత ప్రయోగాన్ని ఈ రాకెట్‌లతో నిర్వహిస్తామని చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మరో 4 ప్రయోగాలకు చేస్తామన్నారు. నవంబర్ మొదట్లో పీఎస్ఎల్‌వీ సీ54 రాకెట్ ద్వారా ఓషన్‌శాట్ 3, డిసెంబర్‌లో ఎస్ఎస్ఎల్‌వీ డీ2, జీఎస్ఎల్‌వీ మార్క్2 రాకెట్ ద్వారా 4 నావిగేషన్ ఉపగ్రహాలు, పీఎస్ఎల్‌వీ సీ55 రాకెట్ ద్వారా సూర్యునిపై శోధనకు ఆదిత్య ఎల్1 ఉపగ్రహ ప్రయోగాలు చేస్తామని వెల్లడించారు. వన్‌వెబ్‌కు చెందిన మరి కొన్ని శాటిలైట్లను 2023 తొలినాళ్లలో ప్రయోగిస్తామని ఇస్రో వెల్లడించింది. అంతకుముందు శుక్రవారం రాత్రి స్పేస్‌సెంటర్‌కు చేరుకున్న ఇస్రో చైర్మన్ సోమనాథ్ శనివారం ఉదయం సూళ్లూరుపేటలోని చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు. ఎల్వీఎం3–ఎం2 రాకెట్ విజయవంతంకావడంతో వాణిజ్యపరంగా ఇస్రోకు ఇది భారీ ఆదాయాన్ని తెచ్చిపెట్టే అంతరిక్ష ఆయుధంగా మారింది. వాణిజ్యపర ప్రయోగాలకు ఇన్నాళ్లు పీఎస్ఎల్‌వీ రాకెట్లు వాడారు.

సవాళ్లున్నా ముందుకే

- ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటన
- రోజ్‌గార్ మేళా ప్రారంభం
- 75,000 మందికి నియామక పత్రాలు



న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వ శాఖలు, విభాగాల్లో 10 లక్షల కొలువుల భర్తీకి ఉద్దేశించిన 'రోజ్‌గార్ మేళా'ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం లాంఛనంగా ప్రారంభించారు. దేశ వ్యాప్తంగా పలు చోట్ల ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన 75,000 మందికి వర్చువల్ విధానంలో నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నూతన ఉద్యోగాల సృష్టికి గత ఎనిమిదేళ్లుగా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాలు ఆర్థిక వ్యవస్థ దిగజారడంతో పెను సవాళ్లను ఎదుర్కొంటున్నాయని గుర్తుచేశారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం పెరిగిపోతున్నాయన్నారు.

ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ

''అంతర్జాతీయంగా పరిస్థితి బాగాలేదు. పెద్ద ఆర్థిక వ్యవస్థలే కుదేలైపోతున్నాయి. కరోనా వంటి మహమ్మారుల దుష్పరిణామాలు కేవలం 100 రోజుల్లో అంతమైపోవు. కరోనా వంటి సమస్యల నుంచి దేశాన్ని కాపాడడానికి ఎన్నో చర్యలు చేపట్టాం. మన ఆర్థిక వ్యవస్థ 10వ స్థానం నుంచి గత ఎనిమిదేళ్లలో 5వ స్థానానికి చేరుకుంది. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా తయారీ, మౌలిక సదుపాయాలు, టూరిజం వంటి రంగాలను ప్రోత్సహిస్తున్నాం. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు 'ముద్ర' పథకం కింద రుణాలు అందజేస్తున్నాం. యువత కోసం గరిష్ట సంఖ్యలో ఉద్యోగాలను సృష్టించడానికి ప్రభుత్వం బహుముఖంగా పనిచేస్తోంది. ఈ దిశగా 'రోజ్‌గార్ మేళా' ఒక ముఖ్యమైన మైలురాయి. యువతలో నైపుణ్యాలు పెంచి.. వ్యవసాయం, ఎంఎస్ఎంఈ రంగాలను పరుగులు పెట్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

దిగుమతిదారు నుంచి ఎగుమతిదారుగా..

డ్రోన్ పాలసీని సరళీకృతం చేశాం. స్పేస్ పాలసీ ద్వారా అంతరిక్షంపై పరిశోధనలకు ప్రైవేట్ సంస్థలకూ అవకాశం కల్పించాం. ముద్ర పథకం కింద రూ.20 లక్షల కోట్ల రుణాలిచ్చాం. 'స్టార్టప్ ఇండియా'తో మన యువత దుమ్ము రేపుతోంది. మన దేశం చాలా రంగాల్లో దిగుమతిదారు నుంచి ఎగుమతిదారుగా ఎదుగుతుండడం సంతోషకరం. రోడ్లు, ఓడరేవులు, విమానాశ్రయాలు, రైల్వే ట్రాక్‌ల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నాం. మౌలిక సదుపాయాల రంగంలో రూ.100 లక్షల కోట్లు ఖర్చు చేయాలని సంకల్పించాం'' అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

ఉచితాలు పోవాలి: మోదీ

సత్నా: దేశంలో సామాజిక–ఆర్థిక మార్పులకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన ముఖ్యసాధనంగా మారిందని మోదీ అన్నారు. మధ్యప్రదేశ్‌లోని సత్నా జిల్లాలో ఈ పథకం కింద నిర్మించిన ఇళ్లకు గృహప్రవేశాలను ఆయన రిమోట్ నొక్కి ప్రారంభించారు. పన్ను సొమ్మంతా ఉచితాల కింద పంచేస్తే ట్యాక్స్‌పేయర్లకు బాధ కలుగుతుందని పేర్కొన్నారు. ఉచితాలకు అడ్డుకట్ట పడాలని ఎంతోమంది కోరుకుంటున్నారని తెలిపారు. పీఎంఏవై కింద ఎనిమిదేళ్లలో 3.5 కోట్ల పక్కా ఇళ్లు నిర్మించామన్నారు. ఆ ఇళ్లు వారికి కోటల్లాంటివని, వాటిలోకి పేదరికాన్ని అడుగు పెట్టనివ్వకూడదని పిలుపునిచ్చారు.

క్లుప్తంగా...

మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం...

15 మంది దుర్మరణం

రేవా(మధ్యప్రదేశ్): వెలుగుల పండుగ దీపావళి జరుపుకునేందుకు సొంతూళ్లకు బయల్దేరిన కూలీల కుటుంబాల్లో విషాద చీకట్లు అలుముకున్నాయి. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఒక ప్రైవేట్ బస్సు హైదరాబాద్ నుంచి యూపీకి వెళ్తుండగా మధ్యప్రదేశ్‌లో జరిగిన ప్రమాదంలో 15 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఎక్కువ మంది కూలీలే. 40 మంది గాయాలపాలయ్యారు. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో మధ్యప్రదేశ్‌లోని రేవా జిల్లాలో 30వ నంబర్ జాతీయ రహదారిపై సొహాగీ ఘటి కొండ ప్రాంతంలో ముందు వెళ్తున్న ఒక వాహనాన్ని పొడవాటి ట్రక్కు ఢీకొట్టింది. ట్రక్కు డ్రైవర్ హఠాత్తుగా బ్రేకులు వేయడంతో దాని వెనకే వస్తున్న బస్సు దాన్ని బలంగా ఢీకొంది. ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు చెరో రూ.2 లక్షల ఆర్థికసాయం, క్షతగాత్రులకు చెరో రూ.50 వేలు ప్రధాని కార్యాలయం ప్రకటించింది.

కొండచరియలు విరిగి పడి నలుగురు మృతి

గోపేశ్వర్ (ఉత్తరాఖండ్): ఉత్తరాఖండ్ రాష్ట్రం చమోలీ జిల్లా పయిన్‌ఘర్ గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి కొండ చరియలు విరిగి ఇళ్లపై పడటంతో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు చనిపోయారు. మట్టి పెళ్లల కింద చిక్కుకున్న అయిదుగురిని ఆస్పత్రికి తరలించారు.

ఇటలీ ప్రధాని ప్రమాణం



రోమ్: నాజీ సిద్ధాంతాలను బలంగా నమ్మే బ్రదర్స్ ఆఫ్ ఇటలీ పార్టీ నేత జార్జియా మెలోని (45) శనివారం ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. రెండో ప్రపంచయుద్ధం ముగిశాక అతివాద నేత ప్రధాని కావడం ఇదే తొలిసారి. ఇటలీ తొలి మహిళా ప్రధానిగానూ ఆమె చరిత్ర సృష్టించారు. రాజకీయాలతో ఏ సంబంధమూ లేని ఐదుగురు టెక్నోక్రాట్స్‌ను మంత్రులుగా నియమించుకున్నారు!

ఆర్మీ హెలికాప్టర్ దుర్ఘటనలో... ఐదుకు చేరిన మృతులు

ఇటానగర్: అరుణాచల్‌ప్రదేశ్ లోయర్ సియాంగ్ జిల్లాలో ఆర్మీ హెలికాప్టర్ కూలిన ఘటనలో మృతుల సంఖ్య ఐదుకు చేరింది. రోజువారీ గస్తీలో ఉన్న అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్ శుక్రవారం చైనా సరిహద్దులకు 35 కిలోమీటర్ల దూరంలో మిగ్గింగ్ వద్ద అటవీ ప్రాంతంలో కూలిపోవడం తెలిసిందే. అందులో ఇద్దరు పైలట్లు సహా ఐదుగురు సిబ్బంది ఉన్నారు. ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ హెలికాప్టర్లతో గాలింపు చేపట్టి నాలుగు మృతదేహాలను స్వాధీనం చేసుకోగా మరొకటి శనివారం లభ్యమైంది. కాగా, సాంకేతిక లోపం ఏర్పడిందని ఘటనకు కొద్దిసేపటి ముందు పైలట్లు సమాచారం అందించినట్లు వెల్లడి కావడంతో కోర్ట్ ఆఫ్ ఎంక్వైరీకి ఆర్మీ ఆదేశించింది.

నిరుద్యోగులకు మొండిచెయ్యి

- మోదీపై రాహుల్ మండిపాటు
- కర్ణాటకలో ముగిసిన 'జోడో' యాత్ర



రాయచూరు రూరల్: కాంగ్రెస్ భారత్ జోడో యాత్ర కర్నాటకలో ముగిసింది. రాష్ట్రంలో రాహుల్ గాంధీ 500 కిలోమీటర్లకుపైగా పాదయాత్ర చేశారు. శనివారం రాయచూర్ పట్టణంలో బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ''కర్నాటకతో మా కుటుంబానికి సుదీర్ఘ అనుబంధముంది. నానమ్మ ఇందిరా, అమ్మ సోనియా ఇక్కడి నుంచి గెలిచారు'' అని గుర్తు చేసుకున్నారు. తమ కుటుంబానికి కర్ణాటక ప్రజలు అందించిన విజయాన్ని ఎప్పటికీ మర్చిపోలేనని అన్నారు. యువతకు ఉద్యోగాలిస్తామన్న హామీని ప్రధాని నరేంద్ర మోదీ తుంగలో తొక్కారని ధ్వజమెత్తారు. నిరుద్యోగులకు మొండి చెయ్యి చూపారని ఆరోపించారు. కర్ణాటకలో బీజేపీ నేతలు అన్ని పనుల్లో '40 శాతం కమీషన్' వసూలు చేస్తున్నారని విమర్శించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు దేశంలో హింస, ద్వేషాలను ప్రేరేపిస్తున్నాయని మండిపడ్డారు. 2023లో కర్ణాటక అసెంబ్లీ, 2024లో లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో రూ.500కు వంటగ్యాస్ సిలిండర్ అందజేస్తామన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రూ.3 లక్షల వరకు వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తామన్నారు. భారత్ జోడో యాత్ర ఆదివారం ఉదయం తెలంగాణలోకి ప్రవేశించనుంది.

జిన్‌పింగ్ మూడోస్సారి!

- సెంట్రల్ కమిటీ సభ్యునిగా ఎన్నిక
- ప్రధాని లీ తదితరులకు మొండిచేయి
- నేడు అధ్యక్షునిగా ఎన్నిక లాంఛనమే

బీజింగ్: చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ (69) రికార్డు స్థాయిలో వరుసగా మూడోసారి దేశ పగ్గాలు చేపట్టేందుకు సర్వం సిద్ధమైంది. ఈ మేరకు నేడు లాంఛనంగా ప్రకటన వెలువడనుంది. ఐదేళ్లకోసారి జరిగే వారం రోజుల కమ్యూనిస్టు పార్టీ సదస్సు శనివారం 205 మంది సెంట్రల్ కమిటీ సభ్యుల ఎన్నికతో ముగిసింది. ఆదివారం వీరంతా కలిసి 25 మంది పొలిటికల్ బ్యూరో సభ్యులను ఎన్నుకుంటారు. తర్వాత వారు దేశ పాలనా వ్యవహారాలన్నీ చక్కబెట్టేందుకు ఏడుగురు, లేదా అంతకంటే ఎక్కువ మందితో కీలకమైన స్టాండింగ్ కమిటీని ఎన్నుకుంటారు. వారిలోంచి ఒకరు ప్రధాన కార్యదర్శి పార్టీనీ, అధ్యక్ష హోదాలో దేశాన్నీ నడిపిస్తారు. జిన్‌పింగ్‌తో పాటు ఆయన మద్దతుదారులు చాలామంది సెంట్రల్ కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో జిన్‌పింగ్ వరుసగా మూడోసారి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై అధ్యక్షునిగా కొనసాగడం లాంఛనమేనని పరిశీలకులు భావిస్తున్నారు. చైనా కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపకుడు మావో జెడాంగ్అనంతరం పదేళ్లకు పైగా అధ్యక్ష పదవిలో కొనసాగనున్న తొలి నేతగా ఆయన రికార్డు సృష్టించనున్నారు. అంతేగాక మావో మాదిరిగానే జీవితకాలం పదవిలో కొనసాగినా ఆశ్చర్యం లేదంటున్నారు. మావో అనంతరం చైనా అధ్యక్షులైన వారంతా పార్టీ నియమావళి ప్రకారం రెండుసార్లు పదవీకాలం పూర్తయ్యాక తప్పుకుంటూ వచ్చారు.

కమిటీలో కుదుపులు

పలువురు ప్రముఖులను ఇంటిదారి పట్టిస్తూ సెంట్రల్ కమిటీని భారీగా ప్రక్షాళించారు. జిన్‌పింగ్ తర్వాత నంబర్ టూగా కొనసాగుతున్న ప్రధాని లీ కీ కియాంగ్ (67), ఉప ప్రధాని హన్ జెంగ్ (68), నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ చైర్మన్ లీ జాన్షు (72), చైనీస్ పీపుల్స్ పొలిటికల్ కన్సల్టేటివ్ కాన్ఫరెన్స్ చైర్మన్ వాంగ్ యాంగ్ (67) సహా పలువురు ప్రముఖులకు కమిటీలో చోటు దక్కకపోవడం విశేషం! పైగా వీరంతా పదవీకాలం ముగుస్తున్న జిన్‌పింగ్ సారథ్యంలోని ప్రస్తుత స్టాండింగ్ కమిటీలో సభ్యులు కూడా!! జిన్‌పింగ్‌కు మరిన్ని విశేషాధికారాలు కట్టబెడుతూ శనివారం సదస్సు తీర్మానాలను ఆమోదించింది. అనంతరం జిన్‌పింగ్ ప్రసంగించారు. ''కష్టించేందుకు, గెలిచేందుకు భయపడొద్దు. చిత్తశుద్ధితో ముందుకు సాగాలి'' అంటూ పార్టీ నేతలకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



జింటావో గెంటివేత!

సదస్సు ముగింపులో హైడ్రామా

కమ్యూనిస్టు పార్టీ సదస్సు ముగింపు సందర్భంగా హైడ్రామా చోటుచేసుకుంది. మాజీ అధ్యక్షుడు హూ జింటావో (79)ను మీడియా సాక్షిగా హాల్ నుంచి గెంటేశారు. జిన్‌పింగ్ పక్కన ఇతర అత్యున్నత స్థాయి నేతలతో పాటు ముందు వరుసలో కూర్చుని ఉన్న ఆయనతో ఇద్దరు వచ్చి కాసేపు మాట్లాడారు. చివరికి జింటావో అయిష్టంగానే వారితో పాటు వెళ్లిపోయారు. దాంతో పార్టీ నాయకులంతా బిత్తరపోయారు. మీడియాను హాల్‌లోకి అనుమతించాక అందరి ముందే ఇదంతా జరగడం యాదృచ్ఛికం కాదని భావిస్తున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. 2012లో జింటావో నుంచే జిన్‌పింగ్ చైనా అధ్యక్ష పగ్గాలు స్వీకరించడం గమనార్హం!

పండుగ పచ్చగా

గ్రీన్ క్రాకర్స్‌కు పెరిగిన ఆదరణ

దీపావళి వచ్చేసింది. అమావాస్య చీకటి రోజున దివ్వెల కాంతులతో పాటు కాకరపువ్వొత్తుల చిటపటలు, మతాబుల వెలుగులు, చిచ్చుబుడ్ల మెరుపులు, లక్ష్మీబాంబుల మోతలు లేకుండా పండుగకి కళే రాదు. మరి ఈ బాణాసంచాతో పర్యావరణం, వ్యక్తిగత ఆరోగ్యం దెబ్బ తింటోంది. అందుకే ఇప్పుడు అందరూ ప్రత్యామ్నాయం వైపు చూస్తున్నారు. పర్యావరణాన్ని కాపాడుకుంటూ పండగ సరదా తీర్చుకోవాలంటే గ్రీన్ క్రాకర్స్ మార్గం కావడంతో వాటికి ఆదరణ పెరుగుతోంది.

ఏమిటీ గ్రీన్ క్రాకర్స్

కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సీఎస్ఐఆర్)–నేషనల్ ఎన్విరాన్‌మెంట్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఎన్ఈఈఆర్ఐ) ప్రకారం తక్కువ షెల్ సైజుతో, రసాయనాలు తక్కువగా వినియోగిస్తూ, బూడిద వాడకుండా తయారు చేసే బాణసంచాను గ్రీన్ క్రాకర్స్‌గా పిలుస్తున్నారు. మామూలుగా వాడే హానికరమైన సల్ఫర్ నైట్రేట్స్, సోడియం, లెడ్, మెగ్నీషియం, బేరియం, అత్యంత హానికరమైన బ్లాక్ పౌడర్‌ను వీటిలో వాడరు. అందుకే వీటితో కాలుష్యం 30% తక్కువగా ఉంటుంది. శబ్ద కాలుష్యమూ తక్కువే. సాధారణ బాణసంచా 160 డెసిబుల్ శబ్దంతో పేలితే ఇవి 110 డెసిబుల్ శబ్దం చేస్తాయి. వాయు కాలుష్యం అధికంగా ఉన్న నగరాల్లో గ్రీన్ క్రాకర్స్‌కు మాత్రమే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జీటీ) అనుమతినిచ్చింది.

గ్రీన్ క్రాకర్స్‌ని గుర్తించడం ఎలా ?

ఎన్ఈఈఆర్ఐ ఫార్ములా ప్రకారం ప్రస్తుతం తమిళనాడులో ప్రఖ్యాత బాణాసంచా కేంద్రమైన శివకాశీలోనే తయారు చేస్తున్నారు. వీటిని గుర్తించడానికి వీలుగా సీఎస్ఐఆర్–ఎన్ఈఈఆర్ఐ ఆకుపచ్చ రంగు లోగోను బాణాసంచా బాక్సులపై ముద్రిస్తున్నారు. క్యూఆర్ కోడ్ కూడా ఈ బాక్సులపై ఉంటుంది. గ్రీన్ క్రాకర్స్ మూడు రకాలున్నాయి.

స్వాస్: వీటిని కాల్చినప్పుడు నీటి ఆవిరి కూడా విడుదలై గాల్లో ధూళిని తగ్గిస్తుంది. గాలిలో సూక్ష్మ ధూళికణాలు 30% తగ్గుతాయి

స్టార్: వీటిలో పొటాషియం నైట్రేట్, సల్ఫర్ వాడరు వాయు కాలుష్యానికి కారణమైన పర్టిక్యులర్ మేటర్ (పీఎం)ని తగ్గించడంతో పాటు శబ్ద కాలుష్యాన్ని కూడా నివారిస్తాయి

సఫల్: ఈ రకమైన గ్రీన్ క్రాకర్స్‌లో మెగ్నీషియమ్‌కు బదులుగా అల్యూమినియమ్ తక్కువ మోతాదులో వాడతారు.సంప్రదాయ బాణాసంచాతో పోలిస్తే శబ్ద కాలుష్యం తక్కువ.

కేంద్రం లైసెన్స్ ఇచ్చిన కేంద్రాల్లోనే గ్రీన్ క్రాకర్స్ కొనుగోలు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

ఈ ఏడాదే ఆదరణ ఎందుకు ?

పర్యావరణానికి, ప్రజారోగ్యానికి ముప్పుని గుర్తించిన సుప్రీం కోర్టు బాణాసంచాను నిషేధిస్తూ అక్టోబర్ 23, 2018 దీపావళికి ముందు సంప్రదాయ బాణాసంచాపై నిషేధం విధిస్తూ సంచలన తీర్పు చెప్పింది. గ్రీన్ క్రాకర్స్‌కి మాత్రమే అనుమతినిచ్చింది. 2019లో దీపావళి సమయంలో గ్రీన్ క్రాకర్స్‌పై గందరగోళంతో బాణాసంచా పరిశ్రమ భారీగా నష్టపోయింది. వేటిని గ్రీన్ అనాలో వేటి కాదో తెలీక, తయారీదారులకే వీటిపై అవగాహన లేకపోవడంతో ఆ ఏడాది దీపావళి పండగ కళ తప్పింది. ఆ తర్వాత వరసగా రెండేళ్లు కరోనా మహమ్మారి ప్రభావం పండగపై పడింది. 2021లో సుప్రీం కోర్టు ఆకుపచ్చ రంగుని వెదజల్లే బేరియమ్‌ను వాడే టపాసులకి అనుమతి లేదని మరోసారి స్పష్టం చేసింది. సుప్రీం తీర్పు వచ్చి నాలుగేళ్లు కావడంతో ఇప్పుడు వీటిపై అందరికీ అవగాహన పెరుగుతోంది. అయినప్పటికీ బాణాసంచా ఉత్పత్తి గత ఏడాదితో పోలిస్తే 50% తగ్గిపోయిందని శివకాశీలో తయారీదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఏయే రాష్ట్రాల్లో ఎలా?

కాలుష్యంతో సతమతమయ్యే ఢిల్లీలో జనవరి 1 దాకా అన్ని రకాల బాణసంచాపై నిషేధముంది. కొన్ని రాష్ట్రాలు గ్రీన్ క్రాకర్స్‌కు అనుమతినిచ్చాయి. పశ్చిమ బెంగాల్‌లో దీపావళి రోజు మాత్రం క్రాకర్స్‌ను కాల్చుకోవచ్చు. పంజాబ్ రాత్రి 8 నుంచి 10 వరకే గ్రీన్ క్రాకర్స్‌కు అనుమతించింది. హరియాణా కూడా గ్రీన్ క్రాకర్స్‌కే అనుమతినిచ్చింది.

– సాక్షి, నేషనల్ డెస్క్





సాధారణం కంటే ఆరు రెట్లు వేగంగా ఎదిగిన మొక్కలివి. ఉత్తర స్కాట్లాండ్‌లో 'నిట్టనిలువు ఎల్ఈడీ' టెక్నాలజీతో మొక్కల పెంపకానికి కృషిచేస్తున్నారు. బ్రిటన్ కర్బన ఉద్గారాల తటస్థతకు ఈ విధానం ఎంతగానో ఉపయోగపడుతుందని స్కాట్లాండ్ పరిశోధకుడు కెన్నీ హే చెప్పారు. ఇంటెలిజెంట్ గ్రోత్ సొల్యూషన్స్ అనే సంస్థలో తీసిందీ ఫొటో.

రిషి, బోరిస్ నువ్వా, నేనా?

లండన్: బ్రిటన్ ప్రధాని రేసు ఆసక్తికరంగా మారుతోంది. భారతీయ సంతతికి చెందిన మాజీ ఆర్థిక మంత్రి రిషి సునాక్ (42) ముందున్నట్టు ఆయన మద్దతుదారులు చెబుతున్నారు. కన్జర్వేటివ్ పార్టీ నేతగా, తద్వారా ప్రధానిగా పగ్గాలు చేపట్టేందుకు నామినేషన్ కోసం అవసరమైన 100 మంది పార్టీ ఎంపీల మద్దతు ఆయనకు ఇప్పటికే సమకూరిందని వారు వెల్లడించారు. ఈ నేపథ్యంలో కుటుంబంతో కరేబియన్ దీవులకు విహారయాత్రకు వెళ్లిన మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ హుటాహుటిన లండన్ తిరిగొచ్చారు. ఆయనకు కూడా 100 మంది ఎంపీల మద్దతు సమకూరిందని ఆయన వర్గీయులు చెప్పుకొచ్చారు. రిషి, జాన్సన్ ఇప్పటిదాకా తాము రేసులో ఉన్నట్టు వెల్లడించలేదు. రిషిని సమర్థిస్తున్న మంత్రులు, పార్టీ ఎంపీల సంఖ్య వేగంగా పెరుగుతోంది. అయితే మళ్లీ ప్రధాని కావాలని తహతహలాడుతున్న బోరిస్ పోటీ లేకుండా నెగ్గేలా వ్యూహాలు పన్నుతున్నట్టు వార్తలు వస్తున్నాయి. అందులో భాగంగా రిషిని తప్పుకోవాలని కోరినట్టు ప్రచారం జరుగుతోంది.



కమల దీపావళి వేడుకలు

భర్తతో కలిసి వాషింగ్టన్‌లోని తన అధికార నివాసంలో సంబరంగా దీపావళి వేడుకలు జరుపుకుంటున్న భారత సంతతికి చెందిన అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్

వాడవాడనా వేడుక

ఉత్సాహంగా 'గడప గడపకు మన ప్రభుత్వం'

సాక్షి, నెట్‌వర్క్: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ఉత్సాహంగా సాగుతోంది. గ్రామాల్లో పర్యటిస్తున్న ప్రజాప్రతినిధులకు ప్రతి ఇంటి వద్ద ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభిస్తోంది. అన్ని జిల్లాల్లో శనివారం ఈ కార్యక్రమం సాగింది. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఏమైనా సమస్యలు తమ దృష్టికి వచ్చిన వెంటనే అక్కడికక్కడే వాటిని పరిష్కరించారు.


బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా జి.మూలపాలెంలో సంక్షేమ పథకాల కరపత్రాన్ని మహిళకు అందిస్తున్న ఎమ్మెల్యే పొన్నాడ సతీష్


అన్నమయ్య జిల్లా రాయచోటిలో ప్రజలకు ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి


అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం అమలాపురంలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బాబూరావు


గుంటూరు జిల్లా మంగళగిరిలో లబ్ధిదారులకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి

భారత్‌కు దిక్సూచి.. నావిక్

దేశీయ నావిగేషన్ వ్యవస్థ 'నావిక్'ను రూపొందించిన ఇస్రో.. జీపీఎస్ కంటే మెరుగైన సామర్థ్యం

- 2018 నుంచి 'నావిక్'ను ఉపయోగిస్తున్న రక్షణ, పోలీసు శాఖలు
- త్వరలో సాధారణ ప్రజలకూ అందుబాటులోకి..
- మొబైల్ ఫోన్లలోనూ పొందుపరచాలని కంపెనీలకు కేంద్రం ఆదేశం

అది 1999.. కశ్మీర్‌లోని కార్గిల్ శిఖరాలను ఆక్రమించిన పాక్ ప్రేరేపిత ఉగ్ర సంస్థలను తరిమికొట్టేందుకు భారత ప్రభుత్వం 'ఆపరేషన్ విజయ్'ను చేపట్టింది. ఉగ్రవాదుల అనుపానులను తెలుసుకోవడానికి అమెరికా నావిగేషన్ వ్యవస్థ 'గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ (జీపీఎస్) సహకారాన్ని ప్రభుత్వం కోరింది. అయితే భారత వినతిని అమెరికా తిరస్కరించింది. ఈ ఘటన భారత్ సొంతంగా నావిగేషన్ వ్యవస్థ రూపొందించుకునేందుకు బీజం వేసింది. అదే 'నావిగేషన్ విత్ ఇండియన్ కాన్‌స్టలేషన్ (నావిక్). 2018 నుంచి దేశంలో రక్షణ, పోలీసు శాఖలు ఉపయోగిస్తున్న ఈ నావిక్ వ్యవస్థ త్వరలోనే దేశ ప్రజలకూ అందుబాటులోకి రానుంది. - సాక్షి, అమరావతి



స్వదేశీ నావిగేషన్ వ్యవస్థ అవసరం..

ఆధునిక సమాచార, సాంకేతిక యుగంలో నావిగేషన్ వ్యవస్థ కీలకపాత్ర పోషిస్తోంది. ఇప్పటివరకు అమెరికా నావిగేషన్ వ్యవస్థ జీపీఎస్‌పైనే భారత్‌తో సహా పలు దేశాలు ఆధార పడుతున్న సంగతి తెలిసిందే. అయితే యుద్ధాలు, ఉగ్ర దాడులు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో అమెరికా తన జీపీఎస్‌ను ఇతర దేశాలకు అందుబాటులో లేకుండా చేస్తోంది. దీంతో సొంత నావిగేషన్ వ్యవస్థను రూపొందించుకోవాల్సిన అవసరం ఆయా దేశాలకు ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఇప్పటికే యూరోపియన్ యూనియన్, రష్యా, చైనా, జపాన్ వంటి దేశాలు సొంతంగా నావిగేషన్ వ్యవస్థను రూపొందించుకున్నాయి. కేంద్ర ప్రభుత్వం కూడా సొంత నావిగేషన్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఇస్రోను ఆదేశించింది. దీంతో 'ఇండియన్ రీజనల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ (ఐఆర్ఎన్ఎస్ఎస్) ప్రాజెక్టు కింద ఇస్రో భారత నావిగేషన్ వ్యవస్థ.. 'నావిక్'ను రూపొందించే ప్రక్రియను 2006లో ప్రారంభించింది. రూ.1,400 కోట్లతో చేపట్టిన ఈ ప్రాజెక్టును 2012 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే అనివార్య కారణాలతో 2018 నాటికి ఇది పూర్తయింది. అప్పటి నుంచి కేంద్ర రక్షణ శాఖతోపాటు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పోలీసు శాఖలు నావిక్ వ్యవస్థను ఉపయోగిస్తున్నాయి. ఉగ్రవాదుల ఏరివేత ఆపరేషన్లు, ప్రకృతి విపత్తులు, సహాయ–పునరావాస కార్యక్రమాలు, వాహనాల ట్రాకింగ్ తదితర అవసరాలకు నావిక్‌ను ఉపయోగిస్తున్నారు.

'జీపీఎస్' కంటే కచ్చితం..

అమెరికా జీపీఎస్ కంటే నావిక్ మనదేశానికి సంబంధించినంతవరకు మెరుగైన, కచ్చితమైన నావిగేషన్ పరిజ్ఞానాన్ని అందిస్తోందని నిపుణులు చెబుతున్నారు. భూస్థిర కక్ష్యలో 3,600 కి.మీ. ఎత్తులో ఉన్న 8 ఉపగ్రహాలను సమ్మిళితం చేసి ఈ నావిగేషన్ వ్యవస్థను రూపొందించారు. అమెరికా జీపీఎస్‌కు మార్గనిర్దేశం చేస్తున్న ఉపగ్రహాల కంటే నావిక్‌కు అనుసంధానించిన ఉపగ్రహాలు ఎక్కువ ఎత్తులో ఉండటం విశేషం. నావిక్.. డ్యూయల్ ఫ్రీక్వెన్సీ బాండ్లను ఉపయోగించుకుంటూ పనిచేస్తోంది. దీంతో జీపీఎస్ కంటే మెరుగైన, కచ్చితమైన జియో పొజిషనింగ్‌తో కూడిన సమాచారాన్ని అందిస్తోంది. భారత భూభాగంతోపాటు మన దేశ సరిహద్దుల నుంచి 1,500 కి.మీ. పరిధిలో ప్రాంతానికి సంబంధించిన జియో పొజిషనింగ్ సమాచారాన్ని కూడా కచ్చితంగా అందించే సామర్థ్యం 'నావిక్' వ్యవస్థ సొంతం. కాగా అమెరికా, రష్యా, చైనాల నావిగేషన్ వ్యవస్థలు భూమి మీద ఏ ప్రాంతంలోనైనా జియో పొజిషనింగ్ సమాచారాన్ని అందించే సామర్థ్యం కలిగి ఉన్నాయి. అదే రీతిలో భూగోళమంతా నావిగేషన్ సమాచారాన్ని అందించే సామర్థ్యానికి నావిక్‌ను తీర్చిదిద్దే పనిలో ఇస్రో ఉంది.

మరికొంత సమయం కావాలంటున్న కంపెనీలు..



ప్రస్తుతం ప్రభుత్వ శాఖలు వినియోగిస్తున్న నావిక్‌ను దేశ ప్రజలకు అందుబాటులోకి తేవాలని కేంద్రం తాజాగా నిర్ణయించింది. 2023 జనవరి నుంచి భారత్‌లో విక్రయించే మొబైల్ ఫోన్లలో నావిక్ పరిజ్ఞానాన్ని పొందుపరచాలని మొబైల్ ఫోన్ల తయారీ కంపెనీలు యాపిల్, శాంసంగ్, షావోమీ మొదలైనవాటికి గత నెలలో స్పష్టం చేసింది. అయితే నావిక్ పరిజ్ఞానాన్ని పొందుపరిచేందుకు తమ మొబైల్ ఫోన్ల హార్డ్‌వేర్‌లో మార్పులు చేయాల్సి ఉన్నందున మరికొంత సమయం కావాలని కంపెనీలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. 2023లో భారత్ మార్కెట్‌లోకి ప్రవేశపెట్టాల్సిన మొబైల్ ఫోన్ల ఉత్పత్తిని ఇప్పటికే ప్రారంభించినందున ఈ మేరకు గడువు పొడిగించాలని విజ్ఞప్తి చేశాయి. అమెరికా జీపీఎస్‌ను అందిస్తున్న ఎల్1 ఉపగ్రహం ఫ్రీక్వెన్సీలోనే 'నావిక్'ను కూడా అందించాలని కొన్ని కంపెనీలు ప్రతిపాదించాయి. ఇలా అయితే జీపీఎస్, నావిక్ రెండింటిని అందించే రీతిలో మొబైల్ ఫోన్లను రూపొందించొచ్చని కంపెనీలు భావిస్తున్నాయి. అయితే ఇస్రో తిరస్కరించింది. తాము సొంతంగా ఎల్5 ఉపగ్రహం ఫ్రీక్వెన్సీలోనే నావిక్‌ను అందుబాటులో ఉంచుతామని స్పష్టం చేసింది. ఈ విషయంలో మొబైల్ ఫోన్ల తయారీ కంపెనీలు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నాయి. కాగా దేశంలో విక్రయించే మొబైల్ ఫోన్లలో ఎప్పటి నుంచి నావిక్ అందుబాటులోకి రానుందనే అంశంపై త్వరలో స్పష్టత రానుంది.

చట్ట ప్రకారమే సీఐడీ దర్యాప్తు

ఈనాడు కథనాన్ని ఖండించిన సీఐడీ

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ సీఐడీ చట్టబద్ధమైన సంస్థ అని.. ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ), ద కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ (సీఆర్పీసీ) వంటి చట్టాలకనుగుణంగా నేరాలు నమోదైనప్పుడు నిష్పక్షపాతంగా, నిర్భయంగా దర్యాప్తు నిర్వహించడమే సీఐడీ విధి అని ఆ విభాగం స్పష్టంచేసింది. దీనివల్ల ఇబ్బంది పడిన వాళ్లు రకరకాల ఆరోపణలు చేయడం సహజమని.. నేరస్తులు చేసే ఆరోపణలకు కోర్టుగానీ, సమాజంగానీ ఎటువంటి విలువ ఇవ్వదని.. అటువంటి వారే అధికార పార్టీ ఒత్తిళ్లు ఉన్నాయని, ప్రభుత్వం ఒత్తిడి చేస్తోందని దుష్ప్రచారం చేస్తుంటారని తెలిపింది. ఈనాడు దినపత్రికలో 'ఇప్పుడు సరే.. ముందుందు ఎలా?' శీర్షికతో శనివారం వచ్చిన కథనాన్ని సీఐడీ ఖండించింది. అది ఒక తప్పుడు వార్తగా పేర్కొంటూ ఓ ప్రకటన విడుదల చేసింది. దానిలో ముఖ్యాంశాలు...

సెక్షన్ 41ఎపై దుష్ప్రచారం

సీఐడీ కేవలం చట్టపరంగా, చట్టబద్ధంగా మాత్రమే పనిచేస్తుంది. ఆ చర్యలు చట్టబద్ధం కాదని భావిస్తే వారు కోర్టును ఆశ్రయించొచ్చు. అసలు సెక్షన్ 41ఎ సీఆర్పీసీ అర్థం తెలీకుండా చాలామంది దానిపై దుష్ప్రచారం చేస్తున్నారు. అర్నేష్‌కుమార్, స్టేట్ ఆఫ్ బీహార్ కేసులో విచక్షణారహితంగా అరెస్టుచేయొద్దని సుప్రీంకోర్టు చెప్పిందే తప్ప.. ఏడేళ్లలోపు శిక్షపడే అవకాశమున్న కేసులన్నింటిలో పూర్తిగా అరెస్టుచేయొద్దని కాదు. అదేవిధంగా నేరస్తుడు ఆధారాలు మాయంచేసే అవకాశముందని భావించినప్పుడు, నిందితుడు దర్యాప్తునకు సహకరించకుండా తప్పించుకుని, చిక్కకుండా పారిపోయే అవకాశమున్నప్పుడు.. నేరస్తుడు తిరిగి ఆ నేరాన్ని మళ్లీ చేసే అవకాశమున్నప్పుడు అరెస్టుచేయవచ్చని సెక్షన్ 41ఎతోపాటు అర్నేష్‌కుమార్ కేసులోనూ సుప్రీంకోర్టు చెప్పింది. ఈ నిజాలను దాచి ఏడేళ్లలోపు శిక్ష ఉన్న ఏ కేసులోనూ అరెస్టు చేయకూడదని, అరెస్టుచేస్తే అదేదో పెద్ద నేరమని కొందరు చట్టాన్ని వక్రీకరించి దుష్ప్రచారం చేస్తున్నారు.

రాజకీయ లబ్ధికే తప్పుడు ఆరోపణలు

ఎవరైనా నేరానికి పాల్పడినప్పుడు, చట్టాన్ని ఉల్లంఘించినప్పుడు చర్యలు తీసుకోవడం పోలీసుల కర్తవ్యం. ఆ నేరస్తుడు తమను ఏదైనా చేస్తారేమోనని భయపడే వాళ్లు పోలీసు వృత్తికి పనికిరారు. అటువంటి పిరికితనంతో పనిచేసే వారు సీఐడీలోగానీ పోలీసు శాఖలోగానీ ఎవరూ లేరు. ఇక వివిధ నేరాల్లో గత మూడేళ్లలో 150 మందికి పైగా నేరస్తుల్ని అరెస్టుచేశాం. ఎవరూ తమను కస్టడీలో హింసించారని గానీ, మానవ హక్కుల ఉల్లంఘన జరిగిందని కానీ ఫిర్యాదు చేయలేదు. కానీ, కొంతమంది రాజకీయ లబ్ధికోసం ప్రభుత్వాన్ని, దర్యాప్తు సంస్థను అభాసుపాలు చేయడానికి తప్పుడు ఆరోపణలు చేశారు.

మీ సమాచారం బయటకొస్తే మీరు ఊరుకుంటారా?

సిబ్బంది, అధికారుల కదలికలపై నిఘా పెడుతున్నారని ఆ కథనంలో ఈనాడు పేర్కొంది. సీఐడీలో, పోలీస్ శాఖలో ఉండి బయటకి సమాచారం ఇచ్చేవారిని ఏమీ అనొద్దు అన్నట్లుగా... ఆ పత్రిక కథనం ఉంది. ఈనాడులో పనిచేసే సిబ్బంది ఆ సంస్థ విలువైన సమాచారాన్ని బయటకు చేరవేస్తే సదరు పత్రిక యాజమాన్యం ఉపేక్షిస్తుందా? మరి సీఐడీ అటువంటి చర్యలు తీసుకుంటే మీకేమిటి ఇబ్బంది? ఇక సీఐడీ నుంచి వెళ్లిపోవాలనుకునే పరిస్థితి కూడా ఏమీలేదు. నిజానికి సీఐడీలోకి రావడానికి అనేకమంది సిద్ధంగా ఉన్నారు. కానీ, ఖాళీలు లేక వారిని సీఐడీలోకి తీసుకోలేని పరిస్థితి ఉంది. ఇక సీఐడీ నుంచి ఎవరైనా వెళ్లిపోవడానికి సుముఖత చూపితే వారిని ఆపడంలేదు. కాబట్టి.. ఈనాడు కథనం, ఒక దర్యాప్తు సంస్థ నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తుంటే భయపడ్డ నేరస్తుల ప్రతిస్పందనలా ఉంది తప్ప అదొక వార్తలా లేదు.

క్లుప్తంగా

అమరావతి పాదయాత్ర డ్రామా అని తేలిపోయింది

755వ రోజు రిలే నిరాహార దీక్షలో బహుజన నాయకులు


రిలే దీక్షలో పాల్గొన్న బహుజన నేతలు

తాడికొండ: అమరావతి పాదయాత్ర పెయిడ్ ఆర్టిస్టులతో నడుస్తున్న డ్రామా కంపెనీ అని తేలిపోయిందని బహుజన పరిరక్షణ సమితి నాయకులు అన్నారు. తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు శనివారం నాటికి 755వ రోజుకు చేరాయి. పలువురు నాయకులు మాట్లాడుతూ.. కుల అజెండాతో నడుస్తున్న అమరావతి ఉద్యమం ఇక మూతపడక తప్పదని, ఓ జెండా, అజెండా లేకుండా ప్రజలను రెచ్చగొట్టేందుకు చేస్తున్న దొంగ ఉద్యమానికి ఆంక్షలు విధించడంతో అసలు రైతులే లేక వెలవెలబోయి నాలుగు రోజులు వాయిదా వేయడమే వారిది దొంగ యాత్ర అనడానికి నిదర్శనమన్నారు. పెయిడ్ ఉద్యమాలు వెనుక ఉన్న బాబు, ఆయన అనుయాయులను అరెస్టు చేసి జైల్లో పెట్టాలని డిమాండ్ చేశారు. 85 శాతం ఓటు బ్యాంకు ఉన్న బహుజనులు ఎటు మొగ్గు చూపితే వారికే అధికారం వస్తుందనే నిజం తెలుసుకుని కులవాదులు మసలుకుంటే మంచిదని హెచ్చరించారు. బహుజన పరిరక్షణ సమితి నాయకులు మాదిగాని గురునాథం, నూతక్కి జోషి, పులి దాసు, బేతపూడి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతో పొత్తు ప్రసక్తే లేదు

బీజేపీ ఏపీ వ్యవహారాల సహ ఇన్‌చార్జి సునీల్ దేవ్‌ధర్

సాక్షి, న్యూఢిల్లీ: టీడీపీతో పొత్తు పెట్టుకొనే ప్రసక్తే లేదని బీజేపీ ఏపీ వ్యవహారాల సహ ఇన్‌చార్జి సునీల్ దేవ్‌ధర్ తేల్చిచెప్పారు. గతంలో టీడీపీతో పొత్తు పెట్టుకుని బీజేపీ చేదు అనుభవాలు చవిచూసిందన్నారు. టీడీపీ, వైఎస్సార్‌సీపీ రెండూ కుటుంబ, అవినీతి పార్టీలని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో జనసేన, బీజేపీ కలిసి పోటీ చేస్తాయని స్పష్టం చేశారు. శనివారం ఢిల్లీలో తన నివాసంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ భేటీపై అపోహలు వద్దన్నారు. పవన్ కోరిన రోడ్‌మ్యాప్‌పై తాము అంతర్గతంగా చర్చించుకుంటామని తెలిపారు. ఈ విషయంపై మీడియాతో మాట్లాడాల్సిన అవసరం లేదన్నారు. ఇక ఇటీవల పార్టీ వ్యవహారాలపై కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకోవడం లేదన్నారు.

ఉత్తరాంధ్రని మోసం చేసింది చంద్రబాబే

- టీడీపీ హయాంలోనే విశాఖలో భూకుంభకోణాలు
- మహిళలకు పవన్‌కళ్యాణ్ క్షమాపణ చెప్పాల్సిందే...
- ఆయనకు మహిళా కమిషన్ నోటీసు ఇవ్వడం సమంజసమే
- మీడియాతో మంత్రి విడదల రజిని


మాట్లాడుతున్న వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాస్

సాక్షి, విశాఖపట్నం: పద్నాలుగేళ్లు ముఖ్యమంత్రిగా చేశానని చెప్పుకునే చంద్రబాబు అన్ని రంగాల్లోనూ ఉత్తరాంధ్రను మోసంచేశారని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని విమర్శించారు. విశాఖపట్నం జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశంలో ఇన్‌చార్జి మంత్రి హోదాలో శనివారం ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఉత్తరాంధ్ర వెనుకబాటుతనాన్ని దూరం చేసేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశాఖను కార్యనిర్వాహక రాజధానిగా చేయాలని భావిస్తున్నారని తెలిపారు. అయితే, ఈ ప్రాంత అభివృద్ధిని ఓర్వలేని చంద్రబాబు బ్యాచ్.. వికేంద్రీకరణని వ్యతిరేకిస్తూ.. ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. విశాఖలో భూ కుంభకోణాలు వెలుగులోకి వచ్చిన 2018లో సీఎంగా చంద్రబాబే ఉన్నారని ఆమె గుర్తుచేశారు. అప్పట్లో భూ రికార్డులు మాయం చేసిన ఘనత టీడీపీ నేతలదేనన్నారు. మూడు రాజధానుల ఏర్పాటు ఇష్టం లేని పచ్చమీడియా.. ప్రభుత్వంపైనా మంత్రులపైనా విషపు రాతలు రాస్తే వాటికి స్పందించాల్సిన అవసరంలేదన్నారు. అమరావతి రైతుల విషయంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఎలాంటి దుందుడుకు చర్యలకు పాల్పడటంలేదని స్పష్టంచేశారు.

పవన్ వ్యాఖ్యలు బాధాకరం

ఇక విశాఖ ఎయిర్‌పోర్టులో జరిగిన దాడి ఘటనకు క్షమాపణ చెప్పాల్సిందిపోయి మహిళలను కించపరుస్తూ పవన్‌కళ్యాణ్ మాట్లాడడం అవమానకరమన్నారు. మన వివాహ వ్యవస్థను ఆయన అగౌరవపరిచేలా మాట్లాడటం బాధాకరమని రజిని వ్యాఖ్యానించారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడిన పవన్‌కు మహిళా కమిషన్ నోటీసు ఇవ్వడం సమంజసమేనని.. ఆయన వెంటనే మహిళలకు క్షమాపణ చెప్పాల్సిందేనని ఆమె డిమాండ్ చేశారు. ఇక గుంటూరులో కిడ్నాప్ అయిన ఆరేళ్ల బాబును సురక్షితంగా ఆ కుటుంబానికి అప్పగించామని తెలిపారు. 24 గంటల్లోనే కేసును ఛేదించామన్నారు.

ప్రజల గుండెల్లో 'కాటన్'ది చెరగని ముద్ర

- ఆయన కృషితో గోదావరి జిల్లాలు సస్యశ్యామలం
- ప్రపంచ వారసత్వ సంపదగా కాటన్ బ్యారేజ్ ఎంపికవ్వడం గర్వకారణం
- జలవనరుల శాఖ మంత్రి అంబటి


మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు. పక్కన మంత్రులు వనిత, వేణు తదితరులు

సాక్షి, రాజమహేంద్రవరం: ప్రపంచ చరిత్ర పుటల్లో కాటన్ బ్యారేజీ ప్రత్యేక స్థానం సంపాదించిందని, ఇది ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందడం, ఇంటర్నేషనల్ కమిషన్ ఆన్ ఇరిగేషన్ అండ్ డ్రైనేజీ అవార్డును తాను స్వీకరించడం ఎంతో గర్వంగా ఉందని జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు చెప్పారు. శనివారం ధవళేశ్వరంలోని సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్ వద్ద నిర్వహించిన సభలో ఆయన ప్రసంగించారు. బ్యారేజ్ నిర్మాణంతో ఉభయ గోదావరి జిల్లాలను సర్ ఆర్థర్ కాటన్ సస్యశ్యామలం చేశారని కొనియాడారు. అందువల్లే ఇప్పటికీ ప్రజల గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని చెప్పారు. రూ.2 కోట్ల సీఎస్ఆర్ నిధులతో కాటన్ బ్యారేజ్ రహదారి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. కాటన్ మ్యూజియం అభివృద్ధికి కూడా చర్యలు తీసుకుంటామన్నారు. మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ.. మనం తినే ప్రతి బియ్యపు గింజలోనూ కాటన్ ఉన్నారని కీర్తించారు. హోం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. బ్యారేజీకు పూర్వ వైభవం తీసుకొచ్చేలా నిధులు కేటాయించాలని జలవనరుల శాఖ మంత్రిని కోరారు. కాటన్ బ్యారేజ్ వల్ల గోదావరి జిల్లాలు అన్నపూర్ణగా వెలుగొందుతున్నాయని పేర్కొన్నారు. రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్ మాట్లాడుతూ ప్రపంచ వారసత్వ సంపదగా కాటన్ బ్యారేజ్ ఎంపికవ్వడం గొప్ప విషయమన్నారు. మనకున్న సంపదను పరిరక్షించడం ముఖ్యమని ఐసీఐడీ వైస్ చైర్మన్ డాక్టర్ కె.ఎల్లారెడ్డి అన్నారు. డెల్టా ఆధునికీకరణ ఘనత దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డికే దక్కిందని జెడ్పీ చైర్మన్ వేణుగోపాలరావు అన్నారు. ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్, ఎమ్మెల్యేలు చిర్ల జగ్గిరెడ్డి, జక్కంపూడి రాజా, డీసీసీబీ చైర్మన్ వీర్రాజు, వైఎస్సార్‌సీపీ రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్, సీఈ సతీశ్, ఎస్ఈ నరసింహమూర్తి పాల్గొన్నారు.

వరద తగ్గాకే డయాఫ్రమ్ వాల్ పరిశీలన

పోలవరం రూరల్/సాక్షి ప్రతినిధి, రాజమహేంద్రవరం: పోలవరం బహుళార్థ సాధక ప్రాజెక్టు అని, దీనిని హడావుడిగా పూర్తి చేస్తే ప్రజలు నష్టపోతారని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. 'వరద తగ్గిన తర్వాత డయాఫ్రమ్ వాల్ ఎంత వరకు దెబ్బతినిందనే విషయాలను పరిశీలిస్తాం. డయాఫ్రమ్ వాల్ పునరుద్ధరించడానికి అవసరమైన సూచనలు తీసుకున్న తర్వాత పనులు ప్రారంభిస్తాం. తదుపరి ఎర్త్ కమ్ రాక్‌ఫిల్ డ్యామ్ నిర్మాణంపై దృష్టి సారిస్తాం' అని తెలిపారు. ఆయన శనివారం ఈఎన్‌సీ సి.నారాయణరెడ్డితో కలిసి ప్రాజెక్టులో పనులను పరిశీలించారు. అనంతరం ధవళేశ్వరం వద్ద విలేకరులతో మాట్లాడుతూ తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా సాధ్యమైనంత త్వరలో చిత్తశుద్ధితో ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల కారణంగా కొన్ని తప్పిదాలు జరిగాయన్నారు. ఈ ఏడాది మూడుసార్లు భారీగా వరదలు రావడంతో పనులు కొంత నెమ్మదించాయని తెలిపారు. పోలవరానికి, పవన్ కల్యాణ్ నాలుగో పెళ్లికి ఎందుకు ముడి పెట్టారనే ప్రశ్నకు స్పందిస్తూ.. 'జనసేన బ్యాచ్ కొంటెగా ప్రాజెక్టును ఎప్పుడు పూర్తి చేస్తారు? అరగంట, గంటలో పూర్తి చేస్తారా? అన్న కామెంట్లపై నేనలా స్పందించాల్సి వచ్చింది' అని తెలిపారు.

మూగ జీవులకు సత్వర సాంత్వన

'వైఎస్సార్ వెటర్నరీ ల్యాబ్స్'లో వేగంగా పరీక్షలు, ఫలితాలు


అనారోగ్యానికి గురైన మేక నుంచి రక్త నమూనా సేకరిస్తున్న ల్యాబ్ సిబ్బంది

సాక్షి గ్రాండ్ రిపోర్ట్

సాక్షి, అమరావతి: మూగజీవాలు.. సన్నజీవాలు.. పెంపుడు జంతువుల్లో బయటకు కనిపించే గాయాలను బట్టి వైద్యం చేయించడం పెద్ద సమస్య కాదు. కానీ.. కడుపు నొప్పి, చెవిపోటు, గుండెల్లో మంట వంటి సమస్యలతో బాధపడుతుంటే పసిగట్టడం కష్టమే. గుర్తించిన తర్వాత వాటిని మండల కేంద్రాలకు తీసుకెళ్లి వైద్యుల సలహా మేరకు మందులను వాడేవారు. వాటినుంచి నమూనాలు సేకరించి చిన్నచితకా పరీక్షలను ఆస్పత్రుల్లోనూ.. పెద్దపెద్ద పరీక్షలను జిల్లా స్థాయి ల్యాబ్‌లకు పంపి పరీక్షించేవారు. సిబ్బంది కొరత, సామర్థ్యం లోపాల వల్ల పరీక్షలు చేయాలంటే.. కొన్ని సందర్భాల్లో రోజుల తరబడి, మరికొన్ని సందర్భాల్లో నెలల తరబడి సమయం పట్టేది. ఈలోగా వ్యాధి తీవ్రత పెరిగి పశువులు మరణించడం వల్ల పోషకుల ఆర్థిక పరిస్థితి తల్లకిందులయ్యేది. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. నియోజకవర్గ స్థాయిలో అందుబాటులోకి వచ్చిన వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ వెటర్నరీ ల్యాబ్స్ ద్వారా క్షణాల్లో వ్యాధి నిర్ధారణ చేయడంతో పాటు సత్వర పశువైద్యసేవలు అందిస్తున్నారు.

గతంలో జిల్లాకు ఒకటే ల్యాబ్

రాష్ట్రంలో 2019 లెక్కల ప్రకారం.. 46 లక్షల ఆవులు, 62 లక్షల గేదెలు, 1.76 లక్షల గొర్రెలు, 55 లక్షల మేకలు, 10.78 కోట్ల కోళ్లు ఉండేవి. వీటి పోషకుల్లో నూటికి 95 శాతం మంది సన్న, చిన్నకారు రైతులే. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక మూగజీవాల ఆరోగ్య పరిరక్షణకు పెద్దపీట వేయడంతో పశుపోషణ రైతులకు లాభదాయకంగా మారింది. ఆర్బీకేల్లో 4,652 మంది పశు సంవర్ధక సహాయకులు సేవలందిస్తుండగా, మరో 5,160 సహాయకుల నియామకానికి కసరత్తు జరుగుతోంది. నియోజకవర్గ స్థాయిలో వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవా రథాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. మరోవైపు పశువుల్లో వచ్చే రోగాలను గుర్తించేందుకు గతంలో జిల్లాకు ఒకటి చొప్పున మాత్రమే వెటర్నరీ ల్యాబ్స్ ఉండేవి. పశువులకు నాణ్యమైన వైద్యసేవలు, సర్టిఫైడ్ ఇన్‌పుట్స్ అందించడమే లక్ష్యంగా నియోజకవర్గానికి ఒకటి చొప్పున వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్స్‌కు అనుబంధంగా అంతర్జాతీయ ప్రమాణాలతో 154 వైఎస్సార్ పశుసంవర్ధక ల్యాబ్స్‌ను తీసుకొచ్చారు. వీటితోపాటు జిల్లా స్థాయిలో 10, ప్రాంతీయంగా 4, రాష్ట్ర స్థాయిలో స్టేట్ రిఫరల్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. వీటిలో రాష్ట్ర, జిల్లా, ప్రాంతీయ స్థాయి ల్యాబ్‌లతో పాటు నియోజకవర్గ స్థాయిలో 60 ల్యాబ్స్ సేవలు అందుబాటులోకి రాగా.. 52 ల్యాబ్స్ ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. మరో 42 ల్యాబ్స్ ఈ నెలాఖరుకి అందుబాటులోకి రానున్నాయి. గతంలో ఏటా 15 వేల నుంచి 20 వేల శాంపిల్స్‌ను మించి పరీక్షించే సామర్థ్యం ఉండేది కాదు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున వైఎస్సార్ వెటర్నరీ ల్యాబ్స్ అందుబాటులోకి వచ్చాక.. ఈ ఏడాది 20 రకాల వ్యాధులకు సంబంధించి 1.86 లక్షలకు పైగా శాంపిల్స్‌ను పరీక్షించి.. వ్యాధి సోకిన పశువులకు సకాలంలో తగిన చికిత్స అందించగలిగారు.

ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా..



సీఎం వైఎస్ జగన్ ఆలోచన విప్లవాత్మకం. మూగజీవాల కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా నియోజకవర్గ స్థాయిలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ల్యాబ్స్ ఏర్పాటు చేయడం గొప్ప విషయం. వీటితో నాణ్యమైన వైద్య సేవలందించడమే కాదు.. సర్టిఫై చేసిన ఇన్‌పుట్స్‌ను సైతం సరఫరా చేయగలుగుతున్నాం. – ఆర్.అమరేంద్రకుమార్, డైరెక్టర్, పశుసంవర్ధక శాఖ

24 గంటల్లో ఫలితం ఇచ్చారు



నాకు 10 మేకలు, గొర్రెలు ఉన్నాయి. మేకలు ఐదు రోజులుగా పారుడు వ్యాధితో బాధపడుతూ మేత తినడం మానేశాయి. ఆర్బీకే సిబ్బంది సూచన మేరకు పరీక్ష కోసం మంగళగిరి ల్యాబ్‌కి నమూనా తీసుకెళ్లా. 24 గంటల్లోనే పరీక్షించి అంతర పరాన్న జీవులున్నాయని చెప్పగా, వైద్యుని సలహాతో తగిన వైద్యం చేయించాను. జీవాలన్నీ కోలుకున్నాయి.

– టి.నాగరాజు, యర్రబాలెం, గుంటూరు జిల్లా

వెంటనే రిపోర్ట్ ఇచ్చారు



నేను 10 గేదెలు, 10 దూడల్ని మేపుతునా. రెండు గేదెలు 10 రోజులుగా పారుడు సమస్యతో తిండితినక కదల్లేని స్థితిలోకి చేరుకున్నాయి. పేడ నమూనాను జగ్గయ్యపేట ల్యాబ్‌కు తీసుకెళ్లా. పరీక్షిస్తే 'బాలంటిడియం కోలి' అనే జీవులు కడుపులో ఉన్నాయని రిపోర్టు ఇచ్చారు. వెంటనే వైద్యుడిని సంప్రదించి మందులు వాడాను. ఇప్పుడు పశువులన్నీ చాలా ఆరోగ్యంగా ఉన్నాయి. పరీక్షలకు పైసా కూడా తీసుకోలేదు.

– డి.నాగరాజు, జగ్గయ్యపేట, ఎన్టీఆర్ జిల్లా

పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరి

- రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రవీణ్‌కుమార్



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న న్యాయమూర్తి జస్టిస్ సి.ప్రవీణ్ కుమార్

భవానీపురం(విజయవాడ పశ్చిమ): విద్యార్థి దశలో మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా వారిపై నిరంతర పర్యవేక్షణ ఉంచాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైనే ఉందని హైకోర్టు న్యాయమూర్తి, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షులు జస్టిస్ సి.ప్రవీణ్‌కుమార్ స్పష్టం చేశారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఎన్టీఆర్ జిల్లా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా యంత్రాంగం సంయుక్తంగా నిర్వహించిన నూతన తరహా న్యాయ సేవల శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. జస్టిస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు తమ పిల్లలు మాట్లాడే విధానం, ప్రవర్తనపై నిరంతర నిఘా ఉంచాలని సూచించారు. స్కూల్స్, కాలేజీల దగ్గర తినుబండారాలు విక్రయించేవారిపై పోలీసులు మఫ్టీలో నిఘా ఉంచాలన్నారు. దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలన్నారు. డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్‌పర్సన్, కృష్ణాజిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి అరుణసారిక మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు అలవాటుపడి.. ఆ తరహా కేసుల్లో అరెస్టయ్యి శిక్ష పడితే వారికి భవిష్యత్ ఉండదన్నారు. ఎంఎల్ఎస్సీ చైర్మన్, మెట్రో పాలిటన్ సెషన్ జడ్జి వి. శ్రీనివాస ఆంజనేయమూర్తి, నాలుగో అడిషనల్ సీనియర్ జడ్జి పి.రాజారామ్, న్యాయమూర్తి జస్టిస్ దిట్టకవి రామచంద్ర, జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్, విజయవాడ నగర మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ వుండ్కర్, బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రగిరి విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు. కాగా, కార్యక్రమంలో వివిధ సంఘాల లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.

25న దుర్గమ్మ ఆలయం మూసివేత

ఆ రోజు మధ్యాహ్నం 12 గంటల వరకే భక్తులకు దర్శనం



ఇంద్రకీలాద్రి(విజయవాడ పశ్చిమ)/శ్రీశైలం టెంపుల్: సూర్యగ్రహణం నేపథ్యంలో ఈ నెల 25న కనకదుర్గమ్మ ఆలయం మూసివేస్తున్నట్లు ఆలయ వైదిక కమిటీ పేర్కొంది. మధ్యాహ్నం 12 గంటల వరకే భక్తులను అమ్మవారి దర్శనానికి అనుమతిస్తారని తెలిపింది. మల్లేశ్వర స్వామి బాలాలయం, నటరాజ స్వామి ఆలయం, సుబ్రహ్మణ్య స్వామి ఆలయ, ఘాట్‌రోడ్డులోని కామధేను అమ్మవారి ఆలయాలను సైతం మూసివేయనున్నట్లు పేర్కొంది. మళ్లీ 26వ తేదీ మధ్యాహ్నం 11 గంటలకు అమ్మవారి దర్శనానికి భక్తులను అనుమతించనున్నట్లు తెలిపింది.

26 నుంచి కార్తీక మాసోత్సవాలు

ఇంద్రకీలాద్రిపై ఈ నెల 26వ తేదీ నుంచి కార్తీక మాసోత్సవాలు ప్రారంభం కానున్నాయి. మల్లేశ్వర స్వామి ఆలయం, నటరాజస్వామి ఆలయాల్లో ఆకాశదీపాలను వెలిగిస్తారు. స్వామి వారికి సహస్ర లింగార్చన, రుద్రహోమం. ఊంజల్ సేవలను నిర్వహిస్తారు.

25న శ్రీశైలాలయ ద్వారాలు మూసివేత

సూర్యగ్రహణం కారణంగా ఈ నెల 25వ తేదీన శ్రీశైలాలయ ద్వారాలు మూసివేయనున్నట్లు శ్రీశైల దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎస్.లవన్న తెలిపారు. అదే రోజు రాత్రి ఎనిమిది గంటల నుంచి భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తామని పేర్కొన్నారు.

పాలు, మాంసానికి భారీ డిమాండ్

దేశంలో గుడ్లు, చేపల వినియోగమూ పెరుగుతోంది



- 2030 నాటికి 65.2 శాతం పెరగనున్న పాలు డిమాండ్
- 75.5 శాతం మేర పెరగనున్న మాంసం డిమాండ్
- 65.7 శాతం పెరగనున్న గుడ్ల డిమాండ్
- 75.0 శాతం పెరగనున్న చేపల డిమాండ్
- 2010–11 నుంచి 2019–20 మధ్య పశు సంవర్థక రంగం వృద్ధి రేటు 7.6 శాతం
- పశు పోషణ రంగంలో 70 శాతంకంటే ఎక్కువ మంది మహిళలే
- పేదరికం తగ్గింపుపై పశు సంవర్థక రంగం అధిక ప్రభావం చూపుతుంది
- ఈ రంగాన్ని మరింతగా ప్రోత్సహించాలి
- నాబార్డు అధ్యయన నివేదిక వెల్లడి

2011-12తో పోలిస్తే 2030 నాటికి పాలు, మాంసం, గుడ్లు, చేపల డిమాండ్ ఇలా (మిలియన్ టన్నుల్లో..)

ఉత్పత్తులు	2011-12	2030	పెరుగుదల శాతం
పాలు	112	185	65.2
మాంసం	5.3	9.3	75.5
గుడ్లు	3.5	5.8	65.7
చేపలు	6.4	11.2	75.0

సాక్షి, అమరావతి: పాలు, మాంసం, గుడ్లు, చేపలు.. దేశంలో వినియోగం భారీగా పెరుగుతున్న ఆహారం. జనాభా పెరుగుదల, సంపన్నులు పెరుగుతుండటంతో ఈ డిమాండ్ ఇంకా భారీగా పెరుగుతుందని నాబార్డు అంచనా వేస్తోంది. 2050 నాటికి దేశ జనాభా 1.6 బిలియన్లు దాటే అవకాశం ఉందని, వీరిలో సగం మంది నగరాలు, పట్టణాల్లో నివసిస్తారని, సంపన్నుల సంఖ్యా పెరుగుతున్నందున వీటికి డిమాండ్ వేగంగా పెరుగుతుందని 'పశువులు, వ్యవసాయ వృద్ధి – పేదరిక నిర్మూలన'పై నాబార్డు అధ్యయన నివేదిక వెల్లడించింది. గ్రామీణ ప్రాంతాల్లోనూ వీటి వినియోగం పెరుగుతోందని, గుడ్ల వాడకం మరింత ఎక్కువగా ఉందని పేర్కొంది. భారతదేశం పశు సంవర్థక రంగంలో డిమాండ్‌కు తగినట్లుగా వృద్ధి సాధిస్తోందని తెలిపింది. 2010–11 నుంచి 2019–20 మధ్య పశు సంవర్థక రంగం రికార్డు స్థాయిలో 7.6 శాతం మేర వార్షిక వృద్ధి సాధించిందని వెల్లడించింది. వ్యవసాయ వృద్ధి కంటే ఇది రెండింతలు ఎక్కువని తెలిపింది. వ్యవసాయ వృద్ధిలో పశువుల రంగం వాటా 30 శాతం ఉందని పేర్కొంది.

పేదరికాన్ని తగ్గిస్తున్న పశు సంవర్థక రంగం

దేశంలో పేదరికాన్ని తగ్గించడంలో పశు సంవర్థక రంగం ప్రభావం ఎక్కువ ఉంది. పశు పోషణ రంగంలో దేశంలో 70 శాతం కంటే ఎక్కువగా మహిళలే ఉన్నారు. మహిళా సాధికారతకు పశు పోషణ దోహదపడుతోంది. పశువుల ద్వారా వచ్చిన ఆదాయాన్నే మహిళలు ఇంటి బడ్జెట్‌కు వినియోగిస్తున్నారు. ప్రధానంగా ఈ ఆదాయాన్ని పిల్లల పోషకాహారం, ఆరోగ్యం, విద్యకు కేటాయిస్తున్నట్లు ఆ నివేదిక పేర్కొంది. భవిష్యత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని పేదరిక నిర్మూలనకు దోహదపడే పశు సంవర్ధక రంగాన్ని, పశు పోషణను మరింతగా ప్రోత్సహించాలని నాబార్డు నివేదిక సూచించింది.

ఆహార అలవాట్లలో మార్పు

1990–91 నుంచి మొత్తం జనాభా వృద్ధి రేటు 1.57 శాతంతో పోల్చితే పట్టణ జనాభా వృద్ధి రేటు 2.64 శాతంగా ఉందని నివేదిక తెలిపింది. దేశ జనాభాలో మూడింట ఒక వంతు నగరాలు, పట్టణాల్లోనే నివశిస్తున్నారు. ఈ ప్రభావంతో ఆహార అలవాట్లలో మార్పు వచ్చింది. గత రెండు దశాబ్దాలుగా పట్టణాల్లో తలసరి పాలు, పాల ఉత్పత్తుల వినియోగం 10 శాతం పెరిగింది. గుడ్లు వినియోగం 13 శాతం, మాంసం, చేపల వినియోగం 25 శాతం పెరిగినట్లు నివేదిక వెల్లడించింది. గ్రామీణ ప్రాంతాల్లో కూడా పాలు, పాల ఉత్పత్తులు, మాంసం, చేపల వినియోగం దాదాపు ఇదే స్థాయిలో పెరిగాయని పేర్కొంది. అయితే గ్రామీణ ప్రాంతాల్లో గుడ్ల వినియోగం చాలా వేగంగా 45.5 శాతం మేర పెరిగినట్లు నివేదిక పేర్కొంది. ఈ నేపథ్యంలో 2030 నాటికి దేశంలో పాల డిమాండ్ 65.2 శాతం, మాంసం డిమాండ్ 75.5 శాతం, గుడ్లకు డిమాండ్ 65.7 శాతం, చేపల డిమాండ్ 75.0 శాతం మేర పెరుగుతుందని నాబార్డు నివేదిక అంచనా వేసింది.

ఇద్దరు మావోయిస్టుల అరెస్ట్

- పేలుడు సామగ్రి స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న ఓఎస్డీ కృష్ణకాంత్

చింతూరు (అల్లూరి సీతారామరాజు): మావోయిస్టు పార్టీ చర్ల, శబరి ఏరియా కమిటీకి చెందిన మిలీషియా కమాండర్ ముచ్చిక బుద్ర అలియాస్ సంతోష్, మిలీషియా సభ్యుడు కొవ్వాసి మణికుమార్‌ను అరెస్ట్ చేసినట్లు రంపచోడవరం ఓఎస్డీ కృష్ణకాంత్ తెలిపారు. చింతూరులోని ఏఎస్పీ కార్యాలయంలో శనివారం ఈ వివరాలను ఆయన వెల్లడించారు. ఆంధ్రా, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని అటవీప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తున్న సీఆర్పీఎఫ్, స్పెషల్ పార్టీ పోలీసులను లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులు మందుపాతరలు అమర్చేందుకు ప్రణాళిక రచించారని తెలిపారు. ఈ క్రమంలో పూంగుట్ట ప్రాంతంలో బుద్ర, మణికుమార్, మరికొందరు మిలీషియా సభ్యులు మందుపాతరలు అమర్చుతుండగా, కూంబింగ్ నిర్వహిస్తూ అటువైపు వచ్చిన పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించారని చెప్పారు. కొంతమంది తప్పించుకోగా, వీరిద్దరూ పోలీసులకు చిక్కారని వివరించారు. వారి నుంచి 12 డిటోనేటర్లు, కార్డెక్స్ వైరు, ఇనుప ముక్కలు, ప్రెషర్ కుక్కర్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా పిన్నచెందుకు చెందిన ముచ్చిక బుద్ర 2012లో మావోయిస్టు పార్టీలో మిలీషియా సభ్యుడిగా చేరి ప్రస్తుతం ఏరియా కమిటీ మెంబర్, మిలీషియా కమాండర్‌గా కొనసాగుతున్నాడని చెప్పారు. ఆయనపై ఆంధ్రా, తెలంగాణా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో 28 కేసులున్నాయని ఓఎస్డీ తెలిపారు. ఎటపాక మండలం దొరగుట్టకు చెందిన మణికుమార్ ఇటీవలే మావోయిస్టు పార్టీలో మిలీషియా సభ్యుడిగా చేరాడని తెలిపారు.

సెయింట్‌గొబైన్ పరిశ్రమలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్

కార్మికుడి మృతి, మరో ఇద్దరికి గాయాలు

రాంబిల్లి: అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలంలోని సెయింట్‌గొబైన్ పరిశ్రమలో శనివారం జరిగిన ప్రమాదంలో ఓ కార్మికుడు మృతి చెందగా మరో ఇద్దరు కార్మికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఎస్ఐ దీనబంధు అందించిన వివరాల మేరకు.. తమిళనాడుకు చెందిన కార్మికుడు దయాలిన్ (42) గ్యాస్ పైప్‌లైన్ సరఫరాను నియంత్రిస్తుండగా పక్కనే ఉన్న ప్యానల్ బోర్డు నుంచి విద్యుత్ వైర్ల ద్వారా షార్ట్‌సర్క్యూట్ జరిగింది. ఈ ఘటనలో దయాలిన్ అక్కడికక్కడే మృతి చెందగా అనిల్, శివతర్ అనే కార్మికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. గాయపడిన కార్మికులను విశాఖ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి, డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ చెప్పారు. ప్రమాదంలో మృతి చెందిన దయాలిన్ కుటుంబానికి న్యాయం చేయాలని సీపీఎం నేతలు డిమాండ్ చేశారు.

రేపు శ్రీవారి ఆలయంలో దీపావళి ఆస్థానం

తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో దీపావళి పండుగ సందర్భంగా ఈ నెల 24వ తేదీన 'దీపావళి ఆస్థానం' టీటీడీ నిర్వహించనుంది. శ్రీమలయప్పస్వామి దేవేరులతో కలిసి ఘంటా మండపంలోని సర్వభూపాల వాహనంలో ప్రత్యేక పూజలు అందుకోనున్నారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు సహస్ర దీపాలంకరణ సేవలో పాల్గొని, మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమివ్వనున్నారు. దీపావళి ఆస్థానం కారణంగా 24న కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసింది. తోమాల, అర్చన సేవలు ఏకాంతంగా నిర్వహిస్తారు.

శ్రీవారి సేవకు లండన్ భక్తులు

లండన్‌లో స్థిరపడిన నీతు అనే భక్తురాలు కేరళలోని తమ కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి శ్రీవారి సేవకు వచ్చారు. నీతు లండన్‌లోని ఒక ప్రముఖ సంస్థలో అధికారిణిగా పనిచేస్తున్నారు. 11 మంది సభ్యుల బృందం నాలుగు రోజులపాటు సేవలు అందించారు.

శ్రీవారి దర్శనానికి 10 గంటలు

తిరుమలలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. క్యూ కంపార్ట్‌మెంట్లు 28 నిండాయి. శుక్రవారం అర్ధరాత్రి వరకు 62,203 మంది స్వామి వారిని దర్శించుకోగా, 29,100 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. శ్రీవారి హుండీలో కానుకల రూపంలో రూ. 3.91కోట్లు వేశారు. శ్రీవారి దర్శనానికి 10 గంటలు, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి మూడు గంటల సమయం పడుతుంది.

తల్లిదండ్రుల చెంతకు చిన్నారులు

- గుంటూరు జీజీహెచ్ నుంచి ఆరేళ్ల బాలుడ్ని అపహరించిన మహిళ
- తల్లిదండ్రుల ఫిర్యాదుతో వెనువెంటనే నిందితులను గుర్తించిన పోలీసులు
- గంటల వ్యవధిలోనే అరెస్టు
- వారి చెరలో ఉన్న మరో నాలుగేళ్ల బాలుడికి కూడా విముక్తి



వివరాలను వెల్లడిస్తున్న ఎస్పీ ఆరిఫ్ హఫీజ్, వెనుక వరుసలో నిందితులు(ముసుగులో ఉన్నవారు)

నగరంపాలెం: గుంటూరు ప్రభుత్వ సర్వజనాసుపత్రి(జీజీహెచ్)లో అపహరణకు గురైన ఆరేళ్ల బాబును పోలీసులు గంటల వ్యవధిలోనే కనిపెట్టారు. నిందితులను అరెస్టు చేసి.. వారి చెరలో ఉన్న బాలుడితో పాటు మరో నాలుగేళ్ల చిన్నారికి కూడా విముక్తి కల్పించారు. ఆ వెంటనే ఇద్దరినీ క్షేమంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. పిల్లలు ఒక్కసారిగా కళ్ల ముందుకు రావడంతో.. వారి తల్లిదండ్రుల ఆనందానికి అవధుల్లేవు. పోలీసులకు రుణపడి ఉంటామంటూ వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ వివరాలను గుంటూరు ఎస్పీ ఆరిఫ్‌హఫీజ్ శనివారం మీడియాకు వెల్లడించారు. అరండల్‌పేట 1/5వ అడ్డరోడ్డులో ఉంటున్న పోలమ్మ నాలుగేళ్ల కుమారుడు ప్రకాశ్ కొద్దిరోజుల కిందట ఆడుకుంటూ అదృశ్యమయ్యాడు. దీనిపై తల్లి పోలమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఓ మహిళ ప్రకాశ్‌కు చాక్లెట్లను ఆశగా చూపించి తీసుకెళ్తున్నట్లు గుర్తించారు. ఈ క్రమంలో గురువారం గుంటూరు జీజీహెచ్‌లో బెల్లంకొండ మండలం మాచాయపాలెంకు చెందిన ఆరేళ్ల ఎం.వర్షిత్ కూడా అపహరణకు గురయ్యాడు. దీనిపై తల్లిదండ్రులు ఎం.లూదియమ్మ, ప్రసాదరావు కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులను సీరియస్‌గా తీసుకున్న ఎస్పీ కె.ఆరిఫ్ హఫీజ్ ప్రత్యేక బృందాలతో గాలింపు జరిపించారు. జీజీహెచ్‌తో పాటు పరిసరాల్లోని సుమారు 160 సీసీ కెమెరాల ఫుటేజీని నిశితంగా పరిశీలించారు. నల్లపాడు రోడ్ కొత్తకాలనీకి చెందిన తమ్మిశెట్టి నాగమ్మ, ఆమె అల్లుడు పల్లపు నాగరాజును శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా ఇద్దరు చిన్నారులను అపహరించినట్లు ఒప్పుకున్నారు. ప్రకాశ్‌ను రూ.20 వేలకు ఏలూరు జిల్లా కనకాపురానికి చెందిన బత్తుల కళ్యాణ్‌రావుకు, వర్షిత్‌ను రూ.30 వేలకు వేముల వెంకట్రావుకు విక్రయించినట్లు నిందితులు చెప్పారు. దీంతో పిల్లలిద్దరినీ పోలీసులు గుంటూరు తీసుకువచ్చారు. నాగమ్మ, నాగరాజుతో పాటు కళ్యాణరావు, వెంకట్రావును కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి వెనుక ఏ ముఠాలేదని.. డబ్బులకు ఆశ పడి అత్త, అల్లుడు ఈ పని చేశారని ఎస్పీ వెల్లడించారు. ఈ కేసును ఛేదించిన డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐలు ఎం.మీరా నాయక్, ఎస్.శ్రీనివాసులరెడ్డి, వీరానాయక్, ఎస్ఐలు డి.ప్రవీణ్, ఎస్.రవీంద్ర, వెంకటకృష్ణ, సుధీర్, హరిబాబు, హెచ్‌సీ బాలాజీ, కానిస్టేబుళ్లు ఉదయ్‌చంద్, అశోక్‌రాము, శ్రీకాంత్‌ను ఎస్పీ అభినందించారు.

మన్యంలో చలిపులి

- మినుములూరులో 15, అరకులో 16.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు

సాక్షి, పాడేరు (అల్లూరి సీతారామరాజు): శీతాకాలం ప్రారంభం కావడంతో ఏజెన్సీలో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. సాయంత్రం ఐదు గంటల నుంచే చలి గాలులు వీస్తున్నాయి. శనివారం పాడేరు సమీపంలోని మినుములూరు కేంద్ర కాఫీ బోర్డు వద్ద 15 డిగ్రీలు, అరకులోయ కేంద్ర కాఫీబోర్డు వద్ద 16.2 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలాగే శీతల ప్రాంతమైన చింతపల్లి, లంబసింగి, ఆర్‌వీ నగర్ ప్రాంతాల్లో కూడా చలి గాలులు విజృంభిస్తున్నాయి. పాడేరు, అరకులోయ, చింతపల్లితో పాటు అనేక ప్రాంతాల్లో పొగమంచు దట్టంగా కురిసింది. ఉదయం తొమ్మిది గంటల వరకు మంచు తెరలు వీడలేదు. పొగమంచుతో ఆర్టీసీ, ప్రైవేటు వాహనదారులు లైట్లు వేసుకుని వాహనాలు నడిపారు.

క్లుప్తంగా

ఆర్బీకేల ద్వారా విస్తృత సేవలు

రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జవహర్‌రెడ్డి



నంబూరు రైతుభరోసా కేంద్రంలో రైతులతో సమావేశమైన జవహర్‌రెడ్డి తదితరులు

పెదకాకాని: రైతు భరోసా కేంద్రాల(ఆర్బీకే) ద్వారా రైతులకు విస్తృత సేవలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కేఎస్ జవహర్‌రెడ్డి అన్నారు. గుంటూరు జిల్లా పెదకాకాని మండలం నంబూరు సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ సబ్ సెంటర్‌ను ఆయన శనివారం పరిశీలించారు. రైతులతో మాట్లాడి ఆర్బీకేల ద్వారా అందుతున్న సేవల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జవహర్‌రెడ్డి మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించి తక్కువ పెట్టుబడులతో లాభసాటి వ్యవసాయం చేసేందుకే రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు పండించిన పంటను గిట్టుబాటు ధరలకు కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రైతులు పంటల బీమాలో నమోదు చేయించుకోవడం ద్వారా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు నష్టపరిహారం పొందవచ్చన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన కియోస్క్ యంత్ర సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సాగు భూములతోపాటు ఖాళీగా ఉన్న భూముల వివరాలు కూడా రెవెన్యూ అధికారుల వద్ద ఉండాలని చెప్పారు. రెవెన్యూ అంశాలకు సంబంధించి గత ఆరు నెలల్లో ఎన్ని వినతులు వచ్చాయి, వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలపై సమీక్షించాలని ఉన్నతాధికారులకు సూచించారు. కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి, జేసీ జి.రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ‘ధన్వంతరి’కి నివాళి

సాక్షి, అమరావతి: వైద్య నారాయణ ధన్వంతరిస్వామి జయంతి కార్యక్రమాన్ని తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నేతలు, పలువురు ప్రజా ప్రతినిధులు ధన్వంతరిస్వామి చిత్రపటం ఎదుట జ్యోతి ప్రజ్వలన చేసి నాద స్వర వాయిద్యాలతో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ప్రాచీన వైద్య రంగానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, నవరత్నాల కార్యక్రమం ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ నారాయణమూర్తి, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లు, ద్వారకా తిరుమల దేవాలయం డైరెక్టర్ బందంరావూరి నందిని, దేవాలయాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గుంటుపల్లి రామదాసు, రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సేవా సంఘం మహిళా అధ్యక్షురాలు కాపవరపు శ్రీదేవి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిల్లుట్ల మోహనరావు, రాష్ట్ర యువజన నాయకులు బంటుమిల్లి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

జనవరి 2న వైకుంఠ ద్వార దర్శనం

● తెలంగాణ

భద్రాద్రి రామాలయంలో ‘ముక్కోటి’ షెడ్యూల్ విడుదల

భద్రాచలం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయంలో 2023, జనవరి 1న పవిత్ర గోదావరిలో తెప్పోత్సవం, 2న ఉత్తర ద్వార దర్శనం కార్యక్రమాలు వైభవంగా జరగనున్నాయి. ఈ మేరకు ఆలయ వైదిక కమిటీ ‘వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాల’ షెడ్యూల్‌ను శనివారం ఈవోకు అందజేసింది. జనవరి 1న సాయంత్రం పవిత్ర గోదావరిలో స్వామివారికి ప్రత్యేక పూజలు, మిరుమిట్లు గొలిపే కాంతులు, బాణసంచాల నడుమ తెప్పోత్సవం జరగనుంది. రెండో తేదీన సీతారామచంద్రస్వామి వారు ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. తెప్పోత్సవానికి ముందు పది రోజులు పగల్ పత్తు, ఆ తర్వాత పది రోజులు రాపత్తు ఉత్సవాలను జరగనున్నాయి. పగల్ పత్తు ఉత్సవాల్లో స్వామి వారు వివిధ అవతారాల్లో దర్శనమిస్తారు. ఈ ఏడాది కరోనా ప్రభావం లేకపోవడం, ఇప్పటికే శ్రీరామనవమి ఉత్సవాలను భక్తుల సమక్షంలో జరపడంతో ముక్కోటి ఉత్సవాలను వీక్షించే అవకాశం భక్తులకు ఉన్నట్లేనని భావిస్తున్నారు.

యాదాద్రిలో త్వరలోనే వీఐపీ బ్రేక్ దర్శనాలు

యాదగిరిగుట్ట: తిరుమల తిరుపతి తరహాలో యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో కూడా వీఐపీ బ్రేక్ దర్శనాలను కల్పించేందుకు దేవాదాయ శాఖ, ఆలయ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్ ప్రధానాలయంలో తిరు, మాడ వీధులు, మండపాలను పరిశీలించారు. దీపావళి తర్వాత యాదాద్రీశుడి క్షేత్రంలో వీఐపీ బ్రేక్ దర్శనాలకు ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్, ఆలయ అధికారులకు సూచించారు. ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బ్రేక్ దర్శనాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలని పేర్కొన్నారు.

కోల్డ్ స్టోరేజీలు ఖాళీ

జోరుగా గుంటూరు మిర్చి ఎగుమతులు

- క్వింటాల్ రూ.10,000 – రూ.30,000
- కొద్ది నెలల్లో మరింత పెరగనున్న గిరాకీ
- కొత్త పంట చేతికొచ్చినా నిల్వ అవసరమే లేదు
- డిసెంబరు, జనవరిలో ధరలు 30–40 శాతం మేర పెరిగే అవకాశం
- గత ఏడాది బ్లాక్ థ్రిప్స్‌తో దిగుబడి తగ్గినా ఆదుకున్న ధరలు
- స్పైసెస్ పార్కుతో మూడేళ్లుగా ఊపందుకున్న ఎగుమతులు

(టీవీ రాఘవరెడ్డి)



కోవిడ్, బ్లాక్ థ్రిప్స్ తెగులు లాంటి అవరోధాలు ఎదురైనా గుంటూరు మిరప ఘాటు ఏమాత్రం తగ్గలేదు. పెద్ద ఎత్తున ఎగుమతి ఆర్డర్లతో ఇప్పటికే కోల్డ్ స్టోరేజీలన్నీ ఖాళీ అయ్యాయి. సాధారణంగా ఏటా కనీసం 30 శాతం మిర్చి తర్వాత సీజన్ వరకు నిల్వ ఉంటుంది. కోల్డ్ స్టోరేజీల్లో మొత్తం నిల్వలు ముందుగానే ఖాళీ కావటం ఇటీవల ఇదే తొలిసారి కావడం గమనార్హం. గత 2–3 ఏళ్లుగా ఎండుమిర్చి ధరలు బాగున్నాయి. క్వింటాల్ రూ.10 వేలకు ఎప్పుడూ తగ్గలేదు. క్వింటాల్‌కు రూ.8 వేల కంటే అధిక ధర లభిస్తే రైతన్నకు లాభాలు దక్కుతాయి. గత రెండేళ్లలో దాదాపు 40 శాతం మిరప తోటలు బ్లాక్ థ్రిప్స్ బారిన పడినప్పటికీ మిగిలిన పంటకు మంచి ధర రావటంతో రైతులు అప్పుల పాలు కాకుండా గట్టెక్కారు.

వచ్చే సీజన్‌లోనూ డిమాండ్..

దేశవ్యాప్తంగా మిర్చి ఉత్పత్తి తగ్గుతుండగా డిమాండ్ మాత్రం భారీగా ఉంటుందని వ్యవసాయరంగ నిపుణులు పేర్కొంటున్నారు. కోవిడ్ ముగిసి హోటళ్లు తిరిగి ప్రారంభం కావటంతో ఒక్కసారిగా ప్రపంచవ్యాప్తంగా మిర్చికి గిరాకీ పెరిగింది. ఇప్పటికే క్వింటాల్ మిర్చి రూ.15,000–30,000 పలుకుతోంది. గత రెండు సీజన్లలో తేజ, బాడిగ రకం గరిష్టంగా రూ.30 వేలు ధర పలికాయి. మిర్చి పండించే కొన్ని రాష్ట్రాల్లో భారీ వరదలు, వర్షాల కారణంగా ప్రస్తుత సీజన్‌లో పంట విస్తీర్ణం 15–20 శాతం తగ్గిందని అధికార వర్గాలు తెలిపాయి. కొన్నిచోట్ల ఆలస్యంగా విత్తడంతో పాటు వివిధ కారణాల వల్ల పంట రాక కనీసం 45–60 రోజులు ఆలస్యమయ్యే అవకాశం ఉంది. రానున్న డిసెంబర్ సీజన్‌లో ఎగుమతులతో పాటు ధరలు 30 - 40 శాతం పెరుగుతాయని అంచనా వేస్తున్నారు.

స్పైసెస్ పార్కుతో ఎగుమతులకు ఊపు

గుంటూరు శివార్లలో ఏర్పాటైన స్పైసెస్ పార్కు గత మూడేళ్లుగా మిర్చి ఎగుమతులు పెరిగేందుకు ఎంతో దోహదం చేసింది. కేంద్ర వాణిజ్య శాఖ, స్పైసెస్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మైదవోలు–వంకాయలపాడు పరిధిలో సుమారు 125 ఎకరాల విస్తీర్ణంలో సుగంధ ద్రవ్యాల పార్కు ఏర్పాటైంది. దేశవ్యాప్తంగా ఆరు చోట్ల సుగంధ ద్రవ్యాల పరిశోధన కేంద్రాలను నెలకొల్పాలని 2007లో కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అప్పటి ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి కృషితో స్పైసెస్ పార్కు మంజూరైంది. దేశవ్యాప్తంగా 60 శాతం మిరప పంట ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సాగవుతున్నందున పార్కు కోసం ప్రతిపాదనలు పంపి ఆమోదింపజేశారు. వెంటనే భూసేకరణ చేపట్టి పనులు ప్రారంభించారు. మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం రూ.12 కోట్లు, కేంద్ర ప్రభుత్వం రూ.8 కోట్లు వెచ్చించాయి. ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ 12 ఎకరాల్లో 23 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నాలుగు గోడౌన్లను నిర్మించింది. వీటికి 200 కేవీఏ సామర్థ్యం గల రెండు సోలార్ యూనిట్ల ద్వారా విద్యుత్ సరఫరా చేస్తున్నారు. ప్రాసెసింగ్ ప్లాంట్ల ఏర్పాటుకు పార్కు స్థలంలో ప్లాట్లు అభివృద్ధి చేసి పారిశ్రామికవేత్తలకు బోర్డు లీజుకు ఇస్తోంది. ఈ మేరకు 58 ప్లాట్లను సిద్ధం చేయగా 49 ప్లాట్లను 18 మంది పారిశ్రామికవేత్తలకు కేటాయించారు. ఐటీసీతో సహా సుగంధ ద్రవ్యాల వ్యాపారంలో ఉన్న పలు ప్రముఖ సంస్థలు రూ.120 కోట్ల అంచనా వ్యయంతో సొంత ప్రాసెసింగ్ యూనిట్లను నిర్మిస్తున్నాయి.

ఉత్తమ విధానాలపై శిక్షణ..

అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా సుగంధ ద్రవ్యాలు, మసాలా ఉత్పత్తుల ప్రాసెసింగ్, విలువ జోడింపు కోసం స్పైసెస్ పార్కులు ఏర్పాటయ్యాయి. వీటిలో ఉత్పత్తులను శుభ్రపరచడం, గ్రేడింగ్, గ్రైండింగ్, ప్యాకింగ్, నిల్వ చేసేందుకు గోడౌన్లు ఉంటాయి. పవర్ స్టేషన్లు, అగ్నిమాపక నియంత్రణ వ్యవస్థలు, వేయింగ్ బ్రిడ్జిలు, ఎఫ్లూయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, నాణ్యతా నిర్ధారణకు ల్యాబ్, బ్యాంక్, పోస్ట్ ఆఫీస్ కౌంటర్లు, రెస్టారెంట్లు, వ్యాపార కేంద్రాలు, గెస్ట్‌హౌస్ తదితరాలు అందుబాటులో ఉన్నాయి. స్పైసెస్ పార్కు తరఫున రైతులు, వ్యాపారులకు ఉత్తమ వ్యవసాయ పద్ధతులు, అధునాతన ప్రాసెసింగ్ పద్ధతులు, నాణ్యతా ప్రమాణాలపై శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. మధ్యవర్తుల ప్రమేయం తగ్గించటం ద్వారా రైతులకు మంచి ధర అందించేలా తోడ్పాటు అందిస్తున్నారు. రైతులు తమ ఉత్పత్తుల నాణ్యతను మెరుగుపరుచుకునేందుకు పార్కులో అందుబాటులో ఉన్న సాధారణ ప్రాసెసింగ్ సౌకర్యాలను ఉపయోగించుకోవచ్చు. తద్వారా నేరుగా ఎగుమతిదారులకు విక్రయించవచ్చు.

ఆరోగ్యానికి మంచిదే

- ఔషధ గుణాలను కలిగి ఉండే మిర్చిని మితంగా తీసుకుంటే జీర్ణవ్యవస్థకు మేలు చేస్తుంది.
- ప్రపంచంలో 400 రకాలకు పైగా మిరపకాయలున్నాయి.
- ప్రపంచ ఆహార ఉత్పత్తిలో దాదాపు 16 శాతం మిరప కాయలున్నాయి.
- మిర్చి ఉత్పత్తిలో భారత్ తర్వాత చైనా రెండో స్థానంలో ఉంది.
- ఘాటైన మిరప రకం గుంటూరు సన్నం–ఎస్4
- విదేశాలకు ఎగుమతి అయ్యే మిరపలో దాదాపు 30 శాతం వాటా గుంటూరు మిర్చిదే. + ఇక్కడ పండే కాయ నాణ్యత బాగుండటంతో అంతర్జాతీయంగా డిమాండ్ ఉంది.

మూడేళ్లుగా మంచి ధరలు

12 ఎకరాల్లో తేజ రకం మిర్చి సాగు చేస్తున్నా. గత మూడేళ్లుగా ధరలు పెరుగుతున్నాయి. సాధారణంగా ఎకరాకు 30–35 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. గత ఏడాది నల్ల పేను (బ్లాక్ థ్రిప్స్) తెగులు కారణంగా 15–20 క్వింటాళ్లకు మించలేదు. ఎకరా మిర్చి సాగుకు రూ.1.20 లక్షలు ఖర్చు అవుతుంది. డిసెంబరు చివరలో మొదటి కోత వస్తుంది. జనవరి చివరికి మూడు కోతలు పూర్తవుతాయి. ఈసారి దిగుబడి ఎకరాకు 30 క్వింటాళ్లకు తగ్గదని భావిస్తున్నా.

– బొడ్లపాటి రామిరెడ్డి, రైతు, చేజర్ల, నకరికల్లు మండలం, గుంటూరు జిల్లా

టోల్ ప్లాజా సిబ్బంది- తమిళ విద్యార్థుల ఘర్షణ

- పరస్పర దాడులు
- టోల్ ప్లాజా సామగ్రి, పలు కార్ల అద్దాలు ధ్వంసం



టోల్ ప్లాజా వద్ద వాహనాల రాకపోకలను అడ్డుకుంటున్న తమిళ విద్యార్థులు

వడమాలపేట: తమిళనాడు రాష్ట్రానికి చెందిన పలువురు న్యాయవిద్యార్థులు వడమాలపేట మండలం ఎస్వీపురం టోల్ ప్లాజా సిబ్బందితో ఘర్షణకు దిగిన ఘటన శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. తమిళనాడుకు చెందిన కొంతమంది న్యాయ విద్యార్థులు తిరుపతిలో పరీక్షలు రాసి తిరుగు ప్రయాణమయ్యారు. కారుల్లో ఎస్వీపురం టోల్‌ప్లాజా వద్దకు చేరుకున్నారు. అయితే టోల్ లైన్లలో ఓ కారుకు సంబంధించి ఫాస్ట్‌టాగ్ స్కాన్ పనిచేయలేదు. దీనిపై టోల్ సిబ్బందికి న్యాయ విద్యార్థులకు వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో టోల్‌ప్లాజా సిబ్బంది, వారు ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. తమపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ తమిళనాడు విద్యార్థులు వాహనాల రాకపోకలను నిలిపివేశారు. టోల్‌ప్లాజా సిబ్బంది పోలీసులకు సమాచారం అందించగా వడమాలపేట ఎస్‌ఐ రామాంజనేయులు తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని చక్కదిద్దేందుకు యత్నించారు. ఇంతలో నిలిచిపోయిన వాహనాల్లోని ప్రయాణికులు దిగి వచ్చి.. అడ్డు తప్పుకోవాలని విద్యార్థులను కోరారు. ఇదేమీ పట్టించుకోని విద్యార్థులు వారిపైనా దాడికి దిగారు. దీంతో ప్రయాణికులు, టోల్ సిబ్బంది న్యాయవిద్యార్థులపై దాడి చేశారు. ఈ నేపథ్యంలోనే పోలీసులు వారిని వారిస్తుండగా ఎస్‌ఐని విద్యార్థులు పక్కకు తోసేశారు. దాడుల్లో టోల్ ప్లాజా సామగ్రి, తమిళ విద్యార్థుల కార్ల అద్దాలు ధ్వంసం అయ్యాయి. ఎస్‌ఐ మాట్లాడుతూ తమకు ఎవరూ ఫిర్యాదు చేయలేదని.. ఫిర్యాదు చేస్తే విచారించి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

సంగీత సరస్వతికి ‘నూజివీడు’ నీరాజనం

- నూజివీడు వీణకు అంతర్జాతీయ ఖ్యాతి
- పలు జాతీయ, అంతర్జాతీయ అవార్డులు సొంతం
- గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం
- సీఎం జగన్ మనసును దోచిన నూజివీడు వీణ



వీణ కళాకారులకు వచ్చిన రాష్ట్రీయ, అంతర్జాతీయ పురస్కారాలు

విజయవాడ కల్చరల్: వీణ.. సరస్వతీదేవి ఒడిలో సరిగమలు పలుకుతుంది.. కళాకారుల చేతిలో సప్త స్వరకుసుమాలను విరబూస్తుంది.. చిట్టిబాబు, ఈమని శంకర శాస్త్రి, వీణా శ్రీవాణి, ఘంటసాల వెంకటేశ్వరరావు, తుమరాడ సంగమేశ్వరశాస్త్రి, పప్పు సోమేశ్వరరావు, ఆదిభట్ల నారాయణదాసు తదితరులు ఈ వీణ ద్వారా మనోహర స్వరాలు పలికించి సంగీత సరస్వతికి నీరాజనాలు అందించారు. అంతటి మహత్తర వీణ తయారీ వెనుక కఠోర శ్రమ ఉంది. తపస్సు ఉంది. కళాకారులు నిరంతర తపోదీక్షతో వీణకు ప్రాణం పోస్తున్నారు. రాష్ట్రంలో బొబ్బిలి, విజయనగరం, నూజివీడు తదితర ప్రాంతాల్లో వీణలు తయారు చేసినా నూజివీడులో షేక్ మాబూ కుటుంబం తయారు చేసిన వీణకు అంతర్జాతీయ గుర్తింపు ఉంది. దేశ విదేశాల్లో ఉన్న సంగీత విద్వాంసులు వీణ కోసం నూజివీడు కళాకారులను సంప్రదిస్తారు. శ్రీపాద పినాకపాణి, మంగళంపల్లి బాలమురళీకృష్ణ, బాలాచందర్, నూకల చిన సత్యనారాయణ, నేదునూరి కృష్ణమూర్తి, ఈమని కల్యాణి, తంగిరాల ప్రణీత వంటి కళాకారులు నూజివీడు కళాకారులు తయారు చేసిన వీణలపైనే రాగాలు పలికించారు. ప్రముఖ సంగీత విద్వాంసులు నూజివీడు కళాకారులను అభినందనలతో ముంచెత్తారు. రాష్ట్రంలోని పలు దేవాలయాల్లో దసరా మహోత్సవాల సందర్భంగా సరస్వతీదేవి అలంకారంలో నూజివీడు కళాకారులు తయారు చేసిన వీణనే ఉపయోగిస్తారు.

తయారీ విధానం :

వీణ తయారీకి ప్రత్యేక కలప అవసరం. సుతిమెత్తగా ఉండే పనస చెట్టు నుంచి వచ్చిన కలపను తయారీకి వినియోగిస్తారు. దీని తయారీకి సుమారు 20 రోజులు పడుతుంది. విడి భాగాలుగా తయారు చేసి.. వాటిని ఒకే రూపంలోకి తీసుకొస్తారు. ధర సుమారుగా రూ.40 వేల నుంచి ప్రారంభమవుతుంది. ఇళ్లల్లో, కార్యాలయాల్లో.. షో కేసుల్లో అలంకరించుకునే చిన్న వీణలనూ నూజివీడు కళాకారులు తయారు చేస్తున్నారు. వీరు తయారు చేసిన వీణ కళా నైపుణ్యాన్ని చూసి గతంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభినందించారు కూడా.

ప్రపంచ రికార్డులు సొంతం

నూజివీడు కళాకారులు తయారు చేసిన వీణ పలు రికార్డులను సాధించింది. ముఖ్యంగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్, భారత్ వరల్డ్ రికార్డ్స్‌తో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే పురస్కారాలనూ సాధించింది.

ఈ వృత్తినే నమ్ముకున్నాం



తాతల కాలం నుంచి ఈ వృత్తినే నమ్ముకున్నాం. ఆర్డర్ చేసిన వారికి కావాల్సిన విధంగా వీణను తయారు చేసి అందిస్తాం. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని కళాకారులకు శిక్షణ ఇస్తున్నాం. ప్రభుత్వ సహకారం ఉంటే నూజివీడులో శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తాం. మా తండ్రి షేక్ మీరాసాహెబ్ వద్ద వీణ తయారీలో శిక్షణ తీసుకున్నాను. మీరా అండ్ సన్స్ వీణా మేకర్స్ సొసైటీ ద్వారా సేవలందిస్తున్నాం.

– షేక్ మాబూ

రైస్ మిల్లులపై నిఘా నేత్రం

- రీసైక్లింగ్ బియ్యం రాకుండా పౌర సరఫరాల శాఖ పర్యవేక్షణ
- దాదాపు 1,850 మిల్లుల్లో సీసీ కెమెరాల ద్వారా సీఎంఆర్ తీరు పరిశీలన
- నెలవారీ విద్యుత్ యూనిట్ల వాడకం ఆధారంగా అక్రమాల గుర్తింపు
- అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో విజిలెన్స్, పౌర సరఫరాల శాఖ తనిఖీలు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో రేషన్ బియ్యం రీసైక్లింగ్ దందాకు అడ్డుకట్ట వేసేలా పౌర సరఫరాల శాఖ దృష్టి సారిస్తోంది. మిల్లర్లు పారదర్శకంగా కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) చేపట్టేలా చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని 1,850 సీఎంఆర్ మిల్లులపై సీసీ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయనుంది. ధాన్యం సేకరణ జరిగినన్ని రోజులు ఎప్పటికప్పుడు మిల్లింగ్ తీరును పరిశీలించనుంది. వాస్తవానికి రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లర్లు మర ఆడించి పౌర సరఫరాల శాఖకు బియ్యంగా ఇవ్వాల్సి ఉంటుంది. అయితే, కొంత మంది మిల్లర్లు రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయడమే కాకుండా.. వాటినే రీసైక్లింగ్ చేసి సీఎంఆర్ కింద బఫర్ గోడౌన్లకు తరలిస్తున్నారు. ఫలితంగా ప్రభుత్వానికి రెండు విధాలుగా నష్టం ఏర్పడుతోంది. దీనిని అరికట్టేందుకు అధికారులు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు.

విద్యుత్ వినియోగం ఆధారంగా..

కస్టమ్ మిల్లింగ్ చేసే మిల్లుల విద్యుత్ వినియోగం ఆధారంగా మిల్లింగ్ జరిగిందా లేదా అనే దానిపై పౌర సరఫరాల శాఖ అంచనాకు రానుంది. ఇందులో భాగంగానే నవంబర్ నుంచి మార్చి వరకు ఆయా మిల్లుల్లో విద్యుత్ వాడకం లెక్కలను పరిశీలించనుంది. బఫర్ గొడౌన్ల వద్ద చేపట్టే రైస్ ఏజ్ టెస్టింగ్‌లో మరింత సాంకేతికతను ప్రవేశపెట్టి పూర్తి స్థాయిలో బియ్యం రీసైక్లింగ్‌కు చెక్ పెట్టేలా చర్యలు చేపడుతోంది.

అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో నిఘా

ఒడిశా, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి ఏపీలోకి వచ్చే ధాన్యంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తోంది. ఆ ధాన్యం ఎక్కడా ఆర్బీకేల ద్వారా చేపట్టిన మద్దతు ధర ప్రక్రియలోకి జొరబడకుండా పటిష్ట చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగానే ఎల్లప్పుడూ అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో విజిలెన్స్, పౌర సరఫరాల శాఖ సంయుక్తంగా తనిఖీలు నిర్వహించనున్నాయి.

పారదర్శక విధానం కోసం..

మిల్లుల్లో సీసీ కెమెరాల ఏర్పాటుతో చాలావరకు రేషన్ బియ్యం రీసైక్లింగ్, కస్టమ్ మిల్లింగ్‌లో అక్రమాలను అరికట్టవచ్చు. ఇది ఎక్కడా మిల్లర్ల ఇతర కార్యకలాపాలకు విఘాతం కలిగించదు. విద్యుత్ వాడకాన్ని లెక్కించడం ద్వారా కూడా కచ్చితంగా ఆ నెలలో కస్టమ్ మిల్లింగ్ జరిగిందో లేదో ఒక అంచనాకు రావచ్చు. ముఖ్యంగా ఇతర రాష్ట్రాల్లో పండిన ధాన్యం ఇక్కడకు రాకుండా చూడటమే ప్రథమ కర్తవ్యంగా భావిస్తున్నాం.

– హెచ్.అరుణ్‌కుమార్, కమిషనర్, పౌర సరఫరాల శాఖ

పట్టణ రోడ్ల నిర్వహణకు ప్రత్యేక యాప్

కాలువలు, వీధిలైట్ల పర్యవేక్షణకూ వినియోగం

వార్డు సచివాలయం నుంచి డేటా అప్‌లోడ్	రెండు, మూడు రోజుల్లో అందుబాటులోకి..	రెండో దశ పనులు యాప్ ద్వారా చేపట్టనున్న యూఎల్బీలు



సాక్షి, అమరావతి: పట్టణ ప్రాంతాల్లోని రోడ్లు, వీధిలైట్లు, డ్రెయినేజీల నిర్వహణకు రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించనుంది. ప్రస్తుతం కొంతమేర టెక్నాలజీ వాడుతున్నప్పటికీ.. ఇకపై గుంతల గుర్తింపుతోపాటు అన్ని పనులకు ఉపయోగపడేలా ప్రత్యేకంగా ‘యాప్’ను రూపొందిస్తున్నారు. గత వారం మునిసిపల్ విభాగంపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఈ తరహా పనులకు డిజిటల్ విధానాన్ని అమలు చేయాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. సీఎం సూచనలకు అనుగుణంగా యాప్‌ను అందుబాటులోకి తెస్తున్నట్టు సీడీఎంఏ ప్రవీణ్‌కుమార్ ‘సాక్షి’కి తెలిపారు.

ఉన్నతస్థాయి అధికారులు పరిశీలించేలా..

రోడ్లపై గుంతల పూడ్చివేత నుంచి రోడ్డు పక్కనున్న మొక్కలు, చెట్ల వరకు అన్ని వివరాలను ఈ యాప్‌లో పొందుపరచనున్నారు. ప్రాథమిక స్థాయిలో వార్డు సచివాలయంలోని ఎమినిటీ కార్యదర్శి వివరాలు అప్‌లోడ్ చేస్తే వెనువెంటనే స్థానిక మునిసిపల్ కమిషనర్‌తో పాటు సీడీఎంఏలోని ఉన్నతస్థాయి అధికారులు సైతం పరిశీలించేలా యాప్‌ను రూపొందిస్తున్నారు. దీనివల్ల రోడ్ల మరమ్మతుల విధానం సులభతరం అవుతుందని, రెండో దశ గుంతల పూడ్చివేతను ఈ విధానంలోనే చేపట్టనున్నామని సీడీఎంఏ ప్రవీణ్ కుమార్ వివరించారు. మొదటి దశలో రూ.58.20 కోట్లతో మొత్తం 123 యూఎల్బీల్లో 41,412 గుంతలను పూడ్చినట్టు చెప్పారు. ఇకపై యాప్ ద్వారా రోడ్ల నిర్వహణతో పాటు మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలో వీధిలైట్లు, డ్రెయినేజీలతో పాటు వాటిని ఆనుకుని ఉన్న చెట్లు, మొక్కలను కూడా యాప్ ద్వారా పర్యవేక్షిస్తామని వివరించారు.

అప్‌లోడ్ చేసిన వెంటనే పనులు

ప్రస్తుతం వార్డు సచివాలయం పరిధిలోని రోడ్లపై పడే గుంతలను వార్డు ఎమినిటీ కార్యదర్శి ఫొటోలు తీసుకుని, వాటిని కంప్యూటర్ ద్వారా అప్‌లోడ్ చేస్తున్నారు. వీటిని స్థానిక యూఎల్బీల్లో అధికారులు పరిశీలించి, ఉన్నతస్థాయి అనుమతి తీసుకుని పనులు చేపడుతున్నారు. ఈ క్రమంలో పనులు చేపట్టడం ఆలస్యం అవుతోంది. ఇకపై అలాంటి వాటికి తావు లేకుండా వార్డు ఎమినిటీ కార్యదర్శి ఫొటో అప్‌లోడ్ చేయగానే వెంటనే అది స్థానిక మునిసిపల్ కమిషనర్, ఇంజనీర్‌తో పాటు సీడీఎంఏలోని సంబంధిత విభాగం ఉన్నతాధికారికి చేరుతుంది. ఫొటో సైతం ఎక్కడ తీశారో అక్షాంశాలు, రేఖాంశాలతో నమోదవుతుంది. వార్డు సచివాలయం పరిధిలో ఎన్ని కి.మీ. మేర రోడ్లు ఉన్నాయి, వాటిలో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు ఎన్ని, ఆయా మార్గాల్లోని వీధిలైట్లు, రోడ్డుకు ఆనుకుని ఉన్న మురుగు కాలువలు, మొక్కలు, చెట్లు వంటి వాటి వివరాలు సైతం అప్‌లోడ్ చేయనున్నారు. ఆయా మార్గాల్లో గుంతలు పడినా, ఎవరైనా తవ్వకాలు చేపట్టినా గుర్తించి వాటి ఫొటోలను యాప్‌లో ఉంచుతారు. ఉన్నత స్థాయిలో పర్యవేక్షణ ఉండటంతో ఎక్కడైనా సమస్య ఉంటే వెంటనే చర్యలు తీసుకునేందుకు అవకాశం కలుగుతుందని మునిసిపల్ అధికారులు చెబుతున్నారు.

అరుదైన కణితికి శస్త్రచికిత్స

- పుట్టుకతోనే చిన్నారి ముక్కుపై కిలో బరువున్న కణితి
- విజయవంతంగా దాన్ని తొలగించిన గుంటూరు జీజీహెచ్ వైద్యులు
- తాజాగా బ్రెయిన్‌కు ఇన్ఫెక్షన్ సోకకుండా మరో శస్త్రచికిత్స
- ఆరోగ్యశ్రీ ద్వారా తమ బిడ్డ ప్రాణాలు కాపాడారంటూ తల్లిదండ్రుల సంతోషం



విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డాక్టర్ సుమితాశంకర్, పక్కన డాక్టర్ ప్రభావతి, డాక్టర్ సురేంద్ర వర్మ తదితరులు

గుంటూరు మెడికల్: గుంటూరు జీజీహెచ్ వైద్యులు అత్యంత అరుదైన కణితి టెరటోమాను తొలగించి.. పసికందు ప్రాణాలను కాపాడారు. ఈ వివరాలను ప్లాస్టిక్ సర్జరీ వైద్య విభాగాధిపతి డాక్టర్ సుమితా శంకర్ శనివారం మీడియాకు వెల్లడించారు. పల్నాడు జిల్లా బ్రాహ్మణపల్లికి చెందిన టీసుపోగు చైతన్య, ఏసయ్య దంపతులకు ఈ ఏడాది జూన్‌లో మగ బిడ్డ జన్మించాడు. పుట్టుకతోనే చిన్నారి ముక్కుపై భాగంలో సుమారు కిలో బరువున్న కణితి ఉండటంతో.. తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. వెంటనే చిన్నారిని తీసుకొని జీజీహెచ్‌కు వచ్చారు. పిల్లల వైద్యులు బిడ్డను పరీక్షించి న్యూరోసర్జరీ వైద్య విభాగానికి రిఫర్ చేశారు. జూన్ 4న ఆ పసికందుకు ప్లాస్టిక్ సర్జరీ, న్యూరోసర్జరీ వైద్యులు ఆపరేషన్ చేసి విజయవంతంగా ముక్కుపై ఉన్న కణితిని తొలగించారు. ఆ తర్వాత ముక్కు పై భాగంలో ఎక్కువ ఖాళీ ఉండటంతో.. ఇన్ఫెక్షన్లు బ్రెయిన్‌కు సోకే ప్రమాదాన్ని వైద్యులు గుర్తించారు. ఈనెల 21న మరో ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసి ఆ ఖాళీని పూరించారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో సుమారు రూ.6 లక్షల ఖరీదు చేసే ఆపరేషన్‌ను.. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా చేసినట్లు డాక్టర్ సుమితా శంకర్ చెప్పారు. సకాలంలో ఆపరేషన్ చేయకపోతే.. పసికందు ప్రాణాలు పోయేవని తెలిపారు. ఇలాంటి అరుదైన ట్యూమర్‌కు ఆపరేషన్‌లు చేసినట్లు మెడికల్ జర్నల్‌లో ఇప్పటివరకు నమోదు కాలేదని చెప్పారు. దీనిని మెడికల్ జర్నల్స్‌కు పంపిస్తామని తెలిపారు. బిడ్డ ప్రాణాలు కాపాడిన వైద్యులను ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నీలం ప్రభావతి అభినందించారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా బిడ్డకు ఆపరేషన్ చేసి ప్రాణాలు కాపాడిన వైద్యులకు, ప్రభుత్వానికి చిన్నారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో న్యూరోసర్జరీ ఇన్‌చార్జ్ డాక్టర్ సురేంద్ర వర్మ, ప్లాస్టిక్ సర్జరీ వైద్యులు చంద్రలేఖ, నజ్మా, శృతి, గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.



స్వప్నిల్ గురికి 'పారిస్' బెర్త్ ఖరారు

ప్రపంచ షూటింగ్ చాంపియన్‌షిప్ ద్వారా భారత్‌కు మరో ఒలింపిక్ బెర్త్ ఖరారైంది. ఈజిప్ట్‌లో జరుగుతున్న ఈ మెగా ఈవెంట్‌లో శనివారం జరిగిన పురుషుల 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్‌లో భారత షూటర్ స్వప్నిల్ కుసాలె నాలుగో స్థానంలో నిలిచి 2024 పారిస్ ఒలింపిక్స్ బెర్త్ దక్కించుకున్నాడు. ఓవరాల్‌గా ఇప్పటివరకు షూటింగ్‌లో భారత్‌కు మూడు ఒలింపిక్ బెర్త్‌లు లభించాయి. ట్రాప్ ఈవెంట్‌లో భౌనీష్ మెందిరత్త, 10 మీటర్ల ఎయిర్ రైఫిల్‌లో రుద్రాంక్ష్ పాటిల్ పారిస్ విశ్వ క్రీడలకు అర్హత సాధించారు.

ఫైనల్లో సిక్కి రెడ్డి జోడీ

మాల్దీవ్స్ ఇంటర్నేషనల్ చాలెంజ్ బ్యాడ్మింటన్ టోర్నీ మిక్స్‌డ్ డబుల్స్‌లో సిక్కి రెడ్డి–రోహన్ కపూర్ (భారత్) జోడీ ఫైనల్‌కు చేరింది. సెమీఫైనల్లో సిక్కి–రోహన్ ద్వయం 21–19, 21–14తో సతీశ్–ఆద్య (భారత్) జోడీని ఓడించింది.

కాంస్యం నెగ్గిన సంహిత

సాక్షి, హైదరాబాద్: ఆసియా యూత్ చెస్ చాంపియన్‌షిప్ అండర్–8 బాలికల బ్లిట్జ్ విభాగంలో హైదరాబాద్ అమ్మాయి సంహిత పుంగవనం కాంస్య పతకం సాధించింది. ఇండోనేసియాలో జరిగిన ఈ టోర్నీలో నిర్ణీత ఏడు రౌండ్ల తర్వాత చార్వీ (భారత్), సెల్మున్ ఇడెర్ (మంగోలియా), సంహిత ఆరు పాయింట్లతో సమఉజ్జీగా నిలిచారు. మెరుగైన టైబ్రేక్ స్కోరు ఆధారంగా చార్వీకి స్వర్ణం, సెల్మున్‌కు రజతం, సంహితకు కాంస్యం లభించాయి.



హైదరాబాద్‌కు రెండో గెలుపు

సాక్షి, హైదరాబాద్: ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్‌ఎల్) టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్ హైదరాబాద్ ఫుట్‌బాల్ క్లబ్ (ఎఫ్‌సీ) రెండో విజయం నమోదు చేసింది. గచ్చిబౌలి స్టేడియంలో శనివారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో హైదరాబాద్ 1–0తో బెంగళూరు ఎఫ్‌సీ జట్టును ఓడించింది. 83వ నిమిషంలో ఒగ్బెచె గోల్ చేసి హైదరాబాద్‌ను గెలిపించాడు. 11 జట్లు పాల్గొంటున్న ఐఎస్‌ఎల్‌లో హైదరాబాద్ మూడు మ్యాచ్‌లు ఆడి ఏడు పాయింట్లతో టాప్ ర్యాంక్‌లో ఉంది.


ఒగ్బెచె

ఓటమితో ఆంధ్ర ముగింపు

ఇండోర్: సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ దేశవాళీ ట్రోఫీ టి20 క్రికెట్ టోర్నీని ఆంధ్ర జట్టు ఓటమితో ముగించింది. శనివారం జరిగిన గ్రూప్ 'డి' చివరి లీగ్ మ్యాచ్‌లో ఆంధ్ర 11 పరుగుల తేడాతో బరోడా చేతిలో ఓడిపోయింది. ఏడు జట్లున్న గ్రూప్ 'డి'లో ఆంధ్ర రెండు మ్యాచ్‌ల్లో గెలిచి, రెండు మ్యాచ్‌ల్లో ఓడింది. మరో రెండు మ్యాచ్‌లు వర్షం కారణంగా రద్దయ్యాయి. దాంతో ఆంధ్ర 12 పాయింట్లతో ఐదో స్థానంలో నిలిచి నాకౌట్ దశకు అర్హత సాధించలేకపోయింది. బరోడాతో జరిగిన మ్యాచ్‌లో 162 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆంధ్ర నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 150 పరుగులు చేసింది. కరణ్ షిండే (26 బంతుల్లో 42 నాటౌట్; 4 ఫోర్లు, 2 సిక్స్‌లు), రికీ భుయ్ (26 బంతుల్లో 37; 6 ఫోర్లు) రాణించారు. అంతకుముందు బరోడా 20 ఓవర్లలో 6 వికెట్లకు 161 పరుగులు సాధించింది. ఐదు గ్రూపుల్లో 'టాపర్'గా నిలిచిన ముంబై, పంజాబ్, కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్, బెంగాల్ నేరుగా క్వార్టర్ ఫైనల్ దశకు అర్హత సాధించాయి. మూడు ప్రిక్వార్టర్ ఫైనల్స్‌లో గెలిచిన మరో మూడు జట్లు క్వార్టర్ ఫైనల్‌కు చేరుతాయి.

ప్రపంచకప్ 'ప్రతీకార' పోరు

- నేడు భారత్, పాకిస్తాన్ మ్యాచ్
- సమరోత్సాహంతో ఇరు జట్లు
- ఎంసీజీలో హౌస్‌ఫుల్ షో
- మధ్యాహ్నం గం.1:30 నుంచి స్టార్ స్పోర్ట్స్–1,2లో ప్రత్యక్ష ప్రసారం

క్రికెట్ ప్రపంచంలో భారత్, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ అంటే ఎప్పుడు, ఎన్నిసార్లు మ్యాచ్ జరిగినా అది కొత్తగానే ఉంటుంది. సుదీర్ఘ విరామం తర్వాతేమీ ఆడటం లేదు, ఇరు జట్ల మధ్య పోరు జరిగి సరిగ్గా 50 రోజులే అయింది. అయినా సరే ఇప్పుడు వరల్డ్‌కప్ వచ్చేసరికి మళ్లీ అభిమానుల్లో అదే ఉత్సాహం, అదే ఉద్వేగం... ఆటగాళ్లపై అదే తరహాలో తప్పని ఒత్తిడి కూడా! ఆసియా కప్‌ను పక్కన పెడితే గత ఏడాది టి20 ప్రపంచకప్‌లో పాక్ చేతిలో ఎదురైన పరాజయం కోణంలోనే భారత్‌కు ఈ మ్యాచ్ మరింత కీలకం. 'ప్రతీకారం' అనే మాటను వాడదల్చుకోలేదని ఎవరు చెప్పినా ఆ పదం విలువ, అర్థమేమిటో భారత అభిమానులకు బాగా తెలుసు!


బాబర్ ఆజమ్

మెల్‌బోర్న్: ఎప్పుడో 37 ఏళ్ల క్రితం... భారత్, పాకిస్తాన్ జట్లు ప్రతిష్టాత్మక మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ (ఎంసీజీ)లో తలపడ్డాయి. ఇరు జట్ల మధ్య పోరును ఎవరూ పట్టించుకోని ఆ రోజుల్లో 30 వేల మంది కూడా మ్యాచ్‌కు రాలేదు. కానీ ఇప్పుడు... ఈ మ్యాచ్ రాబట్టే ఆదాయం ఏమిటో బాగా తెలిసిన ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు ఎంసీజీని వేదికగా మార్చింది. 90 వేల సామర్థ్యం గల మైదానంలో చాలా కాలం క్రితమే అన్ని టికెట్లు నిమిషాల వ్యవధిలో అమ్ముడుపోయాయి. ఈ నేపథ్యంలో ఇరు జట్ల అభిమానుల హోరు మధ్య నేడు భారత్, పాకిస్తాన్ తమ తొలి లీగ్ మ్యాచ్‌లో తలపడనున్నాయి. దీంతో అభిమానులందరికీ ఆదివారం మధ్యాహ్నం నుంచి వినోదానికి ఫుల్ గ్యారంటీ.

రెండో స్పిన్నర్ ఎవరు?

భారత జట్టుకు బ్యాటింగ్‌కు సంబంధించి కొత్తగా ఆలోచించాల్సిన అవసరం లేదు. ఇటీవల ఆసియా కప్‌తో పాటు ఆ తర్వాత స్వదేశంలో జరిగిన సిరీస్‌లను బట్టి చూస్తే చాలా వరకు తుది జట్టు ఏమిటో స్పష్టమవుతుంది. టాపార్డర్‌లో రోహిత్, రాహుల్, కోహ్లిలు సత్తా చాటేందుకు సిద్ధంగా ఉన్నారు. గత వరల్డ్ కప్‌లో ఈ ముగ్గురి వికెట్లు తీసి షాహిన్ అఫ్రిది ఒక్కసారిగా హీరోగా మారిపోయాడు. ఈసారి అతని బౌలింగ్‌పై చెలరేగితే ప్రత్యర్థి ఆత్మరక్షణలో పడిపోతుంది. ప్రస్తుతం టి20 క్రికెట్‌లో అత్యుత్తమ బ్యాటర్‌గా ఉన్న సూర్యకుమార్ మిడిలార్డర్‌లో దూకుడుగా ఆడగల సమర్థుడు. ఆ తర్వాత హార్దిక్ పాండ్యా, దినేశ్ కార్తీక్ ఫినిషింగ్ బాధ్యతలు చేపడతారు. ఎడంచేతి వాటం ప్రయోజనం ఉన్నా, ప్రస్తుత ఫామ్ ప్రకారం కార్తీక్‌కే తుది జట్టులో స్థానం దక్కే అవకాశం ఎక్కువ. పేస్ బౌలింగ్‌లో షమీ, భువనేశ్వర్, అర్ష్‌దీప్‌లు ఖాయం కాగా... రెండో స్పిన్నర్ విషయంలో అశ్విన్, చహల్‌లలో ఒకరే ఆడే అవకాశముంది.


రోహిత్ శర్మ

రవూఫ్ కీలకం!

పాకిస్తాన్ బ్యాటింగ్‌లో కూడా తడబాటు ఉంది. అంకెలపరంగా చూస్తే మొహమ్మద్ రిజ్వాన్, కెప్టెన్ బాబర్ ఆజమ్ పెద్ద సంఖ్యలో పరుగులు చేస్తున్నట్లు కనిపిస్తున్నా, వారి స్ట్రయిక్‌రేట్ పేలవం. షాన్ మసూద్ పేలవ ఫామ్‌లో ఉండగా, గాయంతో ఫఖర్ జమాన్ దూరమయ్యాడు. మిడిలార్డర్‌లో హైదర్ అలీ, ఆసిఫ్ అలీ, ఇఫ్తికార్‌లు అంతంత మాత్రం బ్యాటర్లే! ఆసియా కప్‌లోనే వీరి వైఫల్యం స్పష్టంగా కనిపించింది. ఆసీస్ గడ్డపై వీరు ఏమాత్రం ఆడతారనేది చెప్పలేం. దాంతో పాకిస్తాన్ తమ బౌలింగ్‌నే ప్రధానంగా నమ్ముకుంటోంది. గాయం నుంచి కోలుకొని తిరిగొచ్చిన షాహిన్ తమ రాత మార్చగలడని పాక్ భావిస్తోంది. షాహిన్ బౌలింగ్‌లో శుభారంభం అందిస్తే ఆ జట్టుపై ఒత్తిడి తగ్గుతుంది. మరో పేసర్‌గా నసీమ్ షా ఉంటాడు. అయితే వాస్తవానికి అఫ్రిదికంటే కూడా హారిస్ రవూఫ్ కీలకం కానున్నాడు. బిగ్‌బాష్ లీగ్‌లో మెల్‌బోర్న్ స్టార్స్ తరఫున చెలరేగిన అతనికి ఒక రకంగా ఇది సొంత మైదానంలాంటిది.

5 టి20 ప్రపంచకప్ చరిత్రలో భారత్, పాకిస్తాన్ జట్లు ముఖాముఖిగా ఆరుసార్లు తలపడ్డాయి. ఐదుసార్లు భారత్ గెలుపొందగా, ఒకసారి పాకిస్తాన్‌ను విజయం వరించింది.

9 ఎంసీజీ మైదానంలో ఇప్పటివరకు 15 టి20 మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో ఛేజింగ్ చేసిన జట్లు తొమ్మిదిసార్లు గెలిచాయి. తొలుత బ్యాటింగ్ చేసిన జట్లు నాలుగుసార్లు నెగ్గాయి. మరో మ్యాచ్ రద్దయింది. గతంలో ఈ వేదికపై భారత్ ఆడిన రెండు టి20 మ్యాచ్‌ల్లోనూ నెగ్గగా... పాకిస్తాన్ ఆడిన ఒక మ్యాచ్‌లో ఓడింది.

తుది జట్లు (అంచనా)

భారత్: రోహిత్ శర్మ (కెప్టెన్), రాహుల్, కోహ్లి, సూర్యకుమార్, హార్దిక్, దినేశ్ కార్తీక్, అక్షర్ పటేల్, షమీ, చహల్/అశ్విన్, భువనేశ్వర్, అర్ష్‌దీప్ సింగ్.

పాకిస్తాన్: బాబర్ ఆజమ్ (కెప్టెన్), రిజ్వాన్, షాన్ మసూద్, హైదర్ అలీ, ఇఫ్తికార్, ఆసిఫ్ అలీ, నవాజ్, షాదాబ్, నసీమ్ షా, షాహిన్ అఫ్రిది, హారిస్ రవూఫ్.

వర్షం అడ్డుకోకపోతే...

ఆదివారం వాన కురవడం ఖాయమని కొద్ది రోజులుగా వాతావరణ శాఖ చెబుతూనే వస్తోంది. అయితే పూర్తి మ్యాచ్‌కు అంతరాయం కలగకపోవచ్చు. ఎన్ని ఓవర్ల ఆటకు అవకాశం ఉంటుందనేది ఆసక్తికరం. పిచ్ అటు బ్యాటింగ్‌కు, ఇటు బౌలింగ్‌కు సరిపోయేలా ఉంది. టాస్‌కు ప్రాధాన్యం లేదు. అయితే సాధారణంగా ఆస్ట్రేలియాలో జట్లు తొలుత బ్యాటింగ్‌కే మొగ్గు చూపుతాయి.

ఆస్ట్రేలియా చిత్తు చిత్తుగా...

- 89 పరుగులతో న్యూజిలాండ్ ఘన విజయం
- ప్రపంచకప్ తొలి పోరులో ఆతిథ్య జట్టుకు షాక్


కాన్వే

సిడ్నీ: టి20 ప్రపంచకప్ 'సూపర్ 12' పోరు అనూహ్య ఫలితంతో మొదలైంది. సొంతగడ్డపై టైటిల్ నిలబెట్టుకునేందుకు బరిలోకి దిగిన డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియాకు టి20 ప్రపంచకప్ తొలి మ్యాచ్‌లోనే భారీ పరాజయం ఎదురైంది. గత వరల్డ్ కప్ ఫైనల్లో తమకు ఎదురైన ఓటమికి బదులు తీర్చుకుంటూ న్యూజిలాండ్ ఆతిథ్య జట్టును 89 పరుగుల తేడాతో ఓడించి షాక్ ఇచ్చింది. 2011 తర్వాత ఆసీస్ గడ్డపై కివీస్‌కు అన్ని ఫార్మాట్‌లలో కలిపి ఇదే తొలి విజయం కాగా, 15 ఓటముల తర్వాత 16వ మ్యాచ్‌లో గెలుపు దక్కింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 200 పరుగులు సాధించింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' డెవాన్ కాన్వే (58 బంతుల్లో 92 నాటౌట్; 7 ఫోర్లు, 2 సిక్స్‌లు) మెరుపు బ్యాటింగ్‌తో చెలరేగాడు. మరో ఓపెనర్ ఫిన్ అలెన్ (16 బంతుల్లో 42; 5 ఫోర్లు, 3 సిక్స్‌లు) ఇచ్చిన శుభారంభం కూడా కివీస్ భారీ స్కోరుకు కారణమైంది. చివర్లో జేమ్స్ నీషమ్ (13 బంతుల్లో 26 నాటౌట్; 2 సిక్స్‌లు) కూడా దూకుడుగా ఆడి స్కోరును 200 పరుగులకు చేర్చాడు. హాజల్‌వుడ్‌కు 2 వికెట్లు దక్కగా, ఐదుగురు ఆసీస్ బౌలర్లు కూడా భారీగా పరుగులు సమర్పించుకున్నారు. అనంతరం ఆస్ట్రేలియా కనీసం పూర్తి ఓవర్లు కూడా ఆడలేక, మరో 23 బంతులు మిగిలి ఉండగానే కుప్పకూలిపోవడం విశేషం. కివీస్ బౌలింగ్‌ను ఎదుర్కోలేకపోయిన ఆసీస్ 17.1 ఓవర్లలో 111 పరుగులకే ఆలౌటైంది. మ్యాక్స్‌వెల్ (20 బంతుల్లో 28; 3 ఫోర్లు, 1 సిక్స్), ప్యాట్ కమిన్స్ (18 బంతుల్లో 21; 2 ఫోర్లు, 1 సిక్స్) మాత్రం ఫర్వాలేదనిపించారు. సాన్‌ట్నర్‌కు 3 వికెట్లు దక్కగా, 6 పరుగులే ఇచ్చి 3 వికెట్లు తీసిన టిమ్ సౌతీ... అంతర్జాతీయ టి20ల్లో అత్యధిక వికెట్లు (125) తీసిన బౌలర్‌గా నిలిచాడు.

స్యామ్ కరన్ 5/10

అఫ్గానిస్తాన్‌పై ఇంగ్లండ్ విజయం



పెర్త్: టి20 వరల్డ్ కప్‌ను మాజీ చాంపియన్ ఇంగ్లండ్ విజయంతో మొదలు పెట్టింది. స్వల్ప లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో కొంత తడబడినా, చివరకు లక్ష్యాన్ని చేరింది. శనివారం అఫ్గానిస్తాన్‌తో జరిగిన 'సూపర్ 12' గ్రూప్–1 లీగ్ మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఐదు వికెట్ల తేడాతో గెలుపొందింది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన అఫ్గానిస్తాన్ 19.4 ఓవర్లలో 112 పరుగులకు ఆలౌటైంది. ఇబ్రహీమ్ జద్రాన్ (32 బంతుల్లో 32; 3 ఫోర్లు, 1 సిక్స్), ఉస్మాన్ ఘని (30 బంతుల్లో 30; 3 ఫోర్లు) మినహా అంతా విఫలమయ్యారు. పేసర్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' స్యామ్ కరన్ (5/10) అద్భుత బౌలింగ్‌తో ప్రత్యర్థిని దెబ్బ తీశాడు. టి20ల్లో ఇంగ్లండ్ తరఫున ఒక బౌలర్ 5 వికెట్లు తీయడం ఇదే మొదటిసారి కావడం విశేషం. స్టోక్స్, మార్క్ వుడ్ చెరో 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం ఇంగ్లండ్ 18.1 ఓవర్లలో 5 వికెట్లకు 113 పరుగులు చేసింది. బట్లర్ (18), హేల్స్ (19) ప్రభావం చూపలేకపోగా...ఆ తర్వాత తక్కువ వ్యవధిలో 3 వికెట్లు కోల్పోయి ఇంగ్లండ్ కాస్త ఇబ్బందుల్లో పడింది. అయితే లివింగ్‌స్టోన్ (21 బంతుల్లో 29 నాటౌట్; 3 ఫోర్లు) జాగ్రత్తగా ఆడి జట్టును ఒడ్డున పడేశాడు.

టి20 ప్రపంచకప్‌లో నేడు
శ్రీలంక X ఐర్లాండ్ (ఉ.గం. 9:30 నుంచి)
స్టార్ స్పోర్ట్స్–1,2లో ప్రత్యక్ష ప్రసారం

అమన్ 'పసిడి' పట్టు



న్యూఢిల్లీ: ప్రపంచ అండర్–23 రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో భారత్‌కు తొలి స్వర్ణం లభించింది. స్పెయిన్‌లో జరుగుతున్న ఈ మెగా ఈవెంట్‌లో శనివారం పురుషుల 57 కేజీల ఫ్రీస్టయిల్ విభాగంలో భారత రెజ్లర్ అమన్ సెహ్రావత్ పసిడి పతకం సాధించాడు. ఫైనల్లో అమన్ 12–4తో అహ్మెత్ దుమాన్ (టర్కీ)పై గెలిచాడు.

సినిమా


చిరంజీవి



బాలకృష్ణ


ప్రభాస్


విజయ్


వైష్ణవ్ తేజ్

సంక్రాంతి సంబరం... సమరం

సంక్రాంతి పండగ సెలవుల్లో వినోదం పంచడానికి సినిమాలు రెడీ అవుతున్నాయి. ప్రేక్షకులకు సినిమా సంబరం.. హీరోలకు బాక్సాఫీస్ సమరం. ఈసారి పండగ బరిలో చిరంజీవి, బాలకృష్ణ సినిమాలు ఉన్నాయి. ఇంతకుముందు ఈ ఇద్దరూ సంక్రాంతికి చాలాసార్లు పోటీపడ్డారు. ఇక పండగకి రానున్న చిత్రాల విశేషాలు తెలుసుకుందాం.

వీరయ్య విజృంభణ

దాదాపు ఆరేళ్ల తర్వాత సంక్రాంతి పండక్కి రానున్నారు చిరంజీవి. 2017 సంక్రాంతికి 'ఖైదీ నంబరు 150' చిత్రంతో ఆయన ప్రేక్షకుల ముందుకొచ్చిన సంగతి గుర్తుండే ఉంటుంది. ఈ సంక్రాంతికి 'వాల్తేరు వీరయ్య' (ప్రచారంలో ఉన్న టైటిల్)గా వస్తున్నారు చిరంజీవి. రవితేజ ఓ లీడ్ రోల్‌లో, శ్రుతీహాసన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాకు కేఎస్ రవీంద్ర (బాబీ) దర్శకత్వం వహిస్తున్నారు. నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు. విశాఖపట్నం నేపథ్యంలో సాగే గ్యాంగ్‌స్టర్–పోలీస్ డ్రామాగా ఈ సినిమా రూపొందుతోందని తెలిసింది.

వీరసింహారెడ్డి విశ్వరూపం

సంక్రాంతి పండక్కి చివరిసారిగా రిలీజైన బాలకృష్ణ చిత్రం 'గౌతమిపుత్ర శాతకర్ణి'. ఆరేళ్ల తర్వాత బాలకృష్ణ సంక్రాంతికి 'వీర సింహారెడ్డి'గా నట విశ్వరూపం చూపించనున్నారు. బాలకృష్ణ హీరోగా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా ఇది. ఈ సినిమాలో శ్రుతీహాసన్ హీరోయిన్. నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు. వాస్తవ ఘటనల ఆధారంగా రూపొందిన యాక్షన్ డ్రామాగా రాయలసీమ నేపథ్యంలో ఈ సినిమా ఉంటుంది.

ఆదిపురుష్ ఆగమనం

ప్రభాస్ హీరోగా నటించిన 'రాధేశ్యామ్' చిత్రం ఈ ఏడాది సంక్రాంతికి విడుదల కావాల్సింది. కానీ వేసవిలో విడుదలైంది. దీంతో 'ఆదిపురుష్' సినిమాను ఎలాగైనా 2023 సంక్రాంతికి రిలీజ్ చేయాలని ప్రభాస్ స్ట్రాంగ్‌గా ఫిక్స్ అయినట్లు ఉన్నారు. అందుకే 'ఆదిపురుష్'ను సంక్రాంతికి విడుదల చేస్తున్నట్లు ఎప్పుడో ప్రకటించింది చిత్రయూనిట్. ఓం రౌత్ దర్శకత్వంలో రూపొందిన ఈ మైథలాజికల్ ఫిల్మ్‌లో రాముడి పాత్రలో ప్రభాస్, సీత పాత్రలో కృతీ సనన్, లక్ష్మణుడి పాత్రలో సన్నీ సింగ్, రావణుడి పాత్రలో సైఫ్ అలీఖాన్ నటించారు. భూషణ్‌కుమార్, క్రిషణ్‌కుమార్, రాజేష్ నాయర్, ప్రసాద్ సుతార్, ఓం రౌత్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్న ఈ సినిమా జనవరి 12న రిలీజ్ కానుంది.

వారసుడు వస్తున్నాడు

తమిళ హీరో విజయ్ తెలుగులో 'వారసుడు'గా సంక్రాంతి పండగకి వస్తున్నాడు. విజయ్ హీరోగా వంశీ పైడిపల్లి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'వారిసు' (తెలుగులో 'వారసుడు'). ఇందులో రష్మికా మందన్నా హీరోయిన్. 'దిల్' రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. ఓ సంపన్న ఉన్నత కుటుంబానికి వారసుడిగా వచ్చిన ఓ దత్తపుత్రుడు నేపథ్యంలో ఈ సినిమా కథనం సాగుతుందనే టాక్ వినిపిస్తోంది.

వైష్ణవ్ తేజ్ కూడా...

వైష్ణవ్ తేజ్ హీరోగా శ్రీకాంత్ రెడ్డి దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. ఇందులో శ్రీలీల హీరోయిన్. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమాను సంక్రాంతికి రిలీజ్ చేస్తామని ప్రకటించారు.


ఇప్పటివరకు ఏడెనిమిదిసార్లు సంక్రాంతికి బాక్సాఫీస్ వద్ద పోటీ పడ్డ చిరంజీవి, బాలకృష్ణ ఇప్పుడు మరోసారి బరిలో నిలుస్తున్నారు. ఈ సంక్రాంతికి చిరంజీవి నటించిన 'వాల్తేరు వీరయ్య', బాలకృష్ణ నటించిన 'వీరసింహారెడ్డి' చిత్రాలు పోటీ పడుతున్నాయి. ఇక గతంలో సంక్రాంతి పండగకి కాస్త ముందూ వెనకా విడుదలైన చిరంజీవి, బాలకృష్ణల చిత్రాలేంటంటే...

సం॥	చిరంజీవి	బాలకృష్ణ
1987	దొంగ మొగుడు	భార్గవ రాముడు
1988	మంచి దొంగ	ఇన్‌స్పెక్టర్ ప్రతాప్
1997	హిట్లర్	పెద్దన్నయ్య
1999	స్నేహం కోసం	సమరసింహారెడ్డి
2000	అన్నయ్య	వంశోద్ధారకుడు
2001	మృగరాజు	నరసింహనాయుడు
2004	అంజి	లక్ష్మీనరసింహా
2017	ఖైదీ నంబరు 150	గౌతమిపుత్రశాతకర్ణి

ఈ చిత్రాలు సంక్రాంతి సందర్భంగా వచ్చినా ఒకే తేదీన రాలేదు. ఒక్క 2001లో మాత్రమే చిరంజీవి నటించిన 'మృగరాజు', బాలకృష్ణ నటించిన 'సమరసింహా రెడ్డి' చిత్రాలు సంక్రాంతి సందర్భంగా ఒకే రోజున అంటే జనవరి 11న విడుదలయ్యాయి. మరి...ఈ సంక్రాంతికి 'వాల్తేరు వీరయ్య', 'వీరసింహారెడ్డి' రిలీజ్ డేట్స్ ఎలా ఉంటాయో తెలియాలంటే కొన్ని రోజులు ఆగాల్సిందే.

ఇఫీకి అంతా సిద్ధం





ఈ ఏడాది జరగనున్న 'ది ఇంటర్‌నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా' (ఇఫీ)కి రంగం సిద్ధం అయింది. 53వ ఇఫీ వేడుకలు గోవాలో నవంబరు 20 నుంచి 28 వరకు జరగనున్నాయి. పన్నెండుమంది సభ్యులున్న జ్యూరీ ఫీచర్ ఫిల్మ్ కేటగిరీలో 25 సినిమాలను, ఆరుగురు సభ్యుల జ్యూరీ నాన్ – ఫీచర్ ఫిల్మ్ కేటగిరీలో 20 సినిమాలను ఎంపిక చేసింది. ఇండియన్ పనోరమ సెక్షన్ కింద ఈ 45 చిత్రాలు ప్రదర్శించబడతాయి. ఇందులో పది హిందీ చిత్రాలు, ఐదు మరాఠీ చిత్రాలు, నాలుగేసి చొప్పన తెలుగు, తమిళ సినిమాలు, ఇంకా ఇతర భాషల చిత్రాలు ఉన్నాయి. ఫీచర్ ఫిల్మ్ విభాగంలో ఎన్టీఆర్, రామ్‌చరణ్ హీరోలుగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన 'ఆర్ఆర్ఆర్' (రౌద్రం..రణం..రుధిరం), బాలకృష్ణ హీరోగా నటించిన 'అఖండ', హిందీ నుంచి అడివి శేష్ 'మేజర్', అనుపమ్ ఖేర్ – పల్లవీ జోషి భాగమైన 'ది కశ్మీరీ ఫైల్స్', ఆర్‌పి వెంకట్ దర్శకత్వంలో 'స్రవంతి' రవికిశోర్ నిర్మించిన తమిళ చిత్రం 'కిడ' వంటివి ఉన్నాయి. నాన్-ఫీచర్ విభాగంలో 'టాంగ్', 'రే– ఆర్ట్ ఆఫ్ సత్యజిత్ రే', 'క్లింటన్ అండ్ ఫాతిమా' వంటి సినిమాలు ఉన్నాయి. కాగా మెయిన్‌స్ట్రీమ్ సెక్షన్‌లో 'ది కశ్మీరీ ఫైల్స్' (హిందీ), 'ఆర్ఆర్ఆర్' (తెలుగు), 'అఖండ' (తెలుగు), 'టానిక్' (బెంగాలీ), 'ధర్మవీర్: ముక్కమ్ పోస్ట్' (మరాఠీ) చిత్రాలు ఉన్నాయి. అలాగే ఇండియన్ పనోరమ సెక్షన్‌లో తెలుగు చిత్రాలు 'సినిమా బండి' (దర్శకుడు కంద్రేగుల ప్రవీణ్), 'ఖుదీరామ్ బోస్' (దర్శకుడు విద్యాసాగర్ రాజు) ఉన్నాయి.


సినిమా బండి




ఖుదీరామ్ బోస్


మేజర్

ఏపీ ముఖ్యమంత్రి జగన్‌గారికి కృతజ్ఞతలు

– ఆర్. నారాయణమూర్తి



''కళారంగంలో శ్రీ వైఎస్ రాజశేఖర్ రెడ్డిగారి జీవిత సాఫల్య పురస్కారం కె. విశ్వనాథ్‌గారితో పాటు నాకూ దక్కినందుకు సంతోషంగా ఉంది. ఇందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిగారికి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను'' అని ప్రముఖ దర్శక– నిర్మాత, నటుడు ఆర్. నారాయణమూర్తి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ– ''రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉత్పన్నమవుతున్న సమస్యలపై 'అర్ధరాత్రి స్వతంత్రం' నుంచి సినిమాలు తీస్తున్న నన్ను పీపుల్స్‌స్టార్ అని ప్రజలు అభిమానిస్తున్నందుకు ఆనందంగా ఉంది'' అన్నారు.



విశాఖలో నెలకొల్పిన ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్

జల నిధిలోనూ సౌర కాంతులు

ఏపీ, తెలంగాణ సహా అనేక రాష్ట్రాల్లో ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లు

- దేశవ్యాప్తంగా విద్యుత్ ఉత్పత్తిలో సరికొత్త విప్లవం
- ఇన్నాళ్లూ పొలాలు.. స్థలాలు.. ఇంటిపైనే సోలార్ ప్లాంట్లు
- ఇప్పుడు నీటి వనరులు.. భారీ జలాశయాలపై తేలియాడే సోలార్ యూనిట్లు
- ఓంకారేశ్వర్ ఆనకట్ట వద్ద ప్రపంచంలోనే అతిపెద్ద ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్ట్
- విశాఖలోని సింహాద్రి పవర్ ప్లాంట్‌లోనూ ఏర్పాటు

సాక్షి, అమరావతి: భూమిపై మనం ఉపయోగిస్తున్న శక్తికి మూలాధారం సూర్యుడే. సూర్యుడంటే ఒక ఆదర్శ శక్తి జనకం. మూడు వేల సంవత్సరాల క్రితమే సూర్యుడి నుంచి విద్యుత్ పుట్టించవచ్చనే విషయాన్ని మానవుడు ఆవిష్కరించినట్టు చరిత్ర పుస్తకాల్లో చదువుకున్నాం. విజ్ఞానం ఎప్పుడూ ఆవిష్కరణ చోటే ఆగిపోదు. అక్కడి నుంచి మరో కొత్త అన్వేషణ మొదలవుతూనే ఉంటుంది. అప్పటినుంచి సౌర శక్తిని ఒడిసి పట్టుకోవడానికి విశ్వవ్యాప్తంగా అనేక పరిశోధనలు నిరంతరం కొనసాగుతూనే ఉన్నాయి. ఆ యజ్ఞంలోంచి ఆవిర్భవించిన సరికొత్త సాంకేతికతే నీటిలో తేలియాడే సౌర విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లు. దేశవ్యాప్తంగా ఈ ఏడాది చివరి నాటికి 100 గిగావాట్ల విద్యుత్‌ను వీటి ద్వారా ఉత్పత్తి చేయాలనేది లక్ష్యం.

విశాఖలో మొదలై..

విశాఖ జిల్లా ఎన్టీపీసీ సింహాద్రి విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో 75 ఎకరాల్లోని నీటి వనరుల్లో 25 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గల ఫ్లోటింగ్ సోలార్ పవర్‌ను నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) తొలుత ప్రారంభించింది. ప్రారంభించే నాటికి దేశంలోనే ఇదే అతిపెద్దది. ఇందులో లక్షకుపైగా ఉన్న సోలార్ పలకల ద్వారా విద్యుదుత్పత్తి జరుగుతోంది. అదే విశాఖలో మేఘాద్రిగడ్డ రిజర్వాయర్‌పై 2.41 మెగావాట్ల ప్లాంట్‌ను జీవీఎంసీ నెలకొల్పింది. ఆ తరువాత తెలంగాణలో రామగుండం వద్ద ఉన్న థర్మల్ పవర్ ప్లాంట్ రిజర్వాయర్‌లో ఎన్టీపీసీ ఇలాంటి ఓ ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేసింది. 100 మెగావాట్ల సామర్థ్యంతో 450 ఎకరాల మేర విస్తరించి ఉన్న సోలార్ ఫోటో వోల్టాయిక్ ప్రాజెక్టులో 4.50 లక్షల సోలార్ ప్యానల్స్ ఉంటాయి.

ఇతర రాష్ట్రాల్లోనూ..

కేరళలోని కయంకుళం గ్యాస్ ప్లాంట్‌లో 92 మెగావాట్ల ఫ్లోటింగ్ యూనిట్ మొదలైంది. కేరళలోని కయంకుళం (100 కిలోవాట్లు), గుజరాత్‌లోని కవాస్ వద్ద ఒక మెగావాట్ సామర్థ్యంతో పైలట్ ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేశాయి. మరికొన్ని చోట్ల ఈ తేలియాడే సౌర ప్లాంట్లను ఏర్పాటు చేయాలని ఎన్టీపీసీ నిర్ణయించింది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ప్రపంచంలోనే అతిపెద్ద ఫ్లోటింగ్ (600 మెగావాట్లు) సౌర శక్తి ప్రాజెక్ట్ మనదేశంలో రాబోతోంది. మధ్యప్రదేశ్ ఖాండ్వా జిల్లాలోని నర్మదా నదిపై ఓంకారేశ్వర్ ఆనకట్ట వద్ద నిర్మించనున్న ఈ ప్రాజెక్టు 2022-23లోనే విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించే అవకాశం ఉంది. ఆనకట్టలో సౌర ఫలకాలను ఏర్పాటు చేయడం ద్వారా సుమారు 2 వేల హెక్టార్ల నీటి ప్రాంతంలో విద్యుత్ ఉత్పత్తి అవుతుంది.

అనేక ప్రయోజనాలు

ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్‌లను ఫ్లోటో-వోల్టాయిక్స్ అని కూడా పిలుస్తారు. వీటి ఏర్పాటుకు భూమి అవసరం లేదు. నీటిపైనే అమరుస్తారు. వీటివల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు అంటున్నారు. ఇవి సంప్రదాయ సోలార్ ప్యానల్స్ కంటే ఖరీదైనవి. అయితే, ఫ్లోటింగ్ సోలార్ ఇన్‌స్టలేషన్‌ల పెట్టుబడిపై రాబడి కూడా నేలపై నిర్మించే (గ్రౌండ్ మౌంటెడ్) వాటి కంటే ఎక్కువగా ఉంటుంది. ఎక్కువ ప్రాంతంలో విస్తరిస్తాయి. నిర్వహణ కూడా భారీగా ఉంటుంది. అయితే, తేలియాడే సోలార్ ప్యానల్స్ ఎక్కువగా తుప్పు పట్టవు. లోడ్ కెపాసిటీ, సుదీర్ఘ జీవిత కాలం ఉంటుందని ఢిల్లీకి చెందిన సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్‌లో వాతావరణ మార్పు, పునరుత్పాదక ఇంధన విభాగం నిపుణులు చెబుతున్నారు. ప్యానల్స్ సహజ శీతలీకరణ కారణంగా అవి నేలపై వాటి కంటే ఐదు నుండి ఏడు శాతం మెరుగైన ఫలితాలను ఇస్తాయి. 25 సంవత్సరాలకు పైగా నీటిలో ఉన్నా ఈ ప్యానళ్లకు ఏమీ కాదు. రిజర్వాయర్‌లు, సరస్సులు, నీటిపారుదల కాలువలు వంటివి తేలియాడే సోలార్ ప్యానెల్‌ల ఏర్పాటుకు అనుకూలంగా ఉంటాయి. వీటిపై ఏర్పాటు చేయడం వల్ల వరదల వల్ల ఎలాంటి ఇబ్బందులూ తలెత్తవు. నీటి మట్టాల హెచ్చుతగ్గులకు తగ్గట్టుగా సోలార్ ప్యానెల్స్ పైకీకిందికి కదులుతాయి తప్ప మునిగిపోయే అవకాశం లేదని విద్యుత్ రంగ నిపుణులు చెబుతున్నారు.

ఇండస్ట్రీ-4 చాలెంజ్ గడువు పెంపు

సాక్షి, అమరావతి: పారిశ్రామిక రంగంలో నాల్గో తరం ఆవిష్కరణల(ఇండస్ట్రీ-4)ను ప్రోత్సహించేలా విశాఖ కల్పతరువు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ప్రారంభించిన చాలెంజ్ కార్యక్రమాన్ని నవంబర్ 3 వరకూ పెంచుతున్నట్టు ఎస్‌టీపీఐ వైజాగ్ అడిషనల్ డైరెక్టర్ సురేష్ తెలిపారు. విశాఖ ఉక్కుకు చెందిన ఆరు కీలక సమస్యలకు ఆటోమేషన్ విధానంలో పరిష్కారాలను కోరుతూ సెప్టెంబర్ 20న ఓపెన్ చాలెంజ్ కార్యక్రమాన్ని ప్రకటించింది. ఈ పోటీ కార్యక్రమానికి స్టార్టప్‌ల నుంచి మంచి స్పందన రావడం, గడువును పెంచాలని కోరడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఒక్కో సమస్యకు ఇండస్ట్రీ-4 టెక్నాలజీతో చక్కటి పరిష్కారం చూపిన ప్రోటోటైప్ స్టార్టప్‌ను ఎంపిక చేసి రూ.నాలుగు లక్షలు బహుమతిగా ఇవ్వడమే కాకుండా కల్ప తరువు సీవోఈ ద్వారా ప్రాజెక్ట్ ఫండింగ్ కల్పిస్తారు. ఇండస్ట్రీ-4 ఆవిష్కరణలను ప్రోత్సహించేలా విశాఖ ఆర్‌ఐఎన్‌లో రూ.20 కోట్లతో ఎస్‌టీపీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.

26న పీపీఏ సమావేశం

యాక్షన్ ప్లాన్ అమలుపై చర్చ

సాక్షి, అమరావతి: పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతి, ప్రాజెక్టును పూర్తి చేయడానికి రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక (యాక్షన్ ప్లాన్) అమలుపై చర్చించడానికి ఈనెల 26న పీపీఏ (పోలవరం ప్రాజెక్టు అథారిటీ) సమావేశంకానుంది. పీపీఏ సీఈవో చంద్రశేఖర్ అయ్యర్ అధ్యక్షతన జరిగే ఈ భేటీలో రాష్ట్ర జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఈఎన్‌సీ సి.నారాయణరెడ్డి, పోలవరం ప్రాజెక్టు అధికారులు, పీపీఏ సిబ్బంది పాల్గొంటారు. తొలి దశ పనులు పూర్తి చేయడానికి అవసరమైన నిధులపై చర్చించనున్నారు. దిగువ కాఫర్ డ్యామ్‌ను పూర్తి చేయడంతోపాటు ఈ సీజన్‌లో పూర్తి చేయాల్సిన పనులపై చర్చిస్తారు. ఈసీఆర్‌ఎఫ్ డ్యామ్ నిర్మాణ ప్రాంతంలో వరద ఉధ్ధృతికి ఇసుక తిన్నెలు కోతకు గురై ఏర్పడిన అగాధాలను పూడ్చేందుకు సీడబ్ల్యూసీ నిర్దేశించిన పరీక్షల నిర్వహణ, డయాఫ్రమ్ వాల్ పటిష్టత తేల్చే పరీక్షల నిర్వహణ.. వాటి తుది ఫలితాల ఆధారంగా సీడబ్ల్యూసీ ఖరారు చేసే డిజైన్ల మేరకు పనులు చేపట్టడానికి సన్నద్ధతపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించనున్నారు.

కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు పవన్‌కళ్యాణ్ జన్మదిన శుభాకాంక్షలు

సాక్షి, అమరావతి: కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేశ సమగ్రత... అంతర్గత భద్రత కోసం అవిరళ కృషి చేస్తున్న వ్యక్తి అమిత్ షా అంటూ కొనియాడారు. వారి నాయకత్వంలో దేశం పటిష్టంగా రూపుదిద్దుకుంటుందని విశ్వసిస్తున్నట్టు తెలిపారు. అమిత్ షా మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని కోరుకుంటున్నట్టు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

అల్లూరి జిల్లా ఆడపిల్లల ఖిల్లా

వెయ్యి మంది మగ పిల్లలకు 1001 మంది ఆడపిల్లలు



- ఆ తర్వాతి స్థానాల్లో పల్నాడు, పశ్చిమ గోదావరి జిల్లాలు
- ఈ ఆర్థిక సంవత్సరం ఆగస్టు వరకు 2.55 లక్షల జననాలు
- ఇందులో 1.31 లక్షలు మగ పిల్లలు.. 1.23 లక్షలు ఆడ పిల్లలు
- అల్లూరి జిల్లాలో నూరు శాతం సాధారణ కాన్పులు.. అన్నీ ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే


సాక్షి, అమరావతి: రాష్ట్రంలో అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఆడ పిల్లలే డామినేట్ చేస్తున్నారు. ఈ జిల్లాలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఆగస్టు వరకు జననాలను పరిశీలిస్తే మగ పిల్లలకన్నా ఆడపిల్లలే ఎక్కువగా ఉన్నారు. జిల్లాలో వెయ్యి మంది మగ పిల్లలకు 1001 మంది ఆడపిల్లలున్నారు. హెల్త్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (హెచ్‌ఎంఐఎస్) పని తీరు సూచికల పురోగతి నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది. అల్లూరి సీతారామరాజు జిల్లా తరువాత పల్నాడు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఆడపిల్లల సంఖ్య మెరుగ్గా ఉంది. పల్నాడు జిల్లాలో వెయ్యి మంది మగ పిల్లలకు 993 మంది ఆడపిల్లలున్నారు. పశ్చిమగోదావరిలో వెయ్యి మంది మగ పిల్లలకు 991 మంది ఆడ పిల్లలున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఆగస్టు వరకు రాష్ట్రం లో 2,55,582 జననాలు సంభవిస్తే అందులో 1,31,954 మగ పిల్లలు కాగా 1,23,628 ఆడ పిల్లలుగా నివేదిక తెలిపింది. రాష్ట్రం మొత్తం సగటు చూస్తే ఆగస్టు వరకు వెయ్యి మంది మగ పిల్లలకు 937 మంది ఆడ పిల్లలున్నారని పేర్కొంది.

ప్రత్యేకతల జిల్లా.. అల్లూరి

అల్లూరి సీతారామరాజు జిల్లాకు మరిన్ని ప్రత్యేకతలు కూడా ఉన్నాయి. ఈ జిల్లాలో నూటికి నూరు శాతం కాన్పులు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే జరిగినట్లు నివేదిక వెల్లడించింది. అంతే కాకుండా నూరు శాతం కాన్పులు కోతల్లేకుండా సాధారణ కాన్పులే. ఈ ఆర్థిక సంవత్సరం ఆగస్టు వరకు 6,181 కాన్పులు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే సాధారణంగా జరిగినట్లు నివేదిక పేర్కొంది. వీటిలో ఒక్కటి కూడా కోత (సిజేరియన్) కాన్పు లేదని వెల్లడించింది.

2022-23 ఆర్థిక సంవత్సరం ఆగస్టు వరకు రాష్ట్రంలో జిల్లాలవారీగా మగ, ఆడ పిల్లల జననాలు, లింగ నిష్పత్తి

జిల్లా పేరు	మగ పిల్లల జననాలు	ఆడ పిల్లల జననాలు	లింగ నిష్పత్తి
అల్లూరి సీతారామరాజు	3,089	3,092	1001
పల్నాడు	5,247	5,212	993
పశ్చిమగోదావరి	4,852	4,809	991
ప్రకాశం	6,648	6,563	987
గుంటూరు	6,374	6,289	987
ఎన్టీఆర్	6,367	6,268	984
ఏలూరు	4,180	3,991	955
అంబేడ్కర్ కోనసీమ	3,432	3,274	954
చిత్తూరు	4,071	3,877	952
శ్రీకాకుళం	5,120	4,866	950
విశాఖపట్నం	6,731	6,378	948
కర్నూలు	9,176	8,700	948
విజయనగరం	5,039	4,695	932
అన్నమయ్య	4,534	4,221	9,31
పార్వతీపురం మన్యం	2,260	2,105	931
కాకినాడ	5,227	4,800	918
వైఎస్సార్ కడప	7,386	6,762	916
అనకాపల్లి	3,385	3,101	916
బాపట్ల	1,718	1,568	913
తూర్పు గోదావరి	3,949	3,665	928
శ్రీ సత్యసాయి	4,250	3,814	897
నంద్యాల	4,550	4,079	896
ఎస్‌పీఎస్‌ఆర్ నెల్లూరు	6,699	5,977	892
కృష్ణా	3,188	2,832	888
అనంతపురం	7,761	6,837	881
తిరుపతి	6,721	5,853	871
మొత్తం రాష్ట్రం	1,31,954	1,23,628	937




నాగార్జునసాగర్ వద్ద 18గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు

శ్రీశైలానికి భారీగా వరద

- 2.29 లక్షల క్యూసెక్కులు రాక
- నాగార్జున సాగర్‌కు 3 లక్షల క్యూసెక్కులు రాక

శ్రీశైలం ప్రాజెక్ట్/విజయపురిసౌత్: శ్రీశైలం జలాశయానికి వరద భారీగా వస్తోంది. జూరాల, సుంకేసుల నుంచి శనివారం సాయంత్రం 2,29,438 క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. ఇక్కడి నుంచి తొమ్మిది రేడియల్ క్రస్ట్ గేట్లను 10 అడుగుల మేర తెరిచి 2,50,614 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాల ద్వారా 68,215 క్యూసెక్కులను దిగువకు విడుదల చేశారు. బ్యాక్‌వాటర్ నుంచి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 7,500 క్యూసెక్కులను వదిలారు. ప్రస్తుతం జలాశయంలో 213 టీఎంసీల నీరు నిల్వ ఉంది. డ్యామ్ నీటిమట్టం 884.50 అడుగులకు చేరుకుంది. సాగర్ జలాశయానికి 3,18,663 క్యూసెక్కుల వరద వస్తోంది. సాగర్ జలాశయం నీటి మట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం 589.80 అడుగుల నీటి మట్టం ఉంది. దీంతో ఎగువ నుంచి వచ్చే నీటిని వచ్చినట్లే విడుదల చేస్తున్నారు. 18 రేడియల్ క్రస్ట్ గేట్ల ద్వారా, విద్యుదుత్పాదనతో కలిపి 3,01,994 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. కుడి, ఎడమ కాల్వలు, ఏఎమ్మార్పీ, వరద కాల్వలతో కలిపి 16,669 క్యూసెక్కులు వదులుతున్నారు.





Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, District Krishna - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, District Krishna - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0863-2512581 Fax: No. 0863-2512584. RNI Reg No. APTEL/2008/23794. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా
ఆదివారం ׀ 23 ׀ అక్టోబర్ ׀ 2022



కేబీఎన్ గ్రాడ్యుయేషన్ డే

వన్‌టౌన్: కేబీఎన్ కళాశాల గ్రాడ్యుయేషన్ డే శనివారం ఘనంగా జరిగింది. కృష్ణా విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య చంద్రశేఖర్ విద్యార్థులకు డిగ్రీ పట్టాలు ప్రదానం చేశారు.



దుర్గమ్మ సేవలో కేంద్ర మంత్రి

ఇంద్రకీలాద్రి: కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, సమాచార శాఖ సహాయ మంత్రి ఎల్.మురుగన్ శనివారం దుర్గమ్మను దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు.



న్యాయ సేవల శిబిరం

భవానీపురం: తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శని వారం జరిగిన నూతన తరహా న్యాయ సేవల శిబిరాన్ని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సి.ప్రవీణ్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

న్యూస్‌రీల్

వెబ్‌సైట్‌లో ఎంపికైన అభ్యర్థుల జాబితా

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్): ఆర్టీసీలో ఐటీఐ అప్రెంటీస్‌కు ఎంపికైన అభ్యర్థుల జాబితా సంస్థ వెబ్ సైట్‌లో పెట్టినట్లు జోనల్ స్టాఫ్ ట్రెనిం గ్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి శనివారం ఒక ప్రక టనలో తెలిపారు. సెలెక్టెడ్ అభ్యర్థుల జాబితా కోసం ఏపీఎస్‌ఆర్‌టీఎస్.ఏపీ.జీఓవీ.ఇన్ సైట్‌లో చూడాలని సూచించారు. సెలెక్టయిన అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో జోనల్ స్టాఫ్ ట్రెనింగ్ కాలేజీ వద్దకు రావాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 73829 00299, 83090 89998 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఓంక్యాప్ జీఎంగా క్రాంతికుమారి

మొగల్రాజపురం (విజయవాడ తూర్పు): ఓవ ర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ ఆంధ్రప్రదేశ్ లిమి టెడ్ (ఓంక్యాప్) జనరల్ మేనేజర్‌గా బీఆర్ క్రాం తికుమారి శనివారం ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఆవరణలోని ఓంక్యాప్ కార్యాలయంలో బాధ్య తలు స్వీకరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యా భివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) ఎన్టీఆర్ జిల్లా కార్యాలయంలో ఫైనాన్స్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న క్రాంతికుమారిని ఓంక్యాప్ జనరల్ మేనేజర్‌గా ప్రభుత్వం అదనపు బాధ్యత లను అప్పగిస్తూ ఆదేశాలు ఇచ్చింది. దీంతో ఆమె శనివారం ఆ బాధ్యతలను స్వీకరించారు.

25న అమరేశ్వరాలయం మూసివేత

అమరావతి: స్థానిక అమరేశ్వరాలయాన్ని ఈ నెల 25వ తేదీన సూర్యగ్రహణం కారణంగా మూసివే స్తున్నట్లు ఆలయ ఈఓ సునీల్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వామికి పూజలు చేసిన అనంతరం ఉదయం 11 గంటలకు మూసి వేస్తామని పేర్కొన్నారు. గ్రహణానికి పట్టు, విడుపు కాలాలను కలుపుకొని మంగళవారం సాయంత్రం స్వామికి తిరువంజన సేవ, సంప్రో క్షణ అనంతరం ఏడు గంటలకు భక్తులను దర్శనానికి అనుమతిస్తామని తెలిపారు.

ప్రతిభకు పట్టం

- ఎంపికైతే ఏడాదికి రూ.12 వేల స్కాలర్‌షిప్
- ఇంటర్ వరకు ఉపకార వేతనం మంజూరు
- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అవకాశం
- ఈ నెల 31వ తేదీతో దరఖాస్తుల గడువు ముగింపు



మచిలీపట్నం ఖాలేఖాన్ పేట మునిసిపల్ స్కూల్ విద్యార్థులు

మచిలీపట్నం: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉన్నత చదువులు పూర్తిచేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నాయి. ఆర్థిక చేయూత అందించి, వారిని ఉన్నత చదువుల వైపు వెళ్లేలా ప్రోత్సహిస్తున్నాయి. నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) ద్వారా లభించే ఆర్థిక భరోసా ప్రతిభగల పేద విద్యార్థులకు వరంగా మారింది. ఈ పరీక్షలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఏడాదికి రూ.12 వేల చొప్పున ఉపకారవే తనం అందుతుంది. తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్మీడియెట్ పూర్తయ్యేంత వరకు ఏటా ఆర్థిక ప్రోత్సాహం లభిస్తుంది. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మునిసిపల్, ఎయిడెడ్ పాఠశాలల్లో ఎని మిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇది గొప్ప ఆర్థిక తోడ్పాటుగా భావిం

ఉమ్మడి కృష్ణా జిల్లాలో నాలుగేళ్లలో ఇలా..

సంవత్సరం	దరఖాస్తులు	ఎంపికైన విద్యార్థుల సంఖ్య
2018–19	6,893	332
2019–20	5,419	318
2020–21	2,886	192
2021–22	6,641	323

చొచ్చు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేదలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తు న్నందున ఎన్ఎంఎంఎస్ పరీక్షను ఈ సారి ఎక్కువ మంది విద్యార్థులు రాసేలా కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల విద్యాశాఖ అధికారులు తాహెరా సుల్తానా, సి.వి.రేణుక ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరీక్ష సంచాలకుడు డి.దేవానందరెడ్డి ఎప్పటిక ప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

అర్హతలు ఇవీ..

- ఏడో తరగతిలో కనీసం 55 శాతం మార్కులు లేదా దానికి సమానమైన గ్రేడ్ సాధించి ప్రస్తుతం ఎనిమిదో తరగతి చదువుతూ ఉండాలి.
  ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే వారికి మాత్రమే అవకాశం ఉంది.
- విద్యార్థి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం ఏడాదికి రూ.3.50 లక్షల లోపు ఉండాలి.
- విద్యార్థులు ఈ నెల 31 లోపు విద్యాశాఖ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- ఓసీ, బీసీ వర్గాలకు చెందిన విద్యార్థులు రూ.100, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.50 చొప్పున పరీక్ష ఫీజు చెల్లించాలి.

జాతీయ స్థాయిలో పరీక్ష

- నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) పరీక్ష జాతీయ స్థాయి లో జరుగుతుంది.
- దీనిలో అర్హత సాధించిన వారికే ఉపకార వేతనం అందుతుంది.
- పరీక్షలో రెండు పేపర్లు ఉంటాయి.
- మెంటల్ ఎబిలిటీ (మాట్), ఆప్టిట్యూట్ (శాట్) అంశాల్లో ఒక్కో పేపర్‌కు 90 మార్కులు చొప్పున ఈ పరీక్ష నిర్వహిస్తారు.
- 6,7,8 తరగతుల నుంచి ప్రశ్నలు వస్తాయి. పరీక్ష సమయం 90 నిమిషాలు.

ముఖ్య సమాచారం

- ఆన్‌లైన్ ద్వారా విద్యార్థులు చదువు కునే పాఠశాల ద్వారా ఈ నెల 31వ తేదీ నాటికి దరఖాస్తు చేసుకోవాలి.
- విద్యార్థుల దరఖాస్తు ఫారాలు, ధ్రువీ కరణ పత్రాలను సంబంధిత ఉపా ధ్యాయులు డీఈఓ కార్యాలయంలో నవంబర్ రెండో తేదీ నాటికి అందజే యాలి.
- డీఈఓ లాగిన్ నుంచి ఆమోదం పొందేందుకు నవంబర్ నాలుగో తేదీ వరకు అవకాశం కల్పించారు.
- www.bse.ap.gov.in అనే వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి

విజయం సాధించేలా తర్ఫీదు



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకే ఎన్ఎంఎంఎస్ పరీక్ష రాసే అవకాశం ఉంది. ఎక్కువ మంది విద్యార్థులతో దరఖాస్తు చేయిం చేలా శ్రద్ధ తీసుకుంటున్నాం. ఇందు కోసం జిల్లాలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. పరీక్షలో విద్యా ర్థులు ఉత్తీర్ణత సాధించేలా ఈ సారి పాఠశాల స్థాయిలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చేలా కార్యాచరణ సిద్ధంచేశాం.

-తాహెరా సుల్తానా, డీఈఓ, కృష్ణా జిల్లా

విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



ఎక్కువ మంది విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ పరీక్ష రాసేలా చర్యలు తీసుకుంటున్నాం. ఎంపికైన విద్యార్థులకు ప్రభుత్వం నుంచి ఆర్థిక భరోసా లభిస్తుంది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు దీనిని సద్విని యోగం చేసుకోవాలి. గతంలో ఎంపికైన వారు రెన్యువల్ చేసుకునేలా ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలి.

- సి.వి.రేణుక, డీఈఓ, ఎన్టీఆర్ జిల్లా





టపాసుల సందడి

దీపావళి పండుగకు టపాసుల దుకాణాలు ఏర్పాటయ్యాయి. శనివారం నుంచే బాణసంచా కొనుగోళ్లు మొదలయ్యాయి. విజయవాడ నగర ప్రజలు సకుటుంబ సమేతంగా దుకాణాల వద్దకు వచ్చి టపాసులు కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారు. నగరంలోని విశాలాంధ్ర రోడ్డులో ఏర్పాటు చేసిన దుకాణాలు, బాణసంచా కొనుగోలు చేసి తీసుకెళ్తున్న వారిని ఈ ఫొటోల్లో చూడొచ్చు.

- సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

పక్కాగా ఫ్యామిలీ డాక్టర్ ట్రయల్ రన్

డీఎంహెచ్ఓ డాక్టర్ సుహాసిని



మంచాన ఉన్న యువకుడిని పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ సుహాసిని

లబ్బీపేట (విజయవాడ తూర్పు): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఫ్యామిలీ డాక్టర్ (ఫ్యామిలీ ఫిజీషియన్) విధానం అమలుకు పక్కాగా ట్రయల్ రన్ నిర్వహిస్తు న్నామని ఎన్టీఆర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మాచర్ల సుహాసిని తెలిపారు. అందులో భాగంగా ఎక్కడా ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలతో ఫ్యామిలీ డాక్టర్ సేవలను ప్రజల చెంతకు తీసుకె ళ్లేందుకు రంగం సిద్ధం చేశామన్నారు. రెండో రోజు ట్రయల్ రన్ సందర్భంగా ఆమె జిల్లాలోని పలు ప్రాంతాల్లో శని వారం క్షేత్రస్థాయిలో పరిశీలన జరి పారు. కంచికచర్ల మండలం పెరకల పాడు పీహెచ్‌సీని సందర్శించారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ డాక్టర్ విధానం లో భాగంగా మెడికల్ ఆఫీసర్, సర్పం చ్‌తో కలిసి మంచాన ఉన్న రోగిని పరా మర్శించారు. 18 ఏళ్ల ఏపూరి సంజీవ రావు ఏడు నెలల కిందట ప్రమాదానికి గురై మంచాన ఉన్నాడు. అతను సదరం సర్టిఫికెట్ పొంది ఉండటంతో, వైఎస్సార్ పెన్షన్ కానుక కోసం దరఖాస్తు చేసుకునేలా అధికారులకు సిఫార్సు చేసినట్లు డీఎంహెచ్ఓ డాక్టర్ సుహాసిని తెలిపారు. రెండో రోజు ట్రయల్ రన్‌ను జిల్లా వ్యాప్తంగా విజ యవంతంగా నిర్వహించామని తెలి పారు. ఈ ట్రయల్ రన్‌ను జిల్లా అద నపు వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జూపూడి ఉషారాణి, డెప్యూటీ డీఎం హెచ్ఓ డాక్టర్ నళినీదేవి, డాక్టర్ మోతీ బాబు తదితరులు పర్యవేక్షించారు.

వెలుగు ఏపీఎం సస్పెన్షన్

నిధుల దుర్వినియోగంపై చారణ

వెలుగు కార్యాలయంలో నిధుల దుర్వినియోగం పై విచారణ చేస్తామని పీడీ పీఎస్ఆర్ ప్రసాద్ తెలిపారు. వీఓఏలతో ఏపీఎం ప్రవర్తన కార ణంగా చర్యలు తీసుకున్నామని, నిధుల అక్ర మాలపై కూడా ఫిర్యాదు అందినందున దీనిపై కూడా పూర్తి స్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకుంటామని, బాధితులు తమ దృష్టికి తీసుకురావాలని పీడీ తెలిపారు.

పెనమలూరు: మండల వెలుగు ఏపీఎం దాసరి శ్రీని వాసరావు, సీసీ ఇ.దుర్గను సస్పెండ్ చేస్తూ కృష్ణాజిల్లా కలెక్టర్ రంజిత్ బాషా ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు పీడీ పీఎస్ఆర్ ప్రసాద్ వివరాలు శనివారం తెలిపారు. పెనమలూరు వెలుగు కార్యాలయంలో ఏపీఎంగా దాసరి శ్రీనివాసరావు రెండున్నర ఏళ్లుగా పని చేస్తున్నారు. వీఓఏలతో అసభ్యంగా ప్రవర్తిస్తు న్నారని ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఏపీఎంపై 23 మంది వీఓఏలు వారం క్రితం ఉన్నతా ధికారులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేసి నివేదిక ఇవ్వాలని ఎంపీడీఓ సునీతాశర్మ, ఏఈఎం శ్యామ లాదేవిని ఆదేశించారు. ఏపీఎం వీఓఏలతో వికృత చేష్టలకు పాల్పడ్డాడని విచారణలో తేలింది. సీసీ దుర్గతో కలిసి అక్రమంగా సొమ్ము వసూలు చేశారని, లింకేజీ రుణాల్లో అక్రమాలకు పాల్పడినట్లు తేలింది. కలెక్టర్‌కు శనివారం నివేదిక అందటంతో ఆయన ఏపీఎం, సీసీని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

ఉంగుటూరు: రోడ్డు దాటుతున్న వ్యక్తిని బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే దుర్మరణం చెంద గా.. మరో ఇద్దరు గాయపడ్డారు. ఈ ఘటన కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం పొట్టిపాడు సమీపంలో చెన్నై–కోల్‌కతా జాతీయ రహదారిపై శనివారం అర్ధ రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకా రం.. మండలంలోని తేలప్రోలు సుందరయ్య కాలనీ చెందిన గంటా రాజేష్(29) వీరవల్లిలో ఓ ప్రైవేటు కంపెనిలో పని చేస్తున్నాడు. అతడికి నాలుగు నెలల క్రితం వివాహం జరిగింది. శనివారం రాత్రి రాజేష్‌తో పాటు కంపెనీలో పని చేసే తన స్నేహితుడు పైలా ఉదయ్‌తో కలసి ద్విచక్ర వాహనంపై ఆత్కూరు దాబాకు వెళుతున్నారు. పొట్టిపాడు టోల్‌గేట్ సమీ పంలో ఫ్లై ఓవర్ దిగుతుండగా రోడ్డు దాటుతున్న ఓ లారీ డ్రైవర్‌ను ఢీకొట్టారు. ఈ ఘటనలో బైక్ నడు పుతున్న రాజేష్ బైక్ పై నుంచి ఎగిరి అదే బైక్ హ్యాం డిల్‌పై పడ్డాడు. దీంతో తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. నడిచి వెళ్తున్న లారీ డ్రైవర్, బైక్ వెనుక కూర్చున్న ఉదయ్‌కు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తులను సమీపం లోని చిన్న అవుటపల్లి పిన్నమనేని ఆసుపత్రి తరలిం చి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గన్నవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఎస్ఐ కిశోర్‌కు మార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు ఆయుర్వేద వైద్య శిబిరం

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్): భగవాన్ ధన్వంతరి జయంతి, జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరిం చుకుని ఈ నెల 23వ తేదీన ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడి యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ నల్లు ధరణికుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. విశ్వ ఆయుర్వేద పరిషత్, వాకర్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆ రోజు ఉదయం ఆరు నుంచి పది గంటల వరకు శిబిరం నిర్వహి స్తామని పేర్కొన్నారు. వైద్య శిబిరంలో రోగులను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేస్తామని తెలిపారు. అవసర మైన వారికి ఉచితంగా రక్త పరీక్షలు చేస్తామని పేర్కొన్నారు.

ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

- కృష్ణా జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా
- ఉయ్యూరులో డివిజనల్ స్థాయి సమీక్ష సమావేశం
- హాజరైన ఎమ్మెల్యేలు పార్థసారథి, అనిల్‌కుమార్



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పార్థసారథి. చిత్రంలో కృష్ణాజిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా, ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

ఉయ్యూరు (పెనమలూరు): జగనన్న కాలనీల్లో పక్కా ఇళ్ల నిర్మాణాల్లో వేగంగా పురోగతి సాధించాలని కృష్ణా జిల్లా కలె క్టర్ పి.రంజిత్‌బాషా సంబంధిత అధికా రులను ఆదేశించారు. ఉయ్యూరులోని మునిసిపల్ కార్యాలయం కౌన్సిల్ హాలులో రెవెన్యూ డివిజన్ పరిధిలో జగనన్న లే అవుట్లు, సచివాలయ నిర్మా ణాలు, జాతీయ రహదారి పెండింగ్ పనులు, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన సమస్యలపై ఎమ్మెల్యేలు కొలుసు పార్థసారథి, కైలే అనిల్‌కుమార్‌తో కలిసి శనివారం శాఖల వారీగా సమీక్ష చేశారు. కలెక్టర్ రంజిత్ బాషా మాట్లాడుతూ పేదల ఇళ్ల నిర్మా ణాల పురోగతిపై అసహనం వ్యక్తం చేశారు. నవంబర్ 30వ తేదీ నాటికి లే అవుట్లలో మెరక పనులు, అప్రోచ్ రోడ్ల పనులు చేపట్టి గృహ నిర్మాణాల్లో పురోగతి సాధించాలని స్పష్టంచేశారు. గ్రామాల్లో సచివాలయం, ఆర్‌బీకే, వెల్ నెస్ సెంటర్ల భవన నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. 150 డిజి టల్ లైబ్రరీల నిర్మాణాలకు అవసరమైన స్థలాలను గుర్తించి పొజిషన్ చూపాలని సూచించారు. లే అవుట్‌లు, అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలు తన ముందు ఉంచాలన్నారు. గడప గడ పకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గుర్తించిన పనులను ఎప్పటికప్పుడు మంజూరు చేస్తున్నామని తెలిపారు. గడప గడపలో వచ్చిన అంశాలన్నింటినీ తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అన్ని శాఖలూ సమన్వయంతో అన్ని పనులను వేగంగా పూర్తి చేసేలా బాధ్య తతో పనిచేయాలని ఆదేశించారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

సమస్యల పరిష్కారమే ప్రధాన అజెం డాగా, బాధ్యతతో ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని పెనమ లూరు, పామర్రు ఎమ్మెల్యేలు కొలుసు పార్థసారథి, కైలే అనిల్‌కుమార్ కోరారు. ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ.. తన నియోజకవర్గంలోని జగనన్న లే అవుట్లలో వసతుల కల్పన, విద్యుదీక రణ పనుల్లో లోటుపాట్లను వివరిం చారు. ఉయ్యూరు పట్టణంలో హను మాన్ నగర్‌లో ఇళ్లను నిషేధిత భూముల జాబితాలో చేర్చారని, కాటూరు రోడ్డులో కొంత ఏరియాను వక్ఫ్ భూములుగా చూపారని, దీంతో రిజిస్ట్రేషన్లు కాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, క్రిస్టియన్లకు శ్మశాన వాటిక స్థలాన్ని కేటా యించాలని, టిడ్కో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాల న్నారు. పోరంకి, పెనమలూరు, కంకి పాడు వద్ద జాతీయ రహదారిపై అసం పూర్తిగా మిగిలిన సమస్యలను పరిష్క రించాలని, పెనమలూరు – గంగూరు మధ్య రోడ్డు వెంబడి ఉన్న డంప్‌యా ర్డును తరలించాలని, నియోజకవర్గం లోని మూడు మండలాల్లో ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులపై చర్చించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. పామ ర్రులో జగనన్న లే అవుట్లను పేదలకు అందుబాటులోకి తేవాలని, పామర్రు, తాడంకి, వెంట్రప్రగడ, చాగంటిపాడు, మొదలైన గ్రామాల్లో జగనన్న లే అవు ట్లలో మెరక పనులు, అప్రోచ్ రోడ్డు పనులు చేపట్టి పేదల ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. తాడంకి గ్రామంలో నిషేధిత భూముల సమస్యను గడప గడపకు మన ప్రభుత్వంలో హామీ ఇచ్చామని, రెండు వారాల్లో సమస్య పరిష్కరించి 74 మం దికి న్యాయం చేయాలని కోరారు. చాగం టిపాడు, దేవరపల్లి, గ్రామాల్లో రైతుల 22ఏ భూముల అంశంపై సమీక్ష చేశారు. గురజాడ వద్ద అండర్‌పాస్ నిర్మాణం ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకో వాలని కోరారు. మంటాడ, పామర్రు ఆర్‌అండ్‌బీ రహదారి మరమ్మతులు చేప ట్టాలన్నారు. ఇసుక సీనరేజ్ నిధులు తోట్లవల్లూరు మండలానికి మంజూర య్యేలా చూడాలని విజ్ఞప్తిచేశారు. ఈ సమావేశంలో ఆర్‌డీఓ విజయ్‌కుమార్, డ్వామా పీడీ సూర్యనారాయణ, డీఆర్ డీఏ పీడీ వరప్రసాద్, డీపీఓ నాగేశ్వర్‌నా యక్, ఎస్ఈ వీరాస్వామి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

వీఎంసీ కార్మికులకు దుస్తుల పంపిణీ



కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న మేయర్ భాగ్యలక్ష్మి, డెప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శైలజారెడ్డి, వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్

పటమట (విజయవాడ తూర్పు): స్వచ్ఛ సర్వేక్షణ్ 2.0 ర్యాంకింగ్ 2022లో విజయవాడకి ఐదో ర్యాంకు వచ్చిన సందర్భంగా మునిసిపల్ కార్పొరేషన్ (వీఎంసీ) ప్రజారోగ్య విభాగం కార్మికులకు మేయర్ రాయన భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం దుస్తులు పంపిణీ చేశారు. వీఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మేయర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ర్యాంక్ రావడానికి కార్మికుల నిబద్ధతతో కూడిన విధుల నిర్వహణ కారణమని అభినందించారు. వైఎస్సార్ సీపీ ఆధ్వ ర్యంలో కార్మికుల యోగక్షేమాలను నిరంతరం పర్యవేక్షిస్తామని తెలిపారు. కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు వైద్య శిబిరాలు నిర్వహించి, వారికి అవసర మైన పరికరాలు, సామగ్రి అందిస్తు న్నామని వివరించారు. మునిసిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ.. కార్మికులు నిబద్ధతతో నిత్యం ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరించ డంతోపాటు రోడ్లను శుభ్రంగా ఉంచు తున్నారని కొనియాడారు. నగరపాలక సంస్థ టీమ్ వర్క్‌తో స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు వచ్చిందన్నారు. డెప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శ్రీ శైలజారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ టి.జమలపూర్ణమ్మ, కార్పొ రేటర్లు పడిగిపాటి చైతన్య, మైలవరపు రత్నకుమారి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి, హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ సురేష్‌బాబు పాల్గొన్నారు.

జాతీయ స్థాయికి ఎంపికైన మొవ్వ విద్యార్థిని ప్రాజెక్టు

మొవ్వ: జవహర్ లాల్ నెహ్రూ జాతీయ గణిత, వైజ్ఞానిక, పర్యావరణ ప్రదర్శనలు–2022 జాతీయ స్థాయి ప్రదర్శనలకు మొవ్వ లోని శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని జె.సింధు ప్రాజెక్టు ఎంపికైంది. సింధును పాఠశాల హెచ్‌ఎం ఎస్‌వీ శ్రీధర్, ఉపాధ్యాయులు అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థిని దుర్మరణం

రామవరప్పాడు(గన్నవరం): జాతీయ రహదారి దాటుతున్న ఓ ఇంజినీరింగ్ విద్యార్థినిని కారు ఢీ కొట్టడంతో మృతి చెందిన సంఘటన విజయవాడ రూరల్ మండలం గూడవల్లిలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ప్రకాశం జిల్లా డోర్నాలకు చెందిన వల్లపునేని వెంకట్రావు, శారద దంపతులకు ముగ్గురు సంతానం. వెంకట్రావు వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. పెద్ద కుమార్తె రమ్య అగ్రికల్చర్ బీఎస్సీ మూడో సంవత్సరం చదువుతోంది. రెండవ కుమార్తె గాయత్రి కానూరులోని వీఆర్ సిద్దార్థ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతోంది. తన సోదరుడు మహేంద్ర గూడవల్లిలోని ఓ కార్పొరేట్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. దీపావళి పండుగకు మహేంద్రతో పాటు సొంత ఊరు వెళ్లేందుకు గాయత్రి గూడవల్లికి బస్సులో చేరుకుంది. ఈ క్రమంలో జాతీయరహదారి దాటుతుండగా గన్నవరం వైపు నుంచి వస్తున్న ఏపీ ట్రాన్స్‌కోకు చెందిన కారు వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గాయత్రి తలకు తీవ్ర గాయం అయింది. ప్రమాదానికి కారణమైన కారులోనే గాయత్రిని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై పటమట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పేద వర్గాలపై అక్కసుతోనే విష ప్రచారం

- ఎల్లో మీడియా, దుష్ట చతుష్టయం ఆటలు సాగనివ్వం
- సో కాల్డ్ మేధావుల వ్యాఖ్యలు అర్థరహితం
- పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పార్థసారథి, పక్కన పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

ఉయ్యూరు: పేద వర్గాలకు జరుగుతున్న మేలును సహించలేకే జగనన్న ప్రభుత్వంపై దుష్ట చతుష్టయం విషం చిమ్ముతోందని పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కృష్ణాజిల్లా ఉయ్యూరులో శనివారం ఆయన పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. బాధ్యత గల పదవులు చేసి బీజేపీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న ఐవైఆర్ కృష్ణారావు రాష్ట్ర ప్రభుత్వంపై అర్థరహిత ఆరోపణలు చేయటం సరికాదన్నారు. గత ప్రభుత్వం రూ.2 లక్షల కోట్లు అప్పులు చేసిందని, ఈ ప్రభుత్వం కేవలం రూ.1.15 లక్షల కోట్లు మాత్రమే అప్పులు చేసిందని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటు సాక్షిగా చెప్పిన విషయం కృష్ణారావు గుర్తెరిగితే బాగుంటుందన్నారు. రాష్ట్రంలో రూ.3 లక్షల కోట్లకు పైగా అప్పులు ఉంటే రూ.9 లక్షల కోట్లు అప్పులు చేశారని చెబుతూ ప్రజల్ని తప్పుదోవ పట్టించటం సబబేనా అని ప్రశ్నించారు. ఎల్లో మీడియా తప్పుడు రాతలతో ప్రజల్లో ప్రభుత్వంపై విషం నింపాలని చూస్తోందని మండిపడ్డారు. సో కాల్డ్ మేధావులు అందరికీ పేదలకు మంచి చేయటం ఇష్టం లేదన్నారు. గ్రామాల్లో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్ల నిర్మాణం అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. ప్రపంచ దేశాలు రాష్ట్రంలోని ఆర్‌బీకేల వైపు చూస్తున్నాయన్నారు. ఈ పరిణామాలు విప్లవాత్మక మార్పులని అన్నారు. పంట వేయకముందే రైతులకు మద్దతు ధర ప్రకటిస్తున్న ప్రభుత్వం తమదన్నారు. అభివృద్ధి పనులపై చర్చకు సిద్ధమేనని సవాల్ విసిరారు.

విషం తిని ఆటోడ్రైవర్ ఆత్మహత్య

చిట్టినగర్(విజయవాడ పశ్చిమ): కుటుంబ కలహాల నేపథ్యంలో ఆటోడ్రైవర్ విష పదార్థం తిని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కొత్తపేట పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపేట చేపల మార్కెట్ ప్రాంతానికి చెందిన వల్లపుదాసు నాగలక్ష్మి, నాగరాజు భార్యాభర్తలు. వీరికి ఒక పాప ఉంది. నాగరాజు ఆటో నడుపుకొని జీవనం సాగిస్తుండగా, నాగలక్ష్మి ఏరోబిక్స్‌లో పని చేస్తుంటుంది. నాగరాజు తరుచూ మద్యం తాగి ఇంటికి వస్తుండటంతో భార్యభర్తలిద్దరికీ గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం 4–30 గంటల సమయంలో నాగలక్ష్మి పని చేసే చోటుకు నాగరాజు వచ్చి కడుపులో నొప్పిగా ఉందని చెప్పాడు. ఏం జరిగిందని నాగలక్ష్మి అడగ్గా మైలుతుత్తం తాగినట్లు చెప్పడంతో హుటాహుటిన ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఘటనపై సమాచారం అందుకున్న కొత్తపేట పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేశారు.

స్వర్ణభారత్‌లో ఉచిత శిక్షణ కోర్సులు

ఉంగుటూరు(గన్నవరం): ఆత్కూరు స్వర్ణభారత్ ట్రస్ట్‌లో కొత్తగా పలు స్వయం ఉపాధి కోర్సులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ట్రస్ట్ డైరెక్టర్ పరదేశి తెలిపారు. ట్రస్ట్ కార్యాలయంలో స్థానిక విలేకరులతో శనివారం ఆయన మాట్లాడుతూ కొత్తగా లేడీస్ కార్ డ్రైవింగ్(సిమ్యులేటర్ సహాయంతో), నర్సింగ్, టైలరింగ్, గ్రాఫిక్స్ డిజైనింగ్, హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సులు నవంబరు మొదటి వారంలో ప్రారంభించనున్నట్లు వివరించారు. టైలరింగ్‌లో శిక్షణ పొందిన వారికి కొత్త కుట్టు మిషన్ ఉచితంగా అందజేస్తారని చెప్పారు. లేడీస్ కార్ డ్రైవింగ్, నర్సింగ్, హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు చేయదలచిన వారు 18–35 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండాలని, విద్యార్హత పదవ తరగతి ఉండాలని తెలిపారు. గ్రాఫిక్స్ డిజైనింగ్ కోర్సుకు ఇంటర్ విద్యార్హత ఉండాలని పేర్కొన్నారు. శిక్షణ పొందే వారికి ఉచిత భోజనం, వసతి కల్పించినట్లు చెప్పారు. ఆసక్తిగలవారు 9347956659 ఫోన్ నంబరును సంప్రదించాలని సూచించారు.

అనుమానాస్పద స్థితిలో నవ వధువు మృతి

చిట్టినగర్(విజయవాడ పశ్చిమ): వివాహం అయిన 9 నెలలకే నవ వధువు అనుమానాస్పద రీతిలో మృతి చెందిన ఘటన కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కొత్తపేట పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం పెదఅవుటపల్లికి చెందిన జుజ్జువరపు శ్రావణికి 9 నెలల కిందట నగరంలోని ప్రైజర్‌పేటకు చెందిన తంగిరాల అశోక్‌కు ఇచ్చి పెద్దలు వివాహం జరిపించారు. వివాహ సమయంలో రూ.1.10 లక్షల కట్నం, ఇతర లాంఛనాలు ఇచ్చారు. వివాహం అయినప్పటి నుంచి శ్రావణికి, అశోక్‌కు తరుచూ గొడవలు జరుగుతూ ఉండేవి. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం అశోక్ తన అత్త రత్నకుమారికి ఫోన్ చేసి శ్రావణికి ఒంట్లో బాగోలేదని చెప్పాడు. ఒక అరగంట తర్వాత మళ్లీ ఫోన్ చేసి శ్రావణి చనిపోయిందని, వెంటనే మీరు రావాలని చెప్పాడు. దీంతో శ్రావణి తల్లిదండ్రులు ఇతర బంధువులతో కలిసి కూతురు ఇంటికి వచ్చేసరికి శ్రావణి మృతదేహం ఇంటి ముందు మంచంపై దుప్పటి కప్పి ఉంది. తమ కూతురు ఎలా చనిపోయిందని అల్లుడిని అడిగినా సమాధానం చెప్పకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. దీంతో రత్నకుమారి కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు అశోక్‌కుమార్ కుటుంబ సభ్యులను విచారించగా, శ్రావణి కొంతకాలంగా ఆయాసంతో బాధపడుతోందని, శుక్రవారం సాయంత్రం కేటీ రోడ్డులోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి వైద్యం కోసం తీసుకెళ్లినట్లు చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ షబ్బీర్ తెలిపారు.

క్లుప్తంగా

పరిసరాలను శుభ్రంగా ఉంచుదాం

లబ్బీపేట(విజయవాడతూర్పు): వైద్య కళాశాల ప్రాంగణాన్ని ఆహ్లాదకరంగా, పరిశుభ్రంగా ఉంచేందుకు ఉద్యోగులు, సిబ్బంది భాగస్వాములు కావాలని ప్రభుత్వ సిద్ధార్థ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎస్ విఠల్ రావు అన్నారు. ప్రతి శనివారం నిర్వహిస్తున్న జగనన్న స్వచ్ఛ సంకల్పం (క్లాప్) కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రాంగణంలోని గడ్డి, పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ విఠల్‌రావు మాట్లాడుతూ మన ఇంటిని, పరిసరాలను ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో, అంతేకంటే పరిశుభ్రంగా వైద్య కళాశాలను ఉంచుకోవాలన్నారు. అందులో భాగంగా కళాశాలలోని ప్రాంగణంలో ఎలాంటి అపరిశుభ్ర వాతావరణం లేకుండా ప్రతి ఒక్కరూ చొరవ తీసుకోవాలని కోరారు. సమష్టి కృషితోనే ఆహ్లాదకరంగా తీర్చిదిద్ద వచ్చన్నారు.

ఘనంగా శ్రీ భ్రమర టౌన్‌షిప్స్ వార్షికోత్సవం



పాత గుంటూరు: గుంటూరు నగరంలోని సిద్ధార్థ గార్డెన్స్‌లో శ్రీ భ్రమర టౌన్‌షిప్స్ ప్రైవేట్ లిమిటెడ్ 7వ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ చైర్మన్, ఎండీ గల్లా రామచంద్రరావు, డైరెక్టర్లు మంతెన సత్యనారాయణరాజు, మారం చంద్రశేఖర్, మంతెన లక్ష్మీపతిరాజు, కె.శైలారెడ్డి, సీహెచ్ సతీష్, యడ్లపల్లి మురళీకృష్ణ పాల్గొని కస్టమర్ల సమక్షంలో కేక్ కట్‌చేశారు. కూచిపూడి నాట్యకళాకారిణి సీతాప్రసాద్ ఆధ్వర్యంలో చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. చైర్మన్ గల్లా రామచంద్రరావు మాట్లాడుతూ 2015లో ప్రారంభించిన సంస్థను విజయపథంలో నడిపిస్తున్న మార్కెటింగ్ మిత్రులు, కస్టమర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటి వరకు 29 ప్రాజెక్టులు విజయవంతంగా పూర్తి చేశామని పేర్కొన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో వినుకొండలో శ్రీ జెనిత్ సిటీ పేరుతో మొదటి ప్రాజెక్టు, మేదరమెట్లలో శ్రీ భ్రమర గ్రోత్ సిటీని రెండో ప్రాజెక్టుగా ప్రారంభించామని తెలిపారు. కనిగిరిలో భ్రమర బృందావన్ గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్టు, విజయవాడలో మెట్రో లెవెల్ స్థాయి లేఅవుట్‌లను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. బాపట్లలో రిసార్ట్స్ నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. అనంతరం మార్కెటింగ్‌లో ప్రతిభ చూపిన వారికి బంగారం, ల్యాప్‌టాప్, టూవీలర్స్, ఐఫోన్స్, మెమొంటోలు అందించి సత్కరించారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, కస్టమర్లు పాల్గొన్నారు.

బాలిక అదృశ్యంపై కేసు నమోదు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్):బాలిక అదృశ్యమైన ఘటన భవానీపురం పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. భవానీపురానికి చెందిన 14 ఏళ్ల బాలిక ప్రభుత్వ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతోంది. కొద్దిరోజులుగా నాయనమ్మ ఫోన్ నుంచి మనోజ్ అనే యువకుడికి కాల్స్, మెసేజ్‌లు చేస్తోంది. అది గమనించిన బాలిక నాయనమ్మ మందలించింది. అప్పటి నుంచి ఆరోగ్యం బాగోలేదని స్కూల్‌కు వెళ్లడం లేదు. ఈనెల 20వ తేదీ రాత్రి 10.30 గంటల సమయంలో వాష్ రూంకు వెళ్లి వస్తానని చెప్పి బాత్రూంకు వెళ్లింది. ఎంత సేపటికి రాకపోవడంతో నాయనమ్మకు అనుమానం వచ్చి చూడగా బాలిక కనిపించలేదు. చుట్టుపక్కల వారిని అడిగినా ఆచూకీ లభించలేదు. తన మనవరాలు కనిపించడం లేదని భవానీపురం పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దేశ నిర్మాణంలో యువశక్తి కీలకం

రైల్వేస్టేషన్ (విజయవాడ పశ్చిమ): దేశంలో 10 లక్షల మంది యువతకు ఉద్యోగవకాశాలు కల్పించే లక్ష్యంతో ప్రధాని నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన రోజ్గార్ మేళా ద్వారా దేశ నిర్మాణంలో యువశక్తి కీలకపాత్ర పోషించనుందని కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, సమాచార, ప్రసార మంత్రి డాక్టర్ లోక్‌నాథ్ మురుగన్ తెలిపారు. విజయవాడ డివిజన్‌లోని రైల్వే ఆడిటోరియంలో శనివారం జరిగిన రోజ్గార్ మేళా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నూతనంగా ఉద్యోగాలు పొందిన యువతకు నియామక పత్రాలను అందజేశారు. ముందుగా విజయవాడ రైల్వే డీఆర్ఎం శివేంద్రమోహన్‌తో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మురుగన్ మాట్లాడుతూ మేక్ ఇన్ ఇండియా, ఆత్మ నిర్భర్ భారత్, ఇ-గవర్నెన్స్ వంటి నూతన విధానాలతో భారతదేశం ప్రపంచశక్తిగా ఎదుగుతుందని పేర్కొన్నారు. విమానాశ్రయాలతో సమానంగా రైల్వే స్టేషన్‌లు, కోచ్‌లు ఆధునికీకరణ, పర్యావరణ హితంగా బయో టాయిలెట్‌లతో విప్లవాత్మక మార్పులు చేటుచేసుకున్నాని తెలిపారు. డీఆర్ఎం శివేంద్రమోహన్ మాట్లాడుతూ రోజ్గార్ మేళా వంటి మహత్తర కార్యక్రమానికి విజయవాడ డివిజన్ ఆతిథ్యం ఇవ్వడంపై సంతోషం వ్యక్తం చేశారు. విజయవాడ వేదికగా కేంద్ర ప్రభుత్వ సంస్థలోని 194 మందికి నియామకపత్రాలను అందించినట్లు తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు, పలు కేంద్ర ప్రభుత్వ సంస్థల ఉన్నతాధికారులు, సీనియర్ డీపీఓ బాల మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమల్లో దేశానికే ఆదర్శం

గడప గడపకు మన ప్రభుత్వంలో అవినాష్



మహిళకు సంక్షేమ పథకాల కరపత్రం అందిస్తున్న అవినాష్

గుణదల (విజయవాడ తూర్పు): పేదలకు సంక్షేమ పథకాలు అందించే విషయంలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ తెలిపారు. 3వ డివిజన్ పరిధిలోని రామాలయం రోడ్డు, గాంధీ బొమ్మ సెంటర్ ప్రాంతాల్లో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని చెప్పారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని తెలిపారు. తూర్పు నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. నిత్యం ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని జగనన్న సూచించారన్నారు.

సచివాలయ సిబ్బందికి సూచనలు..

సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు చేర్చడంలో వలంటీర్ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తుందని అవినాష్ అన్నారు. గుణదలలోని 3వ డివిజన్ పార్టీ కార్యాలయంలో శనివారం సచివాలయ సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలని సూచించారు. ఒకవేళ అర్హులకు ఏదైనా కారణం చేత పథకాలు అందకపోతే తక్షణం చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఆర్థిక సాయం అందచేత..

3వ డివిజన్ కు చెందిన వెంకట లక్ష్మి అనే మహిళకు జీవనోపాధి నిమిత్తం రూ.7 వేలు ఖరీదు చేసే కుట్టుమిషన్ ను దేవినేని అవినాష్ అందించారు. దేవినేని నెహ్రూ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, కార్పొరేటర్ భీమిశెట్టి ప్రవల్లిక, వైఎస్సార్ సీపీ నాయకులు ముసునూరి సుబ్బారావు, దేవిడ్‌రాజు, రాజ్‌కమల్ తదితరులు పాల్గొన్నారు.

నగరాభివృద్ధికి రాజీలేని కృషి

మేయర్ రాయన భాగ్యలక్ష్మి



సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ రాయన భాగ్యలక్ష్మి

పటమట(విజయవాడ తూర్పు): విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని ఆయా డివిజన్లలను అభివృద్ధి చేయటానికి తాము రాజీలేని కృషి చేస్తున్నామని మేయర్ రాయన భాగ్యలక్ష్మి తెలిపారు. ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూంలో శనివారం స్థాయీ సంఘం సమావేశం నిర్వహించారు. మొత్తం 20 అంశాలు ప్రతిపాదనకు రాగా 17 ఆమోదిస్తూ కమిటీ తీర్మానం చేసింది. ఒక అంశాన్ని రికార్డు చేయగా, మరొకటి ధ్రువీకరించారు. ఒక అంశాన్ని ర్యాటిఫై చేస్తూ తీర్మానించారు. వాటిలో ప్రధానంగా రాజీవ్‌గాంధీ పార్కు ప్రవేశ రుసుం గతంలో చిన్నరులకు రూ. 5, పెద్దలకు రూ. 10 ఉండగా నిర్వాహణ వ్యయం పెరిగిందని, ఈ రుసుము చిన్నారులకు రూ. 10, పెద్దలకు రూ.20గా నిర్ణయించాలని, పార్కింగ్‌కు గతంలో ద్విచక్రవాహనానికి రూ. 10 ఉండగా దాన్ని రూ.20 చేయాలని, నాలుగు చక్రాల వాహనాకి గతంలో రూ.30 ఉండగా దాన్ని రూ. 50 చేయాలని, స్టిల్ కెమెరాకు రూ. 20, వీడియో కెమెరాకు రూ. 100 రుసుములు ఖరారు చేస్తూ వచ్చిన ప్రతిపాదనపై సభ్యులు ఆమోదించారు. 15వ డివిజన్‌లోని రామలింగేశ్వరనగర్‌లో ఆర్‌పీ (రిసోర్స్ పర్సన్)లకు కార్యాలయం నిర్మించాలని ఇందుకు అవసరమైన రూ.40 లక్షల వ్యయాన్ని కార్పొరేషన్ జనరల్ బడ్జెట్ నుంచి నిధులు కేటాయించాలని వచ్చిన ప్రతిపాదనపై సభ్యులు ఆమోదిస్తూ తీర్మానించారు సర్కిల్-3 పరిధిలోని 3వ డివిజన్ ఊర్మిళనగర్‌లో వీఎంసీకి చెందిన ఖాళీ స్థలం కమ్యునిటీ హాలు నిర్మాణానికి అవసరమైన రూ. 30 లక్షల వ్యయాన్ని కార్పొరేషన్ జనరల్ బడ్జెట్ నుంచి నిధులు కేటాయించాలని వచ్చిన ప్రతిపాదనపై సభ్యులు ఆమోదించారు. సర్కిల్-2 పరిధిలోని ఉడా కాలనీ ఈడబ్ల్యూస్ రోడ్డు నూతనంగా నిర్మించేందుకు అవసరమైన రూ. 40 లక్షల వ్యయాన్ని కార్పొరేషన్ జనరల్ బడ్జెట్ నుంచి నిధులు కేటాయించాలని వచ్చిన ప్రతిపాదనపై కమిటీ ఆమోదిస్తూ తీర్మానం చేసింది.

రొమ్ము క్యాన్సర్‌ను ప్రాథమిక దశలో గుర్తించాలి



పింక్ రిబ్బన్ కలెక్షన్‌ను ఆవిష్కరిస్తున్న డీసీపీ మేరీ ప్రశాంతి ఇతర అధికారులు

లబ్బీపేట(విజయవాడతూర్పు):రొమ్ము క్యాన్సర్‌ను ప్రాథమిక దశలో గుర్తిస్తే సమర్థవంతంగా నివారించవచ్చని క్లినికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ అనీల పాటిబండ్ల అన్నారు. అమెరికన్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్ (ఏఓఐ) ఆధ్వర్యంలో శనివారం నగరంలోని పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో రొమ్ము క్యాన్సర్ స్వీయ పరీక్షా విధానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పింక్ రిబ్బన్ కలెక్షన్‌ను డీసీపీ మేరీ ప్రశాంతి ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ అనీల మాట్లాడుతూ రొమ్ము క్యాన్సర్ వ్యాధిని నిరోధించే లక్ష్యంతో పనిచేస్తున్నామని చెప్పారు. రొమ్ము క్యాన్సర్ గురించి విస్తృత స్థాయిలో చర్చ జరిగేలా ఏఓఐ ప్రత్యేక ప్రచారోద్యమాన్ని చేపట్టినట్లు తెలిపారు రొమ్ములోని గడ్డలను, ప్రాథమిక దశలోనే మహిళలు స్వయంగా గుర్తించేలా రొమ్ము స్వీయ పరీక్ష విధానం గురించి అవగాహన కలిగించడమే పింక్ రిబ్బన్ కలెక్షన్ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ వెంకటరత్నం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పోలియోపై అవగాహనకు సైక్లోథాన్



పోలియోపై అవగాహనా సైక్లోథాన్‌ను ప్రారంభిస్తున్న ఏసీపీ రవికిరణ్, ఇతర రోటరీ సభ్యులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): వరల్డ్ పోలియో డే సందర్భంగా పోలియోపై అవగాహన కలిగిస్తూ మహాత్మాగాంధీరోడ్డులో సైక్లోథాన్ నిర్వహించారు. రోటరీ క్లబ్ ఆఫ్ అమరావతి, రోటరీ రౌండ్ టేబుల్ ఇండియా, రోటరీ ఈస్ట్, సైకో క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీని నగర అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ డాక్టర్ రవికిరణ్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఈ ర్యాలీలో స్వయంగా పాల్గొన్న ఏసీపీ రవికిరణ్ రోటరీక్లబ్ చేస్తున్న సేవలను కొనియాడారు. పోలియోను సమూలంగా నిర్మూలించడంలో ప్రపంచ వ్యాప్తంగా రోటరీ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో సైతం మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించాలని ఆకాంక్షించారు. రోటరీ డిస్ట్రిక్ట్ పబ్లిక్ ఇమేజ్ ఛైర్మన్ జి శ్రీరామ్, ప్రెసిడెంట్ డాక్టర్ రాజేష్, సెక్రటరీ ఓలాస్ గోరా, రోటరీ సభ్యులు డాక్టర్ శ్రీహర్ష, డాక్టర్ భువన్, డాక్టర్ సుదీప్తి, డాక్టర్ సంధ్యలు పాల్గొన్నారు.

అమ్మతనాన్ని కాపాడండి..!



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సి.ప్రవీణ్ కుమార్ చిత్రంలో జేసీ తదితరులు

భవానీపురం(విజయవాడ పశ్చిమ):విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా యంత్రాంగం నిర్వహించిన నూతన తరహా న్యాయ సేవల శిబిరం కార్యక్రమంలో ఆపదల నుంచి ఆడ పిల్లలను రక్షించుకుందాం..అమ్మ తనాన్ని కాపాడుకుందాం అంటూ మేరిస్టెల్లా, మడొన్న విద్యార్థినులు ప్రదర్శించిన రూపకం హృద్యంగా సాగింది. మహిళలు, బాలికలపై జరుగుతున్న లైంగిక దాడులు, అఘాయిత్యాలను తెలియచేస్తూ వారు పలు సన్నివేశాలను ప్రదర్శించారు. స్కూల్ నుంచి వచ్చే బాలికలు, ఉద్యోగాలకు వెళ్లే యువతులు, రోడ్‌పై వెళ్లే మహిళలను మద్యం, మాదక ద్రవ్యాల మత్తులో ఉన్న ఆకతాయిలు, అసాంఘిక శక్తులు అటకాయించి వేధించటం, లైంగిక దాడులు జరిపే ఘటనలను చక్కటి హావభావాలతో కళ్లకు కట్టినట్లు నటించి విశేషంగా ఆకట్టుకుని హర్షధ్వానాలను అందుకున్నారు. అదే విధంగా మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్పరిణామాలపై ఆకర్ష ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ బృందం ప్రదర్శించిన స్కిట్ చూపరులను ఆలోచింప చేసింది. మత్తు పదార్థాలకు అలవాటుపడిన విద్యార్థులు డబ్బు కోసం నేరాలకు పాల్పడటం, చివరికి తల్లిదండ్రులను హింసించడం వంటి ఘట్టాలు అందరినీ కంట తడి పెట్టించాయి. చైల్డ్ లైన్ జిల్లా కో ఆర్డినేటర్ అరవ రమేష్, ప్రకాష్‌లు తమ గీతాలాపనతో ఈ ప్రదర్శనలను రక్తికట్టించారు. కార్యక్రమంలో భాగంగా కళాక్షేత్రం ప్రాంగణంలో వైద్య ఆరోగ్య, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ, బీసీ సంక్షేమ తదితర శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను జస్టిస్ ప్రవీణ్ పరిశీలించారు. స్వయం సహాయక సంఘాలకు చెక్కులు, విభిన్న ప్రతిభావంతులకు సెల్ ఫోన్లు, లాప్‌టాప్‌లు, ఉపకరణాలు, కళ్లజోళ్లు అందచేశారు.

సమస్యలు పరిష్కరించాలని కేంద్ర మంత్రికి వినతి



రైల్వేస్టేషన్ (విజయవాడ పశ్చిమ):రైల్వే ఉద్యోగుల సమస్యలను పరిష్కారించాలని కోరుతూ దక్షిణ మధ్య రైల్వే కార్మిక సంఘ్ నేతలు కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ, సమాచార, ప్రసార మంత్రి మురుగన్‌కు వినతిపత్రం సమర్పించారు. శనివారం విజయవాడ రైల్వే ఆడిటోరియంలో నిర్వహించిన రోజ్గార్ మేళాలో పాల్గొనడానికి వచ్చిన కేంద్ర మంత్రిని కార్మిక సంఘం విజయవాడ డివిజన్ సెక్రటరీ పీఎస్ చార్యులతో పాటు ఇతన నేతలు మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పీఎస్ చార్యులు మాట్లాడుతూ రైల్వే అన్ని విభాల్లో ఖాళీలను భర్తీ చేయాలని, సీనియార్టీ ప్రకారం ప్రమోషన్‌లు ఇవ్వాలని, అన్ని విభాగాల్లోని ఉద్యోగులకు ప్రతి సంవత్సరం జీడీసీఈ నిర్వాహించాలని, రైల్వే గైడ్‌లైన్స్ ప్రకారం పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసులను త్వరతగతిన పరిష్కరించి ప్రమోషన్‌లు కల్పించాల్సిందిగా కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి మురగన్ సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చినట్లు తెలిపారు. మంత్రిని కలసిన వారిలో కార్మిక సంఘం డివిజన్ ప్రెసిడెంట్ ఎ.అశోక్‌కుమార్, ఇతర నాయకులున్నారు.

మహోన్నత వ్యక్తి ఎస్ఆర్ శంకరన్

జాయింట్ కలెక్టర్ శ్రీవాస్ నుపూర్ అజయ్ కుమార్



గాంధీనగర్(విజయవాడసెంట్రల్):పేదల అభ్యున్నతికి జీవితాన్నే అంకితమిచ్చిన మహోన్నత వ్యక్తి ఎస్.ఆర్ శంకరన్ అని జాయింట్ కలెక్టర్ శ్రీవాస్ నుపూర్ అజయ్ కుమార్ తెలిపారు. అరండల్ పేటలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ ఐక్యత భవన్ వద్ద విశ్రాంత ఐఏఎస్ అధికారి దివంగత ఎస్ఆర్ శంకరన్ 88వ జయంతి కార్యక్రమం శనివారం నిర్వహించారు. తొలుత ఐక్యత భవన్‌లోని శంకరన్ విగ్రహానికి జేసీ నుపూర్ అజయ్, స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సబ్ కలెక్టర్ అదితి సింగ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ దళిత, గిరిజనుల అభ్యున్నతికి పద్మభూషణ్ ఎస్ఆర్ శంకరన్ విశేష కృషి చేశారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతికి తన జీవితాన్నే అంకితమిచ్చిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. 1976లో వెట్టిచాకిరి నిర్మూలన చట్టాన్ని తేవడంలో ఆయన కృషి మరువలేదని దన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక్క రోజులోనే 120 సాంఘిక సంక్షేమ హాస్టళ్లు మంజూరు చేయించారని గుర్తు చేశారు. ఆయన సేవలకు గుర్తుగా భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మక పద్మభూషణ్ బిరుదుతో సత్కరించిందని పేర్కొన్నారు.

మయూర్‌లో ధన త్రయోదశి, దీపావళి సేల్



మయూర్ సేల్ ప్రారంభమైన దృశ్యం

లబ్బీపేట(విజయవాడతూర్పు): మహాత్మా గాంధీరోడ్డులోని మయూర్ జ్యూయలర్స్‌లో ఈ నెల 26 వరకూ నిర్వహించనున్న ధన త్రయోదశి, దీపావళి ప్రత్యేక సేల్‌ను శనివారం ప్రారంభించినట్లు ఆ సంస్థ అధినేత భరత్ జైన్ తెలిపారు. అందులో భాగంగా బంగారు ఆభరణాల తరుగుపై 20 శాతం తగ్గింపు ఇవ్వనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో మొదటి సారిగా బంగారం స్వచ్ఛతకు అంతర్జాతీయ హాల్‌మార్క్‌పై అవగాహన కల్పించి, నగరంలో తొలిసారిగా 2001 నుంచి ప్రభుత్వ సర్టిఫైడ్ హాల్ మార్క్ గుర్తింపుతో 916 స్వచ్ఛమైన బంగారాన్ని మయూర్ జ్యూయలర్స్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. వినియోదారుల అభిరుచి, ఫ్యాషన్ ఒరవడికి తగినట్లుగా కొత్త డిజైన్‌లతో స్పెషల్‌సేల్‌ను అందుబాటులోకి తెచ్చామన్నారు.



దీపావళి వేడుకల్లో భాగంగా కొవ్వొతులు వెలిగించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు

● ఉత్సాహంగా.. ఉల్లాసంగా...

వీరమాచనేని పద్దయ్య సిద్ధార్థ పబ్లిక్ స్కూల్లో దీపావళి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పండుగల విశిష్టతను తెలిసేలా పురాణ కథలను విద్యార్థులు చక్కగా వివరించారు. టపాసులు కాల్చే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

– మొగల్రాజపురం(విజయవాడ తూర్పు)



నృత్యాలు ప్రదర్శిస్తున్న చిన్నారులు

సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా బెంజిసర్కిల్ సమీపంలోని నలంద విద్యా నికేతన్‌లో దీపావళి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. స్కూల్ ప్రిన్సిపాల్ మాదల పద్మ తదితరులు పాల్గొన్నారు.

– లబ్బీపేట(విజయవాడతూర్పు)

వృద్ధాశ్రమానికి విద్యార్థుల చేయూత



వృద్ధాశ్రమానికి కంప్యూటర్, వైర్‌లెస్ మైక్‌లను అందచేస్తున్న నలంద విద్యార్థులు

లబ్బీపేట(విజయవాడతూర్పు):దీపావళి పండుగను పురస్కరించుకుని నలంద డిగ్రీ కళాశాల విద్యార్థులు వినూత్నంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కళాశాల హెల్పింగ్ హ్యాండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అవసరమైన పరికరాలు సమకూర్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం. అనురాధ మాట్లాడుతూ దీపావళి సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అందులో భాగంగా మట్టి ప్రమిదలకు రంగులు అలంకరించి కళాశాలలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశామన్నారు. వారం రోజుల పాటు 600 పైగా మట్టి ప్రమిదలను అందంగా అలంకరించి ప్రదర్శన ఏర్పాటు చేయగా, వాటిని విద్యార్థులు , అధ్యాపకులు కొనుగోలు చేసినట్లు తెలిపారు. వాటిని అమ్మగా వచ్చిన రూ. 35 వేలతో కానూరులోని వృద్ధాశ్రమానికి కంప్యూటర్, స్పీకర్‌తో వైర్‌లెస్ మైక్‌సెట్‌లను అందచేసినట్లు తెలిపారు. దీపాలు వెలిగించి వృద్ధులతో కలిసి వేడుకలు జరుపుకున్నట్లు పేర్కొన్నారు.తమ కళాశాలలో 2014 నుంచి ఎకోఫ్రెండ్లీ దీపావళి వేడుకల నిర్వహిస్తూ, దాని ద్వారా వచ్చిన మొత్తాన్ని సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఎన్‌సీసీ కో ఆర్డినేటర్ రఫియా బేగం, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ వి. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అవకాశాలను అందిపుచ్చుకోవాలి



విద్యార్థులకు డిగ్రీ పట్టాలు ప్రదానం చేస్తున్న వీసీ ఆచార్య కేబీ చంద్రశేఖర్



డిగ్రీ పొందిన ఆనందంలో విద్యార్థులు

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): అవకాశాలను అందిపుచ్చుకొని విద్యార్థులు ఉన్నతంగా ఎదగటానికి పాటుపడాలని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కేబీ చంద్రశేఖర్ అన్నారు. కేబీఎన్ కళాశాల గ్రాడ్యుయేషన్ డే (డిగ్రీ పట్టాల ప్రదానోత్సవం) ఆ కళాశాల ప్రాంగణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య కేబీ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆయా రంగాల్లో చోటు చేసుకున్న మార్పులను గమనిస్తూ పట్టు సాధించాలని సూచించారు. మానవీయ కోణంతో తోటి వారికి సాయం అందించే సద్గుణాన్ని పెంపొందించుకోవాలని కోరారు. కేబీఎన్ కళాశాల విద్యార్థులుగా సమాజంలో ప్రత్యేకతను చాటే విధంగా తమ వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకోవాలని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ 2021-2022 విద్యా సంవత్సరంలో కళాశాల పలు విజయాలను సొంతం చేసుకుందన్నారు. కళాశాలలో డిగ్రీ, పిజీ కోర్సులతో పాటుగా పలు యుజీసీ స్పాన్సర్స్ కోర్సులను అందస్తున్నట్లు వివరించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ తూనుగుంట్ల శ్రీనివాసు సభకు స్వాగతం పలికారు. తొలుత ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య చంద్రశేఖర్‌కు ఎన్‌సీసీ విద్యార్థులు గౌరవ వందనంతో సభా వేదిక వద్దకు తీసుకెళ్లారు. పోలీస్‌శాఖ వారి ప్రత్యేక బ్యాండ్ అతిథులకు స్వాగతం పలికింది. వందలాది మంది విద్యార్థులు ప్రత్యేక గౌను వేసుకొని ముఖ్యఅతిథి చేతుల మీదుగా డిగ్రీ పట్టాలను అందుకున్నారు. అధ్యక్షులు టి.శేషయ్య, కోశాధికారి అన్నం రామకృష్ణారావు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ రమేష్ వైస్ ప్రిన్సిపాల్స్ పీఎల్ రమేష్, డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 మెయిన్స్‌పై ఉచిత అవగాహన తరగతులు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్):గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు ఎలా సన్నద్ధమవ్వాలనే అంశంపై 5 రోజులపాటు సబ్జెక్టుల వారీగా నిపుణులచే ఉచిత అవగాహన తరగతులు నిర్వహిస్తున్నట్లు 21 ఫస్ట్ సెంచరీ ఐఏఎస్ అకాడమీ ఛైర్మన్ కృష్ణప్రదీప్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26 నుంచి 30 వరకు 5 రోజులపాటు పాలిటిక్స్, గవర్నెన్స్, జీఎస్, హిస్టరీ, ఎకానమీ, ఆన్సర్ రైటింగ్ తదితర అంశాలపై సీనియర్ అధ్యాపకులచే అకాడమీ సెమినార్ హాలులో సమగ్ర అవగాహన కల్పిస్తామన్నారు. సదస్సును అభ్యర్థులు ఉపయోగించుకోవాలని కోరారు.

సాక్షి పెళ్ళిచూపులు

IV

ఆదివారం 23-10-2022

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



క్రిస్టియన్ మాల/కట్నం ప్రసక్తి లేదు/ B.Tech /Govt.Asst.Exq. ఇంజనీర్/ R&B Dept/ 80,000/-PM/5'9"ఎత్తు/27 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 6309258463 [HA-14553]

వడ్డెర/కట్నం ప్రసక్తి లేదు/B.Tech/C. Govt. బ్యాంక్ మేనేజర్/ SBI/ 80,000/-PM /5'10"ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 8341650195 [HA-14553]

SC మాల/కట్నం ప్రసక్తి లేదు/B.Tech/ Govt. Asst.ఇంజనీర్/జెన్‌కో/70,000/- PM / 5'11"ఎత్తు/28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 8341650195 [HA-14553]

క్రిస్టియన్ మాల/M.Tech, NIT/C. Govt. డిప్యూటీ జనరల్ మేనేజర్/ రైల్వే /15 Lakhs. PA/5'9"ఎత్తు/28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph:9908209244 [HA-14553]

కాపు/కన్వర్టెడ్ క్రిస్టియన్/28/5'10"/ V.Fair / B.Tech/SWE/వెల్-టు-డూ ఫ్యామిలీ వరుడికి Engr/డిగ్రీ అందమైన కన్వర్టెడ్ వధువు కావలెను. Ph: 9346344474 [HA-14553]

2వ పెళ్ళి/M.Sc/C.Govt.ఆడిట్ ఆఫీసర్ /60,000/-PM/40 సం॥ల వరుడికి తగిన వధువు కావలెను. Ph: 8790689274 [HA-14553]

కమ్మరి : కట్నప్రసక్తిలేదు. B.Tech/ Govt. ఎలక్ట్రికల్ ఇంజనీర్/ కోల్ ఇండియా/ 75,000/-pm, 5'-10" ఎత్తు. 28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. సంప్ర: 9908222406 [H-8957]

రజక : కట్నప్రసక్తిలేదు. B.TECH/ C.govt. బ్రాంచ్ మేనేజర్/ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా/ 60,000/- P/M, 5'-11" ఎత్తు. 29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. సంప్ర: 6309319756 [H-8957]

యాదవ కట్నప్రసక్తి లేదు : M.Tech/ Govt. Asst. ఇంజనీర్/ RWS/ 65,000/- P.M, 5'-11" ఎత్తు. 28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. సంప్ర: 9618008271 [H-8957]

SC హిందూమాదిగ : కట్నప్రసక్తిలేదు. B.Tech/ C.Govt. Asst. ఇంజనీర్/ ONGC/ 70,000/- P.M, 5'-11" ఎత్తు. 28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. సంప్ర: 9966760501 [H-8957]

క్రిస్టియన్ మాల: B.Tech/ Govt. ఎగ్జి॥ ఇంజనీర్/ R&B/ 50,000/- P.M, 5'-11" ఎత్తు. 28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. సంప్ర: 9618007652 [H-8957]

2వ పెళ్ళి/డైవర్సీ/కులప్రసక్తి లేదు. M.Tech/ C.Govt. Asst. మేనేజర్/ SBI బ్యాంక్ / 80,000/- P.M, 5'-11" ఎత్తు. 35 సం॥ల పిల్లలు లేని వరునికి వధువు కావలెను. సంప్ర: 9908222406 [H-8957]

వడ్డెర/విడోయర్/36/5'6"/Business/ 40,000/-PM/పిల్లలు గల వరునికి తగిన సంప్రదాయ వధువు కావలెను. కుల ప్రసక్తి లేదు (డైరెక్ట్) Ph:7995032262 [H-779966]

మాల/27/5'9"/B.Tech (NIT)/ SWE/ 49 Lakhs PA. వెల్ సెటిల్డ్ వరుడికి తగిన వధువు కావలెను. (No Brokers) Ph: 9493285326 [H-779966]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: kcreddy43@gmail.com, Facebook.com/kcreddymarriagebureau

వధువు కావలెను

Reddy/IIT/VIT/BITS/MS/USA. *1994/5'7"/ 230K. *1993/5'8"/400K. *1991/ 5'10"/200K. *1995/6'/200K. *1995/ 6'/140K/200Cr. * Cont: K.C. Reddy Ph: 9849321309

Reddy/(Now in Hyd) B.Tech/MS/H1/ USA. *1994/6'/135K/15Cr. *1991/130K/ 400Cr/5'11". *1995/5'10"/200K/20Cr. Cont : K.C. Reddy-Hyd. Ph: 9347807015

Reddy/ Business/ B.Tech/ MBA/ Very Handsome Boy/ 1995/ 6'/ Jubli Hills - Hyd/ 100Cr. * Cont : K.C. Reddy, Hyd. Ph:9849321309

Reddy/ B.Tech/ Business/ 1992/ 5'10"/ 300Cr * Cont: K.C. Reddy, Mar-Bureau- Road No. 3, B.Hills- Hyd. Ph:9849321309/ 9347807015

Reddy/B.Tech/Business/1990/6'/1000 Cr. *1989/5'11"/500Cr. *1992/6'/ 100Cr. *1994/5'9"/250Cr. * Cont: K.C. Reddy- Hyd. Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/Business/Royal Family/1994/5'11"/250Cr. *1988/5'11" / 100Cr. *1997/6'/300Cr. * Cont: K.C. Reddy- Hyd-Ph: 9347807015

Reddy/B.Tech/MS/Job/Hyd/1994/ 5'8"/Father Bureaucrat/ 200Cr. * Cont: K.C.Reddy, Road No.3, B.Hills- Hyd. Ph:9849321309/ 9347807015

Reddy/B.Tech/NIT/1992/5'11"/18L/ yr/50Cr. * Cont: K.C. Reddy- Mar- Bureau/Road No.3, B.Hills/ Hyd. Ph: 9849321309/9347807015

Reddy/MBBS/PG/DM/MCH/1993/5'10"/ 50Cr. *1994/5'10"/25Cr. *1995/5'10"/ 300 Cr. * 1994/5'9"/50Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph:9849321309/ 9347807015

Reddy/B.Tech/MS/USA/Very Hand some Boy/1997/6'/300Cr/25 Lakhs/ M/ Rental income. * Cont : K.C. Reddy - Hyd. Ph: 9849321309/9347807015

వరుడు కావలెను

Reddy/IIT/B.Tech/Most Beautiful/ 1996/5'7"/93L/yr/Rich Family. *MS/USA/ 1996/5'7"/. *1997/5'4"/200K. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015

Reddy/B.Tech/MS/H1/USA/Most Beautiful/1996/5'9"/100Cr. *1990/ 5'8" /160K/100Cr. *1996/5'7"/50Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/ MBA/Most Beautiful/(Father Burocrat)/1995/5'5"/70Cr * Cont: K.C. Reddy-Mar-Bureau- Hyd. Ph: 9849321309/9347807015

Reddy/ B.Tech/ 1994/ 5'6"/ 100Cr * 1995/ 5'8"/ 100Cr. * Cont: K.C. Reddy- Mar-Bureau-Road No.3, B.Hills- Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ MS/ INDIA/ 1995/ 5'7"/ 150Cr. * 1996/ 5'5"/ 120Cr * Cont: K.C. Reddy-Mar-Bureau-B.Hills- Hyd. Ph: 9849321309/9347807015

Reddy/ MBA/ 1998/ 5'5"/ 100Cr. * 2000/ 5'5"/ 100Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau-B.Hills- Hyd. Ph: 9849321309/9347807015

Reddy/ MS/ INDIA/ 1994/ 5'3"/ 200Cr/ * MBA/ 1988/ 5'3"/ 200Cr * Cont: K.C. Reddy-Mar-Bureau- Hyd. Ph: 9849321309/9347807015

Reddy/MBBS/1998/5'7"/50Cr. *1996/5'8"/40 Cr. *1999/5'4"/200Cr. *1995/5'2"/50Cr. * PG/1995/ 5'7"/20Cr. *1995/5'5"/50Cr. *1997/ 5'3"/25Cr. * Cont: Ph: 9849321309

Reddy/MBBS/PG. *1994/5'3"/75Cr. *1993/ 5'3"/50Cr. *1990/100Cr. *1993/5'7"/100Cr. *1994/5'4"/50Cr. *1994/5'10"/50Cr. *1996/ 5'4"/50Cr. Cont: K.C. Reddy. Ph: 9849321309

Reddy/B.Tech/MS/ USA/1997/5'5"/10Cr. *1996/5'8"/15Cr. 1996/5'7"/50Cr. 1990/ 5'8"/100Cr. 1996/5'5"/15Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015 [D-417]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి BE, MS, 29, 6' Business Analyst, 150 K, 5 Cr, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 27, 6', SWE, 200 K, 15 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 27, 6' 1", SWE, 115 K, 20 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 10", SWE, 130 K, 30 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి BE, MTech, 26, 5' 3", SWE, 25 LP/A, Rich, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 24, 5' 5", Data Engineer, 8.5 LP/A, 3 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BBA, 27, 5' 7", Associate Sales, Rich, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MS, 28, 5' 4", Doctor, Rich Family, Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి BE, MS, 28, 5' 8", 10 LP/A, 75 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, Civil, 29, 5' 7", Proprietor, 3 Cr P/A, 50 Cr, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 27, 5' 11", Doctor, 2.3 LP/M, 2 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce MBBS, MD, 37, 5' 9", Doctor, 1 Cr P/A, Rich. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BS, MA, 29, 5' 2", Research, 230 K, 15 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి LLA, 25, 5'8", Advocate, 50 Crores, Hyd, Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MS, 28, 5' 8", Doctor, 10 Crores, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce CA, MS, 30, 5' 4", SWE, 18 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

కుల పట్టింపు లేదు/ఆర్య వైశ్య/31/ 5'6"/PG/65వేలు/1.5Cr ఆస్తి గల వరునకు చదువుకున్న వధువు కావలెను. త్వరగా చేయాలనుకొన్నవారు సంప్ర: 8639798537 [H-784801]

SC మాల/B.Tech, IIT/ C.Govt. కస్టమ్స్ ఆఫీసర్/1 Lakh pm/ 5'9" ఎత్తు/ 29 సం॥ల వరునికి తగిన అందమైన వధువు కావలెను. Ph: 8897389698 [H-14554]

రజక/కట్నం ప్రసక్తిలేదు/B.Tech/Govt. బ్యాంక్ మేనేజర్/ యూనియన్ బ్యాంక్/ 70,000/- pm/ 5'10" ఎత్తు/28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 7075953400, 7842467951 [H-14554]

వడ్డెర/కట్నం ప్రసక్తిలేదు/B.Tech/ SWE/ 15 Lakhs PA/ 5'8" ఎత్తు/ 28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9618579861 [H-14554]

కాపు/27/5'7"MBBS, MD/1 Lakh pm/ *కాపు/ 30/5'10"B.Tech/9 Lakhs pm* రెడ్డి/ 32/5'9"/1 Cr. P.A కోట్ల ఆస్తి గల వరులకు వధువులు కావలెను. Ph: 6300432915, 9247217621 [H-14554]

మాదిగ BC-C/27 Year/5.8" అంగుళాలు B.Tech, EEE / Software ఇంజనీర్ MNC / 13LPA జీతం గల వరునికి క్రైస్తవ సంప్రదాయ వధువు కావలెను. సంప్ర: 8179472119, 7382908400 [P-749585]

Reddy: 32Yrs / Divorcee / Masters / Fair, 6Ft, 1.5 L Income P.M. / 25+ Cr Property, Warangal needs Educated Bride, CNB. No Dowry. Ph: 6300540715. [W-775965]

★★

రెడ్డి : 36Y, 5'9" B.Tech., M.A., 1Lakh. PM, వరునకు కట్నప్రసక్తిలేని రెడ్డి or Any O.C వధువు కావలెను. డైరెక్ట్‌గా సంప్ర॥ వాట్సప్‌నెం. ✆ 98481 87197 [O-786019]

బ్రాహ్మణ 63 సం॥లు (కాని 55 సం॥లా వుంటారు). నెలకు 2.8 లక్షలు ఆదాయం. 55-58 సం॥లు గల బ్రాహ్మణ వధువు కావలెను. ఫోన్ : 90326 95554 [V- 9768]

పద్మశాలి: 40 రెండవ పెళ్ళి, ఏ బాదర బందీ లేని వరునికి అనాథ వధువు కావలెను. Age: 35-40yrs. కుల పట్టింపులు లేవు. ఇల్లరికం అయినా ఓకే. సెల్: 8143152503. [W-783926]

కమ్మరి/కులపట్టింపులేదు/తిరుపతి/52Yrs/ 42,000/ ఎలాంటి బాధరబందీలేనివారు ఒంటరి పెన్షన్‌దారుని బాగుగా చూసుకొనే విడో,డైవర్స్ వారు తోడు కొరకు వధువు కావలెను.డైరెక్ట్: 9666226527. [T-763585]

కమ్మ/38Yrs/5'.8"/MBA/80K.P.M బిజినెస్ చేయు వరునికి 1వ, 2వ, విడో వధువు కావలెను. పిల్లలు ఉన్నా OK సంప్రదించండి సెల్: 83320 10300. [T-1717]

వరుడు కావలెను



కాపు/35y/కుల పట్టింపు లేదు/ఫెయిర్/ Govt. జాబ్/ 1.5Lac (PM)/ వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ/సొంత బిజినెస్ & 2 సొంత ఇళ్లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర: 7416260458 [H-784801]

No Caste bar/1,2వ కోటి నుండి 100 కోట్ల ప్రాపర్టీ గల వధువులు కలరు. వారికి తగిన వరులు కావలెను. ఇల్లరికం OK. త్వరగా చూసుకునేవారి కోసం మాత్రమే. Ph: W: 7794960803 [H-784801]

రెడ్డి/ 50yr/5'4"/ఫెయిర్/కుల పట్టింపు లేదు/ M.Com/ Govt.Job/80K(PM)/వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ/ బిజినెస్ & సొంత ఇల్లు కల్గిన అందమైన వధువుకు వరుడు కావలెను. (ఇల్లరికం OK) సంప్ర: 8008474869 [H-776459]

క్రిస్టియన్ మాల/ఏకైక కుమార్తె/ B.Tech/SWE/50,000/-PM/ 5'4" ఎత్తు / 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9908209244 [HA-14553]

రజక/B.Tech/C.Govt.టాక్స్ ఆఫీసర్ /ఇన్‌కమ్‌టాక్స్ Dept/60,000/-PM/ 5'4" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [HA-14553]

SC క్రిస్టియన్ మాల/B.Tech/ SWE/ 60,000/-PM/5'3"ఎత్తు/ 26 సం॥ల వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ గల వధువుకి తగిన వరుడు కావలెను. వాట్సాప్: 8125548806, 9515658310 [HA-14553]

35Y-55Y 2వ పెళ్లి, లేట్ మ్యారేజ్, Govt, Pvt ఎంప్లాయి వధువులు కలరు. తగిన వరులు కావలెను. సంప్ర: Ph: 9848023736 [HA-14553]

రజక/B.Tech / C.Govt.Jr. ఇంజనీర్/ రైల్వే/ 50,000/-PM / 5'4"ఎత్తు/26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 7386559151 [HA-14553]

బ్రాహ్మణ/27/5'4"/ఇంటర్. * 31/5'3"/B.Com. * 35/5'3"/ ఇంటర్. కట్నాలు ఇవ్వలేని వధువులకు వరులు కావలెను. అన్ని శాఖల/వయస్సుల వారికి త్వరగా కుదుర్చబడును. వాట్సాప్: 7815999246 [HA-14553]

రెడ్డి : MSC/ Agri/Govt.AEO/ అగ్రికల్చర్ Dept/ 45,000/- pm, 5'-5" ఎత్తు 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. సంప్ర: 9618007652 [H-8957]

SC హిందూమాల : M.TECH/ Govt. ASST/ ఇంజనీర్/ ట్రాన్స్‌కో/ 1.2 Lakhs, P/A, 5'-5" ఎత్తు 26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. సంప్ర: 9618007652 [H-8957]

కాపు : B.TECH/ C.Govt. ASST/ ఇంజనీర్/ రైల్వేస్/60,000/- PM, 5'-5" ఎత్తు 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. సంప్ర: 6309319756 [H-8957]

విశ్వబ్రాహ్మణ : B.TECH/ Govt. ASST/ ఇంజనీర్/ జెన్‌కో/60,000/- PM, 5'-5"ఎత్తు 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. సంప్ర: 9618008271 [H-8957]

క్రిస్టియన్ మాదిగ : B.TECH/ C.Govt. సైంటిస్ట్/ డిఫెన్స్ ఆఫ్ ఇండియా/ 60,000/- PM, 5'-4" ఎత్తు 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. సంప్ర: 9966760501 [H-8957]

కులప్రసక్తిలేదు : M.Sc/ Govt. అకౌంటెంట్/ ఎలక్ట్రికల్ Dept / 60,000/- PM, 5'-4" ఎత్తు 26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. సంప్ర: 9908222406 [H-8957]

రెండవ పెళ్ళి/విడో/ 50y/Fair/ భద్రాచలం/ Govt.Job/80,000/-PM/Own House(Rents)పిల్లలు లేని ఏ బాధరబందీలేని అందమైన ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను. Ph: 8519803423 [H-779966]

చౌదరి/విడో/48y/5'4"/PG/C.Govt. Job/50K PM/ Own House, Gold Shop, పొలాలు, తోటలు, 3L PM/ Well Settled కోట్ల ప్రాపర్టీ గల వధువుకు FC/BC ఇల్లరికం వరుడు కావలెను (పిల్లలున్నా OK) Ph: 7036603281 [H-779966]

రెండో పెళ్ళి/విడో/47y/Legal Metrology (Dept) / 1.5L PM/సొంత విల్లాలు, Lands/కోట్ల ప్రాపర్టీ గల ఆర్థికంగా స్థిరపడిన వధువుకు కుల ప్రసక్తిలేని వరుడు కావలెను. Ph: 9618097746 [H-779966]

SC మాల హిందు/25/5'4"/ B.Tech/ కాగ్నిజెంట్ సాఫ్ట్‌వేర్/Hyd, 60K Per Month చాలా అందమైన వధువుకి తగిన వరుడు కావలెను. Ph: 9705960270 [H-784801]

రెడ్డి/27y/5'4"B.Tech/5 కోట్ల స్థిరాస్తి కలిగి తండ్రి లేని అందమైన ఏకైక వధువుకు అర్జెంటుగా వరుడు కావలెను (ఆస్తి కుల పట్టింపు లేదు) Send your Photos Whatsapp 9441145961 [H-784801]

కులపట్టింపులేదు/2వ పెళ్ళి/పిల్లలు లేరు /41y/డిగ్రీ/వెల్ సెటిల్డ్/గుడ్ లుకింగ్/ గుడ్ ఫ్యామిలీ గల వధువుకి వరుడు కావలెను. Ph: 8367619529 [H-784801]

రెడ్డి/డైవర్సీ/43 సం॥/5'6"/గవర్నమెంట్ టీచర్/ కోట్ల ఆస్తి గల అందమైన పిల్లలు లేని రెడ్డి వధువుకు వరుడు కావలెను. వాట్సప్: 9032744799 [H-14554]

వడ్డెర/B.Tech/Govt. A.E/ ఇరిగేషన్ Dept./ 60,000/-pm/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 7842467951, 7075953400 [H-14554]

SC మాదిగ/B.Tech/ C.Govt. క్యాషియర్/ కెనరా బ్యాంక్/ 50,000/-pm/ 5'3" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 7032058965 [H-14554]

యాదవ & కురుమ/B.Tech (EEE)/ C.Govt. Asst. మేనేజర్/ కెనరా బ్యాంక్/ 70,000/-pm/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9515755529 [H-14554]

క్రిస్టియన్/విడో/కుల ప్రసక్తిలేదు/B.Tech/ C.Govt. బ్యాంక్ క్యాషియర్/SBI/ 50,000/- pm/ 5'4" ఎత్తు/ 35 సం॥ల వధువుకు వరుడు కావలెను. Ph: 8374801504 [H-14554]

కాపు/CNB/ 35/5'5"M.Tech, MBA/ 20 Lakhs PA/ Hyd/ Own House బెంగళూర్/ 2 Cr ప్రాపర్టీ వధువుకి వరుడు కావలెను. 1st / 2nd Ok. Ph: 6303293337, వాట్సాప్: 8187053655 [H-14554]

యాదవ/ఏకైక కుమార్తె/B.Tech/Govt. Asst. ఇంజనీర్/ ఇరిగేషన్ Dept./ 50,000/- pm/ 5'4" ఎత్తు/ 26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8897389698 [H-14554]

రెడ్డి/Unmarried/25y/5'4"/Own ట్రావెల్స్ బిజినెస్/కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు కుల పట్టింపులేని వరుడు కావలెను. Ph: 6309354756 [H-776459]

రెడ్డి/డైవర్సీ/30y/5'5"/రెస్టారెంట్స్ & బార్/కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు కుల పట్టింపులేని వరుడు కావలెను. Ph: 9849319880 [H-776459]

తెలగ కాపు/విడో/55y/LIC ఉద్యోగం/ తెల్లని ఛాయ/Own House పిల్లలులేని వధువుకు మంచి స్నేహ స్వభావం గల వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. Ph: 9490470558 [H-776459]

రెడ్డి/విడో/వయస్సు 31, B.Sc కుల, ఆస్తి ప్రసక్తి లేదు, బిజినెస్ గల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. సంప్ర: Ph: 9100717575 [H-776459]

కుల పట్టింపు లేదు/రెండవ సంబంధం: 37/5'3"/ B.Tech/MS/H1B. *32/5'4"/ MBA/ Morgan stanley అమ్మాయిలకు తగిన వరులు కావలెను. సంప్ర: శుభమస్తు DSNR, Hyd. S.రాములు గౌడ్ Ph: 8790690309 [H-784744]

లేట్ మ్యారేజ్, రెండవ పెళ్ళి, ఆర్యవైశ్య, రాజులు, పద్మశాలి, కాపు, కమ్మ - సొంత ఇల్లు, 10th to డిగ్రీ లోపు వధువులకు తగిన వరులు కావలెను. Ph: 9100579008. [A-752261]

బ్రాహ్మణ/25/5'3"/ఇంటర్. *29/5'3"/ ఇంటర్. 34/5'4"/B.Sc. *38/5'3"/B.Com అందమైన వధువులకు వరులు కావలెను. బిజినెస్/పురోహితం OK. Ph: 7893005879 [HA-14544]

కమ్మ వెల్ సెటిల్డ్ MCA, వధువుకు వరుడు కావలెను. లేట్ మ్యారేజెస్, రెండవ, కన్వర్టెడ్ కూడా చూడబడును. (శ్రీ ధనలక్ష్మి) మణిశ్రీ మ్యారేజ్ బ్యూరో (6) దేశవ్యాప్తంగా నెట్ వర్క్ కల్గిన సంస్థ. HO. ఏలూరు, 9390767614, B.O.JRG: 9985450777 [P-1169520]

★★

కమ్మ /24 /5.3 /ఇంటర్, కమ్మ/26/ డిగ్రీ, కమ్మ/31 కట్నములు ఇచ్చుకోలేని కమ్మ వధువులకు వరులు కావలెను. 8500153830 [G-782300]

SC మాల క్రిస్టియన్, వయస్సు 35 సం॥ H.5'5" M.Tech., సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ నెలకు లక్షరూపాయలు జీతం వధువుకి వరుడు సాఫ్ట్‌వేర్ ఎంప్లాయ్ కావలెను. ఫోన్: 98498 14490 [R-1507]

కులపట్టింపు లేదు/58Yrs/Widow/ ఆంధ్ర GVT/Rtd / Own House/Rents/ పిల్లలు లేరు. ఎలాంటి బాధరబందీలేని వధువుకు వరుడు కావలెను. 8309675570. [T-1678]

వేదికలు



ఫ్రీ రిజిస్ట్రేషన్! 500 రూ॥లకు 30 సంబంధములు. 1వ, 2వ, లేట్ మ్యారేజెస్, డైవర్సీస్, విడోస్, విడోయర్, పెన్షనర్లు, అన్ని కులముల వారికి చూపబడును. Ph: 9110593035 [H-779966]

మహేష్ మ్యారేజ్ బ్యూరో. AP & తెలంగాణలో ఎక్కడైనా అన్ని కులముల వారికి అన్ని రకముల పెళ్లి సంబంధాలు 15 రోజుల్లో కుదుర్చబడును. వాట్సప్: 7993679865 [H-14554]

రజక వివాహ వేదిక (1994)/ డాక్టర్స్/ ఇంజినీర్స్/ Abroad/ USA/ UK/ B.Ed/ Govt Job సంబంధాలకై సంప్రదించండి ఫోన్: 8106303155/ 9391265304. [H-776459]

శ్రీ లక్ష్మీ మ్యారేజ్ : అన్ని కులములకు, అన్ని వయస్సుల వారికి 1, 2వ పెళ్ళిళ్ళు, పెళ్లి కాకుండా ఇతర సమస్యలతో బాధపడుతున్నారా? నో ప్రాబ్లమ్.100% నిజం. సంప్ర : ✆ 80191 90912 [B-762805]

15రో॥ అన్ని కులాల వారికి మీకు తగిన సంబంధాలు చూపించగల పెద్ద సంస్థ రోహిణి. www.rohinimarriages.com, ✆ 94418 29644, 9849058673, 94407 85888 వాట్సప్ [B-602]

ఆర్య వైశ్య వధూవరుల ఉచిత వివాహ పరిచయ వేదిక 13-11-22న శ్రీ దేసు సుబ్బారావు వెంకట నాగరత్నమ్మ వాసవీ కళ్యాణమండపం, భవానీ పురం, విజయవాడ నందు జరుగును. వివరాలకు : ✆ 80743 59820, 98492 18969 [B-164]

Registration Free. మీకు తగిన సంబంధాలు ఉంటేనే Subscription తీసుకోండి. 25 సంబంధాలు కేవలం రూ. 500/- మాత్రమే. www.jeelakarrabellam.com, 98497 44707 [G-675]

శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/ Est : 1995, గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, 1st/ 2nd/దేశ/విదేశ సంబంధాలకై సం॥ S.రాములు గౌడ్, లింగాలకాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకులు: స్వర్గీయ S.శారదాగౌడ్, Ph: 8790690309 [H-784732]

SC మాల హిందువులకు మాత్రమే. B.Tech/ M.Tech /IAS / IPS / MBBS / MD /MCA/Abroad & Govt Job Holders సంప్ర: శ్రీలక్ష్మి మ్యారేజ్ బ్యూరో సాయిరాం. Ph: 8008988513, 9000919182 [H-784774]

వడ్డెర వధూవరుల వివాహ సంబంధాలు కుదుర్చబడును. దేశ, విదేశ తక్షణ సంబంధాల కొరకు సంప్రదించండి. Ph: 9381553423 [HA-14517]

కుల పట్టింపులేని వారికి, అన్ని కులాల వారికి, 1st, 2nd లేట్ మ్యారేజ్, నో-ఏజ్-బార్, మ్యూటబుల్ మ్యాచ్‌కి వెంటనే సంప్ర @ Hyd: 7981454788, 9247209331 [HA-5541]

VEDIKA365.COM వెబ్‌సైట్‌లో బయోడేటా చూపించి ప్రొఫైల్స్ పొందండి. నచ్చితేనే ఫీజు. తక్కువ డిపాజిట్. వివరాలు గోప్యం ప్రతి నెల పరిచయ వేదిక వాలంటీర్స్‌కు స్వాగతం. 8985811875 [H-783588]

వెలమ : MBA 28 వధువునకు, LLM 27 వరునకు, (హైదరాబాద్‌లో సెటిల్ అయిన) సింగపూర్‌లో ఉంటున్న 29 డైవర్సీ వధువునకు వరుడు కావలెను. 9848068336 [H-784685]

ధృవ మ్యారేజెస్ / అన్ని కులాల వారికి 1 / 2 / విడో/డైవర్సీ తగిన సంబంధాలు చూడబడును. స్త్రీలకు ప్రత్యేకం. Ph: 9949395407 [H-784684]

High Profiles బిజినెస్, డాక్టర్స్, సాఫ్ట్‌వేర్, గ్రూప్-1,విదేశీ, పొలిటికల్ వార్కి ప్రత్యేక శ్రద్ధతో పెళ్లి సంబంధాలు చూడబడును. పూర్ణమాట్రిమోనీ, తిరుపతి, 7093722724. [T-1640]

★★

అక్షయ వాణి మ్యారేజ్ బ్యూరో. అన్ని కులాల వారికి 18 సం॥ల నుండి 60 సం॥లు 1వ, 2వ పెన్షనర్స్, విడోస్ సంబంధములు చూపబడును. స్త్రీలకు ఫ్రీ. Whatsaap: 6305115254, 9381320300 [HA-5225]

OC, BC,SC,ST అన్ని కులములలో క్రిస్టియన్ వివాహ సంబంధముల కొరకు సంప్రదించండి. ఫ్రీ రిజిస్ట్రేషన్ సంబంధం మాట్లాడిన తర్వాత Fees Pay చేయండి. 93920 75379. [B-762806]

మాల, (క్రైస్తవ, హిందూ) M.Tech, MS, MBBS చదువులతో డాక్టర్స్, సాఫ్ట్‌వేర్స్, బ్యాంక్ జాబ్స్ చేస్తున్న అనేక వధూవరుల వివరముల కొరకు kalyanamala.org ✆ 9440545049. [B-1166933]

మాల కులస్తులకు మాత్రమే ఫారిన్ సంబంధాలు రోజు వారి కూలి, సంప్రదాయ కుటుంబ సంబంధాలు రెడీగా ఉన్నాయి. వధువు వరుడు కావలసిన వారు సంప్రదించండి. 7093368591 [G-782104]

కళ్యాణ కల్పవల్లి: గుంటూరు అన్ని కులముల వారికి దేశ విదేశీ సంబంధాలకై వెంటనే సంప్రదించండి. Y.రాఘవరెడ్డి. సంప్ర: 93941 10276 [G-784385]

అన్ని కులముల, మతముల వారికి 1వ, 2వ పెళ్ళి సంబంధములు రెండు రోజులో చూడబడును. ముఖ్యంగా : రెడ్డి కులము వారికి. ఫోన్ : 95811 50132, 90301 15013 [V- 9767]

హైస్కూల్ ఆకస్మిక తనిఖీ



మిడ్ డే మీల్స్ రికార్డులు పరిశీలిస్తున్న రాజేంద్రప్రసాద్

గన్నవరం: స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను శనివారం ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ రాష్ట్ర కమిషనర్ డాక్టర్ జంగం రాజేంద్ర ప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును, రికార్డులను ఆయన పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసిన రాజేంద్రప్రసాద్ ఆహార పదార్థాల నాణ్యత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజు విద్యార్థులు ఆహారం అందించాలని చెప్పారు. విద్యార్థులందరూ ఒకేచోట కూర్చొని భోజనం చేసేందుకు వీలుగా భోజనశాలను ఆధునీకరించడం అభినందనీయమన్నారు. మధ్యాహ్న భోజన పథకం సమర్థంగా అమలు చేసేందుకు హెచ్‌ఎంతో ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇన్‌చార్జ్ హెచ్‌ఎం పొలడుగు వెంకట పద్మావతి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దశాబ్దాల కల నెరవేరిన వేళ..

- సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం చేసిన పాతఎడ్లంక గ్రామస్తులు
- పార్టీలకతీతంగా సీఎం, ఎంపీ, ఎమ్మెల్యేకి కృతజ్ఞతా ర్యాలీ



సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎంపీటీసీ జరూషారాణి, ఎమ్మెల్యే సింహాద్రి

అవనిగడ్డ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాత ఎడ్లంక గ్రామస్తులు క్షీరాభిషేకం చేశారు. ఈనెల 20వ తేదీన అవనిగడ్డ బహిరంగసభలో సీఎం జగన్ పాత ఎడ్లంక వంతెన నిర్మాణానికి రూ.8.50 కోట్లు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఎన్నో సంవత్సరాల నుంచి ఎదురు చూస్తున్న వంతెన కల నెరవేరడంతో పార్టీలకు అతీతంగా గ్రామస్తులు శనివారం కృతజ్ఞతా ర్యాలీ చేశారు. స్థానిక 8వ వార్డు నుంచి వంతెన సెంటర్ వరకూ ర్యాలీగా తరలివచ్చి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అక్కడ నుంచి వంతెన సెంటర్ మీదుగా ఎమ్మెల్యే కార్యాలయం వరకూ ర్యాలీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబుకి గ్రామస్తులు స్వీట్లు తినిపించి కృతజ్ఞత తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింహాద్రి మాట్లాడుతూ అవనిగడ్డ బహిరంగసభలో సీఎం జగన్ మోహన్‌రెడ్డిని అడిగిందే తడవుగా వేదికపైనే ఎడ్లంక వారధికి రూ.8.50 కోట్లు మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. త్వరలోనే వంతెన నిర్మాణం చేపడతామని చెప్పారు. వంతెనకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే సింహాద్రి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతీదేవి, అవనిగడ్డ సర్పంచ్ గౌరుముచ్చు ఉమా, ఎంపీటీసీ జరూషారాణి, పలువురు పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అత్యాచార యత్నానికి పాల్పడిన నిందితుల అరెస్టు

- 24 గంటల్లోనే నిందితులను పట్టుకున్న గన్నవరం పోలీసులు
- 112కు కాల్ చేసిన స్థానికులకు ఎస్పీ అభినందనలు
- విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన ఎస్పీ జాషువా



సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ జాషువా

కోనేరుసెంటర్: గన్నవరంలో యువతిని అత్యాచారం చేసేందుకు ప్రయత్నించిన నిందితులను గన్నవరం పోలీసులు పట్టుకున్నారు. సంఘటన జరిగిన 24 గంటల వ్యవధిలో నిందితులను అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేసి కటకటాల్లోకి నెట్టారు. ఈ సంఘటనకు సంబంధించి జిల్లా ఎస్పీ పి.జాషువా శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. విజయవాడకు చెందిన యువతి ఎనికేపాడులోని ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. ఈ నెల 22వ తేదీ రాత్రి డ్యూటీ ముగించుకున్న యువతి అదే కంపెనీలో పనిచేస్తున్న కురాని క్రాంతికుమార్‌తో కలిసి వాహనంపై ముస్తాబాదలోని ఆమె సోదరుడి ఇంటికి బయలుదేరింది. విజయవాడ నుంచి ముస్తాబాద వైపు వెళుతున్న వీరిని గుంటూరు జిల్లా తాడేపల్లి మండలానికి చెందిన యర్రబడి దుర్గాప్రసాద్, మేడా నాగరాజు అనే ఇద్దరు పాత నేరస్తులు ఆటోలో వెంబడించారు. మార్గంమధ్యలో నిర్మానుష్య ప్రాంతంలో ఒక్కసారిగా ఆటోను బైక్‌కు అడ్డుపెట్టారు. యువతితో పాటు క్రాంతికుమార్‌ను పక్కనే ఉన్న మట్టి రోడ్డులోకి బలవంతంగా తీసుకువెళ్లారు. క్రాంతి కుమార్‌ను తాడుతో కట్టేసి అతని జేబులో ఉన్న డబ్బును లాక్కున్నారు. యువతిపై లైంగికదాడికి ప్రయత్నించారు. యువతి ప్రతిఘటిస్తుండగా క్రాంతి కుమార్ అక్కడి నుంచి తప్పించుకుని మెయిన్‌రోడ్డుపైకి పరుగు తీశాడు.

కాపాడిన స్థానికులు

నేరస్తుల నుంచి తప్పించుకున్న క్రాంతికుమార్ మెయిన్‌రోడ్డుపైకి పరుగులు తీసి కేకలు పెడుతుండగా అదే సమయంలో ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వెళుతూ అతన్ని చూసి ఆగారు. విషయం తెలుసుకుని వెంటనే 112కు ఫోన్ చేసి జరిగిన విషయాన్ని పోలీసులకు తెలియజేశారు. యువతిని రక్షించేందుకు సంఘటనా స్థలానికి క్రాంతికుమార్‌తో కలిసి వెళ్లారు. వారిని చూసిన నేరస్తులు యువతిని వదిలి పరారయ్యారు. ఈ సంఘటనపై సమాచారం అందుకున్న గన్నవరం సీఐ, ఎస్ఐ, స్టేషన్ సిబ్బంది హుటాహుటిన సంఘటనాస్థలానికి చేరుకున్నారు. యువతితో పాటు క్రాంతికుమార్‌ను సురక్షితంగా స్టేషన్‌కు తీసుకువెళ్లారు. వారు ఇచ్చిన సమాచారం మేరకు నిందితులపై నిఘా పెట్టి సంఘటన జరిగిన 24 గంటల వ్యవధిలో నిందితులు దుర్గాప్రసాద్, నాగరాజులను పట్టుకున్నారు.

దిశ యాప్ ఉండి ఉంటే...

ఈ కేసుకు సంబంధించి బాధితులైన యువతీ యువకులు ఇరువురి మొబైల్స్‌లోనూ దిశ యాప్ లేదు. ఇద్దరిలో ఏ ఒక్కరి ఫోన్‌లో దిశ యాప్ ఉన్నా పరిస్థితి ఇక్కడి దాకా వచ్చేది కాదు. మహిళలంతా తమ ఫోన్‌లలో దిశ యాప్‌ను తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలని ఎస్పీ సూచించారు. ఆపద సమయంలో దిశ యాప్ పూర్తి రక్షణ కల్పిస్తుందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని చెప్పారు.

మహిళలపై దాడులు చేస్తే ఎన్‌కౌంటరే...

మహిళలపై దాడులకు పాల్పడే ఉన్మాదులను ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా ఎస్పీ జాషువా హెచ్చరించారు. అవసరం అనుకుంటే అలాంటి వారిని ఎన్‌కౌంటర్ చేసేందుకు కూడా ఏ మాత్రం వెనుకాడేది లేదన్నారు. మహిళలు బయటి ప్రాంతాలకు వెళ్లేటపుడు తగిన భద్రతతో వెళ్లాలని చెప్పారు. యువతిని ఇద్దరి నుంచి రక్షించేందుకు 112కు కాల్ చేసిన ఇరువురిని ఎస్పీ స్వయంగా అభినందించి శాలువాలతో సత్కరించారు. సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పీ ఎస్.వెంకట రామాంజనేయులు, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ భరత్‌మాతాజీ, గన్నవరం డీఎస్పీ విజయపాల్, సీఐ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అజెండాతోనే హిందీ అమలు

ఎమ్మెల్సీ లక్ష్మణరావు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

కృష్ణలంక(విజయవాడ తూర్పు): భాషా ప్రయుక్త రాష్ట్రాలున్న దేశంలో బలవంతంగా హిందీ రుద్దాలని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక అజెండాతో ముందుకెళ్తోందని ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు అన్నారు. అధికార భాష, బోధనా భాషగా హిందీని రుద్దొద్దని, ప్రాంతీయ భాషలోనే బోధన, పరిపాలన ఉండాలని, దేశ ఐక్యత, సమగ్రతను కాపాడాలని కోరుతూ శనివారం ఎం.బి. విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ హిందీని బలవంతంగా రుద్దాలనే ఆలోచన వెనుక దేశ సమైక్యతను దెబ్బతీయాలనే కుట్ర దాగుందన్నారు. భిన్నత్వాన్ని పక్కన పెట్టి మత ఆధిక్యత ఉండాలనే ఆలోచన కనిపిస్తోందని విమర్శించారు. దేశ వ్యాప్తంగా ఒకే భాష, మతం, పన్ను ఉండాలని కేంద్రం చూస్తోందని, ఇప్పటికే ఒకటి రెండు అమలు చేస్తుందన్నారు.

రాజకీయ విశ్లేషకుడు తెలకపల్లి రవి మాట్లాడుతూ 22 భాషలున్న భారతదేశంలో హిందీ భాషను అమలు చేయాలని కేంద్రం చూస్తోందన్నారు. ఉత్తర, దక్షిణ భారతదేశాల మధ్య విభజన తీసుకొస్తున్నారని తెలిపారు. హిందీ తప్ప మరొక భాష ఉండకూడదని ఉత్తరప్రదేశ్ మంత్రి చేసిన వ్యాఖ్యలపై ఎవరూ స్పందించలేదన్నారు. విద్వేష రాజకీయాలు నడుస్తున్న తెలుగు రాష్ట్రాల్లో ఈ అంశాన్ని తీవ్రంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో విద్యను కూడా వినిమయ వస్తువుగా మార్చే ప్రక్రియ వేగంగా అభివృద్ధి చెందిందన్నారు. విద్యారంగ పరిరక్షణ వేదిక నాయకుడు రమేష్ పట్నాయక్ మాట్లాడుతూ భాషా సంస్కృతి రాష్ట్రాలకు ప్రధానమని, అటువంటి దానిని కేంద్రం ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేస్తోందన్నారు. సమావేశంలో ఎంబీవీకే బాధ్యులు క్రాంతికుమార్, యు.వి. రామరాజు, రవీంద్రనాథ్, వివిధ సంఘాల నాయకులు దివి కుమార్, పరిమి, గోళ్ల నారాయణరావు, జి.నారాయణరావు, సూర్యారావు, లక్ష్మయ్య, సత్యాజీ తదితరులు పాల్గొన్నారు.